సంపుటము-IV
సం. 3

3 సెప్టెంబరు, 1992,
గురువారము,
శక సం. 1914,
12 భాద్రపద.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ సం.

1. ప్రశ్నలు – మౌఖికపు సమాధానములు .. 237

2. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు వ్రాతపూర్వక సమాధానములు 262

3. సంతాప తీర్మాన ప్రతిపాదన:

ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎ.ప్రభాకరరెడ్డి, శ్రీమతి సరోజినీ రామానాథంగారి మృతి పట్ల సంతాపము 281

4. పిటీషను సమర్పణ:

మేదర కమ్యూనిటీని ఎస్.టి జాబితాలో చేర్చాలని అభ్యర్థన. .. 281

5. సభా కార్యక్రమము 282

6. ప్రకటన:

సభా సమక్షములో వుంచిన పత్రములు 282

(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1992.

గురువారము, 3 సెప్టెంబరు, 1992

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

హైదరాబాదులో, ఉర్దూ మీడియం పాఠశాలలలో ఉపాధ్యాయుల పదవులను భర్తీ చేయుట

81–

*6278– శ్రీ మహమ్మద్ విరాసత్ రసూల్ ఖాన్ (చార్మినార్):– ప్రాథమిక, సెకండరీ విద్యాశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1991, డిసెంబరు చివరి వారంలో హైదరాబాదు నగరంలోని వివిధ ఉర్దూ మీడియం పాఠశాలలలో ఉపాధ్యాయుల పదవులను భర్తీ చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఈ ఉర్దూ ఉపాధ్యాయుల పదవులు ఉర్దూ మీడియం అభ్యర్థుల కొరకు ఉద్దేశింపబడిన వ్నెనను, ఆ పదవులలో కొన్ని నియమకాలను, తమ విద్యా వ్యాసంగంలో ఏ స్థాయిలోనూ ఉర్దూ భాషను చదవని ఇంగ్లీషు మీడియం అభ్యర్థులతో చేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుకు గల కారణము లేవి?

ప్రాథమిక, మాధ్యమిక విద్యాశాఖమంత్రి (డాక్టర్ పి·వి· రంగారావు):– (అ) అవునండీ, 1991, డిశంబరు మొదటి వారంలో నియామకాలు జరిగాయి·

(ఆ) ఉర్దూ మీడియం అభ్యర్థులు కాకుండా ఇతర అభ్యర్థులెవరినీ ఉర్దూ మీడియం ఉపాధ్యాయులుగా నియమించడం జరుగలేదు· ఉర్దూ భాషను చదవని ఇంగ్లీషు మీడియం అభ్యర్థులను నియమించారన్న మాట నిజం కాదు·

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు·

* An asterisk before the name indicates confirmation by the Member.

Sri Md. Virasat Rasool Khan:- Mr. Speaker Sir, I want to know from the Hon'ble Minister as to how many Urdu teachers posts are vacant? Urdu teachers have been asked to teach Telugu, especially in Mogalpura, Charminar, Chaderghat, Mushirabad, Azampura schools. How many posts are vacant? I want clarification from the Minister.

Dr. P.V. Ranga Rao:- The number of posts are 266. The number of teachers posts filled are 242. The number of Urdu teachers posts vacant are 24. We have written to the employment exchange, but surprisingly, we received letters saying that they do not have qualified teachers. We have written two times. 24 posts are meant for for B.C. candidates. However, in accordance with Rule 21(D) if the B.C. candidates are not available in A, B, C, D categories, the turn deem to be allotted to O.C. candidates. But, we can take a decision only after we receive reply from the employment exchange.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు ఉర్దూ టీచర్స్ పోస్టులు భర్తీ కాలేదన్నారు.

Sri Md. Virasat Rasool Khan:- Urdu teachers are being asked to teach Telugu in the schools.

مسٹر اسپیکر۔ آپ جو بول رہے ہیں میں وہی کہہ رہا ہوں۔

Dr. P.V. Ranga Rao:- It has not been brought to my notice. However, we would like to enquire into the matter.

శ్రీ మహమ్మద్ అలీషబ్బీర్ (కామారెడ్డి):- అధ్యక్షా, మంత్రిగారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎన్నో సంవత్సరాల నుంచీ ఉర్దూ ఉపాధ్యాయుల కొరత వుండెను. గత సంవత్సరం 266 పోస్టులలో 242 పోస్టులు భర్తీ చేయడం జరిగింది. ఇంక 24 పోస్టులు భర్తీ చేయలేదని చెప్పారు. ఈ 24 పోస్టులు ఎన్ని రోజులలో భర్తీ చేస్తారు? హైదరాబాద్ నగరంలోనే గాకుండా రాష్ట్రంలో ప్రతి జిల్లాలో, ప్రతి గ్రామంలో ఉర్దూ ఉపాధ్యాయుల కొరత వున్నది. జిల్లా వైజ్‌గా పోస్టులు ఎన్ని ఖాళీగా వున్నది మీరు చూపగలుగుతారా? ఖాళీగా వున్న పోస్టులు ఎప్పటి లోగా భర్తీ చేస్తారో? జిల్లాలలో వున్న ఉర్దూ మీడియం స్కూల్స్‌లో తెలుగు టీచర్స్ వున్న విషయం గమనించారా?

3.40 డాక్టర్ పి.వి. రంగారావు:- ఇంకా 24 ఉర్దూ ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా
ఉ. వున్న మాట వాస్తవమే. కాకపోతే ఈ 24 ఉర్దూ ఉపాధ్యాయుల పోస్టులు బ్యాక్‌వర్డ్ క్లాస్ అభ్యర్థుల కోసం ఉద్దేశించబడ్డాయి. ఈ పోస్టులకు సంబంధించి 19-6-92న

ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజీకి ఉత్తరం వ్రాయడం జరిగింది· వాళ్లు పంపించిన అభ్యర్థుల పేర్లలో 11 మంది మాత్రం తగిన క్వాలిఫికేషన్స్ వున్న వాళ్లని స్క్రూటినీలో అర్హం అయింది· అయితే మరల 27–7–92న అభ్యర్థులను పంపమని లెటర్ వ్రాయడం జరిగింది· 24 పోస్టులు ఖాళీగా వున్నాయి· ఎంప్లాయ్‌మెంట్ వారు పంపిన పేర్లలో 11 మంది ఎలిజిబుల్ అభ్యర్థులు వున్నందున మిగతా వారిని పంపించమని 27–7–92న మరొక లెటర్ వ్రాయడం జరిగింది· వారి దగ్గర నుంచి ఇంకా రిప్లయ్ రాలేదు· రిప్లయ్ వచ్చిన తరువాత రూల్ 21–డి ప్రకారం ఎ·బి·సి·డి· తరగతులకు చెందిన అభ్యర్థులు లేకపోతే ఓ·సి· అభ్యర్థుల లిస్ట్ తెప్పించుకుని పరిశీలించి తగిన వారిని సెలక్షన్ కమిటీ ద్వారా నియమించడం జరుగుతుంది·

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ :– జనాబ్ స్పీకర్ సాహబ్ యే సవాల్ ఉర్దూ మదారస్ కా హై ఔర్ యే ఏక్ సీధా సాదా సవాల్ హై · ఉర్దూ మదారస్ మే టీచర్స్ కే జో తఖర్రుర్ హోతే హై ఉస్మే బే ఖాబ్తగీయా హోతీ హై · జో ఉమీదవార్ ఖాబిలియత్ రఖ్‌తే హై ఉన్ ఉమీదవారోం కే తఖర్రుర్ నహీం హోతే హై · యే తఖర్రుర్ సియాసీ దబావ్ కే తహత్ హోతే హై · ఇస్ కీ వజహ్ సే ఐసే ఉమీదవార్ జో ఏ బీ సీ డీ ఔర్ ఏ బీ సే భీ వాకిఫ్ నహీం హై ఐసే ఉమీదవారోం కా తఖర్రుర్ కియా గయా హై · యే తఖర్రుర్ ఉర్దూ వాలోం కో ఖుష్ కర్నే కేలిఏ కియా గయా హై · ఐసే ఉమీదవార్ జిన్‌కో ఉర్దూ సే కుఛ్ భీ వాకఫియత్ నహీం హై ఔర్ వో తెలుగూ ఔర్ ఇంగ్లీష్ మీడియం సే తాలీమ్ హాసిల్ కియే హై ఐసే ఉమీదవారోం కో ఉర్దూ టీచర్స్ కీ హైసియత్ సే తఖర్రుర్ కియా గయా హై · యే హఖీఖత్ హై మై ఇన్ చీజోం కో సాబిత్ కర్నే కేలిఏ తయార్ హూం · మినిస్టర్ సాహబ్ కహ్ రహే హై కి ఉర్దూ జానే వాలోం కో హీ తఖర్రుర్ కియా గయా హై · మై చేలెంజ్ కర్నే కేలిఏ తయార్ హూం · దూసరీ బాత్ యే హై కి స్టేట్ మే కిత్నీ జాయదాదీం ఉర్దూ టీచర్స్ కీ ఖాలీ హై · ఇస్ సే పహలే భీ హమ్ నే మత్తాలిబా కియా థా కి rules of reservation and roster కే తహత్ పూరీ రియాసత్ మే ఎస్ సీ ఎస్ టీ ఔర్ బీ సీ కే తఖ్రీబన్ ౩౫ హజార్ జాయదాదీం ఖాలీ హై · జో బర్‌సోం బర్‌సోం సే ఖాలీ హై · గుజిష్తా అసెంబ్లీ మే వజీర్ తాలీమ్ నే హమే యఖీన్ దియా థా కి రోస్టర్ సిస్టమ్ కో ఖత్మ్ కర్ దియా జాయేగా ఔర్ ఉర్దూ జానే వాలోం కో తఖర్రుర్ కియా జాయేగా ·

మిస్టర్ స్పీకర్ :– ఇన్ లోగోం కో భీ వఖ్త్ దేనా చాహతా హూం ·

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ :– బగైర్ కిసీ మజ్‌హబ్ కే ఉర్దూ పండిట్ జో భీ కామ్‌యాబ్ హై ఉస్కా తఖర్రుర్ కర్నా చాహియే · మిస్టర్ స్పీకర్ సాహబ్ మినిస్టర్ సాహబ్ కో హిదాయత్ దీం కి ఉర్దూ టీచర్స్ ఏక్ ఏక్ మదారస్ మే కిత్నే ఖాలీ హై తఫ్సీల్ కే సాథ్ జవాబ్ దీం · పూరే స్టేట్ మే ఎస్ ఎస్ సీ ఔర్ సాతవీం క్లాస్ కే కిత్నే కిత్నే లడ్‌కే ఇమ్తిహాన్ మే బైఠే థే · ఔర్ కిత్నే ఫీసద్ నతీజా నిక్లా · మై యే కహ్‌తా హూం కి ౯౦ ఫీసద్ స్కూల్స్ మే ౦ (సిఫర్) ఫీసద్ నతీజా నిక్లా హై ·

శ్రీ పి వి రంగా రావ్ :– అమానుల్లా ఖాన్ సాహబ్ ఏక్ బుజుర్గ్ ఆద్మీ హై ఔర్ అపోజిషన్ పార్టీ లీడర్ భీ హై మై ఉన్కీ ఇజ్జత్ కర్‌తా హూం · అభీ ఆప్ నే జో సవాల్ పూఛా హై కి ఐసే ఉమీదవార్ జో ఉర్దూ నహీం పఢా ఔర్ ఉర్దూ నహీం జానతే ఐసే ఉమీదవారోం కో తఖర్రుర్ కియే హై · యే బాత్ బిల్‌కుల్ గలత్ హై · అగర్ ఆప్ కే పాస్ కోయీ సుబూత్ హై తో ఆప్ మేరే పాస్ పేష్ కీజియే తో మై ఇస్ పర్ కార్‌రవాయీ కరూంగా · ఉర్దూ టీచర్స్ కే తఖర్రుర్ కేలిఏ కమ్ సే కమ్ ఇంటర్‌మీడియట్ కే సాథ్ టీ టీ సీ యా ఎస్ ఎస్ సీ కే సాథ్ టీ టీ సీ జో ఉర్దూ మీడియం సే పాస్ హువాం హీ ఉమీదవారోం కో హమ్ నే తఖర్రుర్ కియే హై · ఆప్ జైసా ఫర్మా రహే హై వైసా హో హీ నహీం సక్తా ·

మిస్టర్ స్పీకర్:- ఆప్ కే తఫ్సీలీ సవాల్ కా తఫ్సీలీ జవాబ్ దే రహే హైం.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- రోస్టర్ సిస్టమ్ కో ఖతం కరనే కా వాదా కియా థా క్యోంకి యహాం పర 25 హజార్ జాయిదాదేం ఖాలీ పడీ హుయీ హైం. ఆప్ నే గుజిష్తా అసెంబ్లీ మేం యహ వాదా కియా థా కి రోస్టర్ సిస్టమ్ కో ఖతం కరతే హుయే ఇన్ జాయిదాదోం పర తఖర్రుర్ కరనే కా వాదా కియే థే. దూసరీ బాత్ యహ హై కి ఇస్ సాల్ సాతవీం ఔర్ ఎస్.ఎస్.సీ మేం గవర్నమెంట్ స్కూల్స్ మేం కితనే లడ్కే ఇమ్తిహాన్ మేం బైఠే థే ఇన్ మదారిస్ కా కితనే ఫీసద్ నతీజా నికలా. ముఝే మాలూమ్ హువా కి గవర్నమెంట్ మదారిస్ మేం సిఫర్ ఫీసద్ నతీజే నికలే హైం.

శ్రీ పి. వి. రంగారావు:- యహ సవాల్ టీచర్స్ కా హై లేకిన్ ఆప్ బచ్చోం కే నతీజోం కే తఅల్లుఖ్ సే సవాల్ కర్ రహే హైం. ఆప్ టీచర్స్ కే తఅల్లుఖ్ సే సవాల్ పూఛేం తో మైం జవాబ్ దేనే కే లియే తయ్యార్ హూం.

మిస్టర్ స్పీకర్:- మైం సమఝా ఆప్ సాతవీం ఔర్ మెట్రిక్ కే నతీజోం కే తఅల్లుఖ్ సే పూఛ రహే హైం.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- లాయఖ్ వజీర్ ప్రైమినిస్టర్ కే బేటే హైం. ఆప్ బహుత్ హీ ఖాబిల్ ఆదమీ హైం. ఆప్ కే పాస్ కోయీ డిగ్రీయాం హైం. యహాం సే లేకర్ వహాం తక్ డిగ్రీయాం హీ డిగ్రీయాం హైం. మైం ఏక్ పాలిటిక్స్ కా సవాల్ కర్ రహా హూం ఆప్ కో మాలూమ్ నహీం హై. ఫిర్ ఆప్ కైసే వజీర్ హైం.

Mr. Speaker:- You send a letter and he will answer.

Sri Mohd. Amanullah Khan (Chandrayanagutta):- There is no question of sending letters.

ఆప్ రోస్టర్ సిస్టమ్ కో ఖతం కియే హైం యా నహీం ఔర్ కితనే మదారిస్ మేం నతీజా సిఫర్ ఫీసద్ నికలా హై సర్కారీ మదారిస్ మేం బచ్చే తబాహ్ ఔర్ బర్బాద్ హో రహే హైం

శ్రీ పి. వి. రంగారావు:- రోస్టర్ డీ కే తహ్త్ తఖర్రుర్ కియే హైం. ఆప్ పూఛ రహే హైం లడ్కోం కే తఅల్లుఖ్ సే ఔర్ సిఫర్ ఫీసద్ నతీజోం కే తఅల్లుఖ్ సే. ఆప్ టీచర్స్ కే తఅల్లుఖ్ సే కోయీ భీ సవాల్ కరేం తో మైం జవాబ్ దేనే కే లియే తయ్యార్ హూం.

శ్రీ సిపెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, ప్రాథమిక పాఠశాలల్లో, జూనియర్ కాలేజీలలో ఉర్దూ క్లాసులు ఓపెన్ చేశారు. కానీ ఉపాధ్యాయులు లభించలేదని మంత్రిగారు అంటున్నారు. ఉర్దూ చదివిన క్వాలిఫైడ్ టీచర్స్ వున్నారు. కాబట్టి ఖాళీగా వున్న స్పెషల్ టీచర్స్ పోస్టులు భర్తీ చేసేందుకు వెంటనే చర్యలు తీసుకుంటారా? మెదక్ జిల్లాలో ఎలిజిబుల్‌గా వున్న టీచర్స్ ధరఖాస్తులు పెట్టుకున్నారు. ఎక్కడెక్కడ పోస్టులు ఖాళీగా వున్నాయి? మేము దీర్ఘమైన మెమోరాండం యివ్వడం జరిగింది. దాని పైన ఏమి చర్యలు తీసుకున్నారు?

డాక్టర్ పి·వి· రంగారావు:– వారు మెమొరాండం మాకు యివ్వలేదు· మెమొరాండం కాపీ మాకు ఇస్తే దానిని పరిశీలించి సమాధానం చెబుతాను··

శ్రీమతి నర్సి రెడ్డి:– సభాధ్యక్ష, నేను తెలుసుకోవాలనుకుంటున్నది ఏమిటంటే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్ని ఇండస్ట్రీస్ పెట్టారు? ఎన్ని ఇండస్ట్రీస్ ఎక్స్‌పాండ్ చేశారు? ఎన్ని ఇండస్ట్రీస్ ఎక్స్‌పాండ్ చేయడానికి ప్రపోజల్స్ ఉన్నాయి? ఎన్ని ఇండస్ట్రీస్ పెట్టడానికి ప్రపోజల్స్ ఉన్నాయి? ఎన్ని ఇండస్ట్రీస్ పెట్టడానికి ఎంక్వైరీలు వచ్చ

స్కూల్‌లో ఉర్దూ వచ్చిన ఒక్క టీచరు కూడ కనిపించలేదు· మహాదేవపూర్‌లో కూడ అదే పరిస్థితి ఉంది· ఈ రెండు అంశాలను మీరు నోట్ చేసుకొని చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను·

డా· పి·వి· రంగారావు:– వీలైనంత త్వరలో వివరాలు సేకరిస్తాను· ఫిబ్రవరి, 1991లో 242 ఖాళీలను భర్తీ చేయడం జరిగింది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– వేకెన్సీస్ గురించి అడగటం లేదు· నేను ఎన్ని పాఠశాలలు ఉన్నాయి, ఎంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది అని అడిగాను·

డా· పి·వి· రంగారావు:– అది వేరే ప్రశ్న అవుతుంది· అధ్యక్షా, ఇది చాలా ఆశ్చర్యంగా ఉంది· ప్రశ్న ప్రారంభం అయింది ఉపాధ్యాయులతో, ఆ పోస్టులకు పరిమితం అయితే బాగుంటుంది· విద్యార్థుల సంఖ్య లేక పాఠశాలల సంఖ్య వేరే ప్రశ్న వేస్తే·····

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– ప్రశ్న ప్రారంభం అయింది కేవలం జంటనగరాలలో ఉన్నటువంటి విద్యార్థుల గురించి· మీరు కొంచెము దూరంగా పోయి రాష్ట్రవ్యాప్తంగా జవాబు ఇచ్చారు కాబట్టి, మా సప్లిమెంటరీలకు కూడ మీరు జవాబు ఇవ్వాలి·

మిస్టర్ స్పీకర్:– ఐ అండర్‌స్టుడ్, పాఠశాలలు లేకుండా ఉపాధ్యాయులు ఉండరు కదా·

اردو لیکچرس جہاں پر رہینگے وہاں پر مدرسہ وہاں پر رہیگا۔

డా· పి·వి· రంగారావు:– ఉర్దూ పాఠశాలల్లో ఉర్దూ తెలియనే వారు ఉన్నారు, లేక ఉర్దూ చెప్పలేని వాళ్ళు ఉపాధ్యాయులుగా ఉన్నారు అన్నది కాస్త అతిశయోక్తి·

شری محمد امان اللہ خان :۔ منسٹر صاحب کے پاس برابر جواب نہیں ہے آفیسرس ان کو غلط رہنمائی کر رہے ہیں۔ اسلئے اس سوال کو ملتوی کردیں تاکہ منسٹر صاحب تفصیلی جواب کے ساتھ اس ایوان کو آئیں کیونکہ وہ اب تیار نہیں ہے ۔

డా·పి·వి·రంగారావు:– ఉర్దూ పాఠశాలలో ఎక్కడెక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదుపాయాల అవసరం ఉందో ఆ వివరాలు మా దృష్టికి వస్తే తగిన ఏర్పాట్లు చేస్తాము· అంతే గాని, అతిశయోక్తులతో వ్యాఖ్యానించడం మంచింది కాదు· ఉర్దూ పాఠశాలల్లో ఉర్దూ చెప్పలేని వారు, ఉర్దూ చదువలేని వారు ఉపాధ్యాయులుగా ఉన్నారు అన్నది కూడ సమంజసం కాదు· మీ దృష్టిలో ఏమైనా సమస్యలు ఉంటే మాకు తీసుకోని రండి, వాటిని తప్పకుండా పరిష్కరిస్తాము· ఉర్దూ పాఠశాలకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏమి కావాలో ఒక లెటర్ ద్వారా మాకు పంపిస్తే వాటికి తగిన·····నేను విద్యాసాగరరావుగారికి చెబుతున్నాను· వారి నియోజవర్గంలో ఒక పాఠశాల ఉంది కనుక·

శ్రీ ఏ. మాధవరెడ్డి (భోన్గిర్):- సార్, పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని గతంలో తెలుగుదేశం ప్రభుత్వం కాలంలో కొన్ని ఉర్దూ మీడియం పాఠశాలలు మంజూరు చేయడం జరిగింది. మరి 5, 6 సంవత్సరాలుగా అదనంగా ఒక్క ఉర్దూ మీడియం పాఠశాల కూడ మంజూరు చేయలేదు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని అదనంగా ఉర్దూ మీడియం పాఠశాలలు ఏమైనా శాంక్షన్ చేసే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఉన్నదా? గతంలో "ఉర్దూ బచావో" అని బజార్లు వెంట తిరిగిన కాంగ్రెస్ నాయకులు ఈ రోజు ఉర్దూ భాషను రక్షించడానికి, ఉర్దూ మీడియం స్కూల్స్ ఏమైనా ప్రారంభించ బోతున్నారా అని మీ ద్వారా మంత్రిగార్ని నేను కోరుతున్నాను.

డా॥ పి.వి. రంగారావు:- అధ్యక్షా, బాలబాలికల అవసరాలను దృష్టిలో పెట్టుకొని, ఈ మధ్యనే హైదరాబాద్‌లో బాలికల ఉర్దూ మీడియం రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభించడం జరిగింది. అదే విధంగా జనాభా అని కాకుండా, అవసరాల ప్రాతిపదికగా, ఎక్కడ అసరమయితే అక్కడ వీలైనన్నీ ఉర్దూ పాఠశాలలు ప్రారంభం చేసే అవకాశం కోసం మేము ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఏ మాధవరెడ్డి:- గత రెండు సంవత్సరాల నుండి మేము రిప్రజెంటేషన్స్ ఇస్తున్నాము. ఉర్దూ మీడియం స్కూల్స్ కావాలని, రాష్ట్రంలో డిమాండ్ బాగా ఉన్నది. మేము అడిగిన దానికి సమాధానం రాలేదు.

మిస్టర్ స్పీకర్:- నేను అవకాశం ఇవ్వను అన్నాను, మళ్ళీ మీరు తీసుకొన్నారు.

శ్రీ డి.కే. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఈ ఒక్కప్రశ్నకే అరగంట సమయం తీసుకొన్నది.

తక్కువ ఓల్టేజీతో నష్టపడుతున్న ప్రాంతాలకు ట్రాన్స్‌ఫార్మర్లు సరఫరా చేయుట

82—

*5827-సర్వశ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి (బాలకొండ), జి. నాగిరెడ్డి (ధర్మవరము), 9.00
ఎ. మోహనరెడ్డి (మదనపల్లి):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తక్కువ ఓల్టేజీతో నష్టపడుతున్న ప్రాంతాలలో ట్రాన్స్‌ఫార్మర్స్ సంఖ్యను ఎక్కువ చేయవలసిందిగా విపరీతమైన డిమాండు ఉన్న విషయము వాస్తవమేనా;

(ఆ) విద్యుచ్ఛక్తి మండలి ట్రాన్స్‌ఫార్మర్ల డిమాండును తట్టుకొనలేక పోవుచున్న విషయము వాస్తవమేనా;

(ఇ) అయినచో, ట్రాన్స్‌ఫార్మర్ల డిమాండు ఎక్కువ ఉన్న జిల్లాలు ఎవ్వి? ఆ సమస్యను పరిష్కరించుటకు తీసికోనదలచిన చర్యలేవ్వి?

ముఖ్యమంత్రి తరఫున న్యాయశాఖ మంత్రి (శ్రీ డి·కే· సమరసింహారెడ్డి):– (అ) అవునండీ·

(ఆ) రెగ్యులరు లోడ్ గ్రోత్‌రేటుకు అనుగుణంగా అవసరాలను తీర్చడానికి, అవి పాడైనప్పుడు మార్చటానికి సరిపడినన్ని ట్రాన్స్‌ఫార్మర్లు లభ్యంగా ఉన్నాయి· అయితే, సరఫరా క్రమబద్ధీకరణ సమయంలో ఏర్పడే ఓవర్‌లోడింగును ఎదుర్కోవటం జరుగుతున్నది·

(ఇ) చిత్తూరు, కరీంనగరు, తూర్పు, పశ్చిమ గోదావరి, కడప, నిజామాబాదు వరంగల్లు నల్గొండ జిల్లాలలో ఈ సమస్యను ఎదుర్కోవటం జరుగుతున్నది· అభివృద్ధి పథకాలను రూపొందించేటప్పుడు, అవసరమైన సంఖ్యలో అదనపు డిస్ట్రిబ్యూషను ట్రాన్స్‌ఫార్మర్లను సమకూర్చడం జరుగుతున్నది·

Sri K.R. Suresh Reddy:– Mr. Speaker. Sir, low voltage is a chronic problem, which most of the distrits are facing resulting in either pumpsets getting burnt or the transformers getting burnt. Due to this, the crops are drying up putting the farmers to huge losses. The Hon. Minister has stated that the reason for this is the regulated hours of power supply. To ovecome this problem. Will this regulated hours of power supply be removed? Secondly, in the districts pointed out by the Hon. Minister, will he be in a position to suply additional power transformers? Finally, Nizamabad district is at the tailend of power grid. Recently, the Government of India has sanctioned railway line from Karimnagar to Nizamabad. Kepping this in view, will the Government take steps to set up a 100 M.M. Thermal Generation Unit?

Sri D.K. Samarasimha Reddy:– Sir, I agree with the Hon. Member that there has been shortage of power transformers. Out of the 90,000 distribution transformes that have been existing in the State of Andhra Pradesh about 40 percent are overloaded. That is an undisputed fact. This is attributable to three factors. Firstly, due to the release of services, there has been overloading of transformers at certain points. Requirement of transformers to replace the failed units is another factor. The third one is, whenever overloading is caused consequent to the change of system, we have been facing some difficulty in the information procedures. As I have admitted earlier, there has been difficulty in it and the difficulty is more faced in the districts that I have mentioned. It is not that the other districts are not facing. They have also been facing it. The additional transformers now required to make the system effectively operational will be about 34,000. This is the number of transformers that is required. The cost will be Rs. 340 crores at the rate of Rs. one lakh per transformer. The Hon. Members are fully aware of the difficulty the Electricity Board is facing due to paucity of funds. Inspite of the constraints and restrains that we have been facing in the Electricity Board, we have been taking all the steps to see that the situation is met with effectively.

Sri K.R. Suresh Reddy:- Is there any proposal with the Government regarding the Thermal Unit which I have mentioned?

Mr. Speaker:- Already, he said that there is paucity of funds.

శ్రీ జి. నాగిరెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు ఒప్పుకుంటున్నారు. 40 శాతం ప్రాంతాలలో ఈ లోటేల్టేజి సమస్య తీవ్రంగా వుందనీ, ట్రాన్స్‌ఫార్మర్లు తగినన్నే లేవనీ. రాష్ట్రంలో రైతాంగం ప్రధానంగా రెండు సమస్యలతో బాధపడుతున్నారు, ఒకటి జనరేషను తగ్గిపోతున్నందు వల్ల ఉత్పన్నం అవుతున్న పవర్‌కట్ ఒకటి. రెండవది, ఈ ట్రాన్స్‌ఫార్మర్లు కొరతవల్ల ఏర్పడిన లోటేల్టేజి ఒకటి. ఈ పవర్‌కట్ కూడ అన్ని ప్రాంతాలకూ సమానంగా అమలుపరచడం లేదు. ముఖ్యంగా మారుమూల పల్లెటూళ్లలో నోరు లేని రైతులున్న చోట అక్కడ 12 గంటల నుంచి 22 గంటల పవర్‌కట్ అమలు చేస్తున్నారు అధ్యక్షా, ఉన్న ఆ రెండు మూడు గంటలలో కూడ లో ఓల్టేజి వుండటం వల్ల, పంపుసెట్లు పనిలేక మూతపెట్టుకున్న గ్రామాలు చాలా వున్నాయి అధ్యక్షా, మారుమూల పల్లెటూళ్లలో ఈ పరిస్థితులలో ట్రాన్స్‌ఫార్మర్లు రిప్లేస్ చేసి కొత్తవి పెట్టవలసిన అవసరం వుందని మంత్రిగారిని కోరుతున్నాను. ట్రాన్స్‌ఫార్మర్లే కాకుండా సబ్‌స్టేషన్ల విషయంలో కూడ పూర్తిగా కొత్తకొత్త సబ్‌స్టేషన్లు ప్రభుత్వం పెట్టడం లేదు. మా అనంతపురం జిల్లాకు 220 కె.వి. సబ్‌స్టేషను మంజూర్నె 8వ పంచవర్ష ప్రణాళికలో క్లియరెన్సు ఇచ్చినా ఇంతవరకు ప్రారంభించలేదు. దీనికి వారు సమాధానం చెప్పాలి.

Mr. Speaker:- It is not a Demand.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, సబ్‌స్టేషన్ల విషయం ఈ ప్రశ్నకు సంబంధించింది కాదు. వారు వేరే ప్రశ్న వేస్తే జవాబు చెబుతాను. లోటేల్టేజి విషయంలో గౌరవ సభ్యులతో ఎక్కడెక్కడ ఏ ఇబ్బంది వున్నదీ ప్రస్తావిస్తూ నేను వారి అభిప్రాయంతో ఏకీభవించినట్లు చెప్పాను. 40 శాతం ఇబ్బందులున్నాయని చెప్పాను. ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్లు అవసరమో, ఎంత డబ్బు అవసరమో చెప్పాను. Still we have been trying our best to see that the situation is improved. ఇప్పుడు గౌరవ సభ్యులు నాగిరెడ్డిగారు ప్రస్తావించినట్లు వారి జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్ల విషయంలో నాకు వున్నటువంటి వివరాల ప్రకారం. Already in the district of Ananthapur, there has been 5,362 transformers, Shortage of transformers due to overloading is 1,186. మిగతా జిల్లాలలోన్ల యింకా ఎక్కువగా ఉందికాబట్టి ఆ తీవ్రంగా వున్న జిల్లాలు మనవి చేశాను. పరిస్థితి మెరుగుపరచడానికి ఎలక్ట్రిసిటీ బోర్డు చర్యలు తీసుకుంటోంది అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. మోహన్‌రెడ్డి:- అధ్యక్షా, వారు సమాధానం చెబుతూ 34 వేలట్రాన్స్‌ఫార్మర్లు అవసరమని అన్నారు. అది ప్రతిసంవత్సరం కావాలా లేక యిప్పుడున్న బ్యాక్‌లాగ్ 34 వేలా? ఇప్పుడున్న ట్రాన్స్‌ఫార్మర్లు విఫలం వల్ల వేల ఎకరాలు పాడైపోతున్నాయి. పంటలు ఎండిపోతున్నాయి. మోటార్లు చెడిపోతున్నాయి. లక్షల రూపాయలు రైతులు ఈ పంపుసెట్లు చెడిపోవడం వల్ల నష్టపోతున్నారు. ఇంత సీరియస్ విషయం... దాదాపు రాష్ట్రంలో 8 జిల్లాలలో వున్న ఈ తీవ్రతను మినిష్టరుగారు సమాధానం చెబుతూ డబ్బులు లేవనీ చూస్తామని అంటున్నారు. ఏమి చర్య తీసుకుంటారో ఖచ్చితంగా చెప్పండి. మేము ఎందుకు ప్రశ్న వేయాలి?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు మోహన్‌రెడ్డిగారు ఈ 34 వేల ట్రాన్స్‌ఫార్మర్లు యిప్పుడున్న పరిస్థితా లేక రాబోయేదా అని అడిగారు. అది ఈరోజు పరిస్థితి అని మనవి చేస్తున్నాను. మొట్టమొదట నా జవాబులోనే చెప్పాను. This low volatage is attributable to three factors. ఆ 3 ఫ్యాక్టర్స్‌లో సర్వీసు కనెక్షన్లు యిస్తూపోయేది కూడా ఒకటి. దానికి తగ్గట్టుగా ట్రాన్స్‌ఫార్మర్ల లోకేషన్ను విషయం గాని, ఇన్‌స్టలేషను విషయం గాని, సబ్‌స్టేషన్ను విషయం గాని The Board is going on with a phased programme. We have been trying for the external finance also. The main reason is paucity of funds.

9.10 ఉ. 1 శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి):– మంత్రిగారు సమాధానం చెబుతూ కరీంనగర్ జిల్లాలో కరంటు కొరత ఉందని చెప్పారు. నేను ఒక విషయం అడగదలచుకున్నాను. కరంట్ కొరత వలన వందలాది ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోయి వుండడం వలన పంటలన్నీ ఎండిపోయే పరిస్థితి ఉంది. అనేక ట్రాన్స్‌ఫార్మర్స్ కరీంనగర్ జిల్లాలో కాలిపోయినాయి. ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయి, అదనంగా ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్లు అవసరం ఉన్నాయనేదానికి సమాధానం చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ అవసరాన్ని తీర్చడానికి కరీంనగర్ జిల్లాలో 220 కె.వి. లైన్ అవసరం అని చెబుతున్నారు. అటువంటి 220 కె.వి. లైన్ తక్షణం కరీంనగర్ జిల్లాలో యిచ్చేదానికి చర్యలు తీసుకుంటారా?

మిస్టర్ స్పీకర్:– లో ఓల్టేజిని గురించి అడుగుతూ మరల ఇంకో ప్రశ్నలోకి వెళితే ఎట్లా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– కరీంనగర్ జిల్లాలో ఈ యిబ్బంది వున్న సంగతి గౌరవసభ్యులు వ్యక్తపరిచినది నేను అంగీకరిస్తున్నాను. కరీంనగర్ జిల్లాలో 5419 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ వాడబడుతున్నాయి. ఇవికాకుండా ఓవర్‌లోడ్ ట్రాన్స్‌ఫార్మర్స్ 1519 అని గౌరవసభ్యులతో మనవి చేస్తున్నాను. 220 కె.వి. లైన్ గురించి ప్రస్తావించారు. నా దగ్గర ఆ సమాచారం లేదు. దీనిని పరిశీలిస్తాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):– అధ్యక్షా, ఇప్పుడు లోఓల్టేజీ రాష్ట్రమంతా వున్న జాడ్యం. నేను మంత్రిగారిని అడిగేది ఏమిటంటే, ట్రాన్స్‌ఫార్మర్స్ లాసెస్ ఎన్ని వున్నాయి? ఇతర రాష్ట్రాలతో కంపేర్ చేస్తే మన దగ్గర ఏ పరిస్థితి ఉంది? ఇతర సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశాలలో ఇది 60 పర్సంట్ ఉంటే ఇక్కడ 20 పర్సంట్ ఉందనే సంగతి వాస్తవం, సబ్‌స్టాండర్డ్ ట్రాన్స్‌ఫార్మర్స్ వాడడం, రిపేరుకుపెట్టేటు వ్యక్తులమీద ఆధారపడడం వలన తొందరగా పాడైపోవడం, డ్యామేజ్ అయ్యే పరిస్థితి వాస్తవం. ఇది కాకుండా లేటెస్ట్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఇప్పుడు వస్తున్న లేటెస్ట్ టెక్నాలజీతో స్టాండర్డ్ ట్రాన్స్‌ఫార్మర్లు తయారు చేయడానికి చర్యలు తీసుకుంటారా? ఈ ట్రాన్స్‌ఫార్మర్స్ లాసెస్ తగ్గించడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటోంది? రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ద్వారా ట్రాన్స్‌ఫార్మర్స్ ఫెయిల్యూర్‌ను తగ్గించడానికి చర్యలు తీసుకుంటుందా? 34 కె.వి. ట్రాన్స్‌ఫార్మర్స్ లేదన్నారు. దీనిని ఓవర్ రికవరీ కావడానికి ప్రభుత్వం రినోవేషన్ మొబిలైజేషన్‌కు ఏ చర్యలు తీసుకుంటుంది? ఏవిధంగా దీనిని సెల్ఫ్ సఫిషియంట్ ఎలక్ట్రిసిటీ బోర్డు చేస్తుందా? వివరంగా చెప్పాలని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– ట్రాన్స్‌ఫార్మర్స్ లాస్ లేదని – చెప్పడంలేదు· ట్రాన్స్‌ఫార్మర్స్ లాస్ అన్నది యూరోపియన్ స్టాండర్డ్‌తో పోలిస్తే మన ట్రాన్స్‌ఫార్మర్స్ లాస్ ఎక్కువ అనే మాట వాస్తవం· అయితే ఏమి చర్యలు తీసుకుంటారు అన్నారు· 24 గంటల క్రితం ఈ శాసనసభలో ప్రవేశపెట్టిన పవర్‌లిమిట్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ విషయం గౌరవ సభ్యుల దృష్టికి తెస్తున్నాను· We have to see the borrowing limit of the Electricity Board. Previously, it was confined to Rs. 1600 crores. Yesterday only we have taken the consent of this House by way of a motion for enhancing it to Rs.2600 crores. అని గౌరవ సభ్యులతో మనవి చేస్తున్నాను·

شری محمد امان اللہ خان :۔ جناب اسپیکر صاحب شہر حیدرآباد آندھراپردیش کا واحد خلاف ہے۔ یہاں پر بھی لو اوٹیج کا مسئلہ ہے۔ اے پی ایس ای بی ہر سال حیدرآباد کے Development and development and improvement کہہ کر کچھ بجٹ نکالتے تھے۔ لیکن اس سال improvement کیلئے بجٹ میں ایک پیسہ بھی نہیں رکھے ہیں۔ جس کی وجہ سے اے پی ایس ای بی کے عہدیداروں کو جب بھی ہم کہتے ہیں ٹرانسفارمر ڈالنے کیلئے تو اس کے ممبر، چیرمن اور کسی عہدیدار کو تو بالکل صاف کہتے ہیں کہ منسٹر صاحب کے خاص احکامات ہے کہ development and improvement کیلئے کوئی بجٹ نہیں ہے اسلئے کوئی کام نہیں کرنا چاہئے۔ کیا یہ صحیح ہے۔

مسٹر اسپیکر :۔ ویسا تو کچھ نہیں رہتا۔

శ్రీ ఎం· రఘుమారెడ్డి:– టెక్నికల్ క్వశ్చన్‌కు కూడా అదే సమాధానం యిస్తే ఎట్లా?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అధ్యక్షా, హైదరాబాద్ సిటీలోను, రంగారెడ్డి డిస్ట్రిక్టులో కూడా గౌరవసభ్యులకు తెలసు· ఇది మెట్రోపాలిటన్ జోన్· క్రిందకు వస్తాయి· మిగతాచోట్లతో కంపేర్ చేస్తే ఓవర్‌లోడ్ లేని మాట వాస్తవం· మిగతా ప్రాంతాలతో పోలిస్తే ఈ ప్రాంతం కొంత మెరుగ్గానే ఉందని చెప్పక తప్పదు· ఎందుకంటే హైదరాబాద్‌లో 3750 ట్రాన్స్‌ఫార్మర్స్ ఉన్నాయి· ఓవర్‌లోడ్ 36 ట్రాన్స్‌ఫార్మర్స్ రంగారెడ్డి డిస్ట్రిక్ట్‌లో 4972 ట్రాన్స్‌ఫార్మర్స్ ఉన్నాయి· ఓవర్‌లోడ్ 895 ట్రాన్స్‌ఫార్మర్లు· టోటల్ మెట్రోపాలిటన్ జోన్‌లో 931 ట్రాన్స్‌ఫార్మర్లకు ఓవర్‌లోడ్ ఉంది· దీనిని కూడా ఇంప్రూవ్ చేయడానికి చర్యలు తీసుకుంటాము· ఉన్న యిబ్బంది· ఇప్పుడు రఘుమారెడ్డిగారు ప్రశ్న వేసిన దానికి నేను చెబితే వాళ్లకు బాధ కలుగుతుందని చెప్పలేదు· దీనికి కారణం కొంతకాలం క్రితం ఎలక్ట్రిసిటీ బోర్డు విషయంలో, విద్యుచ్ఛక్తి విషయంలో అశ్రద్ధ వహించి, డబ్బు ఖర్చుపెట్టకుండా, జనరేషన్ ఇంప్రూవ్ చెయకుండా నిర్లక్ష్యం చేసినదాన్ని వారు ఈ సందర్భంగా మర్చిపోతున్నారని, దాని ప్రభావం వల్లనే ఇటువంటి దుష్ట పరిణామం కలిగిందని తెలియజేస్తున్నాము· ఈరోజు ఇంప్రూవ్ చేయడానికి మా శాయశక్తులా కృషిచేస్తామని మనవిచేస్తున్నాను·

شری محمد امان اللہ خان :۔ حیدرآباد شہر کیلئے آپ نے کیا بجٹ رکھا ہے۔

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అయినంతలో ఇంప్రూవ్ చెయడానికి ప్రయత్నం చేస్తాము. అమానుల్లాఖాన్‌గారు ఏదన్నా చెప్పదలచుకుంటే నేను వారితో ప్రత్యేకంగా మాట్లాడుతాను. ఏమన్నా ఉంటే తప్పకుండా చూస్తాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిచ్చంద్రపురం):– మంత్రిగారు అనేక రకాలయిన సమాధానాలు యిస్తున్నారు. మేము మంత్రిగారిని అడిగేది, ఈ ప్రశ్న తాలూకు ఉద్దేశ్యం ఏమిటంటే, లో వోల్టేజి అంటే సర్వీసుకు సంబంధించింది ఎవరయినా సరే ఇండస్ట్రియల్ సర్వీసుగానీ, అగ్రికల్చర్ సర్వీసుగాని, హౌస్ సర్వీసుగానే తీసుకొని లీగల్ ఫార్మాలిటీస్ చేసిన తరువాత మాకు తక్కువ వోల్టేజి వచ్చింది, రెస్పోర్ చేయమని ప్రశ్న. దానికి పరిశీలించి, ఇంప్రూవ్ చేస్తాము అని అంటే అర్థం ఏమిటి? లీగల్‌గా మేరు అన్ని చార్జీలు కట్టించుకున్న తరువాత మాకు అంత పవర్ యివ్వలేకపోతున్నారు. పవర్ పెయిల్యూర్ గురించి మేము అడగడం లేదు. మీకు సంబంధించింది. లోవోల్టేజి వస్తుందని ఎక్కడనుంచి ఫిర్యాదు వచ్చినా నిముషాల మీద రెస్పోర్ చేయాలి. పవర్ యిస్తున్నారా లేదా? పవర్ లేకపోతే యివ్వడం మానివేయండి. కాబట్టి మీద్వారా మంత్రిగారికి మనవి చేసేది ఏమిటంటే, ఏ ప్రాంతంలో అయినాసరే లోవోల్టేజి వస్తే యుద్ధప్రాతిపదిక మీద ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టి రెస్పోర్ చేస్తారా లేదా అని సూటిగా అడుగుతున్నాను.

9.20 ఉ. శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, ఎక్కడ ట్రాన్స్‌ఫార్మరు. ఫెయిల్యూర్ అయినా కూడా, కొన్ని ఇబ్బందులవల్ల, కొంచం అలస్యమ్మైనా కూడా, దాని విషయంలో తగిన శ్రద్ధ తీసుకొని రెండు లేదా మూడు రోజుల లోపల చర్య తీసుకొంటామని గౌరవసభ్యులతో మనవి చేస్తున్నాను. ఎక్కడ కూడా కాని ఆ పరిస్థితి ఉంటే, మా దృష్టికి రండని గౌరవ సభ్యులతో మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– దీని తరువాత వున్న రెండు ప్రశ్నలు వాయిదావేయడమ్మైనది. —

ఎ.పి.ఎస్.ఇ.బి. సర్వీసు ఛార్జీలను వసూలు చేయుట

85—

*5500– సర్వశ్రీ టి. పురుషోత్తమరావు (వరంగల్లు), పి. శంకరరావు, ఎన్. రామకిషన్‌రావు:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎ.పి.ఎస్.ఇ.బి., వినియోగదారుల నుండి వినియోగ ఛార్జీలనిమిత్తం ప్రతినెల రూ. 2/– చొ.న వసూలు చేస్తున్న విషయం వాస్తవమేనా; అయినచో, ఎట్టి సర్వీసును అందించినారు; హైదరాబాదు నగరంలో గత 2 సంవత్సరాలలో ఎంత సొమ్ము వసూలు చేశారు;

(ఆ) ఎ.పి.ఎస్.ఇ.బి., రీడింగులను తీసికొనడం, వినియోగదారులను ప్రతినెలా బిల్లులు ఇవ్వడం చేయనపుడు సదరు మొత్తాన్ని ఏ కార్యంనిమిత్తం ఖర్చు చేశారు?

ముఖ్యమంత్రి తరఫున న్యాయశాఖ మంత్రి (శ్రీ డి·కె· సమరసింహారెడ్డి):– (అ) ఫ్యూజ్ ఆఫ్ కాల్స్‌కు, హాజరవడానికి, మీటరు రీడింగులను తీసుకోవడానికి, బిల్లులు జారీ చేయడానికి, మొత్తాలను వసూలు చేయడం మొదలగువాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ అమలులోవున్న టారిఫ్ ప్రకారంగా, వినియోగదారు ఛార్జీల నిమిత్తం ఎల్·టి· డొమెస్టిక్ కేటగిరీ వినియోగదారు నుండి నెలకు రూ· 2/– ల చొప్పున వసూలు చేస్తున్నది· హైదరాబాదు నగరంలో గత 2 సంవత్సరాలలో రూ 48·58 లక్షల మొత్తాన్ని వసూలు చేయడం జరిగింది·

(అ) ఈ కార్యాలయ నిమిత్తం నియమించబడిన సిబ్బందిపై ఈ మొత్తాన్ని ఖర్చు చేయడమవుతున్నది·

శ్రీ టి· పురుషోత్తమరావు:– అధ్యక్షా, ఏ – కు సమాధానం చెబుతూ, మీటర్ రీడింగ్‌లకు సమాధానం చెప్పినారు· మీటర్ రీడింగు రెగ్యులర్‌గా చేయకుండా, స్లాబ్ రేట్ మీద బిల్లులు వసూలు చేస్తున్న మాట వాస్తవమేనా? ఆ శ్లాబ్ రేటు మీద వసూలు చేస్తున్న ఎక్కువ మొత్తం – దీనిని రిఫండ్ చేయని మాట వస్తవమేనా? రిఫండ్ చేయకుండా ఉన్నటువంటి డబ్బు వచ్చే బిల్లులో కూడా సక్రమంగా ఎడ్జస్ట్ చెయ్యకుండా ఉన్న విషయం మా దృష్టికి వచ్చింది·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అధ్యక్షా, శ్లాబ్ రేట్ విషయంలోపల ఇంతకుముందు ఏమున్నా, ఇప్పుడుమటుకు, ఈ మీటర్ రీడింగు మూడు మాసాలకు ఒకసారి అయినా చేయించాలనేటటువంటి ఉద్దేశ్యంతో ఈ యొక్క రెండురూపాయలు వసూలు చేయాలనేటటువంటి కార్యక్రమం చేపట్టబడింది· అధ్యక్షా ఇది·· More due to shortage of stock, in some cases it was not possible to adhere to dates prescribed for taking the metre readings· కుగాను ఈ అందుకొరకుగాను ఈ డబ్బును వసూలు చేసి, దీని ద్వారా, అదనంగా కొంతమంది సిబ్బంది ఖర్చును భరిస్తూ, దీని ద్వారా ఈ యొక్క బిల్లులు సక్రమంగా వసూలు చేసి వసూలుచేయబడిన మొత్తాన్ని ఫ్యూజ్ కాల్స్ అటెండ్ కావడానికి కావలసినటువంటి దానికిని చేపట్టడం జరిగింది· అని గౌరవసభ్యులతో మనవి చేశాను అధ్యక్షా, ఇప్పుడు ఎడ్జస్ట్‌మెంట్ ఏమంత ఉంటుందో రెగ్యులర్ ప్రాసెస్ జరుగుతూ ఉంటుంది· దాని ప్రకారం ఇంతవరకు, ఎవరైనా స్లాబ్ రేట్ ప్రకారం కట్టినట్లయితే దీని ప్రకారం మీటర రీడింగు ఉన్నట్లయితే, ఎక్కువ తక్కువలు ఎలక్ట్రిసిటి బోర్డులో జరుగుతూనే ఉంది· అని గౌరవసభ్యులతో మనవి చేస్తున్నాను·

శ్రీ పి· శంకరరావు:– అధ్యక్షా, ఇప్పుడు సర్వీసు ఛార్జెస్ ఎంత అయితే కలెక్టు చేస్తున్నారో, అధ్యక్షా ఎలక్ట్రిసిటీ బోర్డు వారు కన్‌స్యూమర్‌కు ఏమి సర్వీసెస్ రెండర్ చేస్తున్నారో మంత్రిగారిని అడుగుతున్నాను మీ ద్వారా, పాత పద్ధతిలో ఉంటున్న పద్ధతి, ఎవిరీ మంత్ తీసుకునే పద్ధతి – అది చాలా మంచి పద్ధతి – ఇది, అధ్యక్షా, సంవత్సరానికి ఒకేసారి తీసుకోవడంవల్ల కన్‌స్యూమర్‌కు చాలా డిఫికల్ట్ అయి, ఒకటేసారి పే చేయ్యడం కష్టం అవడంవల్ల కరెంటు కట్ చేయడం కూడా కష్టం అధ్యక్షా, అంతే

కాకుండా అధ్యక్షా, ఒకటి – ఫ్రీక్వెంట్ ఓల్టేజ్ వల్ల మీటర్‌లు కాలిపోతూ ఉన్నాయి. ఈ మీటర్స్ కాలిపోతే దానిని రీప్లేస్‌మెంట్ చేసే విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటుందో మంత్రిగారిని అడుగుతున్నాను. ఫ్లక్చుయేషన్స్‌వల్ల మీటర్లు కాలిపోతే ప్రభుత్వమే భరించాలి అధ్యక్షా.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, మీటర్ కాలిపోవడానికి, దీనికి సంబంధం అయితే లేదు కాని దీనికి మాత్రం ఒకటి చెప్పాలి అధ్యక్షా—.

1. మీ ఫ్యూజు కాలిపోతే, ఫ్యూజు పెట్టడం కేడా, సర్వీస్. 2. సక్రమంగా బిల్లు ఇప్పించడం కూడా సర్వీస్. 3. మీ మీటర్ రీడింగు సక్రమంగా ఉందా లేదా అనేది నోట్ చేసుకొని తద్వారా బిల్లు సక్రమంగా అందించడం మూడో సర్వీసు. 4. డబ్బు వసూలు చేయడం నాలుగో సర్వీసు. ఈ నాలుగు సర్వీసులు ఎలక్ట్రిసిటి బోర్డు ఖచ్చితంగా ఇస్తూ ఉన్నదని నేను మనవి చుస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):– డబ్బులు పుచ్చుకోవడం ఎలక్ట్రిసిటి బోర్డు సర్వీసా అధ్యక్షా...

శ్రీ ఎన్. రామకృష్ణారావు:– మా తాలూకాలో ఒక కోఆపరేటివ్ సొసైటీ మంజూరు చేయబడింది. గత 5 సంవత్సరాల క్రింద ఆ సొసైటీ రద్దు చేయబడింది. రద్దు చేయబడిన తరువాత బోర్డు ఇంతవరకు కూడ కనెక్షన్లు ఇవ్వడంలేదు. బోర్డు ద్వారా ఈ రోజు ఆ సొసైటీ ఫార్మ్ చేసిన తరువాత లక్ష రూపాయలు ఖర్చు పెట్టిందట. సబ్ స్టేషన్ అడిగితే సబ్ స్టేషన్ ఇస్తారట. లో వోల్టేజీ, హై ఓల్టేజి వల్ల మీటర్లు కాలి పోతున్నాయి. సబ్ స్టేషన్ లేక ఇబ్బంది పడుతున్నారు. మాకు సబ్ స్టేషన్ కావాలని 4 సంవత్సరాల నుండి అడుగుతున్నాను. ఫండ్స్ ఇవ్వడంలేదు. అటు సొసైటీ, కౌన్సిల్ చేశారు ఇటు బోర్డువారు కూడా ఏదైనా చర్య తీసుకొని సమాధానం చెప్పాలని అడుగుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యుల అవేదన అర్థం చేసుకొన్నాను. దురదృష్టవశాత్తు, దానికి ఈ ప్రశ్నతో సంబంధం లేదు. దానికి ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే, సమాధానం చెబుతాను.

నెల్లూరు జిల్లాలో కావలి, కనుపూరు కాలువపై చేసిన ఖర్చు

86—

*5562—సర్వశ్రీ మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్), డి. చినమల్లయ్య, జి.యాదగిరిరెడ్డి (రామన్నపెట), సి.వి. శేషారెడ్డి (సర్వేపల్లి), యమ్. మహీధర్ రెడ్డి (కందుకూరు), వి. నారాయణరావు (మునుగోడు), కె. రాములు (ఇబ్రహింపట్నం), కె. బిక్షం (బుర్గంపహాడ్), పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నెల్లూరు జిల్లాలో కావలి, కనుపూరు కాలవపై ఇంతవరకు చేసిన ఖర్చు ఎంత;

(ఆ) సదరు కాలువను పూర్తి చేయుటకు ఎంత డబ్బు అవసరము;

(ఇ) ఆ కాలువ పని ఎప్పటిలోగా పూర్తి అవుతుంది?

ముఖ్యమంత్రి తరఫున వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి (శ్రీ కె· రోశయ్య):– (అ) కావలి కాలువపై రూ· 1395·957 లక్షల మొత్తాన్ని, కనుపూర్ కాలువపై రూ· 1321·00 లక్షల మొత్తాన్ని ఇంతవరకు ఖర్చు పెట్టడం జరిగింది·

(ఆ) కావలి కాలువ నిర్మాణపు పని పూర్తి చేయడానికి రూ· 1342·613 లక్షల మొత్తము, కనుపూర్ కాలువ నిర్మాణపు పని పూర్తి చేయడానికి రూ· 518·00 లక్షల మొత్తము అవసరమవుతుంది·

(ఇ) పంపిణీ వ్యవస్థతోసహా కావలి కాలువ పని 1994–95 చివరినాటికి పూర్తి అవుతుంది· కనుపూర్ కాలువ పని 1995, జూన్ నాటికి పూర్తి అవుతుంది·

శ్రీ డి· చినమల్లయ్య:– ఈ కాలువల పనిని ఎప్పుడు ప్రారంభించారు· ఇంత వ్యయం రావడానికి గల కారణాలు ఏమిటి? దీనికి క్లైమ్ లిమిట్ ఏమి పెట్టారు· దీనిని ఏ కాంట్రాక్టర్ తీసుకొని పూర్తి చెయ్యడానికి సిద్ధంగా ఉన్నారు· ఏనాటికి పూర్తి చేస్తారు·

శ్రీ కె· రోశయ్య:– నాదగ్గర ఉన్నటువంటి సమాచారం ప్రకారం మామూలుగా యాబ్జెక్ట్ షెడ్యూల్ జరుగుతూ ఉన్నట్లుగా ఉంది· ఒకటి· రెండోది· ఒరిజినల్‌గా కంటెంప్లేట్ చేసినట్లుగాను పనులన్నీ సాగుతున్నాయి అనేది రెండోది· ఈ సంవత్సరం బడ్జెట్‌లో నోమశిల ప్రాజెక్టు కోసం 10 కోట్ల రూపాయలు ప్రొవైడ్ చేస్తే దానిలో నుంచి కావలి కెనాల్‌కు 2 కోట్లను కేటాయించడం జరిగింది· అలాగే కనుపూరు కెనాల్ కోసం ప్రత్యేకంగా 90 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది· ఇప్పుడు కావలి కెనాల్ మెయిన్ లెంగ్త్ ఆఫ్ ది ఛానల్ ఈజ్ 67·5 మెయిన్ కెనాల్ దగ్గర ఇన్ కంప్లీట్‌గా ఉన్న వర్క్ అంతా పూర్తి అయినది· జాప్యం ఏమి లేదు· నా దగ్గర ఉన్నటువంటి సమాచారం ప్రకారం పని పూర్తి చేయడానికి వీలవుతుంది·

శ్రీ జి· యాదగిరిరెడ్డి:– అధ్యక్షా, కావలి, కనుపూరు కాలువల నిర్మాణం స్తంభించడం, తక్కువ నీటి సప్లయి వల్ల పంట దెబ్బ తినడం అనే సమస్య ప్రభుత్వం దృష్టికి వచ్చింది· మన రాష్ట్రంలో రోజురోజుకి ఆహారోత్పత్తి తగ్గిపోతువుంది· ఈ నీటి సప్లయి వల్ల రైతులకు ఆహారోత్పత్తి పెంచడానికి అవకాశం కలుగుతుంది· ఇది 1985 వరకు పూర్తిగా అన్నారు కాబట్టి, త్వరగా పూర్తి చేసి రైతులకు సేద్యానికి అవకాశం కల్పిస్తున్నారా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను·

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, పని స్తంభించడం గాని, పంటలకు నష్టం గాని కాదు· అయకట్టులను స్టెబిలైజ్ చేయడానికి టాంక్స్ ఉంటే, ఉదాహరణకు తీసుకుంటే,

కావలి కెనాల్‌కు సంబంధించినంతవరకు, 52 టాంకుల్లో స్టెబిలైజేషన్‌కోసం, ఖరీఫ్ క్రాప్‌కు 24వేల ఎకరాలకు ఇవ్వాలని లక్ష్యం· ఇలాగే కనుపూరు కాలువక్రింద ఉన్నటువంటి టాంక్స్ ద్వారా వాటిని స్టెబిలైజ్ చేసి వాటర్ ఇవ్వాలనేది స్కంభించడం కాదు· ఏమైనప్పటికి కూడ, ఇప్పుడు నేను చెప్పినటువంటి షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తి చేసేదానికి తప్పనిసరిగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది·

శ్రీ సి·వి· శేషారెడ్డి:– కనుపూరు కాలువలోని భాగమైన తిక్కవరప్పాడు బ్రాంచి కెనాల్ ఎప్పటిలోగా సమగ్రంగా పూర్తిచేస్తారు?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ఈ కాలువ పని అంతా పూర్తి అయినది ఎక్సెప్ట్ బ్రిడ్జి అన్ ఎన్·హెచ్ – 5· అంతే తప్ప అంతా అయినది· ఆ బ్రిడ్జి నిర్మాణం కూడా చేపట్టడానికి ప్రభుత్వం కార్యక్రమం తీసుకుంది· డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ 1995 నాటికి కంప్లీట్‌గా పూర్తి చేయబడతాయి· బ్రిడ్జి పని కూడా, టేకప్ చేస్తాము·

శ్రీ ఎం· మహీధర్‌రెడ్డి:– అధ్యక్షా, కావలి, కనుపూరు కెనాల్ ఒరిజినల్ ప్లాన్ ప్రకారం ప్రకాశం జిల్లాలో కందుకూరు కాన్‌స్టిట్యుయేన్సీలో కొన్ని భాగాలకు నీటి పారుదల అందించేదానికి అధ్యక్షా, ఈ కార్యక్రమం ప్రకాశం జిల్లాకు సంబంధించిన గ్రామాలకు ఎప్పుడు పూర్తి చేస్తారు· ఏ రకంగా, దేనివల్ల, ఏ ఏ చెరువులు, గ్రామాలు లబ్ధి పొందుతాయో, మంత్రిగారు వివరణ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను·

శ్రీ కె· రోశయ్య:– కనుపూరు కెనాల్‌కి చెందిన సమాచారం నా దగ్గర లేదు· అధ్యక్షా, కనుపూర్ గ్రామం ఏరియాలో ఉన్నటువంటి గ్రామాలకు ప్రయోజనం కలుగుతుందా అనేది, నా దగ్గర సమాచారం లేదు·

30 శ్రీ వి· నారాయణరావు:– ఈ కావలి కెనాల్, సోమశిల ప్రాజెక్టు క్రిందుంది· మీడియం ఇరిగేషన్ క్రింద ఉంది· అందువల్ల సమన్వయం (కోఆర్డినేషన్) లేకుండా ఉంది· ఇవన్నీ సోమశిల ప్రాజెక్టు పరిధిలోకి తీసుకువస్తేనేగాని కనుపూర్ కెనాల్‌ని అది ఇంప్రూవ్ అవ్వడానికి అవకాశం లేదు· కెనాల్ అంతా సిల్ట్‌అప్ అయ్యింది· గాని సోమశిల ప్రాజెక్టు అంటే మేజర్ ఇరిగేషన్ క్రింద తీసుకురావడానికి ప్రభుత్వం ఏమయినా పరిశీలిస్తుందా అన్నది ఒక విషయం – రెండవది ఏమంటే, సోమశిల ప్రాజెక్ట్‌కి 10 కోట్ల రూపాయలు కేటాయించామని చెబుతున్నారు· సోమశిల ప్రాజెక్ట్ డాం పూర్తి అయ్యింది· ఎక్విజిషన్ చేయాల్సిన పరిస్థితి ఉందా? దీనికి తోడు కనుపూర్ కెనాల్ నార్త్ కెనాల్, సౌత్ కెనాల్ ఇన్‌కంప్లీట్‌గా ఉన్నాయి· అంతా పూర్తి చేయడానికి అదనంగా 100 కోట్ల రూపాయలు మీరు ఖర్చు పెడితేగాని ఆ ప్రాజెక్ట్ సమగ్రంగా పూర్తి చేయడానికి అవకాశం లేదు· ఈ సంవత్సరం పరి కోట్ల రూపాయలు ఇస్తామని చెప్పారు· పది కోట్ల రూపాయలు ఇస్తే యింకా ఎన్ని సంవత్సరాలకు ఈ సోమశిల ప్రాజెక్ట్ పూర్తి అవుతుంది? ఎన్ని సంవత్సరాలకు ఈ కావలి కెనాల్ పూర్తి అవ్వడానికి అవకాశం ఉంటుంది? ఇది అంతా వివరంగా ముఖ్యమంత్రిగారు చెప్పాలిని మీ ద్వారా కోరుకుంటున్నాను· ఈ సంవత్సరం పది కోట్ల రూపాయలు ఇస్తే, కావలి కెనాల్‌కి, అదే మాదిరిగా వార్ కెనాల్‌కి, రెండు కోట్ల రూపాయలు ఇస్తే, సౌత్ కెనాల్‌కి 2 కోట్ల రూపాయలు ఇస్తే, ఎప్పుడు ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుంది? ఎప్పుడు నీరును ఈ ప్రాంతానికి మీరు అందిస్తారు? అది అంతా వివరంగా చెప్పాలని మీ ద్వారా కోరుకొంటున్నాను·

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, మొట్టమొదట కావలి కెనాల్ మేజర్ ఇరిగేషన్ క్రింద, కనుపూర్ కెనాల్ మీడియం ఇరిగేషన్ క్రింద ఉన్న మాట వాస్తవం· ఈ రెంటినీ మేజర్ ఇరిగేషన్ క్రిందకు తీసుకువచ్చేదానికి ఉన్నటువంటి అవకాశం పరిశీలించమని తప్పకుండా చెబుతాను· రెండవది ఏ ప్రాజెక్ట్ తీసుకొన్నా కూడా, మన దగ్గర అక్కడ ఉన్న నిధులు, పరిస్థితులూ చూడాలి· రెండూ సమన్వయం చేసుకుంటూ నడవవలసిన అవసరం ఉంది· ఈ నోమశిల ప్రాజెక్ట్ త్వరితంగా పూర్తి చేయాలని గౌరవనీయులయినటువంటి సభ్యుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకుంది· అదే ఆవేదన ప్రభుత్వానికి ఉన్నప్పటికీ, నిధుల కొరత ఒకటి ఉంటుంది· అందుకే వితౌట్ డీస్ డిఫికల్ట్స్ ఈ సంవత్సరం 10 కోట్ల రూపాయలు ప్రొవైడ్ చేయగలము, చేద్దాము· త్వరగా వీలున్న సాధ్యమయినంత త్వరలో మరి ఇది పూర్తి చేస్తే, ఖర్చు అయిపోదు· ఇంకా ఏమయినా అవకాశం ఉంటుందా? అదనంగా నిధులు ఇవ్వడానికి అని పరిశీలన చేయిస్తాము·

శ్రీ యస్· వెంకటరత్నంనాయుడు (రాపూరు):– అధ్యక్షా, కనుపూర్ కెనాల్ పూర్తిగా నా కాన్స్టిట్యుయన్సీలో ఉండేది· దీనికి ఇప్పుడు రెండు ఇబ్బందులు ఉన్నాయి· ఒకటి కాలువ పని పూర్తి కావాలి, అది ఒక విధంగా ఫారెస్ట్ వాళ్ల పర్మిషన్ కావల్సింది కొంత అటు నేషనల్ హైవే కట్ చేసి అక్కడ బ్రిడ్జ్ చివరిదాకా తీసుకువెళ్లాలి తిప్పలపాడు దాకా· ఆ కాలువ గొడవపెన్న అది అట్లాగే వుండి పోయింది· గత సంవత్సరంలో అధికంగా వర్షాలు పడడం కారణంగా, ఈ కాలువకు అనేక దగ్గరలో బ్రీచ్‌లు పడ్డాయి· ఆ బ్రీచెస్ ఇప్పటివరకూ క్లోజ్ చేయలేదు· అప్పుడు కొంత సిల్ట్ అప్ అయ్యింది· ఆ కాలువ సిల్ట్ ఇంతవరకూ క్లియర్ చేయలేదు· దాని చేత గత సంవత్సరం కూడా ఏడూ, ఎనిమిది వందల ఎకరాలలో చివరలో ఉన్న పొలం ఎండిపోవడం జరిగింది· ఇప్పటికయినా కాలువ పరిస్థితి ఏదో విధంగా దాన్ని వెంటనే చర్య తీసుకొని సిల్ట్ క్లియర్ చేసి దానికి ఏదయినా మిషనరీ ఏర్పాటు చేస్తే తప్ప, దానికి క్లియర్ చేయడం ఒక వైపు, రెండవది కావలసిన నీరు, ఇది కంప్లీట్ చేయడం ఒక వైపు· రెండూ ఉన్నాయి· కావలసినంత నీరు సోమశిలలో ఉంది· రైతులకు కరువు తీర్చే అవకాశాలు ఉండి కూడా ఈ లాప్సెస్ వల్ల జరగకుండా పోతుంది· దీనిపై వెంటనే చర్య తీసుకుంటారా? ఏ చర్య తీసుకుంటారని?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ఐ విల్ అస్క్ ది ఆఫీసర్స్ టు లుక్ ఇన్‌టూ ఇట్·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– ఇంతవరకూ కావలి మీద సుమారు 14 కోట్ల ఖర్చు పెట్టారు· కనుపూర్ కెనాల్ మీద సుమారు 14 కోట్ల ఖర్చు పెట్టారు? కనుపూర్ కెనాల్ మీద సుమారు 14 కోట్ల ఖర్చుపెట్టాము ఏ స్థాయిలో ఉన్నదీ? కనీసం ఆ యొక్క కెనాల్ త్రవ్వుతున్నారా? లేకుంటే పరిపాలనా వ్యవహారాల క్రింద ఖర్చు అయినాయా? స్పష్టంగా మంత్రిగారు చెప్పవలసి ఉంది· తరువాత ఈ కెనాల్ పూర్తి చేసేందుకు 18 కోట్ల కావాలి, ఒకదానికి ఐదు కోట్ల కావాలని అయినప్పుడు, ఇది ఇది పూర్తి అవుతుంది, కాబట్టి చాలా ముఖ్యమయ్యింది ఇది· తొందరగా, ఈ పైసలు కొద్ది పైసలే కాబట్టి కాబట్టి కెనాల్ త్రవ్వేందుకు ఈ బడ్జెట్‌లో పూర్తిగా దానికి అవసరమయ్యే డబ్బు కేటాయించేందుకు దాన్ని పూర్తి చేసేందుకు మీ ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటోందో చెప్పగలుగుతారా? ఇప్పుడు ఖర్చు పెట్టిన కెనాల్స్ ద్వారా ఎన్ని ఎకరాలు సేద్యం అవుతుంది? ఆ వివరాలు చెబుతారా?

మిస్టర్ స్పీకర్:- మీకు స్పష్టంగా అర్థమయ్యింది అనుకుంటాను?

శ్రీ కె. రోశయ్య:- నాకు అర్థం అయ్యింది అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- స్పష్టంగా జవాబు చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:- వారు చెప్పినటువంటి డబ్బు మొత్తం ఈ బడ్జెట్‌లో కేటాయించే అవకాశం ఒక్క ప్రభుత్వం చేతుల్లో లేదు, శాసనసభ్యులు యావత్తూ ఆలోచించవలసిన విషయం. అన్-గోయింగ్ ప్రాజెక్ట్స్ మొత్తం మీద మనకు ఎస్టిమేట్స్ వస్తే, మనకున్న రిసోర్సెస్. రిక్వయిర్‌మెంట్స్‌కి సంబంధం లేదు. ఊరికే తమకు ఉదాహరణ మనవి చేస్తున్నాను. దీనికి కూడా అలాగే చెప్పాము చేస్తామని కాదు. 1955లో ప్రారంభమయిన నాగార్జునసాగర్ ప్రాజెక్టును యింకా ఇప్పటికీ కూడా పనులు సాగుతూనే ఉన్నాయి. కాబట్టి మనకు అనేకరకాలయినటువంటి నీటి వనరులు ప్రాజెక్టులు తీసుకొన్న కారణంగా వాటి రిక్వయిర్‌మెంట్స్ పెద్ద ఎత్తున కావలసి ఉంది. ఆ రిక్వయిరిడ్ రిసోర్సెస్ మొబిలైజేషన్‌కి ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నా, దాని ఖర్చుకు తగినంతగా మనము మొబిలైజ్ చేయలేక పోతున్నాము. మనకు ఉన్నటువంటి రిసోర్సెస్‌లో ఏ ప్రాజెక్ట్‌కు ఏ సంవత్సరంలో అవసరాలు దృష్టిలో పెట్టుకొని చేయవలసి ఉంటుంది. దానికి తోడుగా వారు ఒక్క మాట అడిగారు. ఏ పని ఎంతవరకూ పూర్తి అయ్యింది? ఏమిటి అన్నది కొంచెం డిటైల్‌గా ఉంది. మరి అనుమతిస్తే చదివి వినిపిస్తాను.

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు):- అధ్యక్షా, మంత్రిగారు 1995లో కావలి, కనుపూర్ కాలువలు పూర్తి అవుతాయని చెప్పారు. కాని ఎలొకేషన్ చూస్తే, కావలి కెనాల్‌కు రెండు కోట్లు ఈ సంవత్సరం ఇచ్చారు. మరి ఈ లెక్కను తీసుకొంటే ఇంకా ఏడు సంవత్సరాలు కావాలి అది పూర్తి కావాలంటే, అలాగే కనుపూర్ కెనాల్ కూడా కోటి రూపాయల లోపల ఇచ్చారు. మరి దానికి కూడా యింకా అరు సంవత్సరాలు కావాలి. ఏ రకంగా మంత్రిగారు మరి ఏ లెక్కన మంత్రిగారు చెబుతున్నారు. 1995లో ఇది కంప్లీట్ అవుతుందని? అలాగే, నోమశిల ప్రాజెక్టుకు ఇంకా వంద కోట్ల నిధులు అవసరం ఉంది. ఆ ప్రాజెక్టు ప్రారంభించి 18 సంవత్సరాలు అయ్యింది. అది కంప్లీట్ కావాలంటే ఈ రకంగా 20 సంవత్సరాలు, 30 సంవత్సరాలు ... కాకపోతే దీనివల్ల వచ్చే ఫలితం అటు రైతులకూ, ఇటు ప్రజలకూ, ఇటు వచ్చే ప్రభుత్వాలకు కానివ్వండి ఏ విధంగా అందుబాటులో ఉంటుంది. నోమశిల ప్రాజెక్టుకు ఇచ్చిన పది కోట్లలో ఈ కెనాల్‌కు రెండు కోట్లు ఇస్తే, జీతాలకు మూడు కోట్లు పోతే మరి పని చేసేదేమిటి, ఏమి చేస్తారు, పని ఎప్పటికి ఈ నోమశిల ప్రాజెక్ట్ కంప్లీట్ అవుతుంది? మంత్రిగారు దీని మీద వివరంగా చెప్పాలి మరి? కావలి, కనుపూర్ కెనాల్ 1995లో పూర్తి చేస్తాము అన్నారు. మరి నిధులు కేటాయింపు చూస్తే ఇది 6, 7 సంవత్సరాలకుగానీ పూర్తి అయ్యే పరిస్థితి లేదు. దీని మీద ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకొని ఈ ప్రాజెక్టు కంప్లీట్ అయ్యేటట్టు చూడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- వారికి తెలియని విషయం కాదు, నేను ఇందాక చెప్పవలసిన మాట రిపీట్ చేయవలసిన అవసరం లేకుండానే నేను మనవి చేసేది ఏమంటే, ఏ ప్రాజెక్ట్

వర్క్ తీసుకొన్నా మనకు ఒక ప్రోగ్రామ్ ఉంటుంది· ఇది ఇంతలో పూర్తి చేయాలి, ఈ వాల్యూ ఉంటుంది, అవుతుంది· ఈ సంవత్సరం ఇంత తెచ్చాము· ఈ సంవత్సరం ఇస్తే రెండు కోట్లు మరి మిగిలిన డబ్బును మిగిలిన నాలుగు, ఐదు సంవత్సరాల పిరియడ్‌లో అంటే యాస్ పర్ షెడ్యూల్ పూర్తి చేయించడానికి ప్రభుత్వం సకల విధాల ప్రయత్నం చేసి, అవసరమయితే ఇంకొంచెం పెంచుకొని మన రిసోర్సెస్ మొబిలయిజేషన్‌ను కోసం అవకాశం కలిగినపుడు పూర్తి చేయాలనే లక్ష్యంతోనే నడుస్తున్నామనే మాట తెలియజేస్తున్నాను·

Mr. Speaker:- Question No. 6466 (87) is postponed at the requst by the Member.

సాగునీటి ప్రాజెక్టులకు యన్·ఆర్·ఐ·ల బాండ్లు

88-

*4591- సర్వశ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కె·ఆర్· సురేష్‌రెడ్డి, జి·నాగిరెడ్డి, పి· జయపాల్, సిహెచ్· విద్యాసాగరరావు, బి· బాల్‌రెడ్డి, బూరగడ్డ వేదవ్యాస్ ఎన్· చంద్ర బాబునాయుడు:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సాగునీటి ప్రాజెక్టులు, తెలుగుగంగ, శ్రీశైలం ఎడమగట్టు కాలవ మొదలగు వాటిని పూర్తి చేయుటకు ప్రవాస భారతీయులకు బాండ్లను జారీ చేయటానికి రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయము తీసికొన్నదా;

(ఆ) ఆ నిర్ణయము యొక్క వివరములెవ్వి?

(ఇ) ఎంత కాలములోగా ఆ నిర్ణయాన్ని అమలు చేస్తారు?

శ్రీ కె· రోశయ్య:-(అ),(ఆ),(ఇ)మూడింటిని కలిపి సమాధానము చెపుతాను· 9·40 ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని సాగు నీటి ప్రాజెక్టుల కోసం ప్రవాస భారతీయులకు బాండ్లను ఉ· జారీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వము అనుమతించవలసినదిగా కోరితే 1991 జూన్‌లో కేంద్రప్రభుత్వానికి వ్రాయడం జరిగింది· 8వ పంచవర్ష ప్రణాళికా క్రింద తెలుగు గంగ ప్రాజక్టు కోసము వనరుల లోటును భర్తీ చేయుటకు భారత అభివృద్ధి బాండ్లు తెలుగు గంగ సీరిస్ అనే పథకము ప్రవేశ పెట్టడానికి నియమించవలసినదిగా 1992 ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వము మరో మారు కోరడం జరిగింది· సిద్ధిష్టమైన కొన్ని ప్రాజెక్టుల కోసం ప్రవాస భారతీయులకు బాండ్లు జారీ చేయడానికి విధానపరమైన ఇబ్బందులు ఎదురౌతున్న దృష్ట్యా బాండ్లను ప్రవేశ పెట్టడానికి కేంద్రప్రభుత్వము తమ అశక్తతను తెలియపరచింది·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (కోవూరు):- ఒక క్వశ్చన్‌కి అర్ధ గంట ఇచ్చారు· మేజర్ ఇరిగేషన్ ప్రాజక్టులు అన్నీ చూపించి ఉన్నాయి·

మిస్టర్ స్పీకర్:- దయచేసి అట్లా అయితే మొత్తము ఒకేసారి అడగండి·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– 1983లో ఈ తెలుగుగంగ ప్రాజెక్ట్‌కి ఫౌండేషన్ వేసినప్పుడు రు. 650 కోట్లు మాత్రమే ఓరిజినల్ ఎస్టిమేషన్ సార్. 1983లో 650 కోట్లు ఓరిజినల్ ఎస్టిమేట్స్ తెలుగుగంగ ప్రాజక్ట్ పూర్తి ఐనప్పుడు 1500 కోట్లకు పెరిగింది. 1250 అని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినా 1500లకు పెరిగింది ఈ ఎస్టిమేట్. 1995కి ఈ ప్రాజెక్ట్ పూర్తి చేస్తాము అంటున్నారు కాని ఇది సత్యదూరమైన విషయము. ఇంకా 50 సంవత్సరాలు పట్టవచ్చు. ఈ సంవత్సరం 60 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. తమిళనాడు మహా అంటే 20 పర్సెంటు ఇస్తారు అందువల్ల వచ్చేది సగ భాగానికి పైన ఎస్టాబ్లిష్‌మెంటు చార్జెస్ క్రింద పోతుంది కాని తెలుగు గంగ మీదకు పోదు. అందులో ఎస్కలేషన్ టాక్స్‌లు 70 శాతంతో మొత్తం మునిగిపోతుంది. ఇక పోతే స్మాల్‌బెనియస్‌గా ఇరిగేషన్‌కి ఇవ్వకుండా నేరుగా మద్రాసుకి మంచినీళ్లు ఇస్తూ పోతే రాయలసీమ, నెల్లూరు జిల్లా వాళ్లు ఓప్పుకోరు. మద్రాస్‌కి మంచి నీళ్లు ఇస్తూ ఉంటే ఊరుకొనే ప్రశ్నే లేదు. ఇంతవరకు ఇరిగేషన్‌కి సంబంధించిన డిస్ట్రిబ్యూటరీస్ కాని, ఫీల్డ్ చానల్స్‌కి కాని ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు. అట్లాగే నాచురల్ బ్యారియర్స్ మీద స్వర్ణముఖి, కాళంగి వగ్గైరా మీద అక్విడెక్ట్స్‌గాని ఇంతవరకు కట్టలేదు. ఇరిగేషన్‌కి, మద్రాసుకు మంచి నీళ్లు ఇవ్వడానికి యన్ ఆర్ ఐ బాండ్స్ అనే సాకు చెప్పారు. ఎవరు ఆ యన్ ఆర్ ఐ బాండ్స్ కొనుగోలు చేస్తున్నది వాళ్ల పేర్లు చెపుతారా అని అడుగుతున్నాను. మీరు యన్ ఆర్ ఐ బాండ్ మీద పరిశీలన జరిగితే స్పెసిఫిక్‌గా తెలుగుగంగ అడిగాను శ్రీశైలము లెఫ్ట్ బ్యాంకు కెనాల్‌కి ఎందుకు అడగలేదు మిగిలిన ప్రాజెక్ట్స్ గురించి ఎందుకు అడగలేదు. రాయలసీమ ప్రాజెక్ట్‌లో ఈ తెలుగుగంగ సీరీస్ అన్నారు what do you mean by series? గవర్నమెంటు చెప్పింది. యన్ ఆర్ ఐ బాండ్స్ ఫ్లోట్ చేయడానికి వీలు కాదు అంటున్నారు. యన్ ఆర్ ఐ మీద చెప్పిన ఆల్టర్‌నేటివ్స్ ఏమిటి. తెలుగుగంగ శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు పూర్తి చేయడానికి ఫైనాన్సియల్ రిసోర్సెస్ ఏమిటి ట్యాప్ చేస్తున్నారని అడుగుతున్నాను. ఫండ్స్ కావాలంటే హైడ్రోలాజికల్ క్లియరెన్స్ ఎందుకు తేలేదంటే కర్నాటక, మహారాష్ట్రతో మొహమాటాలు ఉన్నాయి. ఆ కర్నాటక వాటా 700 టియమ్‌సి. కాబట్టి ఎక్స్‌టర్నల్ అసిస్టెన్స్ రాదు. మీకు ఎక్స్‌టర్నల్ అసిస్టెన్స్ ఎక్కడ నుండి వస్తుంది. మీరు హైడ్రోలాజికల్ క్లియరెన్స్ లేకుండా ఈ సభను ఈ రాష్ట్రాన్ని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు, అంటున్నాను. ఇకపోతే ఇది ఖచ్చితముగా ఇది కూడా సోమశిల స్టేజ్ సెకండ్ పార్టు ఆఫ్ తెలుగు గంగ మీరు సోమశిలను కూడా దాదాపు 55 కోట్లు అక్విడిషన్ రాజంపేటలో ఇవ్వాలి. అందువల్ల సోమశిలకు అన్యాయం చేస్తున్నారు. తెలుగు గంగకు అన్యాయం చేస్తున్నారు. లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (సోమశిల)కు అన్యాయం చేస్తున్నారు ఈ రాష్ట్రములో ఉన్నటువంటి ప్రాజక్ట్‌లకు ద్రోహము చేస్తున్నారు. దీనికి మీరు ఏమి సమాధానం చెపుతారో చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, కొశ్చన్ అవర్‌లో వారు ఏదైనా అడిగితే ప్రభుత్వం నుంచి ఇన్‌ఫర్‌మేషన్ పాస్ ఆన్ చేయగలుగుతాము. ఈ రాష్ట్రములో ఉన్నటువంటి ప్రాజెక్ట్‌ల అభిప్రాయాలు వెలుబుచ్చితే మీతో పాటు నేను కూడా విన్నాను. అంతకుమించి నేను ఏమి సమాధానం ఇవ్వలేదు.

Sri Nallapareddi Sreenivasulu Reddy:– I take objection Sir. You please go through the question.

(Interruptions from Opposition Members)

Mr. Speaker:- You cannot come to his rescue. It is not that, I am not allowing anybody.

Sri Sreenivasul Reddi:- If that is your ruling what will happen to the State, Sir. Please go through the question Sir.

Mr. Speaker:- He will send the answer. He will send the reply.

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులు స్పెసిఫిక్‌గా ఏది అయినా సమాచారం అడిగితే నేను అందజేయడానికి తయారుగా ఉన్నాను· వారు వేసేటువంటి ప్రశ్నలకు నేను కాదు అనడం లేదు· ప్రశ్నలతోటి అభిప్రాయాలు ఆలోచనలు ఇలా వ్యక్తము చేస్తే నేను ఏమి సమాధానము చెపుతాను·

మిస్టర్ స్పీకర్:– నౌ ఐ అమ్ గోయింగ్ టు 6503·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– స్పెసిఫిక్‌గా క్వశ్చన్ వేయమంటూరా నాగతి ఏమిటి అని అడుగుతున్నాను· నా పరిస్థితి ఏమిటి· ఇది న్యాయం కానే కాదు·

Mr. Speaker:- You cannot go against my ruling.

(Interruptions)

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులు స్పెసిఫిక్‌గా ఏదైనా 9·50
సమాచారం అడిగితే నేను అందచేయడానికి తయారుగా ఉన్నాను· వారు వేసేటువంటి ఉ·
ప్రశ్నకు తోడు వారికి ఉన్నటువంటి అభిప్రాయాలు, ఆలోచనలు ఎలా! ఎట్లా! దేశం అయిపోతుంది· అనే ఆవేదన వ్యక్తం చేస్తే దానికి నేను ఏమిచెబుతాను· వారు అడిగినదానికి సమాధానం చెప్పినాను మరల కావాలంటే నాకు ఏమీ అభ్యంతరం లేదు·

(Interruptions)

Mr. Speaker:- He is answering.

శ్రీ ఎన్·టి· రామారావు (హిందూపూరు):– అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైనటు వంటి ప్రశ్న మొత్తం ప్రజానీకానికి సంబంధించిన ప్రశ్న· గౌరవనీయులైన మంత్రివర్యులు అంటున్నారు మీరు విన్నారు నేను విన్నాను అని మీ ఇద్దరు వింటే సరిపోదు· ప్రజలు వచ్చి అడిగితే ఏమీ చేస్తారు· మూడు ప్రాంతాల ప్రజలు అడిగితే దాని విషయం చెప్పకుండా మీరు విన్నారు నేను విన్నాను అనీ వినడానికా మేము వచ్చింది· కాబట్టి శ్రీ శ్రీనివాసులురెడ్డిగారు అడిగింది చాలా ప్రముఖమైనది·

(అంతరాయం)

కాని కేవలం సప్లమెంటరీతో వదిలిపెట్టక పోషుపోను చేయండి. ప్రాధాన్యత యిచ్చి, తిరిగి అందరి అభిప్రాయాలను చెప్పే అవకాశం యివ్వవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– మాట్లాడే వాళ్ళు ఉందని ఛాన్సు తీసుకొని అడిగే అవసరం లేదు. ఆయన వేసిన క్వొశ్చన్‌లు ఉన్నాయి. ఆయన అడుగుతారు పోషుపోను కావాలని సప్లమెంటరీ కావాలని.

శ్రీ ఎన్. టి. రామారావు:– అధ్యక్షా, ప్రాముఖ్యత గురించి ఆలోచించండి.

మిస్టర్ స్పీకర్:– రామారావుగారు మీరు బిజినెస్ ఎడ్వైజరీ కమిటీలో 9.30 తరువాత మీరు 'వద్దు' అంటున్నారు – Again you want to raise the issue. ఆయన అడిగి, వాళ్ళు పోషుపోనుకు ఒప్పుకొంటే –I have no objection.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా! మీరు అన్నది 9.30 తరువాత ఒకటే సప్లమెంటరీ, ఆ సప్లమెంటరీ ద్వారా మాకు కావలసిన సమాధానము రావాలి కదా! మాకు తృప్తి పరచేటటువంటి సమాధానము రాకపోతే మళ్ళా మాకు సప్లమెంటరీ వేసే అవకాశం యివ్వరు. కనీసం వారిక్కైనా, వారు అడిగిన సప్లమెంటరీకి వివరంగా సమాధానము యిస్తే మాకు సరిపోతుంది.

మిస్టర్ స్పీకర్:– వారు సమాధానము అడిగితే వద్దు అన్నారు. వారు అడిగితే దానికి నేను చెబుతాను. దీనికి మరీ వాడావుడి చేయవలసిన అవసరంలేదు. He will be giving the answer.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– అధ్యక్షా! నేను సమాధానము వద్దు అన్నానా! నేను సప్లమెంటరీ 5 నిమిషాల్లో అడగాలంటే 5 నిమిషాల్లో అడిగాను.

మిస్టర్ స్పీకర్:– ఆయన చెబుతూవుంటే మీరు ఏమి అన్నారు. స్పెసిఫిక్‌గా యివ్వాలని అన్నారు. అన్‌నెససరీ అని చెప్పాను.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా! ఇందాక దయచేసి తమరు అంటే, శ్రీ రామారావుగారిని మీనహాయించి కాదండీ, మీరు కూడ, వివరంగా మరి ఎవర్నీ మినహాయించి చెప్పలేదు. రెండవది నేను చెప్పింది ఏమిటంటే, వారి ప్రశ్నకు నేను అర్థం చేసుకొన్నంతవరకు సమాధానము చెబుతాను అన్నాను తమరు పర్మిషన్ యిచ్చారు. కాని వారు కూర్చొడానికి నిరాకరించడంతో నేను ఏమీ చేసేదిలేక నేను కూర్చొన్నాను. వారు అడిగింది ఏమిటంటే – ఒక్క తెలుగుగంగ ప్రాజెక్టుకు మీరు అడిగారు మిగతా వాటికి ఏమీ అడగలేదు అన్నారు. అది కరెక్టు కాదు. ఇందులో రెండు మాటలు, దయచేసి గౌరవనీయులైన సభ్యులను, సభను మొత్తం అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. దీంట్లో రెండు ఉన్నాయి 1990, 12 తేదీ, అక్టోబరులో అనాటి ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వంలోని ఫైనాన్సు మినిష్టరుగారికి వ్రాసిన ఉత్తరంలో ఏమి అన్నారు అంటే మేము తెలుగుగంగ ప్రాజెక్టుకు, శ్రీశైలం లెఫ్ట్‌బ్యాంకు కెనాల్‌కు పోలవరం ప్రాజెక్టుకు మిగిలినటువంటి

ఉత్తరాది నుండి వచ్చే ఎరువులు ముఖ్యంగా నైట్రోజన్ ఎరువులు మనం కాంప్లెక్స్ ఎరువులంటాము. స్ట్రాయిట్ ఎరువులు వీటిమీద కంట్రోల్ ఎందుకు పెట్టారు? మనము వాడే ఎరువుల మీద కంట్రోల్ ఎందుకు ఎత్తివేశారు? దక్షిణాది రైతులకు దుర్భరమైన వాతావరణాన్ని సృష్టించారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇక్కడ కంట్రోల్ వుండడవల్ల 10 శాతం ధరలు పడిపోయాయని సభవారి దృష్టికి తెస్తున్నాను. యూరియా 50 కె.జీల బస్తా 10 శాతం పడిపోయింది. సి.ఎ.ఎన్. 50 కె.జీ. లది రు. 190 నుండి 101 కి పడిపోయింది. అమ్మోనియా 50 కె.జి. లది రు. 185 నుండి ఈ రోజు రు. 101 కి పడిపోయింది. దీని విషయం ఆలోచిస్తే, తోడేండ్ల బారికి రైతులను ఎరవేసినట్లుంది. మన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమాజములో వున్న అమాయక రైతులను దోచుకొనే పరిస్థితిని కల్పించింది. కంట్రోల్ తీసివేసిన ఈ తరుణములో బ్లాక్ మార్కెటింగ్ ఏ విధంగా నడుపుతున్నారో సుస్పష్టంగా మనకు కనబడుతున్నది. మరి ఈనాడు ధరలు చూస్తే ఇదివరకు 40 శాతం టాక్సు పెంచారు ఎరువుల మీద అప్పటికి పెద్ద అందోలన బయలుదేరింది. పిలకలూరిపేట లో ఫైరింగు జరిగింది. ఇద్దరు ముగ్గురు చచ్చిపోయారు. అదే విధంగా రైతులందరు కూడా వారి నిరసన వ్యక్తం చేశారు. అది అట్లా ఉంటే ఇప్పుడు నేను చెప్పిన ధరల వల్ల నూటికి నూరు పాల్లు కూడ ధరల పెరిగాయి అనీ అంటే ఇప్పుడు ఈ రోజున నూటికి 140 శాతము ధర పెరిగిందన్న సంగతి కూడా మీకు గుర్తు చేస్తున్నాను అధ్యక్షా, అదే విధంగా తెతు పండించిన పంటకు కేవలం 17 శాతము మాత్రమే పెరిగింది. గాని దానికి పోటిగా రైతులకు సరి అయినటువంటి గిట్టుబాటు ధర ఇవ్వబడడంలేదు. ఈ విధమైనటువంటి దురదృష్టకర పరిస్థితులలో రైతులు ఇబ్బంది పడుతున్నారు అని మీకు నేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా. అగ్రికల్చరల్ శాఖ ఉంది. విజిలెన్సు అధికారులు ఉన్నారు. ఇతర సిబ్బంది ఉన్నారు. వీరందరు కూడా కేవలము ఈ బూటకానికి మద్దతు నిచ్చేవారే తప్ప రైతుకి మాత్రము న్యాయం చేసే వారు ఎవరూ లేరని మీకు నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ఇలాగే ముఖ్యంగా మన దక్షిణాదిలో ఈ ఎరువులకు ధర ఈ విధంగా పెరగడం వల్ల రైతాంగం దెబ్బ తింటున్నారు. నం. 1 ఉత్పత్తులు పడిపోతాయి అధ్యక్షా. ఇప్పటికిప్పుడే రైతు నిర్లక్ష్యం చేయబడ్డాడు. డ్రాయినేజి పేర దోచుకోబడ్డాడు. పూర్తిగా కంట్రాక్టర్లు దళారీదారులు కేవలం ప్రభుత్వం చేస్తున్నటువంటి నిర్ధక్ష్య విధానాల వల్ల, వారు చేస్తున్నటువంటి అవినీతి కార్యక్రమాల వల్ల ఈనాడు, ఈనాడు పూర్తిగా డ్రాయినేజి పోయింది. ఈనాడు వారికి సాగుకు నీరు లేదు పంటలు పండించడానికి. క్రితము సంవత్సరము మేము డ్రాయినేజేస్ త్రవ్విస్తాం అనేటటువంటి దానితో రైతులు రబీ పంట వేయకుండా ఆపారు అధ్యక్షా. పశ్చిమ గోదావరి

జిల్లా, తూర్పు గోదావరి జిల్లా, ఖమ్మం జిల్లా, ఇత్యాది జిల్లాలు అన్ని కూడ వారు ఎంతో ఇబ్బంది పడుతున్నాము మేము రబీ పంట పండిస్తాము అంటే కాదు ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తెచ్చాము కాబట్టి ఈ సంవత్సరం పూర్తి చేస్తాము అన్నారు అధ్యక్షా· అది చేశారా అంటే అదీ లేదు· రైతులకు నీరు లేదు· డ్రయినేజిలు త్రవ్వకం లేదు· అక్కడికక్కడ కంట్రాక్టర్లకు, దళారీకోరులకు పెత్తనం ఇచ్చి ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తెచ్చింది అంతా కట్టబెట్టే ఈ ప్రభుత్వ విధానాలను తీవ్రముగా మేము ప్రతిఘటిస్తున్నాము అనే సంగతి కూడ ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రపంచ బ్యాంకు కాదు· ఎరువులు·

శ్రీ ఎన్·టి· రామారావు:– అయ్యా ఇది ఎరువుల ధరలు· ఏ విధంగా ఉందో ప్రస్తుత పరిస్థితి, చెప్పగా అధ్యక్షా, రూపాయి విలువ తగ్గించారు, దానిమీద ధరలు అన్ని పెరిగి పోయాయి ఆలోచించండి తమరే, మరి ఈనాడు ఈ విధమ్మైనటువంటి దురదృష్టకరమ్మైన విధానాలు అన్ని కూడ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో కానివ్వండి రాష్ట్రంలో కానివ్వండి ఏమండి సబ్సిడీ ఇవ్వలేదాండి రాష్ట్ర ప్రభుత్వం? ఇచ్చే అధికారం ఇచ్చేటటువంటి వనరు రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా లేదా అని అడుగుతున్నాను· రెండు రూపాయలకు బియ్యం కిలో ఇవ్వలేరండి? మరి కేవలం ఎన్ని వందల వేల కోట్ల రూపాయలు ప్రజల అస్తులు పేద ప్రజలకు సంక్రమించేది ఏ విధమ్మైనటువంటి అవినీతి విధానాలకు బలి అయి పోయాయో ఒకసారి మానవత్వంతో ఆలోచించమని మనవిచేస్తున్నాను అధ్యక్షా·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– షార్ట్ డిస్కషన్ రామారావుగారూ· ఎరువులకు సంబంధించి మాట్లాడితే అందరికి కొంత అవకాశం వస్తుంది· సర్వం ఏకరువు పెడితే గవర్నమెంటు మీద సమయం చాలదు·

శ్రీ ఎన్·టి· రామారావు:– ఎరువుల ధర పెరగడానికి కారణం కేవలం ప్రభుత్వాల నిర్లక్ష్యం· ఈనాడు కేంద్ర ప్రభుత్వం గాని రాష్ట్ర ప్రభుత్వంగాని అనుసరిస్తున్న విధానాలే ఈనాడు రైతుల చావులకు దారి తీశాయి కాబట్టి మీకు నేను మనవి చేస్తున్నాను· అసలు రైతు విషయం ఇంతవరకు ఎవరు మాట్లాడారు? దయచేసి చెప్పండి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎవరిని మాట్లాడ నిచ్చారు సభలో·

శ్రీ ఎన్·టి· రామారావు:– ఇదివరకు మేము ప్రోజెక్టుల సంగతి అడిగితే మాట్లాడరు· సరి అయిన సమాధానం రాదు· 2000 సంవత్సరం లోపల రైతులకు నీరు ఇవ్వడానికి పంట పండించడానికి ప్రోజెక్టుల పని పూర్తి చేస్తారా అని అడిగితే చెప్పే గతి లేని ప్రభుత్వం మన కళ్ల ముందు ఉంది అని మనవిచేస్తున్నాను· లేకపోతే బచావత్ అవార్డు 2000 సంవత్సరం లోపల ———

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రామారావుగారు అంధ్ర దేశానికి ఉన్న సమస్యలన్ని? ఇక్కడ ఏకరువు పెడితే అది ఇర్రలవేంటండి·

శ్రీ ఎన్·టి· రామారావు:– రైతుల సమస్య అండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బచావత్ అవార్డు ఏమిటి? ఎరువులు ఏమిటండి?

శ్రీ ఎన్·టి· రామారావు:– ఈ విధంగా రైతు నిర్లక్ష్యం చేయబడ్డాడు సర్· ఏ విధంగా రైతు దోచుకోబడ్డాడు సర్· ఈనాడు రైతు బ్రతుకేమిటి అని నేను అడుగుతున్నాను· కాబట్టి ముఖ్యంగా ఈనాడు మనం ఒక తీర్మానం చేయాలి; రైతుకి జరుగుతున్న అన్యాయం గురించి ముఖ్యంగా దక్షిణాదికి జరుగుతున్నటువంటి అన్యాయం గురించి, ఈ విచక్షనా విధానం ఎందుకు ఉండాలి? కంట్రోలు ఒక చోట ఎందుకు ఉండాలి కంట్రోలు తీసి వేయడం మళ్ళీ కొన్ని చోట్ల ఎందుకు జరగాలి అనేది ముఖ్యంగా మనం మన యొక్క తీర్మాన రూపంగా ప్రతిఘటిస్తున్నాము· నేను తమ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను· ఇప్పటికైనా కొంచెము కళ్ళు తెరవండి, రైతులను కాపాడండి· ఈనాడు కంట్రోలు తీసివేయవలసిన అవసరం లేదు· కంట్రోలు ఉండాలి ఎరువులకు పూర్తిగా, ఆ కంట్రోలు ధరకే రైతుకి ఎరువు సప్లయి చేయబడాలి అన్నది ముఖ్యంగా మనం చేయవలసిన తీర్మానంగా ఏ మాత్రంగా మనకు రైతు పట్ల గౌరవం ఉన్న సరే మన యొక్క గౌరవాన్నివ్యక్తం చేయడం ఈనాడు ధర్మం అని కూడ నేను తమ ద్వారా మనవి చేస్తున్నాను·

(ఇంటరప్షన్స్)

వాణిజ్య పన్నులు శాఖామంత్రి (శ్రీ కె· బాపిరాజు):– అధ్యక్షా, తమ ద్వారా చిన్న క్లారిఫికేషన్· లీడర్ ఆఫ్ అపోజిషన్ యొక్క అవేదనని నేను హృదయపూర్వకంగా స్వీకరిస్తాను· ఎంబ్లెర్ హవుసు కూడ స్వీకరిస్తుంది·

శ్రీ ఎన్·టి· రామారావు:– సర్ అయన ఎవరండి నా అవేదన వ్యక్తం చేయడానికి··

శ్రీ కె· బాపిరాజు:– వారి అవేదనతో నేను ఏకీభవిస్తున్నాను· అవేదన వ్యక్తం చేయవచ్చు, కాని ఆవేశం అక్కరలేదు అని మనవి చేస్తున్నాను·

శ్రీ ఎన్·టి· రామారావు:– అధ్యక్షా, ఈనాడుమనంతా కంట్రోలు ఉంచాలి ఎరువుల మీద అనేటటువంటిది ఒకటి, రెండు· రాష్ట్ర ప్రభుత్వం అవసరమైతే సబ్సిడీ ఇవ్వాలి· అన్నిటికి ఇస్తున్నాము మనం· ఈ రోజున మన కళ్ళ ముందే మనమే చూస్తున్నాము· ఈ సభ మొదలు పెట్టినప్పటినుంచి వాదోపవాదాలు జరుగుతూనే ఉన్నాయి· మరి ఎంతవరకు కలవారికి సంపన్న వర్గాలకు ఎన్ని కట్టబెట్టాము సర్ ప్రభుత్వం ద్వారా? అదే విధంగా రైతుకి అవసరమైతే ఎవరైతే కూడు పెడుతున్నాడో, ఎవరైతే అన్న దాతో ఎవరైతే పోషణకి అవసరమో అటువంటి రైతుకి అవసరమైతే సబ్సిడీ ఇస్తామని ఈ ప్రభుత్వం ముందుకు రావాలి అని నేను మీ ద్వారా సవినయంగా మనవి చేస్తున్నాను· అది మీ విధి కూడ· నేను రైతు బిడ్డని· నాకు ఆవేశం అంటారేమిటి? మనిషికి ఆవేశం కాకపోతే పశువుకి ఉంటుందా అని అడుగుతున్నాను· ఆవేశం ఉంది కాబట్టి రైతు తరఫున అడుగుతున్నాను· ధైర్యం ఉంటే సమాధానం చెప్పండి· సబ్సిడి ఇవ్వగలరా మరి తీర్మానం

వేసి కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తేగలరా? ఎందుకు ఈ సాంఘికమ్మోసమువంటి దురన్యాయం జరిగింది? 69 కోట్లు ఏమి చేసింది మీ ప్రభుత్వం/ చెప్పమని అడుగుతున్నాను· కేంద్రం 69 కోట్ల రూపాయలు వీన్న కారు సన్నకారు రైతులకు ఎరువులకు సబ్సిడీ ఇవ్వమంటే, ఎంత ఇచ్చారు మీరు ఈనాడు కేవలం రైతుల నోటి ఎంగిలి కూడ తినే ఈ ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా గిర్వాస్తున్నానని మనవిచేస్తున్నాను· ఉంది కాబట్టి అడుగుతున్నాను· ధైర్యంగా ఎక్కువుంటు చూపమని చెప్పండి· అధ్యక్షా, నేను మనవి చేసేది ఏమిటంటే ఈనాడు ఉన్న విధానాన్ని బట్టి జరుగుతున్న పద్ధతిని బట్టి రైతు పండించిన అన్నము తినే అధికారం మీకు లేదు, వారి సౌఖ్యాన్ని కనుక గుర్తించుకోలేక పోతే వారి పట్ల మన విశ్వాసం ప్రకటించకపోతే ఈ అసెంబ్లీ ఉనికే ముఖ్యంగా ప్రశ్నార్థకంగా ఉంటుందని మనవి చేస్తున్నాను· ఈ తీర్మానాన్ని ప్రవేశ పెడుతున్నాను· అయ్యా మీ ఇష్టమ్మొతే మద్దతు చేయండి లేకపోతే తీసి అవతల పారేయండి·

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– సబ్జెక్టు మన ముందు ఉంది· డిస్కషన్ అయిన తరువాత·

శ్రీ ఎన్·టి· రామారావు:– అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడుగా నేను ఈ రిజల్యూషన్ ప్రవేశ పెడుతున్నాను· ఈ హవుసులో మీరందరూ రైతు పట్ల గౌరవం ఉంటే తీర్మానాన్ని బలపరచండి· లేకపోతే బలపరచము అని చెప్పండి· "The House resolves and requests the Government of India to control the costs of phosphatic and potash fertilisers at the price prior level to 28-8-1992, which have been de-controlled by the Government of India on the recommendation of the Joint Parliamentary Committee, which benefits the North Indian farmers at the cost of the interests of farmers of South India is general and Andhra Pradesh in particular. అధ్యక్షా, దీనిని మీకు పంపిస్తున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– రామారావుగారూ, మీ అభిప్రాయమే గాని రిజల్యూషన్‌గా కాదు· మనకు కొన్ని రూల్సు ఒక ప్రొసీజరు ఉంది· దానికి ఒక నోటీసు అది కావాలి· అది కాకుండా మధ్యలో తీర్మానాన్ని పెడితే కాదు, 300 మంది 300 తీర్మానాలు ఇస్తే ఎట్లా ఉంటుంది?

శ్రీ ఎన్·టి· రామారావు:– లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌గా నేను ఈ తీర్మానాన్ని ప్రవేశ పెట్టాను· గవర్నమెంటాఫ్ ఇండియాకి పంపించమన్నాను· కాబట్టి తీర్మానాన్ని బలపరిచి పంపించవలసిందిగా మరొకసారి అందరిని కోరుతున్నాను· రాష్ట్ర ప్రభుత్వాన్ని సబ్సిడీ ఇవ్వాలని డిమాండు చేస్తున్నాను· కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆ డబ్బును ఎందుకు ఖర్చు పెట్టలేదు? ఎందుకు రైతుకు అన్యాయం జరిగింది అని నేను సభద్వారా సునిసితముగా ప్రశ్నిస్తున్నాను·

10-40 మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– డిస్కషన్ అయిన తరువాత ఆలోచిద్దాము·
ఏ·

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:– ఈ ఫెర్టిలైజర్ విషయములో ప్రతిపక్ష నాయకులు సభ యొక్క ఉద్దేశము తెలియనిది కాదు· మనమందరం ఒకవేళ రైతులమో రైతులము కాదో వ్యవసాయ గ్రామాల నుంచి వచ్చినవారము· ఈ ధరల వల్ల కొన్నిటిలో ధర తగ్గింది కొన్నిటిలో దర ఎక్కుతోంది· కాని ఇది కేంద్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయం· కేంద్ర ప్రభుత్వానికి వారు ఇప్పుడు ఏదో రిజల్యూషన్ తెద్దాము అన్నారు· మేరు ఆ కాగితం పంపిస్తే వారు ఇచ్చినట్లుగా, నేను మనవి చేస్తున్నాను· రిజల్యూషన్ కాదు కాని నేను ప్రధానమంత్రిగారితో 14వ తేదీన రాష్ట్ర సమస్యల విషయముగా ఆయన టైము ఇచ్చినాడు· నేను పోయినప్పుడు ఈ సభ యొక్క ఉద్దేశాలను, భావాలను వారికి చెప్పే దానికి అవకాశం ఉంటుంది·

శ్రీ ఎమ్· రఘుమారెడ్డి:– సభ తీర్మానము చేయడములో ·····

Mr. Deputy Speaker:– No, No. అందరూ రైతులే· నేను పెరసనల్‌గా ఎఫెక్ట్ అవుతున్నాను ధరలు పెరిగినందువల్ల కాని మన ప్రొఫెషన్ ప్రకారంగా నడవాలి కాని·

శ్రీ ఎమ్· రఘుమారెడ్డి:– మా సలహా ·····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ సలహా అక్కరలేదు· Please resume your seat అన్‌వాంటెడ్ సలహాలు ఇవ్వకూడదు· Please do not render unwanted advice.

(ఇంటరప్షన్స్)

సలహాలు డిస్కషన్ అయిన తరువాత వివరకు మాద్దాము·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, గత సంవత్సరం కేంద్ర ఆర్థిక శాఖామంత్రిగారు మన రసాయనిక ఎరువుల ధరలు 50 శాతానికి పెంచుతూ బడ్జెట్‌లో ఇన్‌క్లూడ్ చేశారు· దీని యొక్క పర్యవసానంగా దేశములో, పార్లమెంటులోను బయట కూడా రైతులు వీరోచితమైన పోరాటాలు చేశారు· తరువాత మన రాష్ట్రములో కూడా ఫైరింగు జరిగింది· రైతులు కూడా చనిపోవడం జరిగింది· ఇది మనందరికి తెలిసిన విషయమే· ఈ సందర్భములో పోయిన బడ్జెట్‌లో కూడా రైతుల పోరాటాన్ని బలపరుస్తూ తీర్మానం ప్రవేశపెట్టడము ఎవరైతే ఈ ఫైరింగులో చనిపోయారో రైతులు ధరలకు వ్యతిరేకంగా ఒక పోరాటం చేశారో వారి విషయములో తీర్మానం ప్రవేశపెట్టాము, అందరం బలపరిచాము· సంతాప తీర్మానము కూడా ప్రవేశపెట్టి వారి పైన ఉన్న కేసులు కూడా మనము విత్‌డ్రా చేయడం జరిగింది· కాబట్టి, తత్ఫలితంగా వారు 50 నుంచి 40 శాతానికి తగ్గించారు· ఆ 40 శాతానికి తగ్గిస్తూ ధరలు నిర్ణయించడం జరిగింది అమ్మోనియా పైన, మీ అందరికి తెలిసి ఉండాలి· కాని ఇందులో కేంద్ర ప్రభుత్వం స్మాల్ ఫార్మర్స్‌కి గతములో ఉన్న ధరలకే విక్రయిస్తామని స్పష్టముగా పార్లమెంటులో ప్రకటించారు· మన రాష్ట్ర ప్రభుత్వం కూడా దానిని అమలుచేస్తామని ప్రకటించారు· స్మాల్ ఫార్మర్స్‌కి గతములో ఏ ధరలు ఉన్నాయో ఆ ధరలకే మేము సప్లయి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వమూ ప్రకటించాయి· అయినప్పటికీ కాని అసలు స్మాల్ ఫార్మర్స్‌కి ఇప్పటికీ డబ్బులు ఇవ్వలేదు, సబ్సిడీ

ఇవ్వలేదు,· గతములో ఉన్న ధరలకు కూడా ఇవ్వలేదు· కేంద్ర ప్రభుత్వం, ముఖ్య మంత్రిగారు ప్రకటించారు స్మాల్ ఫార్మర్స్‌కి గతములో ఉన్న ధరలకే సప్లయి చేస్తామన్నారు కాని ఆచరణలో జరగలేదు· ఆచరణలో పూర్తిగా సంపూర్ణముగా విఫలమైంది· కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా కూడా సంపూర్ణముగా విఫలం కావడం జరిగింది· మొదటిసారి ధరలు కూడా పెంచారు· దీనికి ప్రధాన కారణం మీ అందరికీ తెలిసి ఉండాలి· ఈ రైతుల పైన సబ్సిడీ విత్‌డ్రా చేశారు, ధరలు తగ్గించారు రసాయనిక ఎరువుల పైన· దీని వెనకాల ప్రపంచ బ్యాంకు యొక్క ఆదేశాలు ఉన్నాయి· దాని పర్యవసానంగానే రైతులకు ఇచ్చే సబ్సిడీ ఏదయితే ఉన్నదో, ఆ ఆదేశాల ప్రకారమే కేంద్ర ప్రభుత్వం రైతులపైన ఈనాడు ధరలు పెంచి, ఈ విధంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది· అదే విధంగా రెండవసారి కూడా ఇప్పుడు మళ్ళీ ధరలు పెంచారు· అమ్మోనియా ఫాస్ఫేట్ చూసినట్లయితే రు·230 ఉండేది రు·460కి పెరిగింది· 1717 ఫాస్ఫేట్ ధర రు· 180 ఉంటే రు· 350 కి పెరిగింది· అదే విధంగా 2828 చూసినట్లయితే రు·250 ఉండేది రు· 500 కి పెరిగింది· ఇంత భారమైన ధరలు ఈనాడు మన రైతుల పైన పడ్డది అంటే ఇది సామాన్యమైన విషయం కాదు· ఇది అందరికి సంబంధించినది· మనమంతా రైతు వర్గాల నుంచి వచ్చినవారమే· సబ్సిడీ, కంట్రోలు రద్దు చేశారు· ఈ కంట్రోలు రద్దు చేయవలసిన పరిస్థితి ఎందుకు? ఈనాడు మొనాపలిస్టులకు అదాయం పెంచి పెట్టేటందుకు కంట్రోలు రద్దు చేశారు· ఎట్లా అయితే రూపాయి విలువ పడగొట్టారో అలా చేశారు· దాని పర్యవసానంగా విదేశాల నుంచి కొనే రసాయనిక ఎరువులు ఏవైతే ఉన్నాయో వాటిని అధికంగా పెంచినందువల్ల అధికమైన ధరలకు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడ్డది· కాబట్టి, దీని పర్యవసానంగా ఈనాడు రైతులపైన ఈ రసాయనిక ఎరువుల ధరల వలన విపరీతంగా పెరిగిన ధరల వలన ఈనాడు రైతులు కృశించిపోయే ప్రమాదము ఉండడమేగాక మన ఉత్పత్తి కూడా పడిపోయింది· గతములో మన ఉత్పత్తి చూసినట్లయితే, మీరు ఒకసారి గమనించండి ఉత్పత్తి ఏ విధంగా పడిపోయిందో, 1991–92లో 170·5 మిలియన్ టన్నులు ఉంటే ఎట్లా పడిపోయింది అంటే 23·9 టన్నులు మన రాష్ట్రములో పడిపోయింది· ఈ సంవత్సరం కూడా విపరీతంగా పడిపోయింది· బడ్జెట్‌లో మీరు స్పష్టముగా చెప్పారు· కాబట్టి, దీనికి – రసాయనికి ఎరువులకు ఉత్పత్తికి అవినాభావ సంబంధము ఉంది· కనుక వ్యవసాయ రంగములో మన ఉత్పత్తి పడిపోతున్నది· దీని పర్యవసానంగా విదేశాల నుంచి గోధుమలు తీసుకువచ్చే పరిస్థితి ఏర్పడ్డది· మనము ఇది గమనించవలసిన పరిస్థితి ఉంది· ఎందుకంటే మన దేశములో రు· 280కి క్వింటాలు ఉంటే విదేశాల నుంచి క్వింటాలు రు· 450కి తెప్పించుకోవలసిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడ్డది· బియ్యము కూడా ఇప్పుడు కొనే పరిస్థితి ఏర్పడుతున్నది· కాబట్టి, ఈ విధంగా మన రైతుల యొక్క ఉత్పత్తి ఏ విధంగా పడిపోతున్నది వ్యవసాయ రంగములో అనేది గమనించ వలసిన అవసరం ఉంది; ప్రధానంగా మీరు తెలుసుకోవలసిన అవసరం ఉంది· రెండోది, నేను లాస్ట్‌లో ఒక విషయం చెప్పదలచుకొన్నాను· రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మొన్న, నిన్న మన గౌరవనీయులైన కోపరేషన్ మంత్రిగారు ప్రకటించారు· ఏమంటే నేను పాత ధరలకే పాత స్టాక్‌ను అమ్మిస్తామని చెపుతున్నారు· కాని అలా అమ్మడం లేదు, వారు చర్య తీసుకోవడం లేదు· ఏ జిల్లాలో ఎంత స్టాక్ ఉన్నది, ఏ డీలర్ దగ్గర ఎంత స్టాక్ ఉన్నది, ఏ పరిశ్రమలో ఎంత ఉత్పత్తి అయి ఉన్నది అన్న వివరాలు మీ దగ్గర లేవు· దానిని మీరు, ప్రభుత్వం చేపట్టి, సీజ్ చేసి ప్రభుత్వ అధీనంలోకి తీసుకొని ఈ

స్టాక్‌ను మీ ద్వారా అమ్మిస్తున్నయితే పాత రేటుకు మీరు రైతులకు అమ్మించగలుగుతారు· అట్లా కాకుండా మంత్రిగారు స్టాక్ ఇన్ని టన్నులు ఉందని వివరాలు ఇచ్చారు· అవి సరయిన వివరాలుకాదు· నేను మీతో మనవి చేస్తున్నాను· ప్రత్యేకంగా మన వ్యవసాయ శాఖ మంత్రిగారికి మనవిచేస్తున్నాను· ఈ బ్లాక్ మార్కెటింగును అరికట్టాలంటే గతములో ధరలకు అమ్మించాలంటే జిల్లాల వారీగా స్టాక్ తెప్పించండి, డీలర్స్ దగ్గర ఉన్న స్టాక్ తెప్పించండి, పరిశ్రమలలో ఉత్పత్తి అయిన స్టాక్ తెప్పించండి· ఆ స్టాక్ అంతా మీ కంట్రోలులో పెట్టుకొని, స్టేట్ గవర్నమెంటు కంట్రోలులో పెట్టుకొని మీరు పాత ధరలకే రైతులకు విరివిగా సప్లయి చేయండి· అప్పుడే మీరు రైతులకు సక్రమమైన ధరలకు అందించగలుగుతారు· అట్లా కాకుండా మీరు ఏదో చేసి స్టాక్ ఇంత ఉన్నదని చెప్పి మీరు కాగితములలో మాపించితే గ్రామీణ ప్రాంతాలలో బ్లాక్‌మార్కెటింగ్ జరుగుతూ ఉంటే దానిని మీరు ఎట్లా అరికడతారని నేను ప్రధానంగా ముఖ్యమంత్రిగారిని మీ ద్వారా 10·50
అడుగుతున్నాను· మీరు అరికట్టగలరు· కాబట్టి వెంటనే ఈ చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఉ·
మీపై ఉంది· ధరల పెరుగుదలవల్ల రైతులు చాలా ఆందోళన పడుతున్నారు· రైతులు పంటలు పండించడం మానివేస్తే దేశానికి, మన రాష్ట్రానికి తీవ్రమైన నష్టం· ఉత్పత్తి పడిపోతున్నది· చాలా ప్రాంతాలలో రైతులు ఆందోళన చెందుతున్నారు, పోరాటాలకు దిగుతున్నారు, వారు పోరాటాలకు దిగకుండా మీరు అదుకోవలసిన అవసరం ఉంది· ఈనాడు కేంద్ర ప్రభుత్వానికి మనం ఈ తీర్మానాన్ని పంపించి మన అసమ్మతిని తెలియ జేయవలసిన అవసరం ఉంది· శాసనసభ్యులంతా పార్టీ విభేధాలు లేకుండా సమైక్యంగా ఈ తీర్మానాన్ని పాస్ చేసి గతంలో వున్న ధరలకే ఎరువులు అందజేసేట్లు చూడాలని మీ ద్వారా ప్రత్యేకంగా కోరుతున్నాను·

శ్రీ బి· వెంకటేశ్వరరావు (మధిర):– అధ్యక్ష, కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలను, ప్రధానంగా పొటాషియం, ఫాస్ఫేట్ ధరలను పెంచుతూ చేసిన నిర్ణయం చాలా దుర్మార్గమైన నిర్ణయం, రైతు యొక్క వెన్ను విరిచే నిర్ణయం· పైగా ధరలపై ఉన్న నియంత్రణను తొలగించారు, రవాణా నియంత్రణను తొలగించారు· దీనివల్ల ఏ ధరక్కైనా అమ్ముకోవచ్చు· ఇదివరకు ఏమైనా ప్రశ్నించడానికి అవకాశం ఉండేది· కాని ఇప్పుడు ఎంత ధర అయినా ప్రశ్నించడానికి హక్కులేదు· మూడువందలు అయినా కొనుక్కోవలసిందే నాలుగు వందలు అయినా కొనుక్కోవలసిందే· ఆ నియంత్రణ పోయింది· పైగా వీటిని ఫలానా వోటి అమ్మాలన్న నియంత్రణ లేదు, ఎక్కడికైనా తరలించవచ్చు· దీని ఫలితం ఏమవుతుంది అంటే కమర్షియల్ క్రాప్స్ తప్ప ఆహారధాన్యాలు అవసరం అన్న పద్ధతిలో పోయే పరిస్థితి లేదు· ఇలా ధరల నియంత్రణ, రవాణా నియంత్రణ మొదలైనవి లేకుండా చేసి రైతును ఇంకా కృంగదీసే దుర్మార్గమైన చర్య ఇది అని మనవిచేస్తున్నాను· ఆహార ధాన్యాలకు సబ్సిడీ కావాలంటున్నాం, సబ్సిడీ ఇస్తామంటున్నాం· సాధారణంగా ఏ ఆర్థిక శాస్త్రవేత్త అయినా చెప్పేది ఏమిటంటే ఉత్పత్తి అయ్యే ఆహార ధాన్యాలకు సబ్సిడీ ఇవ్వడం కంటే ముడిసరకు సబ్సిడీ ఇవ్వడం అవసరమని చెపుతున్నారు· ముడిసరకులు అంటే ఆహార ధాన్యాల ఉత్పత్తికి అవసరమైన ఎరువులు మొదలైనవి· ఈ ఎరువుల ధరలను తగ్గించడం వల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి అధికమవుతుంది· మనం ఇతర దేశాలనుంచి దిగుమతి చేసుకోవలసిన అవసరం ఉండదు· కాబట్టి ఏ రకంగా చూసినా ఇది సమర్థనీయం కాదు· పైగా ప్రభుత్వం ఏమి చెపుతున్నది అంటే ఆహారధాన్యాల ధరలు పెంచామని చెపుతున్నారు·

ఈవేళ మార్కెట్లో 75 కే·జీ·ల బస్తా 250 రూపాయలు ఉంటే మేము క్వింటాలు ధర 270 రూపాయలకు పెంచామంటున్నారు· ఇది ఎంత అపహాస్య పరిస్థితో చూడండి· మార్కెట్లో ముతక రకం ధాన్యం 250 రూపాయలకు అమ్ముడుపోతుంటే వీరు క్వింటాలు ధరను 270 రూ·లకు పెంచామంటున్నారు· ఇంకా అదనంగా నిర్ణయంచేస్తే జరిగేది ఏమిటి? ఇంకా అదనంగా నిర్ణయం చేస్తే జరిగేది ఏమిటంటే పట్టణాలలో ఉండే మధ్యతరగతి ప్రజలు, కార్మికులకు ఇప్పటికే 28 శాతం వరకు ధరలు పెరిగాయి, దీనివల్ల వారి నడ్డి విరిగే పరిస్థితి ఏర్పడుతుంది· కాబట్టి ఆహారధాన్యాల ధరలు పెంచకుండా ముడిసరకుల్పెన ఎరువుల ధరలను తగ్గించాలనేది సాధారణంగా ఏ ఆర్థిక శాస్త్రవేత్త అయినా చెప్పేది, ఇది ఒక భాగం· ఇక ఈ ధరలను తగ్గించడమనేది ఐ·ఎం·ఎఫ్·, ప్రపంచ బ్యాంక్ కుట్రలో ఒక భాగమే· పెట్టుబడి దేశాల యొక్క దయాదాక్షిణ్యాలపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది· గత సంవత్సరం మీరు ధరలు పెంచారు, దీనివల్ల ఇతర దేశాలనుంచి ఒక మిలియన్ టన్నుల ధాన్యం దిగుమతి చేసుకోవలసివచ్చింది· ఇది కాదంటారా? ఈ సంవత్సరం మళ్లీ రెండు మిలియన్ టన్నులు దిగుమతి చేసుకొనడానికి ఒప్పందం కుదుర్చుకొంటున్నాం· ఇప్పుడు మీరు ఎరువుల ధరలను పెంచినందువల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గి ఎన్ని మిలియన్ టన్నుల ఆహారధాన్యాలను మనం దిగుమతి చేసుకోవలసివస్తుందో మీరు ఆలోచించండని మనవిచేస్తున్నాను· అంతేకాకుండా ఇంకో భాగం ఏమిటంటే మనది స్వయం సమృద్ధమైన రాష్ట్రం అనుకొన్నాం· ఏం స్వయం సమృద్ధం? గత సంవత్సరం అనావృష్టి ఏర్పడితే మన దగ్గర ఐదు మిలియన్ టన్నులు తగ్గాయి· మళ్లీ ఈ సంవత్సరం ఎంత తగ్గుతుందో· ఇప్పటికే అనావృష్టి ఏర్పడుతుంటే ఎరువుల ధరలు పెరిగాయి· పోతే మరో భాగం ఏమిటంటే ఇది మన ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేయడానికి తోడ్పడుతుంది· ముఖ్యంగా మీరు యూరియా ధరను తగ్గించామంటున్నారు· పది పర్సెంట్ తగ్గించమంటున్నారు· ఇది ఎల్లా వుందంటే వేదు మాత్రలకు పంచదార పూసి గుళికను మింగించినట్టుగా ఉంది· ఇదీ మీ ప్రోత్సాహకం· ఇది ఏ రకంగా రైతులకు ఉపయోగపడుతుంది? ప్రధానంగా మన ఆంధ్రదేశంలో పొటాషియం, ఫాస్ఫేట్ 70 పర్సెంట్ ఉపయోగిస్తాం· మనం ఉపయోగించే నైట్రోజన్ చాలా తక్కువ, 30 పర్సెంట్ నైట్రోజన్‌ను మాత్రమే ఉపయోగిస్తాం· పెంచిన ఎరువుల ధరతో పోలిస్తే మిగతా వాటికి మీరు తగ్గించిన ధర శాతం చాలా తక్కువ· అంటే మీరు ఇచ్చేది అంతకు పూర్వం వున్న రేటుకే· ఒక వైపున రైతులపై నడ్డి విరిగే భారం వేసి రెండో వైపున మేము తగ్గించామని చెప్పడంమంటే ఇది ప్రజలను మభ్యపెట్టడమే· ఇది మీరు మింగించే వేదు మాత్రలకు పంచదార పూసి ఆ గుళికను మింగించడమే తప్ప ఇందులో రైతులకు ఉపయోగపడేది ఈశన్మాత్రమైనా లేదు· ఇకపోతే మనకు సంబంధించినంత వరకు మన ఆర్థిక వ్యవస్థ ఎంతో ఛిన్నాభిన్నమవుతుంది· మన కమతాలు చూస్తే ప్రభుత్వ లెక్కల ప్రకారం నూటికి 76 చిన్న కమతాలే; అంటే చిన్న రైతులే· ఈ సన్నకారు రైతులకు కొనుగోలు శక్తి లేదు· వారికి సహకార సంఘాలు ఇచ్చే అప్పులు దొరకవు· వాణిజ్య బ్యాంకులు అంతకంటే ఇవ్వవు· ఈ సహకార సంఘాలు ఎన్ని ఇచ్చాయో నేను చెప్పవలసిన అవసరం లేదు· దీనివల్ల లాభపడేది అతను కాదు· ఈ చిన్నకారు రైతులు మార్కెట్లో అమ్ముకొనేది చాలా తక్కువ; వారు పండించేది వారి అవసరాలకే సరిపోతుంది· అమ్ముకొనేది ఎవరు? పెద్ద భూస్వాములుగా వుండేవారే అమ్ముకొంటారు· వారికి ధర రావద్దని నా అభిప్రాయంకాదు· నేను మనవిచేసేదేమింటంటే ప్రభుత్వం సామాన్య రైతు నడ్డి విరగ్గొడుతున్నది· ఇది

ఏకరంగా చూసిన్నటికే సమర్థనీయం కాదు· నిన్న కూడా ప్రతిపక్షాల వారమంతా చెప్పాం· ప్రతిపక్ష నాయకులు ఒక తీర్మానాన్ని పంపించారు· మేమందరం ఏకగ్రీవంగా కోరాం· ఆ తీర్మానాన్ని మీరే పెట్టండి· అది మీ చేతుల్లో ఉందని మేము అనడంలేదు, కేంద్ర ప్రభుత్వం చెతిలో ఉంది· మన రాష్ట్రానికి దీనివల్ల నష్టం జరుగుతోంది, ఇది ఏ విధంగా చేసినా శాస్త్రీయమైంది కాదు, ఇది అశాస్త్రీయమైంది, ఇది ర్రైతుయొక్క నడ్డిని విరగొట్టేదిగా ఉంది, మన ఉత్పత్తి దెబ్బతినే పరిస్థితి ఉంది, కాబట్టి ఇది కూడదు అని కేంద్ర ప్రభుత్వాన్ని అర్థిస్తూ చేసే తీర్మానమే తప్ప మరోకటి కాదు· గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించేందుకు అంగీకరించింది· అనాడు గౌరవనీయులు సమరసింహారెడ్డిగారు ఉన్నారు, జనార్థన్‌రెడ్డిగారు ఉన్నారు, ఇంకా చాలా మంది ఉన్నారు· అందువల్ల నేను మనవి చేసేది ఎమిటంటే, సమస్య ఏమీ 11·00 లేదు – తీర్మానం మీరు పెట్టండి, నిన్న ప్రతిపక్షనాయకులు కూడా కోరారు· ఉ· సభానాయకులను ప్రవేశపెట్టమనండి? మేము కోరేది కూడా అదే· 69 కోట్లరూపాయలు – సహకారశాఖ మంత్రిగారు ఏమన్నారంటే, సహకార సంఘాల్లో అప్పులు యిచ్చినటువంటి వారికి యిస్తామన్నారు· చాలామందికి డబ్బులు దొరకలేదు· ఆ డబ్బులను మీ ఖజానాలో జమ కట్టుకున్నారు· వారి నోరు కొట్టి తిగ్గించినది, 69 కోట్ల రూపాయలు మీ ఖజానాలోజమ చేసుకున్నారు, అందువల్ల ఈ పరిస్థితియొక్క తీవ్రతను గమనించి మనం తీర్మానాన్ని చేసి పంపించాలి· కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తుందనేది వేరే విషయం· మనం ఆదర్శంగా వుండాలని విజ్ఞప్తి చేస్తున్నాను· మీరు నాకు యిచ్చిన అవకాశానికి ధన్యావాదాలు చెప్పుతూ సెలవు తీసుకుంటున్నాను·

డా· ఆర్· రవీంద్రనాథ్‌రెడ్డి (ఆలంపూర్):– కేంద్ర ప్రభుత్వం యొక్క సబ్సిడ్డు అయినా దీని ఎఫెక్టు మొత్తం రాష్ట్ర ర్రైతాంగం మీద పడబోతున్నది· కనుక రేపు ఆహారోత్పత్తి మీద ఎఫెక్టు పడబోతున్నది· కాబట్టి, ప్రైసింగు పాలసి విషయంపై కూలంకషంగా చర్చించి దాని మీద ఒక రెజల్యూషను పాసు చేయవలసిన అవసరం వున్నది· దీనిపై కేంద్ర ప్రభుత్వానికి డిస్సెంటు తెలుపవలసిన అవసరం ఎంతైనా వున్నది· ఇది పాక్షికంగా, కంట్రోలు, పాక్షికంగా డికంట్రోలు చేయడం జరిగింది· ఫాస్ఫేట్ మీద డీ కంట్రోలు, చేయడం నైట్రోజెన్ వాటి మీద కంట్రోలు తీసుకోవడం జరిగింది· పెదర్ దీస్ యిజ్ ఎ పొలిటికల్ స్టెప్ ఆర్ ఎకనమికల్ స్టెప్ ఎందుకంటే, ఐఎంఫ్‌కు, వరల్డ్ బ్యాంకుకు తలవొగ్గి ఇది తీసుకున్న చర్య కాని, ర్రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని జరగలేదు· ఎందుకంటే, సెప్టెంబరు 30 తారీఖులోపల ఐ·ఎం·ఎఫ్ ఫిస్కల్ డెఫిసిట్ గురించి చెప్పవలసిన అవసరం కేంద్ర ప్రభుత్వానికి వున్నది· ఆ విధానం కొరకు డెఫిషట్ ఎంతో తగ్గించామని చెప్పడానికి మాత్రమే యిది తీసుకున్న చర్య· ఎందుకు యింత హడావిడి? గతసంవత్సరం నైట్రోజన్ ఫ్లెర్టిలైజర్స్‌ను 40 శాతం పెంచింది· ఒకసారి స్టాబిస్టిక్స్ యిస్తేమీకు అర్థం అవుతుంది· గత సంవత్సరం 1991లో టార్గెట్ ఫిక్సు చేశాము· ఆహారోత్పత్తి 182· 5 టన్ను టార్గెట్ వుండగా, ఎచివ్‌మెంట్ 170 మెట్రిక్ టన్స్· దేర్ యిజ్ ఎ షార్టు ఫాల్ ఆఫ్ 12·5 మెట్రిక్ టన్ను· దీని ఎఫెక్టు ఫర్టిలైజర్స్‌రేటు పెంచడం వల్ల జరిగింది· నెట్రోజన్ ఫాస్ఫేట్ సుమారుగా 12· 5 మెట్రిక్ టన్నుల ప్రొడక్షన్ తగ్గింది· గత సంవత్సరం 20 లక్షల టన్నుల వీట్‌ను ఇంపోర్టు చేసుకోవడం జరిగింది· ఇకొక్క క్వింటాలుకు రూ· 450 యిచ్చి విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడం జరిగింది·

మనదేశంలో ఉత్పత్తి అయిన వీట్‌కు రు· 280 రూపాయలు మాత్రమే చెల్లించడం జరిగింది· యీ విధమైన ఎఫెక్టు ఆహారోత్పత్తిపై పడడం మాస్తున్నాం· అదేవిధంగా, యీ ఫెర్టిలైజర్ డీకంట్రోలు కావడం వల్ల మార్కెట్ రేటు 62–100 పర్సెంటు పెంచడం జరిగింది· ఇంతకు ముందు సోదర శాసనసభ్యులు చెప్పడం జరిగింది· ఫెర్టిలైజర్ ఏ విధంగా పెరిగిందంటే, రు· 230 వున్నది 460 చేశారు· 28 : 28 రకానికి రు· 250 నుంచి 500 కు పెరిగింది· మన ఆంధ్రరాష్ట్రంలో ఫాస్ఫరిక్ ఫెర్టిలైజర్ ఎఫెక్టు ఏ విధంగా పడ్డది అంటే, 4 లక్షల టన్నుల ఉత్పత్తి తగ్గింది· కనుక యీ విషయంలో ఆలోచన చేస్తే మనకు మొత్తం భారతదేశంలో అన్నపూర్ణ అని గుర్తించబడిన ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి పడిపోయింది· కాని, యీ దేశంలో ఫాస్ఫరిక్ ఫెర్టిలైజర్ కొనడానికి ఏ విధమైన ధర యిస్తున్నామో ఆలోచించండి? మిగతా దేశాలతో పోలిస్తే ఒక కిలో నైట్రోజన్ కొనడానికి మూడు నుంచి 200 గ్రాముల ధాన్యాన్ని యిస్తున్నారు· అదే విధంగా ఫాస్ఫేట్‌కు 3·7 కిలోల ధాన్యం యిస్తే కాని, ఒక కేజీ ఫాస్ఫేట్ ఫెర్టిలైజర్ కొనలేకపోతున్నాడు· యీ పరిస్థితి ఉంది· మిగతా దేశాలతో పోలిస్తే ఫెర్టిలైజర్ ధర విపరీతంగా వున్నది· యీ విధమైన రేట్స్ వుంటే, 1981లో 19·6 మిలియన్ టన్ను వాడుతున్నారు· దీని వల్ల ఆహారోత్పత్తిలో సెల్ఫ్ సఫిషియెన్సి వచ్చింది· ఈ గవర్నమెంటు దుర్నీతి వల్ల ఆహారోత్పత్తి తగ్గిపోయే అవకాశం వున్నది· కనుక దీని విషయంలో ఆలోచించవలసిన అవసరం వున్నది· గత సంవత్సరం ఫెర్టిలైజర్ ధరలు పెంచడం వల్ల రైతులు ఆందోళన చేపట్టారు· గొడౌన్ను మీద దాడులు చేశారు· దాని వల్ల మూడుసార్లు ఫైరింగు జరిగింది· ఇద్దరు రైతులు చనిపోవడం జరిగింది· ఇటువంటి సమస్యలు వచ్చే అవకాశం వున్నది· రైతులు ఉద్యమం చేపట్టే అవకాశం వున్నది· దీని మీద జాగ్రత్తపడవలసిన అవసరం వున్నది· ఫాస్ఫేట్ ఫెర్టిలైజర్ మీద ఐఎంఎఫ్ కండిషన్స్‌కు లొంగి ఏదైతే తగ్గించామో, ఏది అయితే ఫిస్కల్ డెఫిసిట్ వున్నదో వాటి విషయంలో ఆలోచించాలి· కేంద్రప్రభుత్వానికి డిస్సెంటు తెలపాలి· ఒక రిజల్యూషన్‌పాసు చేసి యీ ఫెర్టిలైజర్ రేటు, దీని మీద కంట్రోలు వుంచాలి· సబ్సిడీ యిస్తున్నది యివ్వవలసిన వసరం వున్నది· అదేవిధంగా రైతులకు ధాన్యం గిట్టుబాటు ధర ఇస్తున్నదో, సపోర్టింగు ప్రైసెస్ 40 రూపాయలు పెంచామని సిన్నటి పేపర్లో తెలపడం జరిగింది· ఒక్కొక్క క్వింటాలు మీద రు· 40 యిచ్చారు· అది ఏ విధంగా సరిపోతుంది? రెమ్యునరేటివ్ ప్రైసెస్ కావాలి· రైతులు ఇన్‌పుట్స్ పెడుతున్నారు – దానికి తగినట్లుగా లాభం రావాలి· లాభం వస్తేగాని తాను ఇంటరెస్టుతో పని చేయలేడు· అది డిక్లేర్ చేయాలి· పాడి మీద 40 రూపాయలు మాత్రం పెంచడం జరిగింది· జొన్నల మీద 40 రూపాయలు పెంచడం జరిగింది· యీ విధంగా మీరు రెమ్యునరేటివ్ ప్రైసెస్ కాకుండా సపోర్టింగ్ ప్రైసెస్ యివ్వడం జరిగింది· అవి ఆల్‌రెడి మార్కెట్‌లోవున్నాయి· సపోర్టింగ్ ప్రైసెస్ అంతకన్నా ఎక్కువగా వున్నాయి· అందువల్ల ప్రభుత్వం పెద్దగా సహాయం చేసింది ఏమీ లేదు·

రైతుయొక్క పెట్టుబడికి, కష్టానికి ప్రతిఫలంగా లాభాలు వచ్చే విధంగా రెమ్యునరేటివ్ ప్రైసెస్ యివ్వవలసిందిగా మనవి చేస్తున్నాను· మన ఆంధ్రరాష్ట్రంలో 1·5 మిలియన్ టన్స్ ఫెర్టిలైజర్స్ వాడకం వుంది· మన రాష్ట్రంలో ఫాస్ఫేటిక్ ఫెర్టిలైజర్స్ యొక్క వాడకం నైట్రోజన్ ఫెర్టిలైజర్స్ కంటే ఎక్కువగా వుంది· దేశం మొత్తం మీద 80 శాతం ఎరువుల వాడకం వుంటే ఆంధ్రరాష్ట్రంలో 60 శాతం మాత్రమే ఎరువుల వాడకవ వుంది· అందులో 40 శాతం ఫాస్ఫేటిక్ ఎరువుల వాడకం వుంది· నూటికి నూరు శాతం విపరీతంగా ఫెర్టిలైజర్స్ ధరలు పెరిగినందున సబ్సిడీ యిచ్చి రైతులను ఆదుకోవలసిన అవసరం వుంది·

విపరీతంగా ఫెర్టిలైజర్స్ ధరలు పెరిగినందున సబ్సిడీ యిచ్చి రైతులను ఆదుకోవలసిన అవసరం వుంది·

పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ విషయంలో ఒక ఆలోచనకు వచ్చి చేయవలసిన అవసరం వున్నది·

ప్రభుత్వానికి నిర్ణయం ముందే తెలుసు· భోంస్లే కమిటీ రిపోర్టు ప్రకారం రేట్లను పెంచడానికి నిర్ణయం తీసుకున్నట్లుగా కూడా తెలుసు· కానీ అకస్మాత్తుగా 25వ తేదీ నాడు నిర్ణయం కేంద్ర ప్రభుత్వం తీసుకొని, రాత్రికి రాత్రే రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిపినప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం వారు రాత్రికి రాత్రే ఆయా జిల్లాలకు పంపవలసింది· అలా చేయక పోవడం వల్ల 4 రోజుల సమయం వృధా అయింది· అందువల్ల వర్తకులు జాగ్రత్తపడి హోర్డ్ చేయడం, బ్లాక్‌మార్కెట్‌కు పంపడం జరిగింది· కొన్ని ఫిగర్స్ యిచ్చారు· 80,288 మెట్రిక్ టన్స్ నైట్రోజన్ ఎరువులు, 97,248 మెట్రిక్ టన్స్ ఫాస్ఫేటిక్ ఎరువులు నిల్వ వున్నట్లు తెలిపారు· ఇది యాక్చువల్ ఫిగర్‌లో 1/4 వ వంతు మాత్రమే· మిగతా మూడు వంతులు బ్లాక్ మార్కెట్‌కు వెళ్లిపోయింది· కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని ముందే రాష్ట్ర ప్రభుత్వాలను ఎలర్ట్ చేయవలసిన అవసరం ఎంతయినా వుంది· తగు జాగ్రత్తలు తీసుకొని హోర్డింగ్, బ్లాక్ మార్కెటింగ్ జరుగకుండా చూసుకోవలసిన అవసరం వుంది· 25వ తేదీ నాడు నిర్ణయం తీసుకొని ఆనాటి రాత్రి రాష్ట్ర ప్రభుత్వాలకు యిన్‌ఫార్మ్ చేయడం జరిగింది· స్టేట్ గవర్నమెంట్ చర్య తీసుకునే లోపలే జరుగువలసిన ప్రమాదం జరిగిపోయింది· ఆల్‌రెడీ బ్లాక్ మార్కెటింగ్ అయింది· కనుక ప్రొసెస్ విషయంలో, సబ్సిడీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సానుభూతితో రైతులను ఆదుకోవలసిన అవసరం వున్నది· ఎంత ఖర్చయినా కానివ్వండి, రైతాంగాన్ని మాత్రం ఆదుకోవలసిన అవసరం వున్నది· రైతాంగం కొరకు సబ్సిడీ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టి డీకంట్రోల్ విధానాన్ని కంట్రోల్ విధానంగా మార్చి రైతాంగాన్ని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను· గత సంవత్సరం రూ· 69 కోట్లు ఆంధ్ర రాష్ట్రానికి సబ్సిడీగా వచ్చింది· అందులో నుండి ఒక్క రూపాయి కూడా స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు సబ్సిడీగా యివ్వలేదు· చిన్న రైతులు, పెద్ద రైతులు ఒకే రేటుకు కొనవలసి వచ్చింది· రూ· 69 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఏ అవసరం కొరకు డైవర్ట్ చేసింది? రైతుల కొరకు ఒక్కపైసా అయినా ఖర్చు చేశారా? ఏ ఎక్స్‌పెండిచర్ కొరకు డైవర్ట్ చేశారో చెప్పవలసిన అవసరం వుంది· ఈ విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన అవగాహనతో ముందుకు వచ్చి ఒక రిజొల్యూషన్‌ను పాస్ చేసి మన వ్యతిరేకతను చెప్పవలసిన అవసరం వుంది· సబ్సిడీ విధానాన్ని కొనసాగించవలసిందిగాను, డికంట్రోల్ విధానాన్ని కంట్రోల్ విధానంగా చేయవలసిందిగాను కోరుతున్నాను· ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఒక రిజొల్యూషన్‌ను పాస్ చేసి కేంద్రానికి పంపవలసిందిగా కోరుతూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలను తెలుపుతూ శలవు తీసుకుంటున్నాను·

శ్రీ సి· నర్సిరెడ్డి (మఖ్తల్):– అధ్యక్షా, ఎరువుల విషయంలో ప్రభుత్వ విధానం, వాస్తవంగా చెప్పాలంటే రైతుల యొక్క ఆర్థికపరిస్థితిపైన గొడ్డలి పెట్టుగా వుంది· అధ్యక్షా, మీకూ తెలుసు· దేశంలో రైతు బాగుపడితే, రైతు అధికపంట పండిస్తే, దేశం యొక్క ఆర్థిక పరిస్థితి కూడా బాగుపడుతుంది· రైతులు బాగుపడతారు· జనానికి కూడా

తిండితిప్పలకు యిబ్బంది లేకుండా వుంటుంది· వీటన్నింటినీ దృష్టిలో వుంచుకోకుండా ఈనాడు పార్లమెంట్‌లో కానివ్వండి, అసెంబ్లీలో కానివ్వండి రైతు ప్రతినిధులమని, రైతు బిడ్డలమని చెప్పుకుంటూ ఎన్నుకోబడిన తరువాత రైతులను మరిచిపోవడం జరుగుతోంది· ఇది సరిఅయిన పద్ధతి కాదు· మరికొన్ని పరిస్థితులను కూడా ఈనాడు మనం మాట్లాడుతున్నాము· రైతుల విషయానికి వచ్చినప్పుడు ఎవరు కూడా రైతుకు ఏమి దెబ్బ తగులుతుందో, ఏమికష్టం వస్తోందో, రైతులు పంటలు పండించడంలో ఏయే సమస్యలు ఎదురవుతున్నాయో ఆలోచించే పరిస్థితి ఈ యొక్క విధానాల రూపకల్పనలో కనబడడం లేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· 25వ తేదీనాడు ఈ పాలసీని గురించి కేంద్రం ఒక నిర్ణయం తీసుకున్న తరువాత బజారులో ఈనాడు ఒక్క బస్తా ఎరువు కూడా ఎక్కడా కనబడకుండా మాయం అయిపోయింది అనే విషయం నేను ప్రత్యేకించి చెప్పనవసరం లేదు· గత రెండు నెలల కాలంలో వర్షాలు లేక, విత్తనాలు విత్తక, విత్తిన చోట్ల వచ్చిన మొలకలు వర్షాలు లేక ఎండిపోతే, యిప్పుడిప్పుడే మరలా వర్షాలు వస్తూ వుంటే, కొద్దో గొప్పో లాభపడడం కోసం, ఎరువులను ఉపయోగించి పంటలను పండించే ప్రయత్నంలో రైతులు వున్నప్పుడే ఈ పాలసీ వచ్చి, బజారులో ఎక్కడా ఒక్క బస్తా కూడా ఫెర్టిలైజర్ దొరక్కుండా పోయింది· ఫెర్టిలైజర్స్ యొక్క మార్కెట్ నిల్వల విషయంలో ప్రభుత్వం వారు ఒక స్టేట్‌మెంట్ యిచ్చారు· నిల్వలు కాగితం మీద వున్నాయే తప్ప బజారులో ఎక్కడా రైతుకు అందుబాటులో ఈ ఎరువులు లేవు అనే విషయం ప్రభుత్వం గమనించాలని మీ ద్వారా కోరుతున్నాను· అర్డినెన్స్ వచ్చిన తక్షణమే ఎక్కడెక్కడ ఎంత నిల్వలు వున్నాయో గవర్నమెంట్ వారు వెళ్లి సీల్ చేయడం జరిగిందని చెబుతున్నారు· కానీ అంతకుముందే పెద్ద పెద్ద వ్యాపారస్థులు పబ్లిక్ అండర్‌టేకింగ్స్ సంస్థల గోడౌన్స్‌లో వున్న ఎరువులను తరలించి మాయం చేసి బ్లాక్ మార్కెట్లో అమ్ముకోవడానికి సిద్ధంగా వున్నారు· ప్రస్తుతం మార్కెట్‌లో ఎక్కడా కూడా రైతులకు అందుబాటులో ఎరువులు లేవనే విషయం తమ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను· ఒకవేళ ప్రస్తుతం యింత స్టాక్ వుంది అని మాపుతున్న స్టాక్‌ను విడుదల చేసినప్పటికీ రైతుకు ఒకటి, రెండు బస్తాలు మాత్రమే యిస్తామని అంటారు· ఇవి రైతులకు సరిపోతాయా? అందువల్ల రైతులు లాభపడతారా? రైతుకు సరిపడినంత ఎరువులు పంచే అవకాశం వుందా అనే విషయం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను· వీటన్నింటిని గురించి ఆలోచించనట్లయితే, రైతు ఆర్థిక పరిస్థితి, అంతే కాకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, దేశ ఆర్థిక పరిస్థితి కూడా దిగజారిపోయే అవకాశం వుంది· ఈ విషయాన్ని గమనించారా అని తమ ద్వారా ప్రశ్నిస్తున్నాను· తమిళనాడు, కర్నాటక, పంజాబ్, హర్యానా రాష్ట్రాలతో పోల్చినప్పుడు ఆంధ్రరాష్ట్రంలో రసాయనికి ఎరువుల వాడకం చాలా తక్కువ· అందుకు కారణం మన రైతుల ఆర్థిక పరిస్థితి, వారికి లేనటువంటి కొనుగోలు శక్తి, వీటివల్ల తగు మోతాదులో ఎరువులను కొని పంటలను పండించే అవకాశం లేకుండా పోతున్నదనే విషయం ప్రత్యేకించి చెప్పనవసరం లేదు· అటువంటి పరిస్థితిలో, ఆ తరుణంలో ఈ విధానాన్ని రూపొందించి రైతులను యిక్కట్లపాలు చేస్తున్నారంటే, యిది ఎంతవరకు సమంజసం అని అడుగుతున్నాను; మనం ఎప్పుడూ రైతుల పేరుతో యిక్కడకు వస్తున్నాము· రైతు బిడ్డలం మేము· మాకు ఓట్లు వేయండి అని, మీ యొక్క సానుభూతి అభిమానాన్ని ఎల్లప్పుడూ మనసులో వుంచుకొని సహాయం చేస్తామని ఓట్లు అడిగినప్పుడు వాగ్దానాలు చేస్తాము· కానీ యిక్కడకు వచ్చిన తరువాత చెప్పిన మాటలను ఏమాత్రం జ్ఞాపకం వుంచుకోవడం లేదు అనే విషయం మనవి చేస్తున్నాను· ఏ మాత్రం అమలు చేయడం లేదు· వారిని మరచిపోతున్నాము· వారు

సాధారణంగా మంచివారు కాబట్టి మరలా మనం ఓట్లు కొరకు పోయినప్పుడు, ఇవ్విన మాటలను మరచిపోయి మరలా మనకు ఓట్లు వేయడం జరుగుతోంది· ఎల్లకాలం ఈ విధంగా జరగదు· ఎన్నిసార్లు ప్రజలను మభ్యపెట్టగలుగుతాము? ఎన్నేసార్లు, డిసీవ్ చేయగలుగుతాము· నిజంగా చెప్పాలంటే దేశ దారిద్ర్యం పోవాలంటే, దేశం బాగుపడాలంటే, ఫెర్టిలైజర్స్‌ను రైతులకు ఉచితంగా సరఫరా చేయాలి· అందువల్ల నష్టం లేదు· మీరు రైతులకు ఫెర్టిలైజర్స్‌ను ఉచితంగా యిచ్చినప్పటికీ, పండిన పంట వల్ల రాజ్యానికి, దేశానికి, ప్రభుత్వానికి ఉపయోగమే తప్ప నష్టం ఏమాత్రం లేదు· రైతు ఒక్కడే తిని చచ్చేది కాదు, మనందరికే ఉపయోగపడుతుంది· రైతులకు ఎరువులను ఉచితంగా యిచ్చే ప్రయత్నం చేయాలి· ఇండస్ట్రీస్‌కు ఎన్నో కోట్ల రూపాయలను యిస్తున్నారు· నిన్న మొన్న జరిగిన స్టాక్ ఎక్స్‌ఛేంజ్/శ్కాంలో 'హర్షద్ మెహతా' పేరు, కుంభకోణం గురించి చెప్పుకుంటున్నాము· ఒకటి రెండు కోట్లు కాదు, కొన్ని వేల కోట్ల రూపాయల కుంభకోణం అది· మంచి పని చేస్తున్న రైతుకు ఒక్కసారి అటువంటి సహాయం చేస్తే వచ్చే నష్టం ఏమిటి? ఒకసారి రైతు బాగుపడితే, రైతు బలుస్తే, దేశం బలుస్తుంది, దేశం బాగుపడుతుంది కదా· ఎందుకు ఈ విధంగా ఆలోచించరు? నిజంగా మనందరం రైతు సానుభూతిపరులమైతే, మనందరికే రైతుపైన అభిమానం వుంటే తప్పకుండా ఒక తీర్మానం కాంగ్రెస్ వారు కానీయండి, యితర పార్టీల వారు కానీయండి, పార్టీలతో ప్రమేయం లేకుండా, రైతుల పట్ల వున్న అభిమానాన్ని, ఆదరాన్ని ఆధారంగా చేసుకొని ఈనాడు కేంద్ర ప్రభుత్వం అవలంబించిన విధానం సరిఅయినది కాదని – ఒక తీర్మానం చేద్దాము· మనం రైతులకు సహాయం చేయాలి: ఇండస్ట్రియలిస్టులకు సహాయం చేయవలసిన అవసరం లేదు· ఇంత నష్టం రైతులకు జరుగుతోంది కాబట్టి వారిని ఆదుకోవాలి· అప్పుడే దేశం, రాజ్యం సుభిక్షంగా వుంటుంది· ఒక తీర్మానాన్ని మనందరం ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్రానికి పంపవలసిందిగా తమద్వారా కోరుతూ శలవు తీసుకుంటున్నాను·

శ్రీ యం· ఓంకార్ (నర్సంపేట):– అధ్యక్షా, బాధాకరమైన ఒక విషయం ఏమిటంటే యిప్పటికయినా అందరూ కళ్ళు తెరవకుండా వుండడం· కానీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక సంస్కరణల యొక్క దుష్ఫలితాలలో యిదీ ఒకటి· నయా వలస విధానం, నయా వలస సామ్రాజ్య వాదం మీద మన పరాజయం సిద్ధించే మార్గం, అంశం యిది· ఇటువంటి ముఖ్యమైన విషయం, రైతాంగాన్ని దెబ్బ తీస్తున్నప్పుడు, ఈ పార్టీ, ఆ పార్టీ అనకుండా, ప్రభుత్వం ముందుకు వచ్చి ఒక తీర్మానాన్ని ఆమోదించవలసి వున్నది· ఒక తీర్మానం ప్రవేశపెట్టవలసి వున్నది· కేంద్రప్రభుత్వం తీసుకున్న విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా వ్యతిరేకిస్తుందనే సందేహం మీకు రావచ్చు· మన్మోహన్ సింగ్‌గారు డికంట్రోల్ విధానాన్ని, స్వేచ్ఛా మార్కెట్‌కు అవకాశం కల్పించే విధానాన్ని ప్రవేశ పెడితే, వ్యవసాయశాఖ మంత్రి బలరాం జక్కర్‌గారు యిది సరి అయిన విధానం కాదంటూ వ్యతిరేకించారు·

కేంద్రప్రభుత్వంలోనే ఇద్దరు మంత్రులు రెండు రకాలుగా ప్రకటనలు చేశారు· 11·20
పైగా ఇది వ్యక్తిగత సమస్య కాదు: ప్రతిపక్ష నాయకులు రామారావుగారు ప్రవేశపెట్టిన ఈ· తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నాను· ఆ తీర్మానాన్ని ప్రభుత్వం తమ తీర్మానంగా ప్రవేశపెట్టి అందరి ఆమోదం తీసుకోవడం కూడా బాగుంటుంది· ఇప్పుడు ప్రవేశపెట్టిన దీనిలో ముఖ్యమైన అంశాలు చూస్తే, యూరియా నైట్రోజన్ ఎరువులకు 10 శాతం

తగ్గించామన్నారు. ఇది ఏ రకంగా తగ్గించారు? అంతకుముందు సంవత్సరంలో 40 శాతం ధర పెంచి, దానిలో 10 శాతం ఇప్పుడు తీసారు. ఇదీ వారి తెలివి తేటలు. మిగిలిన ధరలు డీకంట్రోల్ అన్నారు. అంటే ఏ ధరకు అమ్మాలి? వ్యాపారస్థులకు మార్కెట్లో స్వేచ్ఛ ఇచ్చారు. ఈ రకంగా చేస్తే ఏం జరుగుతుంది? ఇంతకు ముందు గౌరవ సభ్యులు చాలా లెక్కలు చెప్పారు. రెట్టింపుకు పైగా పెరిగింది. సూపర్ ఫాస్ఫేటు ధర 50 కిలోల బస్తాకు రు. 130 నుంచి రు. 290కు పెరిగింది. 17:17:17 రు. 180 ఉంటే రు. 350 అయింది. 28:28 ధర రు. 250 నుంచి రు. 500 లకు పెరిగింది. అమ్మోనియం ఫాస్ఫేటు ధర రు. 230 నుంచి రు. 460 కు పెరిగింది. ఈ రకంగా పెరిగింది. ఇంతటితో ఆగుతుందని కాదు. రాంభూపాల్‌చౌదరిగారు చాలా కష్టపడి మాకు వివరంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఎక్కడెక్కడ స్టాక్స్ ఉన్నాయో, వాటిని సేకరించి, వెరిఫికేషన్ రిపోర్టు, స్టేట్‌మెంట్ ఇచ్చారు. డీకంట్రోల్ దుష్పలితం ఏమిటో మన్‌మోహన్ సింగ్‌గారికే కానీ కేంద్ర ప్రభుత్వానికి కానీ తెలియదా? అటువంటప్పుడు స్టాకును బ్లాక్ మార్కెట్లోకి పోకుండా ముందుగా ఏం చర్యలు తీసుకోవాలనేది వారికి తెలియదా? 1975–76 కాలంలో ఎమర్జెన్సీ టైంలో మమ్మల్ని జైళ్ళలో పెట్టేముందు, ఒక్క గంటలో భారతదేశం అంతటా సినిమా హాల్స్‌లో ఉన్న వారినీ, హోటల్స్‌లో ఉన్న వారిని, ఇంట్లో పడుకున్న వారినీ పట్టుకున్నారే. అంతటి శక్తిసామర్థ్యాలు గల ఈ ప్రభుత్వానికి ఎక్కడెక్కడ స్టాకులున్నాయో తీసుకుని వారి కంట్రోలులో పెట్టుకోవడం చేతకాని విషయమా? కాదు. చేతకాని వారని నేను అనను. ఉద్దేశపూర్వకంగా వ్యాపారస్థులకు లాభం కలిగించడానికి, రైతులను దోచుకునే పని. కొందరు అధికారులు నిజాయితీగా ప్రయత్నం చేసిన మాట వాస్తవం. బ్లాక్ మార్కెటుకు పోకుండా అక్కడక్కడా ఆపిన మాట వాస్తవం. కానీ అంతటా ఈ విధంగా జరిగిందంటే తప్పు. పెద్దయెత్తున బ్లాక్ మార్కెటుకు పోయాయి. వరంగల్‌లో పోతుంటే రైతులు వెంట పడి తరిమారు. అక్కడుంటే శాంతి భద్రతల పరిస్థితి దృష్ట్యా అంతకంటే దౌరవ ఎక్కువగా తీసుకోలేకపోయారు. ఎక్కడికి దారి తీస్తుందోనని అనుకున్నారు. సబ్సిడ్ టు కరెక్షన్ ఒక ఉదాహరణ చెబుతాను. చిత్తూరు, ఒంగోలు, నెల్లూరు ప్రాంతాలలో డి.ఎ.పి. ఎరువులు అరువేల టన్నులు బ్లాక్ మార్కెటుకు పోయాయి. గోదావరి ఫర్టిలైజర్స్ రీజనల్ మేనేజర్, నెల్లూరు సేల్స్ ఆఫీసర్స్, ఒంగోలు సేల్స్ ఆఫీసర్స్, చిత్తూరు సేల్స్ ఆఫీసర్స్ అంతా కుమ్మక్కై చేసిన పని. ఇందులో పాత తారీకు వేసి చేశారు. ధరలు పెరిగింది 25నాడు. సరుకు విడుదల చేసినది 26, 27, 28 తేదీలలో, అంతకుముందు డేట్స్ వేసారు. రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోడానికి ఒక ఉదాహరణ. డీలర్స్ మామూలు పద్ధతిలో బిజినెస్ చేస్తే డి.డి.లు దాఖలు చేస్తారు. అట్లా కాకుండా చెక్కులు ఇచ్చారు. అవి కూడా గ్రామాలకు సంబంధించి ఇతరుల పేరుతో చేశారు. చాలా స్పష్టంగా కనిపిస్తోంది. దీని వల్ల రైతులకు నష్టం జరగడం కాకుండా ప్రభుత్వానికి మరొక నష్టం ఉంది. 6 వేల మెట్రిక్ టన్నుల ఎరువుల మీద సుమారుగా రు. 1 కోటి 30 లక్షల రైతులకు ఇవ్వబోయే సబ్సిడీ వేరి చేతికి దక్కింది. మామూలుగా పెరిగిన రేట్ల ఫలితంగా 9 మెట్రిక్ టన్నుల ఎరువులు కలిగిన ఒక లారీ మీద రు. 30 వేలకు పైన కమిషన్ కొట్టేశారు. ఆ విధంగా చూస్తే ఇటు ప్రభుత్వానికి రు. 1 కోటి 80 లక్షల సబ్సిడీ వచ్చి దానికి నష్టం, రైతులకు నష్టం. ఇది బహిరంగంగా జరిగింది. గోదాము ఎన్.డి.ఆర్‌ది. నాయుడు దశరథరామిరెడ్డి గోడవున్. అందులో నుంచి మాయం అయినాయి విజిలెన్స్ వారు కొంత పట్టుకున్నారు. దాని గతి ఏమవుతుందో తెలియదు. బ్లాక్‌మార్కెటుకు

ఎరువులు ఏ రకంగా పోతున్నాయో చెప్పడానికి ఇంతకంటే ఉదాహరణ అవసరం లేదు· పరిస్థితి ఏమిటి? ఏం చెయ్యాలి? వ్యవసాయంలోని ఇన్‌పుట్స్‌లో ఎరువులు ప్రధాన భాగం· 70 శాతం మంది చిన్న రైతులే· వీరు ఇంత పెరిగిన ధరలకు ఎరువులు కొనలేరు· ఉత్పత్తి ఏ మేరకు దెబ్బతింటుందో చూడండి· కమర్షియల్ క్రాప్స్, ఫుడ్‌గ్రెయిన్స్ రెండింటికీ కోడా ఉంది· ఫుడ్‌గ్రెయిన్స్ మీద ఎఫెక్ట్ చాలా ఉంటుంది ఇంత తీవ్రంగా నష్టం వస్తున్నప్పుడు స్పందించవలసిన అవసరం ఉంది· అంటే ఏ విధంగా చెయ్యాలి? కేంద్ర ప్రభుత్వం తమ విధానాన్ని మార్చుకునేట్లు చెయ్యాలి· పెరిగిన దానికి గాను వచ్చే నష్టం అయినా ప్రభుత్వం కట్టాలి· కాంపెన్‌సేట్ చెయ్యాలి· ఈ భారం రైతుల మీద పడకుండా కేంద్రం మీద పడ్డేటి తేవాలి· రాష్ట్రప్రభుత్వం ఇందుకు అన్ని పార్టీల సహకారం తీసుకుని కేంద్రంపై పడ్డేటి తేవాలి· ఇన్ని చేసినా కూడా కేంద్ర ప్రభుత్వం వినకపోతే అంతిమ నిర్ణయం ప్రజలే తెలియచేయాలి· ట్రాన్స్‌ప్లాన్టేషన్ కొన్ని ప్రాంతాలలో ఉంది· ముందుగా వేసిన చోట్ల కలుపు తీతలు ఉన్నాయి· వచ్చే సీజన్ వరకూ వేచి ఉండే పని కాదు· ట్రాన్స్‌ప్లాన్టేషన్‌కూ, కలుపు తీతలకు మధ్యన 15 రోజుల నుంచీ నెల రోజుల వ్యవధిలో ఇవన్నీ కావాలి· ఇటువంటి పరిస్థితులలో దొంగ స్టాకు పెట్టుకున్న వారి మీద చర్యలు కఠినంగా తీసుకోవాలి· అదే విధంగా ఇప్పుడయినా రాష్ట్ర ప్రభుత్వం 1, 2 రోజులలో కేంద్రం నుండి సమాచారం తెలుసుకుని, రైతుల మీద భారం పడకుండా సబ్సిడీ ఇవ్వాలి· లేదా రాష్ట్ర ప్రభుత్వం మొదట సబ్సిడీ ఇచ్చి, కేంద్ర ప్రభుత్వం నుండి రియంబర్స్‌మెంట్ వచ్చేట్లు చెయ్యాలి·

సభా కార్యక్రమము

Sri Ch. Vidyasagar Rao:- Sir, I am very glad that today the House is very full. What is the special direction given by the Hon'ble Speaker to the Members? I do not know.

(Interruptions)

(Sri A. Madhava Reddy insisted to speak)

Mr. Deputy Speaker:- Whatever he speaks shall not go on record. It is irrelevent and improper. Please don't obstruct other Members. Everytime, you are doing like that. On the Budget, when there was general discussion, you have utilised the opportunity and diverted the subject. You are infringing the rights of others.

Sri K. Vidyadhara Rao:- Sir, on a point of order. Sir, under Rule 302, you have to come to the rescue of the Members. Sir, a Member of the House has been intimidated by the so-called Central Observers. It has come in the press. It is reported. One of the Members Mr. Seshu, when we were discussing the Cheemakurthi affair, said that it is in his constituency and it is a murder after being raped. The Hon'ble Home Minister said that it is death by drowning. How can he be intimidated?

Mr. Deputy Speaker:- No, No.

Sri K. Vidyadhara Rao:- I have every right. You have to come to the protection of the Members. Give the ruling.

(Repeated Interruptions. The Telugu Desam Members were on their legs)

(Interruptions)

Mr. Deputy Speaker:- No, No. You are infringing the rights. You cannot intimidate the Chair. It is very bad on your part.

Sri K. Vidyadhara Rao:- You have allowed me under Rule 302. I have every right to speak in the House.

Mr. Deputy Speaker:- You have explained your point of order elaborately, thoroughly and fully. You cannot use this occasion for making a long lecture of your liking.

Sri K. Vidyadhara Rao:- You cannot close our mouth. You have permitted me to raise a point of order under Rule 302.

Mr. Deputy Speaker:- You have already raised your point of order.

11·30 ఉ· Sri K. Vidyadhara Rao:- You give mike. What is this?

Mr. Deputy Speaker:- Are you satisfied with your submission? Are you desirous of getting reply?

Sri K. Vidyadhara Rao:- I want a reply from the chiar. I want ruling from the Chair. Let me complete my observation. Let me complete my submission.

Mr. Deputy Speaker:- Elaborately and completely you have submitted. You have taken much time also. What is that you want to submit further?

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, ఇవ్వాళ మీత్రులు విద్యాసాగరరావుగారు చెప్పారు· ఎంత కళకళలాడుతున్నది హౌస్ అన్నారు·

Sri Ch. Vidyasagar Rao:- Sir, point of clarification. I said I am very happy.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అందుచేత మీకు ఇష్టం లేదు·

(అంతరాయం)

శ్రీ కె· విద్యాధరరావు:- అది కాదు సర్····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అప్పుడు గుర్తుకు వచ్చింది· ఈరోజు కామ్‌గా పోతోంది కాబోలు· ఈరోజు కూడా ఏదో ఒకటి ఉండాలని అనుకున్నారు·

శ్రీ కె· విద్యాధరరావు:- అయ్యా నన్ను మాట్లాడనిస్తారా? మీరు నేరసంగా ఉన్నారు· హార్ష పేషంటిని· దయచేసి వినండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నాకు నీరసం లేదు· నా ఆరోగ్యం బాగానే ఉంది· మీరే బాగోలేదు· హార్ట్ పేషెంటు కాబట్టి మీరు కొంచెం కేర్‌ఫుల్‌గా ఉండండి· అంతకంటే ఏమీ లేదు·

శ్రీ కె· విద్యాధరరావు:- ఒక సభ్యుడు తన నియోజకవర్గంలో జరిగిన సంఘటనను ఇక్కడ వివరిస్తే, నీవు ఎందుకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నావని నిలదీయడం ఒక మెంబర్‌ని ఇంటిమిడేట్ చేయడం కాదా?

(షేమ్ షేమ్ అని టి·డి·పి· సభ్యుల నుంచి)

Sri K. Vidyadhara Rao:- It is the way?

Mr. Deputy Speaker:- You are misusing the opportunity that has been given to you.

శ్రీ కె· విద్యాధరరావు:- అంతటితో ఇవ్వాళ అబ్జర్వర్స్ ఇక్కడకు వచ్చి కూర్చుని ఉన్నారంటే - వీళ్లను చెదిరించే విధంగా చేయడానికి వచ్చారా? అబ్జర్వర్స్ వచ్చింది ఎందుకు? వీళ్లను చెదిరించి అదుపు చేయడానికా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మెంబర్‌కు ఇస్తే మిస్‌యూజ్ చేస్తే ఎక్స్‌పంజ్ చేస్తాము·

Sri K. Vidyadhara Rao:- I want the Member to explain. The Member is here. Let him explain.

Mr. Deputy Speaker:- I would like to know from Mr. Vidyadhara Rao whether he had verified it from the Hon'ble Member or verified from the Press. The Hon'ble Member is very much present here.

(Interruptions)

He is very much present here. Do not waste all the time by giving lectures based on the Press.

శ్రీ కె· విద్యాధరరావు:- అయ్యా ప్రెస్‌మీద చర్య తీసుకోండి· అవి అవకతవకలయితే అది వాస్తవం కాకపోతే ప్రెస్‌మీద చర్య తీసుకోండి· సభ్యులమీద సభాహక్కుల పరిరక్షణ కోసం, సభ్యులమీద ఏమయినా జరిగితే సభాదృష్టికి తీసుకురావడం మా కర్తవ్యంగా భావిస్తున్నాము·

Mr. Deputy Speaker:- The Member is very much present here.

శ్రీ టి· జీవన్‌రెడ్డి :- మేము మాట్లాడే అవకాశం ఇచ్చారా? మీరేం చేసారో మీకు తెలియదా?

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- * * *

(అంతరాయం)

* * *

(అంతరాయం)

Mr. Deputy Speaker:- I do not allow anybody to speak. Whatever others said does not go on record. I have not permitted anybody to speak.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పాయింటాఫ్ క్లారిఫికేషన్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇంక వదిలేయండి. మీరు కామ్‌గా ఉందని ఎప్పుడయితే అడ్వాన్స్‌లో ఏదో దిష్టి పెట్టినట్లుగా అయిపోయింది.

Sri A. Subhaschandra Bose (Bheemavaram):- I am on a point of order.

Mr. Deputy Speaker:- Let me complete. Mr. G.V. Seshu is the concerned person. he is the competent person to explain.

శ్రీ జి.వి. శేషు (సంతనూతలపాడు):- అధ్యక్షా, తమకు ఒక విషయం మనవి చేస్తాను. ప్రతిపక్ష పార్టీ వాళ్లు నన్ను ఏదో అధిష్టాన వర్గం పలిపించింది.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మందలించింది.

శ్రీ జి.వి. శేషు:- మందలించిందీ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో కామెంట్స్.

శ్రీ జి.వి. శేషు:- మా కాంగ్రెస్ పార్టీలో వాక్ స్వాతంత్ర్యం ఉంది. కారంచెడు ఇస్యూ జరిగినప్పుడు దళితులకు సంబందించి వీళ్లు ఒక్కళ్లు కూడా అసెంబ్లీలో నోరు తెరవలేదు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- శేషుగారి మీద ప్రేమ ఒలికి పోయినట్లుగా మాట్లాడారు. ఇప్పుడు ఆయనను చెప్పనివ్వరా?

శ్రీ జి.వి. శేషు:- ఇవ్వాళ నా కాన్‌స్టిట్యుయన్సీకి సంబంధించినంత వరకూ అవకాశం దొరికింది కదా అని ఇప్పుడు దాని మీద మాట్లాడడం కాదు. ఎవరయినా సరే

* * * Expunged on ordered by the Chair.

శాసన సభ్యునికి చిత్తశుద్ధి ఉండాలి· నా కాన్స్టిట్యుయన్సీలో జరిగిన విషయాలు ఖచ్చితంగా అసెంబ్లీలో చెప్పడం జరిగింది· దానిలో అనేక రకాలయిన అవకతవకలు చెప్పడం జరిగింది, ప్రతిపక్ష సభ్యులు కూడా· వాస్తవంగా నేను చూసిన విషయాలను నేను వాస్తవం అని భావించిన విషయాలను స్పష్టంగా ఎవరికీ భయపడకుండా సభలో ప్రకటించాను· దీనిలో నేను వెనక్కు పోవడం లేదు· పిరికితనంగా ప్రవర్తించే వ్యక్తిని కాదు· ఏదో అవకాశం దొరికిందని దానిని పట్టుకుని గోరంతలు కాండంతలు చేసారు· అది మాపార్టీ ఎఫైర్· నాకు సంబంధించిన విషయం· మీకు మాట్లాడడానికి అవకాశం లేదని సభాపూర్వకంగా మనవి చేస్తున్నాను·

(అంతరాయం)

Mr. Deputy Speaker:- No. He is explaining. Mr. Madhava Reddy, what you said does not go on record.

శ్రీ జి·వి· శేషు:- మాధవరెడ్డిగారు నర్సింలును కొడితే దిక్కూదివాణం లేకుండా పోయిన విషయం మీ అందరికి తెలిసినటువంటిదే· అందువల్ల ఏది ఏమయినప్పటికీ సభా మర్యాద పాటిస్తూ సభను హుందాగా నడుపుకుంటూ పోవాలి కానీ అరుపులూ, కేకలతో కాదు·

(అంతరాయం)

Mr. Deputy Speaker:- No comments, please.

శ్రీ జి·వి· శేషు:- నేను నా కాన్స్టిట్యుయన్సీలో జరిగిన విషయం నాకున్నటువంటి అనుమానాలతోయాథాతథంగా ఏదయినా చేయమని అడిగాను కానీ ప్రభుత్వాన్ని ఇరకాటం పెట్టే ప్రశ్న చేయలేదు· నేను ఎప్పుడూ ఈ అసెంబ్లీలో మాట్లాడలేదు· ఒక్క చుండూరు విషయంలోనూ, ఈ విషయంలో తప్ప, ఏ విషయంలోనూ నేను అసెంబ్లీలో నోరు తెరవలేదు· పేపర్లలోకి పోయే వ్యక్తిని కాదు· మీరందరూ కూడా గమనించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ వారు మాట్లాడవలసిన అంశం కాదు· మాట్లాడడానికి వారికేమీ హక్కు లేదని చెబుతూ శెలవు తీసుకుంటున్నాను· చివరగా నన్ను ఎవరూ మందలించలేదు·

శ్రీ సి· నర్సిరెడ్డి:- పాయింటాఫ్ ఆర్డర్ సర్·

శ్రీ ఏ· మాధవరెడ్డి:- సర్ నా పేరు తెచ్చారు కాబట్టి నాకు అవకాశం ఇవ్వాలి·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వెయిట్· వెయిట్· అయినిది అంతకన్నా లాటి పాయింట్ ఉందటి మీపాయంట్ కంటే· అందుకని ముందు మాధవరెడ్డిగారికి అవకాశం ఇవ్వండి·

శ్రీ ఏ. మాధవరెడ్డి:- నా పేరు తెచ్చారు. అందుకని చెప్పుకోవాలి. ఈ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా హరిజనుల మీద బలహీన వర్గాల వారి మీద....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో. నో. పబ్లిక్‌కు రండి.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- నన్ను చెప్పనివ్వండి సర్.

(అంతరాయం)

* * *

Mr. Dy. Speaker:- No. That does not go on record. మీకు సంబంధించినంతవరకే చెప్పండి. మీగతాది రికార్డులోకి వెళ్ళదు. You are misusing the opportunity. You are deliberately misusing the opportunity that has been given to you. You are deliberately misusing the mike.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- నాకు సంబంధించినదే చెబుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీకు సంబంధించినంత వరకే చెప్పండి.

శ్రీ కె. విద్యాధరరావు:- సభ్యుల మీద వారు ఆరోపణ చేస్తారు అందుచేత మాధవరెడ్డిగారు చెప్పేది కూడా వినండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది చెప్పకుండా వేరే విషయాలు చెబుతున్నారు. అందుకనే అందరికంటే ప్రయారిటీ ఇచ్చి అవకాశం ఇస్తే. You are deliberately misusing the opportunity that is given to you. You are going to other stories. I do not allow you to go to other stories. You confine yourself to the point.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- నేను చెప్పేది ఏమంటే....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీకు సంబంధించినదే చెప్పండి.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- నన్ను చెప్పనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఏది పడితే అది చెప్పనివ్వను. మీ ఇబర్డస్టీ ఏమిటి?

---

* * * Expunged on ordered by the Chair.

శ్రీ ఏ· మాధవరెడ్డి:– XXX

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అది ఇర్రెలవెంట్· రికార్డులలోకి పోదు· మీరు అదే మాట్లాడుతున్నారు· మెుకు తీసి వేయండి·

(అంతరాయం)

శ్రీ ఏ· మాధవరెడ్డి:– వినండి· నా పేరు తీసినందుకు నేను చెబుతున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ పేరు తీసిన సందర్భం ఏదయినా ఉంటే చెప్పండి· అది చెప్పకుండా వేరేది చెబితే it does not go on record. I expunged it from the record.

శ్రీ ఏ· మాధవరెడ్డి:– అది కాదండి· మేము చెప్పుకునే అవకాశం ఇవ్వరా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీకు సంబంధించినంతవరకే, ఎథిక్స్ అయినంత మటుకే చెప్పండి· లెక్చర్ చెప్పకండి·

శ్రీ ఏ· మాధవరెడ్డి:– అవునండి నేను చెబుతాను· XXX

Mr. Deputy Speaker:– It does not go on record.

శ్రీ ఏ· మాధవరెడ్డి:– XXX

Mr. Deputy Speaker:– It does not go on record. Your behaviour is derogatory. I withdraw his speech because it does not pertain to the subject.

శ్రీ ఏ· మాధవరెడ్డి:– XXX

(టి·డి·పి· సభ్యుల నుంచి 'షేమ్' 'షేమ్')

Mr. Deputy Speaker:– I expunge the whole of his speech from the record.

శ్రీ ఎన్· జనార్ధన్‌రెడ్డి:– ఈ సభలో జరగని విషయాన్ని గురించి వారు ఏదో 1·40 చెప్పారు· క్లారిఫికేషన్ ఇచ్చారు· చాలా ముఖ్యమైన సబ్జక్ట్ మీద ఫర్మిట్టెడ్ మీద మనం మాట్లాడుతున్నాం· దానిని కొనసాగిస్తే మంచిది· చాలా మంది మాట్లాడే వారు ఇటు ప్రక్క, అటు ప్రక్క వున్నారు కాబట్టి సభను కొనసాగించవలసిందిగా మనవిచేస్తున్నాను·

(అంతరాయం)

శ్రీ కె· విద్యాధరరావు:– చాలా ముఖ్యమైన సమస్య అని ముఖ్యమంత్రిగారు అన్నారు·

(అంతరాయం)

XXX Expunged as ordered by the chair.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారు మీరు తెలివితేటలుగా మాట్లాడి సభను మరల గల్లంతులోకి దించవద్దు. ప్రతిరోజు ఈ విద్యను ఎక్కడి నుంచి నేర్చుకొచ్చారు?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా,.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇతరులను మాట్లాడనియ్యకుండా చెడగొడుతున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ప్రివిలేజ్ -

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- నేను ప్రతి రోజు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మనవి చేస్తున్నాను. మనకు శాసనసభలో నియమనిబ్బంధనలు వున్నాయి.

శ్రీ కె. విద్యాధరరావు:- అవో. వారికే లేవు.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- లేవని వాళ్లే చెబుతున్నారు. వాళ్లకు ఇది అలవాటే. ఏ రూల్ ప్రకారం విద్యాధరరావుగారు లేచి మాట్లాడుతున్నారు? చర్చ జరుగుతున్నప్పుడు అడ్డంగా సభ పట్ల గౌరవం కూడా లేకుండా సభాధ్యక్షుణ్ణి ధిక్కరించే విధంగా మాట్లాడడంలో తమరు పరిక్షన్ ఎలా ఇస్తున్నారు. ఆయన బాధ అంతా ఒక్కటే. కాంగ్రెస్ హై కమాండ్ ప్రతినిధులు ఇక్కడ వుండి, ఇక్కడ ఏమయినా అభిప్రాయ భేదాలు వుంటే సర్దుబాటు చేసే దానికి ప్రయత్నం చేస్తూ వుంటే కాంగ్రెస్ తిరిగి ఐక్యంగా నిలబడుతుందేమో, మనకు ఇబ్బంది కలుగుతుందేమో అని గుండె బద్దలు అయ్యే అరుపులు తప్ప దీనిలో ఏమీ వున్నది? ఏ రకంగా సంబంధం అండీ? గౌరనేయుల్నెన శేషుగారు సభలో వున్నారు. ఏదయినా ఆయనకు అవమానం జరిగి వుంటే ప్రివిలేజ్ అంటూ వుంటే ఆయన మూవ్ చేయాలి. అయ్యా వారి సానుభూతి, వారి మొసలి కన్నీరు అబ్బా, ఎంత కారుతున్నదండీ? వరదల్నె ప్రవహిస్తున్నది. శేషుగారిపైన వారికి చాలా ప్రేమ వున్నది. మిగిలినవాళ్ల పైన కూడా చాలా ప్రేమ వున్నది లెండి. తమరిని ఒక్కటే పాయింట్ ఆఫ్ ఆర్డర్ ద్వారా అడుగుతున్నాను. అసలు ఫెర్టిలైజర్స్ మీద చర్చ జరుగుతున్నప్పుడు అర్ధాంతరంగా లేచి ఈ రకమైన ప్రస్తావన చేయడానికి తమరు అనుమతి ఇచ్చారా? ఏ నిబంధన ప్రకారం అనుమతిస్తున్నారు? తమరు రూలింగ్ యివ్వాలని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

(INTERRUPTION)

Mr. Deputy Speaker:- I have to reply to that point of order first ..... It is not for you. Stop this disorderly behaviour .. Come to order please.....

శ్రీ కె· విద్యాధరరావు:– తమరి పర్మిషన్ ఫెననే వారికి విశ్వాసం లేకపోతే ఎలా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇప్పుడు రోశయ్యగారు చెప్పినది – ఫర్టిలైజర్స్ మీద చర్చ జరుగుతున్నప్పుడు ఆయన పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెప్పి దానిని డైనర్ట్ చేసి వేరే కంప్లెయింట్ చేశారు· ప్రతిపక్షం డెప్యూటీ లీడర్ కాబట్టి ఆ మర్యాద వారికి ఇవ్వవలసి వున్నదని చెప్పి ఆయనకు ఇచ్చినప్పుడు ఆ సబ్జెక్ట్ సంబంధించినది గాకుండా వేరే శాసన సభ్యుడికి సంబంధించిన సబ్జెక్ట్ తీసారు· ఇర్రెలవెంట్‌గా, ఇంప్రాపర్‌గా ఆ టైమ్‌లో తీసుకోవడం జరిగింది· అలౌవ్ చేయడానికి వీలులేదు, నిజమే· శాసనసభ్యుడికి సంబంధించినది కాబట్టి ఏదో పెద్ద ప్రళయం జరిగినదనే వుద్దేశ్యంతో దానిని ఎలౌవ్ చేశాను· ఎలౌవ్ చేసే చివరకు ఏమిటంటే ఓన్లీ అన్ టూ అని ఆ సభ్యుడు కండెమ్డ్ చేశారు· The matter ended there. Let us go to regular discussion.

(అంతరాయం)

Let us go to fertilisers subject. ఫెర్టిలైజర్స్ మీద కె·కె· రెడ్డిగారు మాట్లాడండి·

లఘుచర్చ – ఎరువులు

శ్రీ కె·కె· రెడ్డి:– అధ్యక్షా, ఎరువుల ధర పెరుగుదల గురించి గౌరవ సభ్యులు వారి, వారి అభిప్రాయాలు వెలిబుచ్చారు; ఇందులో రెండు రకాలుగా కాంప్లెక్స్ ఎరువులలో డీ కంట్రోల్ చేయడం, న్యూట్రిజన్ వాటికి కంట్రోల్ పెట్టుకోవడం, మరి ఇందులో వున్న భావం మాకు అర్థం కావడం లేదు· ఎందువల్ల ఈ రకంగా రైతులకు కావలసిన రెండు రకాల ఎరువులు ఒకటి డీ కంట్రోల్ చేసి ఇంకొకటి కంట్రోల్ పెట్టుకుని ఏ ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని ప్రభుత్వమును అడగదలచుకున్నాను· ఎందుకు ఈ తేడా వచ్చింది? పోయిన సంవత్సరం 40 శాతం రేటు పెంచినందున రైతులు నానా ఇబ్బందులుపడి వారు ఇంకా ఆ కష్టాల నుంచి కోలుకోకముందే మరల ఈ సంవత్సరం కాంప్లెక్స్ ఎరువులకు సంబంధించి నూటికి నూరు శాతం ఈనాడు ధరలు పెంచి ఈ రైతులను అధోగతిపాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానం .....

(అంతరాయం)

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అబ్జర్వర్స్ .....

(నవ్వులు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అబ్జర్వర్స్ విషయంలో మీరు సంతోషపడవలసినది లేదు· బాధ పడవలసిన అవసరం లేదు· నవ్వు అక్కరలేదు·

(అంతరాయం)

శ్రీ కె·కె· రెడ్డి:– వాళ్లను కూడా అక్కడకు పంపించండి సర్· ఇక్కడ కూర్చోవాలంటే వాళ్లకు కూడా చాలా బాధగా వున్నది· బహుశ అక్కడకు పోతే వాళ్లకు బాగుంటుంది· వెళ్లమనండి· ఈ శాసనసభలో....

(అంతరాయం)

రైతుల గురించి చర్చ జరుగుతున్నప్పుడు అరగంట నుంచి చూస్తున్నాం· రైతుల మీద శ్రద్ధ ఎంత వున్నదో అర్థం అవుతున్నది?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చర్చ ఏమో రైతులకు సంబంధించి· మనసు ఏమో అబ్జర్వర్స్ మీద·

(అంతరాయం)

శ్రీ కె· విద్యాధరరావు:– వారు మాకు నీతులు చెప్పవలసిన అవసరం లేదు·

శ్రీ జె·కె· రెడ్డి:– రైతుల సమస్య చర్చిస్తూ వుండగా ఎక్కడో సభ్యుడు వెళ్ళారు, హ్మా కమాండ్ వుంది అని ఇదంత ఎందుకు వచ్చింది? ఈ సభలో చర్చ చేయవలసిన దానికి సమయం ఇవ్వకుండా దుర్వినియోగం జరుగుతూ వుంటే తమరు స్పీకర్‌గా ఎలాంటి చర్య తీసుకోవడం లేదు?

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– వారికి మహా బాగా తెలుసు· ఎవరు ఏమి చేస్తున్నది అందరికి తెలుసు·

(అంతరాయం)

శ్రీ జె·కె· రెడ్డి:– ఈ సభలో ఏమి జరుగుతున్నదో మన ఒక్కరికే కాదు తెలిసేది· రాష్ట్ర ప్రజలందరు గమనిస్తున్నారు· వారు, నేను కాదు· ఇక్కడ అందరు వున్నారు·

(అంతరాయం)

ఇలాంటి పరిస్థితులలో ప్రధానమంత్రి పి·వి· నరసింహారావుగారు చాలా కాలంగా గ్రామ సీమల అభివృద్ధి గురించి పదే, పదే నొక్కి చెబుతున్నారు· కేంద్ర ఆర్థికమంత్రి మన్‌మోహన్‌సింగ్‌గారు ఈ రకంగా రైతుల నెత్తిన భారం వేసి వారిని అష్టకష్టాలపాలు చేసే ప్రయత్నంలో ఒక భాగంగా ఈ ఎరువులు డీ కంట్రోల్ చేసి నూటికి నూరు శాతం ఎరువుల ధరలు పెంచి రైతుల ఉత్పత్తిని దెబ్బ తీసి తద్వారా రాష్ట్ర ఆర్థికాభ్యున్నతికి గండికొట్టే విధంగా చర్యలు చేపట్టడం అయింది· ఇందులో ముఖ్యంగా గమనించవలసినది రెండు రకాల ఎరువులు ఒకటి డీ కంట్రోల్ చేయడం, రెండు కంట్రోల్ చేయడం· ఈ పద్ధతి మంచిది కాదు· అన్నిటికి సరైన పద్ధతిలో రేట్లు పెంచుకోవడం అవుతున్నది కానీ దీనిలో వివక్షణా రహితంగా రెండు భాగాలుగా చేయడం సరైన పద్ధతి కాదని మనవిచేస్తున్నాను· ఈ రాష్ట్రంలోని రైతాంగం సగ భాగం కరువుకాటకాలతో, సగభాగం వరదలతో నష్టపోతున్నారు· మరి ఆ ప్రకృతి రైతాంగాన్ని కరుణించకపోయినా ఈ ప్రభుత్వం అందుకు తోడ్పాటుగా చేత అయినంత సహాయం ఈ రుపేణా చేస్తున్నది· దేవీలాల్‌గారు వ్యవసాయ మంత్రిగా వున్నప్పుడు కడపకు వస్తే మేమందరం అక్కడికి వెడితే ఆయన వాగ్దానం చేశారు· రైతు పండించిన పంటకు భీమా పథకం అన్వయింప చేస్తామన్నారు· కానీ ఈనాటి వరకు అతీ, గతీ లేదు· ఎరువుల ధరలు ఆగమేఘాన పెంచే ఉత్తర్వులు జారీ

అవుతున్నాయి· ఇలాంటి పరిస్థితులలో ఇప్పుడు వుండే బాధలు చాలవని కొత్తగా ఇన్‌కంటాక్స్ రైతుల మీద తేసుకువచ్చి పెట్టాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది· ఇలాంటి ఆలోచనల వల్ల రైతు ఇంకా నష్టపోయే ప్రమాదం వున్నది· తద్వారా ఈ రాష్ట్రం బాగా నష్టపోతుందని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను· మరి రాష్ట్ర ప్రభుత్వం ఏమో ఇందులో భాగంగా ఇలాంటి చర్యలు ఇవాళ తీసుకుంటున్నది· నూరు శాతం ధరలు పెరిగినప్పుడు తన బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలి· ఈ పెరిగిన ధరలను సబ్సిడీ రూపకంగా రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఇస్తుందా? లేక పెద్దలు చెప్పినట్లుగా ఈ సభ ద్వారా ఒక తీర్మానం చేసి డీ కంట్రోల్, కంట్రోల్ ఐటం తెచ్చే దానికి ప్రయత్నం చేస్తుందా? ఇది ఏమీ కానప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆలోచన చేయాలి· నేను ఒక్కటే ప్రభుత్వాన్ని అడుగుతున్నాను· రైతు పండించే పంట అది షుగర్ కేన్ కానీ, ప్యాడీ కానీ లెవీ షుగర్, లేవీ రైస్ ఇవ్వాలి· ఎందుకు రైతు ఇవ్వాలి? ఈ రైతుకు ఎలాంటి సహాయం ఈ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం చేయనప్పుడు రైతు పండించిన ఉత్పత్తులకు ఎందుకు అంక్షలు విధిస్తున్నారు? సక్రమంగా కేంద్ర ప్రభుత్వం వీటిని తగ్గించే ప్రతిపాదనలు చేయకపోతే ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వుత్పత్తులమీద అంక్షలు సడలించే దానికి, రైతు పండించిన పంటను ఈ దేశంలోనే కాదు, ఎక్కడయినా అమ్ముకునే స్వేచ్ఛ కల్పిస్తారా? అది ఈనాడు ఆలోచించవలసిన విషయంగా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను· ఈ సభలో రైతు కుటుంబం నుంచి వచ్చిన పెద్దలు వున్నారు· ఇది ఒక్కరి భావమే కాదు· ఈ ఒక్కరే రైతు బీడ్డ కాదు· అందరి మనసులలో ఈ బాధ వున్నది· దీనికి పరిష్కారం ఈ సభ ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేసి వాటిని మరల మామూలు పరిస్థితులలో తేసుకువచ్చే దానికి ప్రయత్నం చేయాలని, అలా చేయనప్పుడు రైతుకు శ్వేచ్ఛ కల్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ కె· ప్రభాకరరావు (అమలాపురం):– అధ్యక్షా, ఈవేళ ఈ ఎరువుల ధరల 11·5(
విషయంలో గ్రామీణ ప్రాంతాలకు ఎక్కడికి పోయినా, ఏ రైతు నోట విన్నా ఇదే చర్చ ఉ·
వినపడుతున్నది· ప్రతి ఒక్కరు కూడ ఎంతో నిరాశ, నిస్పృహలతో క్రుంగిపోతున్నట్లుగా కనపడుతున్నది· ఈ విషయంలో రాజకీయాలతో సంబంధం లేదు· రాజకీయ పార్టీలతో సంబంధం లేదు· ఇది కేవలం రైతాంగం సమస్య· మనం ఇక్కడకు రైతు ప్రతినిధులుగా అగ్రో బేసిస్ స్టేట్ నుండి వచ్చిన ప్రజాప్రతినిధులం· అటువంటప్పుడు ఇక్కడ రాజకీయమైన అభిప్రాయభేదాలు ఉండటానికి అవకాశం లేదు· వాస్తవాన్ని గుర్తించి నట్టయితే రైతుకు రోజు రోజుకి కూడ అతనికి భారం పెరుగుతున్నదే కాని ఏంత మాత్రము తగ్గడం లేదు· అతను పెట్టే ఇన్‌పుట్స్‌కి ప్రపోర్షనేట్‌గా రెమ్యునరేషన్ వస్తున్నదా అంటే లేదు అనేటువంటి మాట జగద్విధితం అనే దాంట్లో ఏ మాత్రం అనుమానం లేదు· ఈ వేళ రైతు ఒక 10 బస్తాల బరువు మోసే ఒక జత ఎడ్డు కొనాలంటే కనీసం 10 వేల రూ·లు పెట్టి కొనాలి· ఈ రోజు ఒక జత ఎడ్లు మేయిన్‌టేన్ చేయాలంటే రోజుకు కనీసం 40, 50 రూ·లు వాటికి తిండి పెట్టాలి· ఈ రోజులలో ఒక జత ఎడ్లను పోషించలేనటువంటి భారం కనపడుతున్నది· గ్రామీణ ప్రాంతాలలో అయితే ఈ రోజు చాల చోట్ల ఒక జత ఎడ్లను పెంచుకోలేక, అమ్మివేసే పరిస్థితి ఏర్పడింది· ప్రతి దానికి, అయిన దానికి, కాని దానికి కూడ ట్రాక్టరుతోనే దున్నించుకొనే దౌర్భాగ్య స్థితి వచ్చింది అధ్యక్షా· ప్రతి దానికి ట్రాక్టరు పని చేయదు· కొన్ని చోట్ల ఎద్దులతో దున్నించుకొనే పరిస్థితి ఉంటుంది· దమ్ము చేసి, ఆకు మడత చేసేటప్పుడు మొట్టమొదట పాలు ట్రాక్టరుతోనే

ఇనుమాను ఎడ్లతోనే వేయించవలసిన పరిస్థితి ఉంది· ఇటువంటి పరిస్థితుల్లో తలకు మించిన భారం అవడం వల్ల ఈ కనీస సౌకర్యాలు రైతులు కోల్పోయే కనపడుతున్నది· అలాగే ఎరువుల విషయంలో ఇక్కడ సోదర సభ్యులు వ్యక్త దాంట్లో ఏ మాత్రం అతిశయోక్తి లేదు, ప్రతి రూపాయికి రూపాయి పెరిగిన మాట ఈవేళ మొత్తం అంతా ట్రాన్స్‌పాంటేషన్ జరుగలేదు· కొన్ని ప్రాంతాలలో, మన డెల్టాలాంటి గోదావరి పరివాహక ప్రాంతాలలో 90 శాతం ట్రాన్స్‌పాంటేషన్ బొగ్గుటికి ఇతర ప్రాంతాలలో, కిష్ణా డెల్టా ప్రాంతాలలో ఇంకా ప్లాంటేషన్ కాలేదు· ట్రాన్స్‌పాంటేషన్ మధ్యలో ఉన్నప్పుడు ఒక్కసారే నెత్తి మీద పిడుగు పడినట్లుగా ధరలు పెంచడంవల్ల రైతులకు భరింపలేనటువంటి సమస్య అయింది· ఈ విధాన నిర్ణయాలు తీసుకొనే వారు కేవలం ఉద్యోగస్తులు, ఎక్కడో ఢిల్లీలో, మెట్రోపాలిటన్ నగరాలలోని ఆఫీసులలో కూర్చొని చేసే వారు తప్ప, వారు నిర్ణయాలు చేసేటప్పుడు ఒక్కసారి ఈ బాధ్యత గల సభ్యులు ఎవరైతే ఈ డీ–కంట్రోలు చేసి, ఈ ధరలు పెరగడానికి బాధ్యులు అయినారో, వారు ఒకసారి గ్రామీణ ప్రాంతాలలో వెళ్ళి, వారి యొక్క ఉనికి తెలియకుండా, ఒక సామాన్య రైతు యొక్క ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్‌ను తెలుసుకొంటే, వాస్తవ పరిస్థితులు తెలుస్తాయి కాబట్టి అధ్యక్షా, ఈ విషయంపై సభలో అందరూ ఎన్నో విషయాలు వివరంగా చెప్పారు, నేను కూడ మీ ద్వారా సభకు మనవిచేసేదేమిటంటే, ఈ విషయంలో మనమంతా కేంద్రప్రభుత్వ దృష్టికి సామరస్యపూర్వకంగా మన యొక్క ఆవేదనను తీసుకొనివచ్చి, ఈ విషయంలో వెంటనే తగు పరిష్కార మార్గం కేంద్రప్రభుత్వం తీసుకొనేలాగా, కృషి చేయడం అవసరమని నేను భావిస్తున్నాను·

శ్రీ డి·యస్· రెడ్యనాయక్ (డోర్నకల్):– అధ్యక్షా, వారం రోజుల క్రితం కేంద్రప్రభుత్వం ఎరువుల ధరలు పెంచింది· అది రైతులకు బాగా నష్టం కల్గించేటటువంటి విషయం· ఈ రోజు రైతుల పరిస్థితి కనుక చూసినట్లయితే చాలా ఘోరంగా ఉంది· ఈ రోజు రైతులు 230, 240 రూ·లు ఉన్నటువంటి డి·ఏ·పి· బస్తాను 400 రూ·లు పెట్టి కొనే స్థితిలో కాని, అదే విధంగా 28:28 ఎరువుల బస్తా 500 రూ·లు పెట్టి కొనే స్థితిలో కాని లేనటువంటి సంగతి ఇక్కడ ఉన్న మన అందరికీ తెలుసు· అధ్యక్షా, కేంద్రప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగా లేదనో, లేకపోతే ఆర్థిక సంక్షోభం అనే నెపంతోనో, ఈ రోజు ఎరువుల మీద కొనసాగుతున్నటువంటి సబ్సిడీని ఎత్తివేసి, డీ–కంట్రోలు చేసి, రైతుల మీద ఒక్కసారే నూటికి నూరు శాతం ఎరువుల ధరలె పెంచడం మూలంగా రైతు నష్టపోతున్నాడు దాని వల్ల ఆహారధాన్యాలు దిగుబడి తగ్గిపోయి, తిరిగి మనం ఇతర దేశాల నుండి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొనే పరిస్థితి కల్పించడం నిజంగా కేంద్రప్రభుత్వం ఏ విధంగా ఆలోచిస్తున్నదో కాని, తిరిగి మనం విదేశీమారకద్రవ్యాన్ని వెచ్చించి, ఆహారధాన్యాలను దిగుమతి చేసుకొనే పరిస్థితులు కల్పించడం నిజంగా కేంద్రప్రభుత్వంకు దూరాలోచన లేదనే మనం భావించవలసిన అవసరం ఉంది· రైతులపరిస్థితి ఈ రోజు ఎలా ఉందంటే, కో–ఆపరేటివ్ బ్యాంక్స్ నుండి, కమర్షియల్ బ్యాంకుల నుండి రుసాలు దొరికే పరిస్థితి లేదు· ఎక్కడికి పోయినా అప్పు దొరకని పరిస్థితి ఉంది· ఒక్కొక్క బస్తాకు 400, 500 రూ·లుతో ఎరువులు కొని, భూమిలో పెట్టుబడి పెట్టి రైతులు పంటలు పండిస్తారనే నమ్మకం లేదు· దాని వలన ఆహారధాన్యాల దిగుబడి తగ్గిపోయి, ఆహార సంక్షోభం కూడ ఏర్పడే పరిస్థితి కల్గుతుంది· కాబట్టి మనం ఈ సభ ద్వారా మన యొక్క ఆవేదనను

రైతాంగం తరఫున కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్ళి, తప్పనిసరిగా దీనిని పునరాలోచించి, పెంచిన ధరలను తగ్గించడానికి ప్రయత్నించవలసిన అవసరం ఉంది· ముఖ్యంగా హరిజన, గిరిజన రైతాంగం పెట్టుబడి పెట్టడమే తక్కువ, అందునా, వాళ్ళు ఎరువులు తక్కువగా వాడతారు· వాళ్ళ కనీసం 1000 రూ·లు పెట్టుబడి పెట్టాలంటే కష్టమయిన పని· బ్యాంక్‌లకు పోతే, బ్యాంకులు దివాళా తీసే పరిస్థితిలో ఉన్నాయి· అటువంటప్పుడు పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేసుకొంటారనే నమ్మకం లేదు· కాబట్టి మరి కనీసం హరిజన, గిరిజన రైతులకు సబ్సిడీ ద్వారా కానివ్వండి, లేకపోతే ఎరువులను పాత రేట్ల మీద అయినా కొనేటటువంటి పరిస్థితి కల్పించవలసిన అవసరం ఉంది· ప్రభుత్వాలు పెద్ద పెద్ద పరిశ్రమలకు కోట్లాది రూపాయలు సబ్సిడీ ఇస్తున్నది· వాటికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పిస్తున్నారు· వాళ్ళకు భూమి కావాలంటే భూమి ఇస్తున్నారు తక్కువ రేటుకి· ఇతర దేశాల నుండి పరిశ్రమలు పెట్టే వారికి అనేక సదుపాయాలు కల్పిస్తున్నారు· ఈ విధంగా కేంద్రప్రభుత్వం అనేక చర్యలు తీసుకొంటున్నది· పెద్ద వారికే అవకాశం కల్పిస్తున్నారు కాని రైతాంగం సన్నకారు, చిన్నకారు రైతులు ఉపయోగించే ఎరువుల ధరలు పెంచి, వారి నడ్డి విరగగొట్టడం మంచిది కాదు· గ్రామాల్లోని 70 శాతం ప్రజలు వ్యవసాయంపైననే ఆధారపడి జీవిస్తున్నారు· వ్యవసాయమే లేకపోతే వాళ్ళ పొట్ట గడవటం చాల కష్టం· వ్యవసాయం లేకపోతే వ్యవసాయ కూలీలకు పని దొరకని పరిస్థితి ఉంది· అందుకోసం, ఈ ఎరువుల ధరల విషయమై, మనమందరం గట్టిగా కేంద్రప్రభుత్వాన్ని పాతరేట్లకే అమ్మేటట్లు రికమెండ్ చేయవలసిన అవసరం ఉంది· గతంలో 70 కోట్ల రూపాయిలు సబ్సిడీని చిన్నకారు, సన్నకారు రైతులకు ఇస్తామని చెప్పారు మొదటిసారి ఎరువుల ధరలు పెంచినప్పుడు, కాని ఆ 70 కోట్ల రూపాయిలలో ఏ ఒక్క రైతుకు ఇచ్చిన విషయము మా దృష్టికి రాలేదు· సన్నకారు, చిన్నకారు రైతులనే కాకుండా, హరిజనులను, గిరిజనులను, ఇతర వర్గాలను దృష్టిలో ఉంచుకొని, కేంద్రప్రభుత్వం సబ్సిడీ కల్పించవలసిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను·

12·0 మ.

శ్రీ ఎం· రఘుమారెడ్డి:– అధ్యక్షా, దాదాపు 82 లక్షల 31 వేల హోల్డింగ్సు గల రైతాంగం ఈ రాష్ట్రంలో వున్న విషయం మీకు విదితమే· దానిలో రైతుల వద్ద 96 శాతం భూమి వుంటే మిగతా వాళ్ళందరి వద్దా కేవలం 4 శాతం భూమి హోల్డింగులో వుంది· దాదాపు 82 లక్షలలో 75 లక్షల మంది సన్న, చిన్నకారు రైతాంగం వ్యవసాయం చేస్తున్నారు· వారి ఆర్థిక పరిస్థితి దయనీయంగా వుంటోంది· వాళ్ళకు రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి వుంది· ఈ రాష్ట్రంలో అన్ని హోల్డింగ్సు కలిపి 141 లక్షల హెక్టార్ల విస్తీర్ణం గల భూమి వారి స్వాధీనంలో వుంటే 110 లక్షల హెక్టార్ల విస్తీర్ణం మాత్రమే సాగులో వుంది· ఇది నెట్ కల్టివేషను కింద వుంది· దాదాపు 32 లక్షల ఎకరాల భూమి నెట్‌గా మనకు నీటిసాగు కింద వుంది· కాని అంచనాల ప్రకారం మనకు యిచ్చిన లెక్కల ప్రకారం 54 లక్షల ఎకరాల భూమి నీటిసాగు కింద ఉన్నా 31 లక్షల ఎకరాలు మాత్రమే సక్రమంగా సవ్యంగా నీటిపారుదల కాలవల క్రిందగాని, బావుల క్రింద గాని, మోటార్ల కింద గాని వుండే పరిస్థితి ఉంది· మిగతాదంతా మెట్ట ప్రాంతంలో హరిత విప్లవం తరువాత మన రైతాంగానికి ఏ జోన్‌లో వుండే కంపోస్టు ఎరువులే కాకుండా మైక్రో మాట్రియంట్సు, మాక్రో నూట్రియంట్సు నేలకు సంబంధించిన ఎరువులు వాడటం క్రమక్రమంగా అలవాటయిందని మనవిచేస్తున్నాను· అధ్యక్షా, నేను రాజకీయేతరంగా, ఒక రైతుగా వారి సమస్యలను సభ దృష్టికి తేవాలని, ఈ ప్రభుత్వాలు రైతాంగాన్ని ఏ

[illegible] చిన్నచూపు చూస్తున్నాయో చెబుతున్నాను. 16 ఎలిమెంట్లు భూమికి కావలసివస్తే వీటిలో [illegible] అనే ముఖ్యమైన మూడు – నత్రజని, ఫాస్పరస్, పోటాషియం ఈ రోజు [illegible] అధనంగా కావలసినవి. తర్వాత జింకు, మెగ్నీషియం కూడ నేల స్వభావాన్ని బట్టి [illegible] ఉపయోగిస్తున్నాం. భారతదేశంలో వివిధ ప్రాంతాలను ఆయా పరిస్థితులను బట్టి [illegible] విభజించడం జరిగింది. ఆయా ప్రాంతాలలో ఏఏ ఎరువులు వాడతారో, అక్కడి [illegible] బట్టి, పంటల దిగుబడిని ఆధారం చేసుకుని వాటిని విభజించడం జరిగింది. [illegible] దక్కను ప్రాంతంలో అనేకమైన మిశ్రమ నేలలున్నాయి. ఈ మిశ్రమ [illegible] ఉన్న పరిస్థితులలో అన్ని ఎరువులూ అవసరం. ఇక్కడ నీటి ఎద్దడి పరిస్థితులు [illegible]. ఈ పరిస్థితులకు మనం 16 ఎలిమెంట్లులో 6 గానీ 7 గాని ఎలిమెంట్లు ఈ [illegible] వాడవలసిన అవసరం వుంది. అదే ఉత్తర భారతదేశంలో గంగా, సింధూ మైదాన ప్రాంతాలలో అక్కడి నేలను దృష్టిలో వుంచుకుని నత్రజని ఎరువులు ఎక్కడ వాడే అవసరం ఉంది మన దగ్గర ఫాస్ఫరస్ ఎరువులు ఎక్కువ వాడతాము. పోటాష్ ఎరువుల నేల ఉన్నప్పటికీ కూడ మనం యివే ఎక్కువ వాడే పరిస్థితి వుంది. అధ్యక్ష, ఒకసారి 1991 బడ్జెట్టుకు పోతే ఆ రోజే మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్లు రైతులకు గిట్టుబాటు ధర లేక తను పండించుకున్న పంటకు తాను ధర నిర్ణయించుకునే పరిస్థితి లేక దీనావస్థలో వున్నాడు. గుండు సూది నుంచి పెద్ద వస్తువులు తయారుచేసే ఫ్యాక్టరీల వరకు వారు తయారు చేసిన వస్తువులకు వారే ధరను నిర్ణయిస్తారు. కాని రైతు పండించిన పంటకు ఎక్కడో యూనివర్సిటీలో కూర్చునే స్టెంటిస్టు కాస్ట్ ఆఫ్ కల్టివేషను పేరు మీద రిస్కులను, కరువు కాటకాలను పరిశీలనలోకి తీసుకోకుండా ధరను నిర్ణయించి ఏ.సి. రూములలో వుంటూ ప్రాక్టికల్‌గా రైతుల సమస్యలు తెలియని వాళ్లు నిర్ణయించి అన్యాయం చేసే పరిస్థితి వుంది. కాని ఈ ధరలను నిర్ణయించడంలో నిజంగా కాస్ట్ ఆఫ్ కల్టివేషను హెక్టారు ఒక్కంటికి 89 చొప్పున 3500 రూపాయలుగా మన శాస్త్రజ్ఞులు నిర్ణయించారు. కాని దాని ఆధారంగా చూస్తే 4000 రూపాయలు దాటుతుందని మనవి చేస్తున్నాను. కాని సిన్న, మొన్న కేంద్రప్రభుత్వం కంటితుడుపుగా గిట్టుబాటు ధరలను పెంచింది. ఇది 15 నుంచి 17 శాతం మాత్రమే వుందనీ, వ్యవసాయ శాఖామాత్యులు యిది గమనించాలని మనవిచేస్తున్నాను. పోయిన బడ్జెట్టులోగాని, యిప్పుడు గాని మీరు పెంచిన ధరలను ఒకసారి మానవ హృదయంతోను, రైతు హృదయంతోను చూడవలసిందిగా మనవి చేస్తున్నాను. ఈ రోజు ఫారెస్టు ప్రోడక్టుకున్న ధర కూడ రైతుకు లేదు. అక్కడ ఐ.టి.డి.ఏ.ల ద్వారా నిర్దేశమైన ధర నిర్ణయిస్తున్నారు గాని, ఫ్యాక్టరీలలో చేస్తున్నారు గానీ మన రైతుకు మాత్రం ధరను నిర్ణయించుకునే హక్కు లేదు. ఇదే సమస్య ఒకసారి పార్లమెంటులో వచ్చినప్పుడు నూటికి 80 మంది పార్లమెంటు సభ్యులు తాము రైతులమని చెప్పుకున్నారు, ఇన్‌కంటాక్సు రిటర్ను సబ్మిట్ చేయడానికి. నేను ఎవరినీ నిందించడం లేదు. శాసనసభ్యులు మెజారిటీ 80 శాతం చిన్న, సన్న, పెద్ద రైతులని చెప్పుకుంటారు గానీ ఈ సమస్యల గురించి ఆలోచించరు. ఒకప్పుడు గ్రాస్ నేషనల్ ఇన్‌కంలో 50 శాతం వ్యవసాయం ద్వారా వచ్చేది. ఈ రోజు 34 శాతం మాత్రమే వస్తోంది. మరి పరిశ్రమల

ద్వారా వచ్చేది 24 శాతం· నేషనల్ బ్యాంకుల ద్వారా వ్యవసాయదారులకు 18 శాతం మాత్రమే ఈ రోజు అప్పులు యిస్తున్నాం· అదే ఇండస్ట్రియలీస్తులకు 36 శాతం యిస్తున్నాం· గ్యాస్ నేషనల్ ఇన్‌కంలో వారి నుంచి వచ్చేది 24 శాతం మాత్రమేనని మనవి చేస్తున్నాను· ఈ దేశంలో ఒక కోటీ 25 లక్షల టన్నుల ఎరువుల వాడుతున్నాం· దానిలో 80 లక్షల టన్నుల నత్రజని, 32 లక్షల టన్నుల ఫాస్ఫరిక్, 14 లక్షల టన్నుల పొటాష్· అదే విధంగా మన రాష్ట్రంలో 1980–81లో నత్రజని ఎరువులు 3·9 లక్షల టన్నులైతే ఫాస్ఫరిక్ ఎరువులు 1·3 లక్షల టన్నులు· పోటాష్ 0·45 లక్షల టన్నులు మాత్రమే· 1988–89 వచ్చే సరికి 9·03 లక్షల టన్నుల నత్రజని, 3·45 లక్షల టన్నులు ఫాస్ఫరిక్‌లకు పెరిగింది· అదే విధంగా పోటాషియం కూడ 1·06 టన్నులకు పెరిగింది· మరి 89–90 కి వస్తే న్యూట్రిజను 10·18 లక్షల టన్నులు, ఫాస్ఫరిక్ 4 లక్షల టన్నులు, పొటాష్ 1·1 లక్షల టన్నులు· 1991 లో 10·68 లక్షల టన్నుల న్యూట్రిజను, 4·24 లక్షల టన్నుల ఫాస్ఫరిక్, 1·2 లక్షల టన్నుల పొటాష్ పెరిగింది· 1991లో ప్రవేశ పెట్టినది యాంటీ ఫార్మర్ బడ్జెట్ అంటాను· దాని మూలంగా అన్యాయం జరిగింది· 1992లో నత్రజని ఎరువులు 9·92 లక్షల టన్నులు, ఫాస్ఫరిక్ ఎరువులు మాత్రం 4·54 లక్షల టన్నులు, పోటాష్ 1·2 లక్షల టన్నులు· అధ్యక్షా, సెంట్రల్ ఫిగర్సు చూస్తే ··· 14 లక్షల టన్నులు మన ఆంధ్ర రాష్ట్రంలోనే వాడేది 1·29 లక్షల టన్నులు· ఫాస్ఫరిక్ 32 లక్షల టన్నులుంటే ఒక్క మన రాష్ట్రంలోనే 4·54 లక్షలు వాడుతున్నాం· న్యూట్రిజన్ ఎరువులు తగ్గాయి· పోయినసారి డీకంట్రోల్ చేయడం వల్ల యిది జరిగింది· అవి మాత్రం పెరిగిపోయాయి· 1991లో 4·24 లక్షల టన్నుల ఫాస్ఫరిక్ ఎరువులు 4·54కి పెరిగింది కాని ఈ రోజు బట్టతల మీద తాటికాయపడ్డట్టు ర్యైతు మీద రెండవ సారి··· ఇలా డీకంట్రోల్ చేసి పారిశ్రామిక వేత్తలకు లాభం చేయాలని వారి ఉద్దేశ్యమా? ఈ ప్రభుత్వం ఏం ఆలోచిస్తోందో తెలియదు· ఈ జె·పి·సి కమిటీ – నేను ఎవరినీ కించ 12·10
పరచడం కాదు· ఏ సభను కించపరచడం కాదు· జె·పి·సి· మెంబర్సంతా సింధు, గంగ మ
మ్మెదాన ప్రాంతం నుండి వచ్చినవాళ్లు ఉన్నారు· ఆ ప్రాంతర్మైతులను వారు దృష్టిలో ఉంచుకొని న్యూట్రిజన్స్ ఫెర్టిలైజర్స్ ఎక్కువ వాడతారు కాబట్టి, అమ్మోనియా సల్ఫేట్ గానీ సిఏ గానీ, యూరియా గానీ ఎక్కువ వాడుతారు కాబట్టి ఆ ప్రాంతానికి కంట్రోల్ అవసరం అని భావించారు· ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దృష్టిలో ఉంచుకోలేదు· ఫాస్ఫేట్ ఎక్కువ వాడే రాష్ట్రాలను వారు దృష్టిలో ఉంచుకోలేదు, దక్షిణాది రాష్ట్రాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది· అందువల్ల ఫాస్ఫేట్ డీకంట్రోల్ అన్నారు· ప్రభుత్వ ఖజానాకు నష్టం రాకుండా ఉండేవిధంగా మనమీద దెబ్బతీశారు· ఇంతవరకు మీత్రులు చెప్పారు· ఈ రోజు ఫెర్టిలైజర్స్ లేనిదే పంట పండదు· మనవద్ద యావరేజ్ ఆంధ్రప్రదేశ్ హయ్యస్ట్ పండిస్తాము అనుకుంటే 2400 కిలోలు ప్యాడీ పొక్కారుకు యావరేజన పండిస్తాము· పంజాబ్ తప్ప మన రాష్ట్రంలో బాగానే పండుతుంది· కానీ అమెరికా, చైనా మాస్తే 6 వేల కిలోలు పొక్కారుకు పండుతుంది· జపాన్ కొరియాలలో కూడా పంట ఎక్కువ పండుతుంది· కిలో కొనుక్కోవాలి అంటే 300 గ్రాముల ధాన్యం ఖర్చుపెట్టాలి· కొరియాలో 800 గ్రాములు ఖర్చుపెట్టాలి· మన రాష్ట్రంలో 300 గ్రాములు ఖర్చుపెట్టాలి; మనదగ్గర పొడక్టివిటీ తక్కువ, ర్యైతుల మీద ఖర్చు ఎక్కువ· అక్కడ పొడక్టివిటీ ఎక్కువ, ధాన్యం ఖర్చు తక్కువ· ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని, ఫెర్టిలైజర్ కంట్రోల్ 5 వేల కోట్ల రూపాయలు యిచ్చినా, 6 వేల కోట్ల రూపాయలు యిచ్చిన, ఎంత సబ్సిడీ యిచ్చినా ఫెర్టిలైజర్ కంపెనీకి వస్తుంది· ఇదే విషయాన్నే మేము పార్లమెంట్‌లో కూడా ర్యైజ్

చేయడం జరిగింది. మీరు ఇండస్ట్రియలిస్టులకు యిస్తున్నారు. రైతులకు లాభం లేదు. దీనిని రైతాంగానికి యివ్వండి అనే వాదన లేవనెత్తిన పరిస్థితి ఉందని మనవిచేస్తున్నాను. కానీ, దురదృష్టవశాత్తూ, భారత రాజ్యాంగంలో అగ్రికల్చర్‌లో చిన్న బడ్జెట్ ఐపోతుంది. 1950–51 ప్రొడక్షన్ 58 మిలియన్ టన్నులు ఉంటే, ప్రస్తుతం ఒక రేంజ్‌కు పోయి, అనేక రివల్యూషన్లు దాటి, 182 మిలియన్ టన్నులు కేంద్రం ప్రొడక్షన్ కావాలంటే మన ప్లాన్ 190 మిలియన్ టన్నులు కావాలి. ఈ సంవత్సరం దురదృష్టవశాత్తూ ఫెర్టిలైజర్స్ రేటు పెరగడం, ప్రకృతి వైపరీత్యాలు అనుకోండి. 182 వరకు వస్తుందని అంచనా వేసుకున్నారు. ఒరిజినల్ ప్లాన్‌ను కుదించారు గానీ వాస్తవంగా ప్రొడక్షన్ 178 మిలియన్ టన్నులే. మన ప్లానింగ్ కమీషన్ ప్లాన్ ప్రకారం సంవత్సరానికి 2 శాతం మాత్రమే జనాభా పెరిగితే, మన అగ్రికల్చర్ ప్రొడక్షన్ 2.5 ఉండాలని ప్లాన్. జనాభా పర్సంటేజ్ 2.35 అయింది. ఇందువలన మనం దిగుమతి స్థాయికి వస్తున్నాము. ఇతరదేశాల నుండి ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోవాలి. కోట్లాది రూపాయలు మనం ఫారిన్ ఎక్స్‌ఛేంజికి తగలబెడుతున్నాము. చక్కెర తెస్తున్నాము. నూనెగింజలు తెస్తున్నాము. కాని ఈ దేశంలో వున్న రైతు నేను ప్రొడక్ట్ చేస్తాను నాకు ఒక సంవత్సరం ముందు ధర చెప్పండి నాకు సబ్సిడీ యివ్వండి అని రైతులు ముందుకు వస్తే పట్టించుకునే నాధుడు లేని పరిస్థితి ఈనాడు భారతదేశంలో ఉంది. మన రాష్ట్రానికి వస్తే 1990–91లో 120 లక్షల టన్నులు మనం పెంచవలసి ఉంది. ఈ సంవత్సరం 91–92లో 110 వస్తదా రాదా అన్నది అనుమానమే. మన రాష్ట్రం అన్నపూర్ణ అనే పేరున్నా ఈ రైతాంగాన్ని ఆదుకునే నాధుడు ఎవరని ఈ సభలో మీ ద్వారా ప్రశ్నిస్తున్నాను. ఈ స్టాటిస్టిక్స్ ఎందుకు చెబుతున్నానంటే, ఈ సభలో కనీసం కొంతమందికయినా వివరాలు తెల్సే మంచిదని చెబుతున్నాను. ఒక విషయాన్ని కేంద్రప్రభుత్వం వారికి ఈ సభ ద్వారా అడుగుతున్నాను. రైతులకు కూడా ఫ్రీగా ఫెర్టిలైజర్స్ బయటనుండి ఇంపోర్ట్ చేసుకునే పర్మిషన్ యివ్వండి. ప్రస్తుతం మన ఫెర్టిలైజర్స్ కూడా దిగుమతి చేసుకునే పరిస్థితిలో ఉన్నాము కాబట్టి – ప్రస్తుతం పబ్లిక్ అండర్‌టేకింగ్స్ మీద కంట్రోల్ లేదు. వీటి ద్వారా 17 వేల కోట్ల రూపాయలు నష్టం వస్తోంది, అని చెబుతున్నారు. ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ పెట్టడానికి ముడిపదార్థాల మీద సుంకాలు రద్దుచేయాలి. పబ్లిక్ సెక్టార్‌కు యిస్తారా? ప్రైవేటు సెక్టారుకు యిస్తారా? ఏదీ లేని పరిస్థితి ఉంది. వేరే దేశాల నుండి ఫెర్టిలైజర్స్ దిగుమతి చేసుకునే పరిస్థితి ఉంది. ఇక్కడకు వచ్చిన వాటి మీద తలకు మించిన పన్నులువేసి రైతులకు సబ్సిడీ యిస్తున్నాము 5 వేల కోట్లు అంటున్నారు. 8 వేల కోట్ల రూపాయలు స్కామ్‌లో పోయినప్పుడు ఎవరు మాస్తున్నారు. ఈ స్కాండల్స్ అన్నీ కంట్రోల్ చేయలేరు. 16 పర్సంట్, 18 పర్సంట్ రైతులకు బ్యాంకులో రుణాలు యిప్పిస్తున్నారు. కోట్లాది రూపాయలు ఇండస్ట్రియలిస్ట్‌లకు, బ్రోకర్లు తింటే కామ్‌గా ఉన్నారు. ఎడ్మినిస్ట్రేటివ్ లోపంతో రైతులను దెబ్బకొడుతుంటే, రైతాంగంలో సంఘటిత శక్తి లేదు. రైతులలో ఐకమత్యం లేదు. అందువల్లనే ఈరోజు విభజించి పాలించు అనే కార్యక్రమం చేస్తున్నారు అనే అభిప్రాయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను. ఈ కేంద్ర ప్రభుత్వానికి నిజంగా రైతుల మీద, రైతుల ఉత్పత్తుల మీద ప్రేమ ఉంటే, ఇమీడియట్‌గా మీరు నిర్ణయం చేయండి. ఫ్రీ ఇంపోర్టెడ్ ఫెర్టిలైజర్స్ ఎలా చేయండి. అక్కడ నుండి దిగుమతి చేసుకునే ముడి పదార్థాల మీద సబ్సిడీ యిచ్చి ఇక్కడ ప్రైవేటు సెక్టారులో గానీ, పబ్లిక్ సెక్టారులో గానీ విపరీతంగా ఫెర్టిలైజర్ తయారీ ప్రారంభించి

మన దేశానికి కావలసిన ఉత్పత్తులను ఉత్పత్తి చేసే ప్రతిపాదన పెట్టండి· అంతేకానీ మధ్యలో రైతులను హ్యాంగ్ చేస్తున్నారు, ఇండస్ట్రియలిస్ట్‌ల మధ్యన, మీ మధ్యన ఒక దేశం నుండి ఇంకోదేశానికి ఎక్స్‌పోర్ట్ ఇంపోర్ట్ చేసుకునే అవకాశం ఉన్నప్పుడు రైతు పండించిన పంటకు మాత్రం ఇంటర్ జిల్లా దాటి పోవడానికి వీల్లేదు అంటున్నారు· పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం, కన్‌స్యూమర్ ప్రొడక్షన్ ఇవన్నీ పెట్టారు ఇదంతా రైతు ప్రొడక్షన్ మీద ఆదాయం· సామాన్యుడికి తిండి ఉండదు కాబట్టి బియ్యం సబ్సిడీకి చౌకగా యివ్వాలి అన్నారు, బజారులో బియ్యం చౌకగా దొరకాలి, కూరగాయలు చౌకగా దొరకాలి, మంచినూనె చౌకగా దొరకాలి ఆ విధంగా చేస్తారు కానీ రైతులకు కావలసిన ఇన్‌పుట్స్ మాత్రం దొరకని పరిస్థితి ఉంది కాబట్టి ఈ కేంద్రప్రభుత్వంను డిమాండ్ చేస్తున్నాను· కేంద్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం ఉంది· నాటి నుండి నేటివరకు రైతాంగాన్ని పీంస పెడుతున్నారు, నానా బాధలు పెడుతున్నారు· ఈ రాష్ట్రంలో రైతుల సమస్యలను గురించి పట్టించుకునే నాధుడు లేడు· ఒక ప్రక్క ఫర్మిలైజర్స్ గురించి సమావేశం నడుస్తుంటే, రైతుల సమస్యల గురించి మాట్లాడుతుంటే – మా రైతులు మా కానిస్టిట్యుయెన్సీలో బాధలు పడుతున్నారని చెప్పడానికి వచ్చారని అనుకున్నాను గానీ ···· గాలరీలో వున్నారు· అబ్జర్వర్స్‌ను సంతృప్తి పరచడానికి చెబుతున్నారు· అక్కడ వున్న అబ్జర్వర్స్‌ను సంతృప్తి పరచడానికి, వాళ్ళ కనుసన్నల్లో మెలగడానికి వున్నారు· మరి ముఖ్యమంత్రిగారు ఈ సమస్యను సీరియస్‌గా తీసుకుంటాము, సీరియస్‌గా చర్చిద్దాము అన్న ముఖ్యమంత్రిగారు అబ్జర్వర్స్‌తో బయటకు వెళితే, ఈ రైతుల మీద ముఖ్యమంత్రిగారికి, రాష్ట్ర ప్రభుత్వానికి, ఇక్కడ వున్న మంత్రులకు ఎంత ప్రేమ ఉందో ఆలోచించాలని మనవి చేస్తున్నాను· కాబట్టి ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను· ఇది రైతుల సమస్య కాబట్టి, మా ప్రతిపక్ష నాయకులుగారు ప్రతిపాదించిన రిజల్యూషన్‌ను మనమందరం అంగీకరించాలని, కేంద్రానికి పత్తిడి తేవాలని కోరుతున్నాను· ఒకవేళ అది వచ్చే వరకు, కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకు ఫాస్ఫేట్ ఎరువుల మీద, పొటాష్ మీద ధరలు పెరిగితే అది రాష్ట్రప్రభుత్వం భరించి రైతులను ఆదుకోవాలి ఈ సందర్భంగా మీద్వారా డిమాండ్ చేస్తూ, రైతు వ్యతిరేక ప్రభుత్వం కేంద్రం అని తీవ్రంగా నిరసిస్తూ, రాష్ట్రప్రభుత్వం రైతుల యొక్క బాధలను అర్థం చేసుకొని వారిని ఆదుకోవాలనీ, రైతాంగాన్ని ఆదుకోవలసిన బాధ్యత మీమీద ఉందని తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను నా దగ్గర పెట్టినారు· అవి ఎవరికి ఇవ్వమంటారు? ముఖ్యమంత్రిగారికి ఇవ్వమంటారా? మీకు ఇవ్వమంటారా? ఎట్లా రీ ఇంబర్సు చేయబోతున్నారు? ఎవరికి ఇవ్వమంటారు?

శ్రీ ఎన్· వి· కృష్ణయ్య (సిరిసిల్ల):– అధ్యక్షా, ఈ రసాయనిక ఎరువులమీద నూటికి నూరుశాతం కన్నా ఎక్కువగా ధరలు పెరిగాయి· క్రిమేణా గత సంవత్సరం ఈ రసాయనిక ఎరువులమీద వున్న సబ్సిడీ 40 శాతం తగ్గించిన విషయం మీకు బాగా తెలుసు· తరువాత ఇప్పుడు ఆ పెరిగిన సబ్సిడీలు తగ్గించినందువలన పెరుగుతున్న ధరల మీద మళ్ళీ ఇప్పుడు 100 శాతం రసాయనిక ఎరువులమీద కాకుండా, మందులమీద, పురుగుల మందులమీద కూడా ఈ రేట్లు పెరుగుతున్నాయి అధ్యక్షా· అధ్యక్షా; గత సంవత్సరం, రసాయనిక ఎరువులమీద ఉన్న సబ్సిడీని 40 శాతం తగ్గించిన విషయం మీకు బాగా తెలుసు· తరువాత ఇప్పుడు పెరిగినటువంటి ఆ సబ్సిడీలు తగ్గించవలసినందువల్ల పెరిగినటువంటి ధరలు, ఆ ధరలమీద మళ్ళా ఇప్పుడు ఏమంటే, నూటికి నూరు శాతం రసాయనిక ఎరువులమీదనే కాకుండా, మందుల మీద, ఈ పురుగుల మందుల మీద పెరిగినాయి· అందుచేత నేను ప్రధానంగా చెప్పదలచుకొన్నది, మొత్తంమీద ఎరువులే కాదు, పరిశ్రమలే కాదు, జల వనరులే కాదు, విద్య వైద్యమే కాదు, మొత్తం అన్ని విషయాలను మనం సమగ్రంగా దృష్టిలో పెట్టుకోవాలని నాకు అనిపిస్తున్నది ఏమిటి అన్నట్లయితే, ఈ

12·20 మ·

దేశం 45-46 సంవత్సరాల తరువాత ఇది మరింత స్వతంత్ర దేశం అవుతున్నదా, లేకపోతే, ఇది రాను రాను పరాధీన దేశం అయిపోతున్నదా అని ఈనాడు ఈ రసాయనిక ఎరువుల మీద ఇంత పెద్ద బ్రిహ్మాండమైనటువంటి భారం రైతుల మీద పెడుతున్నదంటే దీనికి మూల కారణం ఈ రాష్ట్రంలో లేదా, ఈ దేశంలో, లేదా, ఈ దేశం అనుసరిస్తున్నటువంటి దివాళాకోరు రాజకీయాల ఫలితంగా ఈనాడు రైతాంగంలో పెద్ద తీవ్రమైనటువంటి సంక్షోభంగా మారింది· ఇది కేవలం రైతాంగానికే కాదు, ఈ దేశంలో ఉన్నటువంటి దాదాపు 80 కోట్ల మంది ప్రజల యొక్క సమస్య· ఇది అన్నిటి కంటే ప్రధానమైన సమస్య· అత్యంత సమస్య ఇది· అందువల్ల కార్మికులు మొదలుకొని, ఉద్యోగస్తులు మొదలుకొని యం·ఎల్·ఎ·లు, యం·పి·లు ఆలోచించవలసిన చాలా ప్రాముఖ్యమైన విషయం·అందుకని దీనిని ఏదో అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని ప్రవేశ పెట్టినంతమాత్రంతోనే ఈ జబ్బు నివారణ అవుతుందని నా ఉద్దేశ్యం కాదు అధ్యక్షా· ఇది చాలా తీవ్రమైన జబ్బు· కాన్సర్ లాంటి జబ్బు· ఇది ఈ దేశానికే వచ్చింది· అటువంటి సబ్జెక్ట మందులు కనిపెట్టాలి కాని, తెలుగుదేశంపార్టీ నాయకులు శ్రీ యన్·టి·రామా రావుగారు ఒక చిన్న తీర్మానాన్ని ప్రవేశపెట్టినంత మాత్రాన ఈ సమస్య పరిష్కారం కాదు· దీనిని మనం అందరం అర్థం చేసుకోవాలి· ఈ దేశంలో గత అనేక సంవత్సరాలుగా అనుసరించబడుతున్నటువంటి ఆర్థిక, సంబంధాలు కాని, లేకపోతే ఈనాడు పారిశ్రామిక సంబంధాలు వీటి మీద కేంద్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలే· ఈ కేంద్ర ప్రభుత్వాలు విదేశాలకు వెళ్ళి, ప్రపంచ బ్యాంకు తోనో, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థతోనో, ఆసియన్ డెవలప్‌మెంటు బ్యాంకుతోనో వాటి వెనుక ఉన్న సామ్రాజ్య వాద శక్తులతోనో చేసుకొన్నటువంటి ఒప్పందాలను మనం ఈ రోజున ఖండించాలి· మరింత పరాధీనం కాకుండా ఈ దేశాన్ని కాపాడాలి· ఆ రూపంలో ఈ జబ్బుకు మనము మందు కనిపెట్టాలి కాని, కేవలం ఏదో ఒకటి రెండు తీర్మానాలు ప్రవేశపెట్టడంతోనే ఈ సమస్య పరిష్కారం కాదు· అందుకని 1990-91లో ఉత్పత్తి అయిన ఆహారధాన్యాలు చూడండి· 1990-91లో మీరు మాకు ఇచ్చినటువంటి బడ్జెట్‌లోనే ఆహారోత్పత్తి పడిపోతున్నదని ఇచ్చారు ఈనాడు మనం పెన వస్తున్నటువంటి వర్షాల మీద ఆధారపడి బ్రతుకుతున్నాము· స్వేన్ను బ్రిహ్మాండంగా అభివృద్ధి చెందుతున్నా కాని, ఆ స్వేన్నును ఉపయోగించుకొనలేని దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో మనం పడుతున్నాము· ఈనాడు మొత్తం ఉత్పత్తి పడిపోతున్నది· మన ప్రణాళికలో ఏమి వ్యాసుకొన్నాము అధ్యక్షా? ప్రణాళికల్లో ప్రతి సంవత్సరం ఆహారోత్పత్తి రెండున్నర శాతం పెరగాలనుకుంటే, 1990 నుంచి 1991 నుంచి మన రాష్ట్ర పరిస్థితి చూసుకొంటే సంవత్సరానికి 5 శాతం ఆహారధాన్యాల ఉత్పత్తి పడి పోతున్నది· సాగుబడి మొత్తం పడిపోతున్నది· ఈ రోజు అధ్యక్షా, వరల్డ్ బ్యాంకు మన మీద విధించినటువంటి షరతులు, మన ప్రాజక్టుల మీద విధించినటువంటి షరతులు, ఆ ప్రాజక్టుల క్రింద వ్యవసాయం మీద విధించిన షరతులు ఇరిగేటెడ్ వెట్ నుంచి ఇరిగేటెడ్ డ్రైగా మార్చడానికి, అట్లా మారిస్తేనే తప్ప మీకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండవ దశకు కాని, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్‌కు, గాని, మేము నిధులు ఇవ్వము అనే దానికి కేంద్ర ప్రభుత్వం తల ఒగ్గింది· ఇంకా బానిసగా ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా తల ఒగ్గింది· అందుకని, ఈనాడు మనం ఎక్కడ ఉన్నాము? మనం ఎవరి చేతుల్లో ఉన్నాం? ఎందుకని ఈ పరిస్థితి? రసాయనిక ఎరువుల మీద ఉన్నట్టు ఉండి ఇంత పెద్ద ఎత్తున ధరలు పెరగడానికి మూల కారణం ఏమిటి? అనే దానిని అత్యంత లోతుగా మనం పరిశీలన చేయకుండా, పైపైన మాటలు అన్నంత మాత్రాన ఈ సమస్య పరిష్కారం కాదు అధ్యక్షా·

అందుకని మన దేశం ఈనాడు స్వాతంత్ర్యం వైపు పోతున్నదా, పరాధీనం వైపుపోతున్నదా అనే ఆలోచించాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉన్నదిం క్షేమం చెబుతున్నాము అధ్యక్షా, సి.పి.ఐ.(యం.ఎల్) పార్టీ వాళ్ళం చాలా కాలం నుంచీ చెబుతున్నాము. ఈ దేశం పరాధీన దేశం అవుతున్నదా? ఈ దేశం ప్రపంచ బ్యాంకుల మీద, సామ్రాజ్యవాద శక్తుల మీద ఆధారపడుతున్నది అని మేము పదే పదే చెబుతున్నాము. అందుకని, ఎవరు అయినా కాని, ఈ శాసనసభలో నిజమైనటువంటి దేశభక్తులు వాస్తవంగా రైతులను గాని, మిగిలిన ప్రజలనుకాని, రక్షించాలనేటువంటి ఆలోచన కించిత్ మాత్రమైనా ఉంటే, ఈనాడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకున్నటువంటి దారుణమైనటువంటి బానిస సంకెళ్ళనుంచి బయట పడాలి. వరల్డ్ బ్యాంకుతో చేసుకొన్నటువంటి ఈ ఒప్పందాల్ని వ్యతిరేకించాలి. ఘన కాళ్ళమీద మనం నిలబడడానికి మనం ప్రయత్నించాలి అంతకన్నా అధ్యక్షా, తాబోయే రెండు పరిణామాలు ఆంధ్రరాష్ట్రంలోను, దక్షిణ భారతదేశంలోగాని, మిగిలిన ప్రాంతాల్లో గాని, చాలా తీవ్రంగా వుంది. అంత తేలిగ్గా పాలక వర్గాలు దీనిని అపలేవు. ఒక మహా ప్రమాదం ముంచుకు వస్తున్నది. రైతులు చైతన్యవంతులు అవుతున్నారు. తిరుగుబాటుకు సిద్ధపడుతున్నారు. ఈ ప్రభుత్వాన్ని నడవనివ్వరు. లేకపోతే ఏదో చిన్న చిన్న విషయాల్లో కాదు, మొత్తం ఈ ప్రభుత్వాన్ని స్తంభింపచేయడానికి రైతులు తమ హక్కులు రక్షించుకోవడానికి ప్రయత్నిస్తారనేది దృష్టిలో పెట్టుకోమని నేను తెలియజేస్తున్నాను అధ్యక్షా.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, కేంద్రప్రభుత్వం ఈ ఎరువుల మీద, ధరలను పెంచడం చాలా దురదృష్టకరమైన నిర్ణయం. మన దేశం వ్యవసాయం మీద ఆధారపడిన దేశం. మరి పారిశ్రామికంగా ఎన్నో రాయితీలు కల్పిస్తున్న ఈ కేంద్ర ప్రభుత్వం, మరి ఈ రైతుల మీద ఎందుకు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నది అనేది అర్థం కావడం లేదు. చాలా మంది గౌరవ సభ్యుల సూచనలన్ని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి ఈ ఆలోచనని పునరాలోచించవలసిందిగా కోరవలసిందిగా కోరుతున్నాను. అలాగే ఈ ధాన్యం మద్దతు ధర దాదాపు 235 రూపాయలు, 240 రూపాయలకు ఈవాళ నిర్ణయించారు మరి అటువంటిది ఈ పెంచిన ధర మూలంగా రు. 350 లు 75 కే.జీలు అమ్మితేగాని గిట్టుబాటు కాదు. మరి దీనిని కూడా, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లవలసిందిగా కోరుతున్నాను. ఇంకొకటి గౌరవ మంత్రిగారిని అడుగుతాను. ఈ కోపరేటివ్ సొసైటీస్ నుంచి బి. కంపోనెంట్ క్రింద రైతులకు ఎరువులు ఇవ్వాల్సి ఉంది. ఆ ఎరువులన్నీ సొసైటీలన్ని పాత ధరలకు ఇంతకు ముందర మార్క్‌ఫెడ్ వారికి గాని, ఆగ్రో ఇండస్ట్రీస్ వారికి గాని ఇవ్వడం జరిగింది. మరి ఈ పాత ధరలకు ఆ ఎరువులను కోపరేటివ్ సొసైటీస్‌కే అందచేయాలని చెప్పి మంత్రిగారిని నేను కోరుతున్నాను. దానిమీద ఈనాడు మీ సమాధానం చెప్పవలసిందిగా కూడా కోరుతున్నాను.

శ్రీ కె. జనార్దన్ రెడ్డి (చెలకుర్తి):– అధ్యక్షా, చాలా ప్రధానమైనటువంటి సమస్య దేశంలో అత్యధిక సంఖ్యాకుల యొక్క జీవన ప్రమాణ సమస్య, సభ్యుల యొక్క అభిప్రాయాన్ని, సభకు తెలియపరచి సభ యొక్క అమోదాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియ పరచాల్సింది కాబట్టి, సమయాన్ని ఎక్కువగా నేను వినియోగించకుండా నా అభిప్రాయానికి మాత్రమే పరిమితం అవుతున్నాను. కేవలం అవకాశాన్ని ఇతరులకు కలిగించాలన్న ఉద్దేశాన్ని వ్యక్తపర్చుతూ, మీ వంతు పాత్రగా అందరికి తెలియపరచేదాంట్లో కూడా,

నన్ను రెచ్చిక్కు చేయబోతున్నారు అధ్యక్షా· అధ్యక్షా, పెరిగినటువంటి ఈ ధరలు రైతాంగాన్ని చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంచాయి· ఇందుకు నా విచారాన్ని, బాధను వ్యక్త పరుస్తూ కేంద్ర ప్రభుత్వం పునరాలోచించవలసిందిగా ఈ సభ ద్వారా, విజ్ఞప్తి చేస్తూ, సభ ఏకగ్రీవంగా ఆమోదించాలని నేను కోరుతున్నాను అధ్యక్షా· ముఖ్యంగా ప్రభుత్వం యొక్క లక్ష్యం, జాతి యొక్క లక్ష్యం, ఉత్పత్తులను పెంచడం, జీవన ప్రమాణాన్ని పెంచడం అనేటువంటిది ప్రధానమైనటువంటి లక్ష్యం· ఆ లక్ష్యసాధనకు ఇది చాలా వీఘాతంగా ఉన్నదనే అంశాన్ని ప్రభుత్వాలు గుర్తించాల్సిన అవసరం ఉన్నది· దీని మూలాన ఇప్పుడే మిత్రులందరు, గౌరవ సభ్యులందరు వివరించి ఉన్నారు· గణాంక వివరాలలో కొనుగోలు శక్తి పడిపోతున్నది· ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి· రైతులు ఈ పరిస్థితులలో దీనావస్థకు చేరుతున్నాడనేటువంటి అంశాన్ని అనేక విధాలుగా ప్రస్తావించి ఉన్నారు· ఇందులో ముఖ్యంగా ఆ లక్ష్యం ఎప్పుడైతే చేరదో, ప్రభుత్వం అందరి సంక్షేమం కొరకు లేదనేటువంటి విషయాన్ని అధిక సంఖ్యాకులయొక్క సంక్షేమం కొరకు ప్రయత్నం చేస్తుందా అనేటువంటి వ్యతిరేక భావాన్ని వ్యక్తపరిచేటువంటి పరిస్థితి వచ్చింది అధ్యక్షా· అందుకే, నేడు ఉన్నటువంటి ఈ పరిస్థితులలో చిన్న రైతుల యొక్క జీవన ప్రమాణం కుచించుకుపోయేటువంటి అవకాశం ఉంది ఈ దేశంలో అనేటువంటిది చాలా ముఖ్యమైనటువంటిది· ఒకటి రెండు ఎకరాలు కలిగినటువంటి రైతే కేవలం వారి జీవన భృతి, కుటుంబ అవసరాలకు పండించుకోనేటువంటి పంటలు అదనంగా అమ్మే అవకాశం లేదు· ఆ పరిస్థితుల్లో వారు ఈ అధికరేటు పెట్టి కొనడానికి ఈ రేటు ఏది అయితే ఉందో ఇది కూడా వారి జీవన ప్రమాణం ఎంతో ప్రభుత్వం గమనించాలి· అందుకని, ఇప్పుడు ఉన్నటువంటి ఈ పరిస్థితిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గమనించి వెంటనే ఎరువుల యొక్క ధరను పున:పరిశీలించడం కాని, లేక పారిశ్రామిక వ్యవసాయోత్పత్తుల ధరలు సమానత్వంతో నిర్ణయం తీసుకుని ప్రకటించడం కాని రెండింటిలో ఏదో ఒకటి జరగాల్సిన అవసరం ఉన్నది· ఇప్పుడున్నటువంటి ఈ పరిస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గమనించి వెంటనే ఎరువుల యొక్క ధరను, పున:పరిశీలించడంగానీ, లేక పారిశ్రామిక,
2·30 వ్యవసాయోత్పత్తి ధరలు సమానతతో వెంటనే ఒక నిర్ణయం తీసుకొని ప్రకటించడం గానీ,
ు· రెండింటిలో ఏదో ఒకటి జరగవలసిన అవసరం ఉంది· లేకపోతే ఇవి కేవలం పట్టణాలకు, పాలకులకు, పారిశ్రామికులకు సంబంధించినటువంటి పాలసీస్ ఈ ప్రభుత్వం చేస్తున్నది తప్ప, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న అధిక సంఖ్యాకుల అవసరాల కొరకు ప్రభుత్వాలు లేవనే భావన ఈనాడు వ్యక్తవరచే అవకాశం ఉంది· అందుకని ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం ఒక ప్రక్కన నిరుద్యోగము, ఇంకో ప్రక్కన అన్ని రంగాలలో అశాంతి, అలజడి ఉన్నటువంటి ఈ పరిస్థితిలో అధిక శాతం ఉన్నటువంటి ఈ రైతాంగలోకాన్నీ కూడా అల్లకల్లోలం చేసేటటువంటి పరిస్థితి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు తగని పని· ఈ విధంగా నాలుగు, ఐదు వేల కోట్ల రూపాయలు, మిగిలినవి అని కాదు, ఈ ఆందోళనలు, అల్లరులు, ఈ ఆందోళనల ద్వారా శాంతిభద్రతలను కాపాడడానికి వేలాది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టేటటువంటి దుస్థితి వచ్చే ప్రమాదం ఉందని చెప్పి, ప్రభుత్వానికి నేను గమనింప చేస్తున్నాను· అందుకని, ఈ పరిస్థితి నుంచి వెంటనే నూటికి డెబ్భై శాతం ఉన్నటువంటి రైతాంగాన్ని ఆదుకోవడం కాదు· ఉత్పత్తిని పెంపడానికి జీవన ప్రమాణాన్ని పెంచడానికి వీలుగా ఈ ధరలను తిరిగి పున:పరిశీలించాలని చెప్పి నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను· ఇదే సందర్భంగా అధికార పక్షం అయినప్పటికీ లేక అక్కడున్నటువంటి కేంద్ర

ప్రభుత్వాలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నది· కాబట్టి ఇక్కడ ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సమర్థించాలని కానీ లేక ఇది న్యాయమయినదీ అని కానీ చెప్పడానికి వీలు లేదు· ఇక్కడ ఉన్న ప్రజల యొక్క ఆవేదనను ప్రజల యొక్క రైతాంగం యొక్క విషయాలను కేంద్ర ప్రభుత్వానికి గురు చేయవలసిన అవసరం ఉంది· అందుకని ఇక్కడ సభ ఏకగ్రీవంగా కూడా, ఇక్కడ ఉన్నటువంటి రైతాంగం యొక్క ఆవేదన ఇది· దీనిని వెంటనే గమనించవలసిందిగా కోరుతూ, ఏకగ్రీవతీర్మానం తెలియపరుస్తూ, ఆంధ్రరాష్ట్రం వారిని కేంద్రప్రభుత్వానికి వినిపించవలసిందిగా నేను ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను· ఇదే సందర్భంలో ఉన్నటువంటి నిలువలు బ్లాక్‌మార్కెట్స్‌కి పోకుండగా పూర్తిగా రైతులకు అందడానికి కట్టుదిట్టమయిన చర్యలు ప్రభుత్వం వెంటనే తీసుకోవాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను·

(అంతరాయం)

శ్రీ కె· సుబ్బారాయుడు (నరసాపూర్):– ఈ రోజున ఇటు రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ కానివ్వండి, అటు కేంద్రప్రభుత్వం బడ్జెట్ కానివ్వండి, మరి 70 శాతం వరకు కేవలం వ్యవసాయ ఉత్పత్తుల మీద ఆధారపడే మన బడ్జెట్‌ల మీద రూపకల్పన జరుగుతుంది· మరి ఈ రోజున మనము అందరం, యావత్‌దేశం కూడా మరి భోజనం చేస్తున్నారంటే రైతులే కారణం· మరి అటువంటి రైతులకు ఈ ప్రభుత్వం చేయూతను ఇచ్చి వారికి మంచి అభ్యున్నతి కలిగించే విధానాలకు తిలోదకాలు ఇచ్చి మరి ఈ రోజున వ్యవసాయ పంటకు ఎంతో ముఖ్యమయినటువంటి ఈ ఫర్టిలైజర్స్‌ను ఈ రోజున రెట్టింపున్నర శాతం పెంచడం కేంద్రప్రభుత్వానికి రైతుల మీద ఏ విధమయిన ఉద్దేశ్యం ఉన్నదీ అన్నది ఈ విధంగా తేట తెల్లం అవుతున్నది· ఈ రోజున ఈ రైతుల మీద ఇచ్చినటువంటి సబ్సిడీల మీద కేంద్ర ప్రభుత్వానికి ఒక నాలుగువేల కోట్ల రూపాయలు వరకూ ఆదాయం, వారికి వచ్చి ఉండవచ్చు, కానీ ఈ రోజున ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వము యొక్క అసమర్థత వల్ల 3,500 కోట్ల రూపాయలు హర్షద్‌మెహతావల్ల నష్టాలు· ఆ విధంగా పోయే నష్టాలు ఈ ప్రభుత్వం వదలి కేవలం యావత్ భారతదేశానికే ఇంత కూడు పెట్టే ఈ రైతుల మీద కక్ష సాధింపు చర్యగా ఈ విధంగా ఈ రేట్లు రెట్టింపు చేయడం అన్నది చాలా తీవ్రమయిన సమస్యగా మేము పరిగణిస్తున్నాము· అదే విధంగా, ఇంకొక విషయాన్ని చెప్పదలచుకున్నాను, ఈ సందర్భంగా యజమాని తన భార్యతో సంసారం చేయడం మానేసి ఎదో పడుపు వృత్తితో ·····

(అంతరాయం)

ఏదో నా ఉద్దేశ్యం చెబుతున్నాను· రాష్ట్రంలో ఏ విధంగా సమర్థవంతంగా వ్యవసాయం పండించి ఉత్పత్తిని పెంచవలసిన రైతులక చేయూత ఇవ్వడం మానేసి, మన దగ్గర పది రూపాయలకు దొరికే వస్తువులు విదేశాల నుండి 100 రూపాయలకు ఈ యొక్క పంటలు దిగుమతి చేసుకుంటున్నారు· అంటే ఏ విధమయిన ఉద్దేశ్యం కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్నదని ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను· అదే విధంగా, మా పార్టీ నాయకులు యస్· బి· రామారావు ప్రవేశపెట్టినటువంటి ఈ తీర్మానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రిగారు రెండవ ఉద్దేశ్యంతో కాకుండా ఖచ్చితంగా ఈ తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టాలి· ఎందుకు చెబుతున్నాను అంటే, ముఖ్యమంత్రిగారు ఒక మాట అన్నారు· ఇది కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నది· మన పరిధిలో కాదని· ఈ రోజున అసమ్మతి వచ్చినప్పుడు ఆయన ప్రధానమంత్రితో మాట్లాడి, ఏ విధంగా ఈ రోజున అడ్‌సర్‌వర్సివ్

తెస్పించుకొని ఏ విధంగా రాష్ట్రం యొక్క పరిపాలనా విధానాన్ని ప్రధానమంత్రికి తెలియ పరిచారో అదే విధంగా ఈ రాష్ట్రం యొక్క, రైతుల అభివృద్ధి గురించి ప్రధాన మంత్రితో మాట్లాడి తక్షణం పెంచిన రేట్లను ఖచ్చితంగా తగ్గించే విధంగా, ఒక వేళ ప్రధాన మంత్రి ఒప్పుకోని పక్షంలో మన రాష్ట్ర నిధులతో అయినా సరే, ఖచ్చితంగా సబ్సిడీ ఇచ్చి ఈ రైతులను ఆదుకొని మనందరిని కాపాడడానికి ఈ రైతులకు ఒకింత న్యాయం చేసి తప్పని సరిగ్గా చేసి తీరాలని, సబ్సిడీ రూపంగా కానీ లేకపోతే కేంద్రప్రభుత్వం పెంచినటువంటి రేట్లు తగ్గించేవిగాగానీ, తప్పనిసరిగా చేసి తీరాలని మరి యన్·టి·రామారావుగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని తప్పనిసరిగా ముఖ్యమంత్రి ఈ సభలో బలపరచి కాబినెట్‌కు పంపించాలని ప్రభుత్వాన్ని కొరుతూ నాకు అవకాశం ఇచ్చిన మీకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను·

డా· వి· శివరామకృష్ణారావు (బద్వేల్):– అధ్యక్ష, మనకు తెలుసు, ఆంధ్ర ప్రదేశ్ అన్నపూర్ణ అని, దేశానికి రైతు వెన్నుపూసలాంటివారని

(అంతరాయం)

దానికి సంబంధించినంత వరకూ, కార్యక్రమాలు చూస్తే మాత్రం గత సంవత్సరం ఈ రైతాంగం మీద వచ్చిన బాధలు చెప్పుకోడానికి సాధ్యం కాకుండా ఉన్నాయి· ఇలా ఎందుకు వస్తున్నాయంటే రైతు అన్–అర్గనైజ్‌డ్ సెక్టార్‌లో నిలిచిపోయాడు· ఇటువంటి ఇబ్బందులు గనక వెట్‌కాల్‌ర్ ఎంప్లాయిస్‌కి వచ్చినట్లయితే, మనము ఈనాడు ఇంత తాపీగా కూర్చొని నిర్ణయాలు తీసుకోవడానికి వీలులేదు· ఇపుడు ఆర్గనైజ్‌చేసి, బండ్‌లుచేసి, బస్సులు పగలగొట్టి లేకుంటే మంత్రులందరినీ గెరావ్‌చేసి ఈ ప్రభుత్వాన్ని నిలదీసే పరిస్థితి వాళ్లకు ఉండేది· కానీ ఈనాడు రైతాంగం ఆ స్థితిలో లేదు· అందుకు ఏమంటే ఇట్ ఈస్ అన్–ఆర్గనైజ్‌డ్ సెక్టార్· మనందరం ఏమనుకుంటున్నాము చాలా హాపీగా జరిగిపోతుంది· ఏమీ ఇబ్బంది లేదు· రైతులు బాగానే కొనుక్కొంటున్నారు, పండిస్తున్నారు అనుకుంటున్నాము కానీ, వాస్తవ పరిస్థితి అది కాదు· ఎందుకంటే, ఒక ప్రక్క రైతు కూలీల ధరలు పెరిగాయి· పండించడానికి పరిస్థితులు సరిగ్గాలేవు· వర్షాలు లేవు· పంటను పండిన పంటకు అందరికీ గిట్టుబాటు ధరలు లేవు· అన్ని రకాల ఇబ్బందులలో ఉన్న రైతాంగానికి ఈనాడు కనీసం పంట ఉన్న దాంట్లో పండించడానికి కావలసిన మానుఫాక్చర్స్ చేసే ఎరువులు సరిఅయిన ధరలకు ఇచ్చే పరిస్థితిలో లేదు అంటే, నిజంగా చాలా ఆవేదనతో మాట్లాడాల్సిన విషయం· కానీ దాని గురించి ఎవరూ పట్టించుకోడంలేదు· ఈనాడు ఒక అర్ధగంటసేపో, గంట సేపో ఈ ప్రభుత్వం లేదా? ఈ శాసనసభ్యులు ఈనాడు కూర్చొని మాట్లాడాలంటే దాంట్లో అనేక రకాల సమస్యలు మధ్య మధ్యలో దానికి అంతరాయాలు జరుగుతున్నాయి· నేను మీ ద్వారా సభను కోరేదేమంటే ఇది చాలా సామాన్యమయిన విషయంగా తీసుకోవద్దని, మనవిచేస్తున్నాను· ఇది ప్రభుత్వం తరపు నుంచి కూడా చాలా సీరియస్‌గా ఆలోచించాల్సిన విషయం· దయచేసి ఎదో ప్రతిపక్షాల వాళ్లను మాత్రమే తీసుకువచ్చారని వాళ్లకు మాత్రమే రైతాంగం మీద చాలా అప్యాయత, అనురాగం, అంత: కరుణ ఉందనికాదు· ఈ శాసనసభ మొత్తానికి ఈ రైతాంగానికి ఈనాడు జరుగుతున్న దాని మీద ఉన్నటువంటి ఆవేదన మేము మీ ద్వారా వ్యక్తపరుస్తున్నాము· ఈనాడు రైతాంగం

ఉన్నటువంటి పరిస్థితి అసలు దృష్టిలో పెట్టుకుంటే ముఖ్యంగా మీకు తెలుసు 100 శాతం 12.40
నుంచి 200 శాతం ఈనాడు ఫర్టిలయిజర్స్ రేట్స్ పెంచారు. రేట్లు వచ్చినా మనం ఏం చేశాం. తరువాతయినా కనీసం పెంచామా అని ఈ ప్రభుత్వం ముందుకు వచ్చి ఆ సబ్సిడీ సిట్యుయేషన్ తీసుకొని ఈ బ్లాక్ మార్కెట్ పోకుండా ఉంటే కార్యక్రమాన్ని చేపట్టలేక పోయింది అని ఇక్కడ సభకు తెలియపరుస్తున్నాను అంటే అర్థమేమి? న్యాయంగా ఈనాడు ఏదయితే న్యాయంగా నిర్ణీతమయినటువంటి ధరలకు రైతాంగానికి పోవలసిన ఎరువులు ఉన్నాయో, పాత రేట్లు అయినవి ఈనాడు పాత రేట్లకు ఉన్నవి కూడా కొత్త రేట్లకు కొనుక్కోవలసిన పరిస్థితి రైతాంగానికి ఏర్పడింది అని మీ ద్వారా నేను తెలియజేస్తున్నాను అంటే, ఎంత నష్టపోతున్నామో? దాదాపు కొన్ని కోట్ల రూపాయలు విలువచేసే ఫర్టిలయిజర్స్ నేడు బ్లాక్ మార్కెట్‌లోకి వెళ్లిపోతున్నాయి. ఇప్పటికయినా, కనీసం నేను మీద్వారా కోరేదేమంటే ప్రభుత్వాన్ని స్పందించిఉన్నటువంటి స్టాక్ పొజిషన్ తీసుకొని స్టాక్స్ కంట్రోల్ చేయడానికి కలెక్టర్‌గారికి, అక్కడ ఉన్నటువంటి అగ్రికల్చర్ అధికారులకు, దాని మీద అధికారాలు ఇచ్చి తరువాత వీటిలో ఏ రకంగా అయినా, ఈ సభ మొత్తం మీద ప్రభుత్వమే ముందుకు వచ్చి మా ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించి ఈ రకమయిన రేట్లను పెంచిన దానిని మళ్లీ తగ్గించాలని మీ ద్వారా కోరుతూ, నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఏ. మాధవరెడ్డి:– అధ్యక్షా, మన దేశం వ్యవసాయక దేశము. నూటికి 80 మంది వ్యవసాయ కూలీ చేసుకొనో వ్యవసాయం చేసుకొనో బ్రతికే ఈ దేశంలో ఈ రోజు వ్యవసాయదారుల కోసం మరి ఇంకా ఎన్నో రాయితీలు ఇచ్చే బదులు, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ కొంత రైతు వ్యతిరేక విధానాలే ఈ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అవలంభించడం జరుగుతున్నదని ఈ సందర్భంగా నేను మీతో మనవి చేస్తున్నాను. గత సంవత్సరమే ఎరువుల మీద 50 శాతం రేట్లను పెంచిన ఈ ప్రభుత్వం ఆ రోజు మరి ఈ రైతుల కోపానికి ఒక 10 శాతం మాత్రమే తగ్గించారు. ఆ రోజు నిజంగా ఫ్లేరింగ్‌లో అయితేనేమి, మిగతా విషయంలో అయితేనేమి, రైతులు ఎన్నో దాడులకు గురి కావడం జరిగిందని ఈ సందర్భంగా నను మనవిచేస్తున్నాను. ఆ రోజు కేంద్రప్రభుత్వం అట్టడుగున ఉన్న సన్న, చిన్నకారు రైతుల కోసం మేము సబ్సిడీ ఇస్తామని మాటలు చెప్పిన కేంద్రప్రభుత్వం అయితేనేమి, దానిని అమలు చేస్తామన్న ఈ రాష్ట్ర ప్రభుత్వం అయితేనేమి, 67 కోట్ల రూపాయలు విడుదల చేసినప్పటికీ ఇప్పటివరకూ కూడా ఈ సన్న, చిన్నకారు రైతులకు ఇవ్వాలనే పరిస్థితుల్లో ఈ అసమర్థ ప్రభుత్వం ఉందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. ఈ రోజు, రోజు రోజుకూ పెట్టుబడులు పెరిగిపోయి, పండించిన పంట గిట్టుబాటు ధరలేక అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అనే సందర్భంలో రైతులను ఆదుకోవలసిన విషయాన్ని మర్చిపోయి ఈ రోజు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు రైతుల వ్యతిరేక విధానాలను ఈ రోజు ఏర్పాటు చేయడం జరుగుతున్నది, ఈ రోజు రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక అని చెప్పే ప్రతి ఒక్కరూ, రైతు వెన్నుపూస విరగొట్టే ఈ రోజు అందరికంటే కష్టపడ్డుంది రైతు, అందరి కంటే నష్టపోతుంది రైతు. ఈ సంఘంలో గౌరవంలేని పరిస్థితుల్లో ఈ రైతు ఉండడం జరుగుతుందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఈ రోజు కేంద్రప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాలవల్ల చూసినట్టయితే, ఈ రోజు డీ–కంట్రోల్ చేయడం వల్ల మార్కెట్‌లో ఈ రోజు కాంపెక్స్‌లు ఎక్కడా దొరకడం లేదు. నూటికి నూరు శాతం పెరిగిపోయినా మరి దరిద్యం ఈరోజు రైతులకు ఏర్పడింది. ఈ సందర్భంగా నేను

మనవిచేస్తున్నది ముఖ్యంగా కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆలోచించుకోవాలి· ఎన్నికల సందర్భంలో రైతులకు మాటలు చెప్పి, అబద్ధాలు చెప్పి వాగ్దానాలు చెప్పి అధికారంలోకి వచ్చిన ఈ కాంగ్రెస్‌పార్టీ, ఈ రోజు ప్రజలకు యిచ్చిన రైతులకు ఇచ్చిన వాగ్దానాలను మరిచిపోయి రైతు వ్యతిరేక విధానాలు చేపడుతున్న ఈ కాంగ్రెస్ పార్టీకి సరయిన గుణ పాఠం చెప్పక మానరు· ఈ కాంగ్రెస్ పార్టీ తుదముట్టించడం తథ్యం అని ఈ సందర్భంగా సభాముఖంగా మనవిచేస్తున్నాను·

(అంతరాయం)

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు చేపడుతున్నాయి, మీకందరికీ తెలుసు· మీరు అప్పుడు ప్రతిపక్ష శాసనసభ్యులుగా ఉన్నారు· తెలుగుదేశ ప్రభుత్వంలో మరి రైతు వ్యతిరేక విధానాలు కాదు· ఇప్పుడు గతంలో చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలు చేపట్టినట్లయితే, రైతులకు రాయితీలు ఇవ్వడం జరిగింది· రైతుల సంక్షేమం కోసం ఎన్నో రాయితీలు ఇచ్చారు· మరి రైతులు బాగుపడడానికి ఎన్నో రాయితీలు ఇచ్చిన సంగతి మీకు తెలుసు· మరి అలాంటి రాయితీలు కూడా కేంద్రప్రభుత్వం ఈ రోజు కాలదన్ని ఒక్కటి కూడా అమలు చేయలేని పరిస్థితి ఉందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను· రైతు అయితే ఇన్ని ఇబ్బందులు పడుతుంటే ఈ రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వాలు మరచిపోయి, మూలిగే నక్కపోయి తట్టికి తాటికాయ వేసినట్లు ఈ రోజు అదనంగా కాంపెన్సేక్స్ డీకంట్రోల్ చేయడంతో రైతులకు అందుబాటులేని పరిస్థితులు ఉందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను· కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అసమర్థతతో అసలు మార్కెట్‌లో ఈ రోజు ఎన్నో కాంపెన్సేక్స్ ఉన్నాయి· వాటన్నిటినీ బ్లాక్‌మార్కెట్‌లలో వెళ్లకుండా చూడవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నపుడు ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదా? లేదా? అన్న పరిస్థితిలో ఉన్నదే· ఈ రోజు ఇక్కడ ఉన్న ముఖ్యమంత్రి రైతు సమస్య గురించి పట్టించుకోవడం లేదు, వాళ్ల స్వార్థం కోసం వాళ్ల పదవులు కాపాడ్డం కోసం ఆలోచిస్తున్నారు· ఢిల్లీ నుంచి వచ్చిన అబ్‌సర్వర్స్ చూట్టూ ప్రదక్షణలు చేస్తూ ·····

(అంతరాయం)

నిజంగా ఈ ముఖ్యమంత్రికి రైతులపట్ల చిత్తశుద్ధి ఉన్నట్లయితే, అబ్జర్వర్స్ వెళ్లిపోగానే ఎందుకు వెళ్లిపోవలసి వచ్చింది· ఎంతో మంది మంత్రులు అబ్జర్వర్స్ వెనుక పరిగెత్తుకొని వెళ్లిపోయారు· ఇంత దుస్థితి ఈ ప్రభుత్వానికి ఆంధ్రరాష్ట్రంలో పట్టింది· ఈ ప్రభుత్వానికి పట్టింది· ఈ కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని కోరడం లేదు· కేవలం వ్యాపారవేత్తల గుప్పిట్లో ఈ రోజు ఒక కీలుబొమ్మ ప్రభుత్వంగా ఈ రోజు పి·వి· నరసింహారావుగారి ప్రభుత్వం మారిపోయిందీ అని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను· దానికి తొత్తుగా దానికి ఒక బ్రాంచ్ ఆఫీసర్‌గా ఈ రోజు రాష్ట్రంలో ఈ రాష్ట్రప్రభుత్వం వ్యవహరిస్తుందే తప్ప రాయితీల గురించి, రైతులకొరకు, ఏ మాత్రం ఆలోచించే పరిస్థితిలో లేదు· మేము ఒక్కటే డిమాండ్ చేస్తున్నాము· మా నాయకుడు

యస్·టి· రామారావుగారు ఏదయితే తీర్మానము మూవ్ చేశారో ఈ డీకంట్రోల్ చేసిన దానిని అయితేనేమి అదేవిధంగా పెంచిన ధరలు తగ్గించడానికి అయితేనేమి ఈ తీర్మానాన్ని నిజంగా, మీకు ఏమాత్రం అభిమానం ఉన్నట్లయితే మీరు ఏకగ్రీవంగా తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి పంపించండని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– పి·వి· నరసింహారావుగారి ప్రభుత్వం అన్నారు, పి·వి· నరసింహారావుగారు అని అనలేదు· అది తీయడం లేదు·

శ్రీ ఎం· నరసింహులు (ఆలేరు):– అధ్యక్షా! పెద్దలు చాలా మంది మాట్లాడినారు· 12·50
ఎరువులు ధరలు పెరిగిన కారణంగా మన రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగం వ్యవసాయ రంగంలో ఏ విధంగా దెబ్బతింటున్నది మీకు తెలియంది కాదు· పెంచిన ధరలను సబ్సిడీగా ఈ ప్రభుత్వం భరించవలసిన అవసరం ఉంది· తీర్మానం పంపించడమే గాక ప్రభుత్వం ఖచ్చితంగా ఈ సభలో హామీ యివ్వవలసిన అవసరం ఉన్నది· అయితే ధరలు పెరిగాయి దానికి ఈ ప్రభుత్వం బాధ్యత వహించి దానికి ప్రత్యేకంగా నిలబడవలసిన అవసరం ఉన్నది· అప్పటివరకు ఈ సభలో ఖచ్చితంగా నిర్ణయం ప్రకటించవలసిన అవసరం ఉన్నది· ఎందుకంటే ఈనాడు కరెంటు ఛార్జీలు విపరీతంగా పెంచివేశారు· రెండు రూపాయలకు కిలో బియ్యం అన్నం తిని బ్రతుకుదామంటే అది కూడా లేకుండా చేశారు చివరికి· రైతు పంటలు పండించలేని పరిస్థితికి వస్తున్నాడు అంటే ఈనాడు మన దేశం మన రాష్ట్రం ఏ దారిన పోతున్నది· ఎక్కడకు ప్రయాణం చేస్తోంది· అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది· అందుకని వెంటనే ఈ ప్రభుత్వం ముందుకు వచ్చి ఖచ్చితంగా పెరిగిన ధరలను సబ్సిడీగా ఈ ప్రభుత్వం భరించి పేద రైతాంగాన్ని ఆదుకోవలసిన అవసరం ఉన్నది ఈ ప్రభుత్వం చేసేటటువంటి పద్ధతులను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారు· రైతాంగానికి వ్యతిరేకంగా బడుగు వర్గాలకు వ్యతిరేకంగా హరిజన, గిరిజన వర్గాలకు వ్యతిరేకంగా అన్ని రకాల వివరకు రైతాంగానికి వ్యతిరేకంగా చేసినటువంటి పద్ధతులవల్ల ఈ ప్రభుత్వం ఏమైనా సాధిస్తుందా అనేది అర్థం కాని పరిస్థితులు ఈనాడు ఉన్నాయి· ఇంతకు ముందు శ్రీ శివరామకృష్ణయ్యగారు అధికారపక్షమైనా చాలా చక్కగా ముచ్చటగా చెప్పారు· రైతాంగం ముందుకు వచ్చి లారీలు ఆపి బస్సులు ఆపి ఈ ప్రభుత్వాన్ని నిలదీసే పరిస్థితులు రాక ముందే ఈ ప్రభుత్వం ముందుకు రావాలని మీ ద్వారా తెలియచేస్తున్నాను· ప్రతిపక్ష నాయకుడు తీర్మానం ప్రవేశపెట్టారు దానికి పూర్తిగా సభ అంతా మద్దతు ప్రకటించి ప్రభుత్వం ముందుకు వచ్చి నిలబడే అవసరం ఉన్నది·

శ్రీ ఎన్· వెంకటరత్నంనాయుడు (రాపూరు):– అధ్యక్షా! రైతులేనిదే రాజ్యం లేదనే నీతి మాటగా నాడు ఏమో గాని ఈ రోజు నడ్డి విరిగి ఒళ్లు క్రుంగి పోయే పరిస్థితి రైతు రాజ్యమే అంతరించిపోయేటటువంటి పరిస్థితి ఏర్పడింది· ఈ రోజు చూస్తే సమస్త జీవరాసులకు ఆధారమైనటువంటి వాడే రైతు· నేలను పోయే నట్ల చీమ కూడా రైతు ఉత్పత్తిపై ఆధారపడి బ్రతుకుతుంది· ఉత్పత్తి అయిన సాధించగలడా ఆ కోర్కెలు తీర్చగలడా సంపన్నుడిగా చూడ్డానికి ఉంచగలడా అనేటటువంటిది ఈ రోజు ప్రధాన సమస్యగా

తయారు అయినది· మనం కాస్తా వెనక్కిపోదామని అనుకొంటే వెనక్కిపోయే పరిస్థితి కూడా లేదు· ఈ రోజు కెమికల్ మెన్యూర్స్ బాగా మనం అలవాటుచేశాము· పోలాలకు మరుపు వచ్చుగాని సంవత్సరానికి మరుపురాదని ఎరువు మోతాదు పెంచుకొంటూ రావడమే కాని దానిని దించుకొంటూ రావడం జరగలేదు· అందుచేతనే ఈ రోజు అదిలేకపోతే పండదు అనే స్థితికి వచ్చాము లేకపోతే 1959కి పూర్వం మనం ఉత్పత్తి చేసుకొనే ఎరువే పశువుల ఎరువే వేరే జీవాల ఎరువు పచ్చఆకుల ఎరువు వాడుకొంటూ క్రిమిసింహారక మందులు కూడా లేకుండా అవి వాడితే ప్రమాదం అనుకుంటూ పోయే రైతాంగం ఉండి పరిమితంగా ఖర్చుపెట్టి ఉత్పత్తి సాధించుకొంటూ వచ్చినారు· ఆ రోజు అనుకొనేవాళ్ళు గొర్రెపెంటలోనే ఉంది జొన్న అని అట్లాగే గొంజాకు అనే ఆకు వేసే వాళ్ళు మాగాణికి మా ప్రాంతంలో ఆకు వేస్తే చక్కటి ఫలితాన్ని యిచ్చేది· రోగాలు లేని అటువంటి ఉత్పత్తులు తయారు అయి మనకు అందుబాటులో ఉంటూ వచ్చాచి· ఈ రోజు సంకరజాతులు అన్ని తయారు అయినాయి· ఈ సంకరజాతులు ఉత్పత్తికి రసాయినక ఎరువులు వాడాలి క్రిమి సంహారక మందులు వాడాలి మందు అలవాటుచేశాము యిప్పుడు దించడానికి పెంచడానికి వీలు కాని పరిస్థితులు నిలబడిపోయాయి· యిప్పుడు దీనిని అదనుగా చేసుకొని దీనిమీదనే తెట్టు పెచ్చించింది అటువంటి పరిస్థితి మీదనే దేశం ఆధారపడి ఉందని ఆర్థిక వ్యవస్థ అంతా దీని మీదే ఆధారపడి ఉంది లేకపోతే లేదు అటువంటి ఆలోచనా ధోరణి మంచిదికాదు· ఏమ్మెనా రైతాంగాన్ని నిలబెడితేనే రైతులు సర్వనటువంటి పరిస్థితిల్లో సంఘంలో స్థానం యిచ్చి కూర్చుపెడితేనే ఆర్థికంగా పటిష్టంగా ఉంచగల్గితేనే దేశం కూడా ఆర్థికంగా పటిష్టంగా ఉంటుంది· ఇంత ఖర్చుపెట్టి ధాన్యం పంట ఇంటికి వస్తుంది అనుకొన్నప్పుడు ఏ ప్రకృతి వైపరీత్యం జరిగినా లేదా క్రిములు క్రిమికీటకాదులు తయారు అయినా ఈ రోజు కోలుకోలేని స్థితిలో పడిపోతున్నాడు· అప్పు పుట్టేటటువంటి పరిస్థితి లేకుండా పోతున్నది· ఆయనకు కూడా ఆహారం లభించిన పరిస్థితిలో రైతు ఉంటున్నాడు· వారిని గమనించి ఈ ప్రభుత్వం యిక్కడ నుంచి కాని ఎక్కడ నుంచి కాని సర్వన నిర్ణయం తీసుకొని ఎవరికి తెలియని రహస్యం కాదు· ఇది నిఘూడమ్మెనది కాదు అందరికి తెలిసినటువంటిదే· అందుచేత ఈ ఎరువుల ధరలు, కొనపోతే కొరివి అమ్మపోతే అడవి అన్నట్లుగా అగ్రికల్చర్ ఇన్‌పుట్సు అన్ని పెరిగాయి· ఈ రోజు ఒక చెలగపార కొనుక్కోవాలి అంటే 60 రూపాయలు అవుతుంది· అదే విధంగా కూలి కూడా బాగా పెంచడం అయినది· వారికి జీవనోపాధి కల్గించాలి అటువంటి వాళ్ళ జీవన ప్రమాణం పెంచవలసినటువంటి పరిస్థితి రైతు మీదనే ఆధారపడింది కనుక ఈ రోజు 20 రూపాయల కూలి మధ్యాహ్నం వరకు యివ్వవలసి వస్తున్నది· వీటి అన్నిటిని తట్టుకోగల్గుతున్నాడు తట్టుకొంటున్నాడు· రేపు ఏమిటి పరిస్థితి అంటే భవిషత్తు అంతా అంధకారంగానే కనబడుతున్నది· ధాన్యం ధరకూడా కొంత వరకు ముందుకు తీసుకొని పోయి దానికి యిప్పుడు యిచ్చే సపోర్టింగ్ ప్రైజ్ చాలదు· ఉత్పత్తికి అయ్యే ఖర్చుని బట్టి దీని ధరను నిర్ణయించాలి కాని ఏదో 10, 25 రూపాయలు పెంచామని దయాధర్మం ముఖనవేశామని అంటే కుదరదు· దానికి ప్రమోర్షన్ ఎటూ పెంచక పోయిన అటువంటి పరిస్థితి కావాలని ఎక్కడో ఒక పాయింట్ దగ్గర నుంచి అది పెరిగిన అక్కడ ఇది కూడా పెంచే దానికి చూడాలని కాని ఎదోదయాదర్మం కాకూడదని ముఖ్యమంత్రిగారు కేంద్రం దృష్టికి తీసుకొని వెళ్ళి అక్కడ ప్రధానమంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళి తొందరగా సవరిస్తామనే మాటతో వారు పనిచేయాలని వారికి విజ్ఞప్తి చేస్తూ సెలవుతీసుకొంటున్నాను·

శ్రీ డి· చిన్నమల్లయ్య:– అధ్యక్షా! ఈ రోజు చాలా చక్కటి అవకాశం కల్పించే తీర్మానం, మన రాష్ట్రం మొత్తంలో 80 శాతం రైతాంగానికి ఉపయోగపడేటటువంటి తీర్మానం కాబట్టి, ఈ తీర్మానం పార్టీల ప్రమేయం లేకుండా ఏకగ్రీవంగా ఆమోదించి రైతాంగానికి ఊరట కల్పించే బాధ్యత మన అందరిపైనా, శాసన సభపైన ఉంది· ఒకనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు ఈ దేశాన్ని స్వావలంబనవైపు నడిపించవలసిన అవసరం ఉంది· పరాన్నజీవులుగా బ్రతకడానికి వీలులేదు· అక్కరలేదనే ఆలోచనతో తన యొక్క ప్రయాణాన్ని మొదలు పెడితే ఈ రోజు ఎక్కడికి వెళ్ళింది· ఇది పూర్తిగా స్వావలంబనను విడిచి పెట్టి స్వవలంబన చేసి మనం ఈ దేశాన్ని పరాన్నజీవులకు మళ్ళీ అప్పగించే స్థితికి దిగజారిపోతున్నదని బాధపడాల్సిన రోజులు అయినాయి· ఎందుకంటే ఉదాహరణకు ఈనాడు ఆర్థిక మాంద్యం విపరీతంగా వచ్చింది· ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాన్ని ప్రవేశ పెట్టవలసిన అవసరం ఈ దేశానికి ఎంతైనా ఉంది· ప్రత్యామ్నాయ ఆర్థిక విధానం అంటే అది ఎక్కడోపుట్టి రాలేదు· అది ప్రత్యేకంగా వ్యవసాయ ఉత్పత్తులపైన ఆధారపడి ఉందనేటటువంటి విషయాన్ని కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గమనించవలసిన అవసరం ఉంది· ఈ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం వల్ల దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి నిరుద్యోగులు లేకుండా ఉద్యోగ అవకాశలు పెంచుకొని అవకాశాలు రావడం, ఉత్పత్తులు అభివృద్ధి చేసుకొని మన దేశ సంపద విభజించ చేసుకొనేటటువంటి అవకాశాలు ఉన్నాయి· కాబట్టి వ్యవసాయానికి మనం మేలు చేకూర్చవల్సిన బాధ్యత ఉంది· దానిని విస్మరిస్తున్నాము· అది విస్మరించకూడదు· మనం ఆర్థికంగా దిగజారిపోయేటటువంటి పరిస్థితులు దాపురించాయి· వాటిని పుల్‌స్టాప్ చేయాలంటే ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి రైతాంగాన్ని అభివృద్ధి చేయడానికి కావలసిన మెటీరియల్ అందించ పెట్టవలసిన బాధ్యత ఉంది· విత్తనాలు, ఎరువులు క్రిమిసంహారక మందులు అందించాలి· ఇవి రైతుకు ఉచితంగా అందించే ఏర్పాట్లు వేసి దేశ సంపదను పెంచి తద్వారా అనేకమైనటువంటి ఆదాయ అవకాశాలు ఉన్నాయి· దానిని ప్రోత్సహించకపోగా అందులో కూడా పెట్టుబడిదారులను, కోటీశ్వరులను చొప్పించడం ద్వారా వ్యవసాయాన్ని నాశనం చేస్తున్నారు· దేశానికి వెన్నెముక అయిన విధానానికి వెన్నుముక విరిగి వెన్నుపూసలు విరగకొట్టేటటువంటి పద్ధతి కొనసాగితే చూస్తూకూర్చోవడం ఈ ప్రభుత్వానికి న్యాయం కాదు· కాబట్టి ప్రజాస్వామ్యం బ్రతికాలంటే రైతుపైన పన్నులు వేసే విధానం, సిన్నటి దాకా మూశాము· నీటితీరువా పెంచారు బార్జాన్ పెంచారు· ఇప్పుడు మళ్ళీ ఈ విధంగా ఎరువుల ధరలు పెంచుతున్నారు· రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలి· సిన్నటి వరకు మక్కల ధర 480 రు·లు ఉంది· ఈవేళ రైతు చేతికి మక్కలు రాలేదు· ఈవేళ కొంచెము 1·00 మక్కలు మంచిగా ఉన్నాయని వారి కంట పడిందో లేదో ఈనాడు 230 రూపాయలకు పడగొట్టారు· ఇప్పుడు ఎక్కడ ఉంది ధర? ఏమి చేస్తున్నది ఈ ప్రభుత్వం? కేంద్ర ప్రభుత్వం కాని రాష్ట్ర ప్రభుత్వం కాని రైతు చేతికి పంట వచ్చేప్పుడు ధరలు అమాంతంగా నాశనం చేస్తూ ఉంటే వారిని ఎందుకు ప్రాసిక్యూట్ చేయడం లేదు· ఎట్లాగ ధరలు పడగొట్టారని నిలదీసేటటువంటి శక్తి లేనటువంటి ప్రభుత్వం రైతుల పక్షమా లేక కోటీశ్వరుల పక్షమా అనే వివక్ష కనిపిస్తూనే ఉన్నది· 230 రూపాయలకు మక్కల ధర పడిపోతే కళ్ళు తేలవేసి చూస్తున్నది ఈ ప్రభుత్వం· ఎందుకు పడగొట్టారనేదానిపైన ఏ మాత్రం చర్య తీసుకోవడం లేదు· ఈ మధ్యన ఎలక్ట్రిసిటీ పరిస్థితి అధ్వాన్నమైపోయింది· ఎలక్ట్రిసిటీ ద్వారా వచ్చే ఘోరం ఇంతా, అంతా అని చెప్పడానికి వీలులేదు· పంటలు ఎండి పోతున్నాయి· ఈవేళ పొలంలో పంటలు ఏమైనా వేసుకున్నా రేపు అవి చేతికి వస్తాయనే

ఆశ లేదు. ఎక్కడా వర్షం కనికరించడం లేదు. ఇటు ఉన్నటువంటి నీరు తీసుకొని పంటలు పండిద్దామంటే ఎలక్ట్రిసిటీ లేదు. ఎలక్ట్రిసిటీ మీద విపరీతమైన పన్నులు పెంచారు. ఎలక్ట్రిసిటీ ఉండటం లేదు. దానివల్ల, ఎరువుల ధరలు పెంచడం వల్ల రైతుమీద విపరీతమైన భారం పడుతుంది. ఆ భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం ఈ ధరలను పూర్తిగా దించివేయాలి, కంట్రోలు చేయాలి. రైతు మీద భారం పడకుండా అవసరమైన సబ్సిడీ ఇచ్చి అయినా రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని కాపాడవలసిన అవసరం ఉందని మీద్వారా మనవచేస్తున్నాను. ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించి, కేంద్ర ప్రభుత్వం ద్వారా దీనిని ఆమోదింపజేసి రైతాంగానికి ఊరట కలిగించేటటువంటి ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మినిస్టరుగారూ – మీరు చెప్పండి.

(ఇంటర్వప్షన్స్)

Every Member is interested in agriculture. The subject was thoroughly dealt with and exhaustively discussed. I am happy to give opportunity to some more Members, but the time is very short.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, నేను 2, 3 పాయింట్లు అడుగుతాను, ఉపన్యాసం ఇవ్వడం లేదు. నిన్న ఆయన స్టేట్‌మెంటు ఇచ్చారు, అందులో క్లారిఫికేషన్సు లేవు. అవి మీ దృష్టికి తీసుకొని వస్తాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, నాకు కొంచెము అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇందాకా మీరు లేరు, ఉంటే అవకాశం ఇచ్చేవాడిని. మీరు చివరలో వచ్చారు.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు (తాళ్లరేవు):– అధ్యక్షా, మాకు కూడా 2 నిముషములను ఇవ్వండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఒక్కొక్క నిముషం ఇవ్వండి, వారికి. కొత్త అభిప్రాయాలు ఉంటే చెబుతారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను చాలా టైము ఇచ్చాను. ఒకటి, రెండు నిముషముల చొప్పున అంటే 10 నిముషములు అవుతుంది. సాయంత్రం సెషను ఉంది, లేటుగా కూర్చొన దానికి కూడా లేదు.

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు (నందిగామ):– అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాలు కాకుండా 2 కొత్త విషయాలు చెబుతాను. మొన్న గౌరవనీయులైన ప్రధాన మంత్రిగారు ఇక్కిసాల్ వచ్చినప్పుడు ఒక చక్కటి మాట చెప్పారు. రైతులు కమర్షియల్

పంటలకు మారుతున్నారు, ఇది కొంచెము ఆందోళనకరంగా ఉందని ఒక మాట చెప్పారు. అదే సందర్భంగా ఈ ప్రభుత్వానికి, కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వానికి మీ ద్వారా ఒక విషయం తెలియజేస్తున్నాను. ఈ రోజున ఉన్నటువంటి పరిస్థితులలో గిట్టుబాటు ధర లేక వాణిజ్య పంటలే కాదు, తుమ్మచెట్లు పెంచుకునేటటువంటి పరిస్థితికి రైతులు వెళ్లిపోతున్నారు. ఈనాడు టన్ను తుమ్మ వెయ్యి రూపాయలు ఉంది. చెరకు టన్ను 300, 400 రూపాయలు ఉంది. ఈ విషయం ప్రభుత్వాలు ఆలోచించకుండా ఏదో వారి దయాదాక్షిణ్యాల మీద వారి బాధలు పంచుకున్నట్లు ప్రవర్తిస్తే జరిగేది ఇదేనని మనవిచేస్తున్నాను. చిన్న ఉదాహరణ చెబుతాను. గతంలో కూడా ఇదే సభలో చక్కెర శాఖామాత్యులకు చెప్పాము. గిట్టుబాటు ధర రావడం లేదు, మీరు ఆలోచించి ప్రభుత్వానికి వచ్చే షేరులో టన్నుకు 20 రూపాయలు అయినా పెంచకపోతే లాభం లేదని చెబితే పెడ చెవిని పెట్టడం జరిగింది. ఈనాడు రాష్ట్రంలో మూస్తే 50 శాతం క్యాప్ ఈ సంవత్సరం తగ్గింది. దానివల్ల చెరకు ఫ్యాక్టరీలకే కాకుండా ప్రభుత్వానికి కూడా ఆదాయం తగ్గింది. కనుక మనం అన్నీ ప్యాక్టికల్‌గా ఆలోచించుకొని వారికి ఇవ్వవలసిన దానిని ఇస్తేనే ఉపయోగం ఉంటుందని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ప్రధానమంత్రిగారు ఇంకొక విషయాన్ని కూడా చెప్పారు. ఈ దేశంలో ఈ సమస్యల మీద మూడు సంవత్సరాలు మారుటోరియం ప్రకటించాలని అన్నారు. ఈ రోజున కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ విధానాలు మూస్తూ ఉంటే, ఈ ధరలు పెరిగిన విధానాలు మూస్తూ ఉంటే – ఇన్‌కం టాక్సు కూడా పెంచాలని మూస్తున్నారు. రైతులు ఖచ్చితంగా తమ పంటలు లాభం లేని విధంగా తమ సమస్యల కోసం మారుటోరియం ప్రకటించే పరిస్థితులు వస్తున్నాయి. దానిని మీరు గుర్తించాలి. ఈ విషయాన్ని గుర్తించకపోతే– ఇతర దేశాలనుంచి దిగుమతులు చేసుకోవాలనే అభిప్రాయం చెప్పారు. ఇది కూడా సాధ్యం కాదని మీ ద్వారా తెలియజేస్తున్నాను. గతంలో కూడా ఈ శాసనసభలో మనం తీర్మానాలు చేసాము. ఎరువుల మీద కూడా చేసాము. అది ఒక్కటే చాలదు. గట్టి చర్య తీసుకొని తీరాలని వీరందరినీ కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. ఎర్ననాయుడు:– అధ్యక్షా, సభలో చాలామంది గౌరవసభ్యులు మాట్లాడారు. వారి అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తున్నాను. ఇంతకుముందు కూడా కేంద్రంలో ఏ ప్రభుత్వం పరిపాలించినా అత్యధికమైన ప్రాధాన్యత ఈ ఎరువులమీద ఎందుకు ఇచ్చారంటే ఇది రైతాంగానికి సంబంధించింది, నూటికి 80 మంది గ్రామీణ ప్రాంతాలలో ఉండి దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన కారకులు రైతులు అని చెప్పి ఇచ్చారు. అప్పటి ప్రభుత్వాలు ప్రత్యేకంగా సబ్సిడీ ఇవ్వడం తాలూకు ఉద్దేశం అది. ప్రభుత్వం తాలూకు ఉద్దేశం అది.

ఈరోజున మనం పంటకు గిట్టుబాటు ధర ఇవ్వలేక పోతున్నాము, పండిన పంటకు ఇన్‌స్యూర్ చేయలేకపోతున్నాము. ఇన్ని ఇబ్బందులు రైతులు పడుతున్నప్పటికీ ఎరువుల మీద సబ్సిడీలు లేకపోవడంవల్ల, రేట్లు పెంచడంవల్ల చెప్పుకోవాలంటే ఇంతకన్నా గొడ్డలి పెట్టు రైతులమీద ఇంకొకటి ఉండదని మనవచేస్తున్నాను. ఈ రోజున 6 1/2 కోట్ల మంది ప్రజల తాలూకు మనం హౌసులో రిప్రజంటు చేస్తున్నాము, కనుక మన తాలూకు నైతిక బాధ్యత అయినా మన తాలూకు బాధలను, ఆవేశాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియ జేయవలసిన అవసరం మన మీద ఉంది. కనుక మనమందరం తప్పకుండా ఈ తీర్మానాన్ని

ప్రభుత్వం తరుఫున ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల తాలూకు అభిప్రాయాన్ని శాసనసభ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించవలసిన అవసరం ఉంది. ఇంతకన్నా ముఖ్యమైన విషయం ఈ రాష్ట్రంలో ఇంకొకటి లేదు చర్చకు. కనుక మంత్రిగారు దానికి లీడ్ తీసుకొని మూవ్ చేయండి. ఇది అందరికీ ఉపయోగమని అందరం అంటున్నాము. జాప్యం ఎందుకు చేయాలి. తప్పకుండా తీర్మానాన్ని ప్రవేశపెట్టి సభ్యుల అభిప్రాయాన్ని గౌరవించాలి, రాష్ట్ర ప్రజలను గౌరవించాలని ప్రభుత్వానికి మనవిచేస్తూ తప్పకుండా తీర్మానం రూపంలో ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలని నేను కోరుతున్నాను.

10 శ్రీ సిహెచ్. రామచంద్రరావు:– శ్రీ యన్.టి. రామారావుగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ రైతులకు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. జాతీయాదాయం 100కి 70 శాతము వ్యవసాయం మీద ఆధారపడి ఉన్న రైతుల మీద ఆధారపడి ఉన్నదనే విషయం మన అందరికి తెలుసు. దేశం అభివృద్ధి చెందాలంటే వ్యవసాయోత్పత్తులు అభివృద్ధి చెందాలి. పరిశ్రమలు కూడా వ్యవసాయోత్పత్తుల మీద ఆధారపడి ఉన్నాయి. పెద్ద పెద్ద పరిశ్రమలకు కోట్ల రూపాయలు రాయితీలు యిస్తున్నారు. వ్యవసాయానికి పనికి వచ్చే ఎరువుల మీద యిప్పటికే కేంద్ర ప్రభుత్వము రెండు సార్లు ఎరువులు ధరలు పెంచారు. 400 కోట్ల రూపాయలు గురించి ఎరువులు ధరలు పెంచి వ్యవసాయోత్పత్తుల ఉత్పత్తిలో దెబ్బ తీనడం. వ్యవసాయం మీద ఆధారపడిన పరిశ్రమలు దెబ్బతినడం దీని మూలముగా కోట్లాది రూపాయలు నష్టపోతున్నాము. ఐయంయఫ్, ప్రపంచ బ్యాంకు పెట్టిన నియమాల వలన, మార్గదర్శక సూత్రాల వలన ఎరువులు ధరలు కేంద్ర ప్రభుత్వం పెంచడం జరుగుతున్నది. తరువాత రైతులు ఉద్యమం చేయడం వలన సన్నకారు రైతులకు సబ్సిడీ యిచ్చారు. నాలుగు అయిదు వందల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రములోని సన్నకారు రైతులు గురించి 69 కోట్ల రూపాయలు అవాళ కేంద్ర ప్రభుత్వము రాయితే యిచ్చింది. ఆ 69 కోట్ల రూపాయలు ఏమైనది? xxx సన్నకారు రైతుకు కె.జి సబ్సిడీ యిచ్చింది లేదు.

శ్రీ వి. రాంభూపాల్ చౌధరి:– వారు ఆ విధంగా మాట్లాడడం బాగో లేదు. నేను అబ్జక్ట్ చేస్తున్నాను. సబ్జక్ట్ మీద మాట్లాడమనండి. వారి మాటలను ఎక్స్‌పంజ్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎక్స్‌పంజ్ చేస్తున్నాను – సబ్జక్ట్ మీద మాట్లాడండి. 16 మంది మాట్లాడినారు. ఎవరూ మాట్లాడలేదు ఈ విధంగా ....

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:– 1991 మే నెలలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ మానిఫెస్టోలో ఎరువులు ధరలు తగ్గిస్తామని చెప్పుకున్నారు. కాని వారు అధికారానికి రాగానే 1991 జూలైలో ఎరువులు ధరలు పెంచారు. కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము రైతులకు వ్యతిరేకమే. 100 రోజులలో ధరలు తగ్గిస్తామని వారు చెప్పుకున్నారు. యిప్పుడు కేంద్ర ప్రభుత్వ విధానాలు ఏమైనాయి? వారి విశ్వాసాలు ఏమైనాయి. ఎరువులు పరిస్థితి యిదేవిధంగా కొనసాగితే రేపు రాబోయే కాలము కరువు

*** Expunged as ordered by the Chair.

కాలమే. కరువు ఏర్పడుతుంది. 173 మిలియన్ల టన్నుల ఆహారధాన్యాలు కావాలి. 2000 సంవత్సరము నాటికి 250 మిలియన్ల టన్నుల రైస్ కావాలి. యిప్పుడు ఉత్పత్తి 86 కోట్ల ఉంది. యింకా కొన్ని సంవత్సరాలకు 100 కోట్ల జనాభా అవుతుంది. కనీసము 300 మిలియన్ల టన్నులు రైస్ కావాలి. యిప్పటికైనా గవర్నమెంటు పున:పరిశీలించి, అన్నగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరిచి – రైతులకు ఎరువుల రేట్లు తగ్గించాలని కోరుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– అధ్యక్షా, దీని మీద 22 మంది గౌరవసభ్యులు – ప్రతిపక్ష నాయకులు, ఫ్లోరు లీడర్లు, అధికార పక్షానికి చెందిన శాసనసభ్యులు రైతుల సమస్యల పట్ల వారికి ఉన్న ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కూడా వారు వెలువరించినటువంటి అభిప్రాయాలతోను, ఆందోళనతోను ఏకీభవిస్తూ రైతుల సమస్యల పట్ల ఈ ప్రభుత్వానికి కూడా చాలా ఆవేదన ఉందని, వారి సమస్యలకు ఎంతో ప్రాధాన్యతను యిస్తూ ప్రయత్నములు చేస్తున్నదని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను. ప్రధానంగా ఆలోచించవలసినది ఏమిటంటే – సభ్యులు వెలువరించిన అభిప్రాయాలు కేంద్ర ప్రభుత్వ పరిధిలోనికి వస్తాయి. పార్లమెంటులో ఈ విషయాలన్ని క్షుణ్ణంగాపరిశీలించవలసిన అవసరం ఉంది. There are some limitations with the State Government ఈ రాష్ట్ర ప్రభుత్వం సభ్యుల అభిప్రాయాలతో ఏకీభవిస్తూ Wer request the Central Government to reconsider its decision. ఎంతవరకు చేయగలుగుతామో అంతవరకు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వరకు 25-8-92 నాటికి ఎంత స్టాకు ఉన్నదో, ఉన్నటువంటి స్టాక్ను బ్లాకు మార్కెట్లోకి పోకుండా కాపాడుకోవడం, పాత రేట్లుకు అమ్మించడం వరకు రాష్ట్ర ప్రభుత్వ పరిధి. రాష్ట్ర ప్రభుత్వం 25-8-92 వ తేది నాడు ఫెర్టిలైజర్సు రేట్లు. యూరియా కాంప్లెక్సు రేట్లు పెంచిందనే సమాచారం వచ్చిన వెంటనే ఎగ్రికల్చరు డిపార్టుమెంటు ఎంతో చాకచక్యంతో ఏక్టు చేసింది. చాలా స్టాక్ను సీజ్ చేసినాము. ఎగ్రికల్చరు డిపార్టుమెంటు, రాష్ట్ర ప్రభుత్వం, జీల్లా కలెక్టర్సు చాలా ఎలర్టు అయి ఏక్టు చేశారు. పాత రేట్లుకు అమ్మించడానికి ప్రయత్నం చేస్తున్నాము. గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ రైతుల సమస్యల పట్ల స్టాక్ను గురించి మాట్లాడినారు. వారు యింకొక విషయం చెప్పారు. ట్రాన్సుప్లాంటేషను 15 పర్సంటే జరిగిందన్నారు. నా దగ్గర లెక్కల ప్రకారం – 90 పర్సంటు వరకూ ట్రాన్సుప్లాంటేషను జరిగింది. ఎగ్రికల్చరు డిపార్టుమెంటు స్టాటిస్టిక్స్ ప్రకారం – 28,19,854 హెక్టార్లలో రైస్ వేస్తూ ఉంటే – లాస్టు ఇయర్ 26-8- తేదీ నాటి లెక్కల ప్రకారం 23,42,193 హెక్టార్లలో రైస్ వేయడం జరిగింది. ఈ సంవత్సరము మాన్సూన్ వచ్చాక 16,33,381 యక్టార్లలో రైస్ వేయడం జరిగింది. అన్ని పంటల వివరాలు ఉన్నాయి. 90 పర్సంటు సోయింగ్ జరిగింది. క్షుణ్ణంగా తెలుసు. గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు ఒక ప్రధాన అంశము లేవనెత్తారు. నార్త్ ఇండియాలో వాడే ఎరువుల ధరలు పెంచలేదు. సదరన్ స్టేట్స్లలో వాడే కాంప్లెక్సు ఎరువుల ధరలు పెంచారని చెప్పారు. స్టాటిస్టిక్సు ప్రకారం వారు చెప్పిన దాంట్లో కొంత నిజం ఉన్నప్పటికి ఆంధ్రప్రదేశ్కు సంబంధించి యిది నిజం కాదు. నార్త్ ఇండియాలో కంట్రోల్డ్ ఎరువులు 60 పర్సంటు యూసేజ్లో ఉంటే డీకంట్రోల్డ్ 30 పర్సంటు యూసేజ్లో ఉన్నాయి. సదరన్ జోనులో కంట్రోల్డ్ ఫెర్టిలైజర్సు 47 పర్సంటు యూసేజ్లో ఉంటే డీకంట్రోల్డ్ – కాంప్లెక్సు ఎరువులు

53 పర్సంటు యూసేజీలో ఉంది· ఆంధ్రప్రదేశ్‌లో కంట్రోల్డ్ ఫెర్టిలైజర్సు 56 పర్సంటు, డీకంట్రోల్డ్ – కాంప్లెక్సు ఎరువులు 44 పర్సంటు యూసేజీలో ఉన్నాయి·

శ్రీ కె· విద్యాధరరావు:– కంపేర్ టు నార్త్ పర్సంటేజ్ – చెప్పారు·

శ్రీ వి· రాంభూపాల్ చౌదరి:– టన్నులలో తీసుకుంటే ఎరువులు – కంట్రోల్డ్ ఎరువులు 18·40 లక్షల టన్నులు, డీకంట్రోల్డ్ ఎరువులు 14·3 లక్షల టన్నులు వాడుతున్నాము· అధికార పూర్వకంగా యిచ్చినటువంటి లెక్కల ప్రకారం మన రాష్ట్రములో కంట్రోల్డ్ ఎరువులు ఎక్కువగా వాడుతున్నట్లుగా దీని వలన విదితమవుతున్నది· 25–8–92వ తేదీన వర్షమానం వచ్చిన వెంటనే ఎగ్రికల్చరు డిపార్టుమెంటు ఉన్నటువంటి స్టాక్సును వెరిఫై చేసి వాళ్ళ రిజిష్టర్సులో ఎండార్సుమెంటు యిచ్చి – ఇనిసిటియేషన్సు, ప్రయివేటు డీలర్సు దగ్గర ఎన్ని స్టాక్సు ఉన్నాయో గౌరవ సభ్యులకు సర్కులేట్ చేసినాము· యింతవరకు డిస్ట్రిబ్యూట్ చేసిన స్టాక్సు జిల్లాల వారీగా కూడా నా దగ్గర
1·20 ఉన్నాయి· ముఖ్యంగా గౌరవ సభ్యులు విద్యాధరరావుగారు గోదావరిజిల్లాలో ఎరువుల
ప· డిస్ట్రిబ్యూషన్ జరగలేదని అన్నారు· వాస్తవమే· అక్కడ జిల్లాల వారిగా 20 శాతం ఎరువుల పంపకం జరిగింది· అక్కడ కలెక్టరు తీసుకున్న నిర్ణయం ప్రకారం 60 శాతం విశాఖ పట్టణంలోనూ, 65 శాతం విజయనగరంలోనూ ఎరువుల పంపకం జరిగింది· ఒక బ్యాగ్ కాంప్లెక్స్ మాగ్జిమమ్ 2 బ్యాగ్స్ నెట్‌లోజస్ అ విధంగా కలెక్టరు నిర్ణయం ప్రకారం జరిగింది·

Sri P. Ashoka Gajapathi Raju (Vizianagaram):- If Collectors are going to create friction like this, where are we, Sir. It is totally false.

Mr. Deputy Speaker:- Let him give the information.

Sri V. Rambhupal Chowdary:- You have a number of instances.

ప్రభుత్వము లారీలను సీజ్ చేయడం జరిగింది· అక్కడ ముఖ్యంగా గుంటూరులో 31 లక్షల వీలువగల ఎరువులను సీజ్ చేశారు· కడపలో సీజ్ చేయడం జరిగింది· రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలో సీజ్ చేయడం జరిగింది· ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది· కొన్ని చిక్కులు ముఖ్యంగా కొత్త ఎరువులను రిజైజుడు రేట్స్ ప్రకారం రైతులకు ఎప్పుడు ఇస్తారన్నది ప్రధాన సమస్యగా వుంది· ఒకసారి డీ కంట్రోల్ చేసిన తరువాత ఎరువుల రేటును నిర్ణయించుకొనే అధికారము మాన్యుఫ్యాక్చరర్స్‌కు వుంటుంది· ప్రభుత్వానికి వుండదు· ఒక్కొక్క ఎరువుల ఫ్యాక్టరీ ఉదాహరణకు – గోదావరి ఎరువుల ప్లాంట్స్‌లో డి·ఎ·పి· పర్‌టన్ ప్రొడ్యూస్ చేయాలని అన్నప్పుడు, దాని కాస్ట్ 8 వేలు అవుతుంది· ఈక్వల్ టు సేమ్ ఎరువులను ప్రొడ్యూస్ చేయాలన్నప్పుడు, టన్ను 6,500 రూ·లు అవుతుంది· అదేవిధంగా సేమ్ ఎరువులు డి·ఏ·పి· వన్ టన్ స్పిక్ లోడు తయారు చేయాలన్నప్పుడు 6 వేలు అవుతుంది· అంటే ఆ ప్లాంట్ యొక్క కెపబిలిటీ, ఆ ప్లాంట్ యొక్క మాడర్నైజేషన్ ఆ ప్లాంటును పెట్టిన పరిస్థితులను బట్టి ఓవర్‌హెడ్స్‌ను

బట్టి పర్ టన్ కాస్ట్ ఇన్వాల్వ్ అవుతుంది కాబట్టి, దీన్ని దృష్టిలో పెట్టుకొని ఒక యూనిఫారం ప్రయిజ్ ఫిక్స్ చేయటానికి ఫర్టిలైజర్ ఇండస్ట్రీ కార్పొరేషన్ కమిటీ Fertiliser Industry Corporation Committee is the authority to fix the controlling prices. ప్రయిస్ ఫిక్స్ చేయడంలో గౌరవ సభ్యులు ఓంకార్‌గారు చెబుతూ, డీలర్స్ ప్రయిస్‌ను ఫిక్స్ చేస్తారని అన్నారు· డీలర్స్ చేయరు· డిఫరెంట్ మాన్యుఫాక్చరర్స్ వివిధ కంపెనీల వారు ఈ నెల 7వ తేదీన ఢిల్లీలో సమావేశమై, కామన్‌గా ఒక యూనిఫారమ్ ఫిక్స్ చేసిన తరువాతనే, ఇక్కడ స్టాక్స్ మన రాష్ట్రానికి కొత్తగా ఇక్కడ స్టాక్స్ వున్నాయి· ఈ ప్రయిస్ కోసము కొన్ని ఇబ్బందులున్న విషయాన్ని గౌరవ సభ్యులు తెలుసుకోవలెనని కోరుతున్నాను· మన డిమాండు ఎంత వుందని అంటే, ఈ ఖరీఫు సీజన్‌లో still we require two lakh tonnes of fertilisers. Stock available with dealers for sale at old price is one lakh tonne. స్టాకు కూడా లక్ష టన్నులుంటుంది· షార్టఫాల్ లక్ష టన్నులు, స్టాక్స్ ఓవర్‌ఆల్ 1·57 లక్షల టన్నులు· తయారు చేసే వివిధ కంపెనీలున్నాయి· స్టాక్స్‌కు కొదవ లేదు· It is only modality. ప్రయిస్ ఫిక్స్ చేయవలసిన అవసరం వుంది· ఫిక్స్ చేసిన తరువాత, ఓల్డ్ స్టాక్స్ వీల్చినంత వరకు ఇనిసెన్టివ్యూషనల్ ఏజెన్సీల ద్వారా కలెక్టర్లకే అధికారాలిచ్చి, పంపకం చేయడం జరిగింది· కొన్ని కోపరేటివ్ సొసైటీల వారు 25-8-92 కన్నా ముందే కొన్ని డ్రాప్‌లను తీసి, మా సొసైటీలకు కావలెనని డ్రాప్ల కట్టారు· అలాంటి వారికి ఏమి చేస్తారని గౌరవనీయ వెంకటేశ్వరరావుగారు అన్నారు· డ్రాప్‌ను 25-8-92 లోపల మార్కెఫెడ్‌కు వచ్చి వుంటే తప్పకుండా కోపరేటివ్ సొసైటీకి ప్రిఫరెన్స్ ఇచ్చి, అటువంటి స్టాక్స్‌ని మూవ్ చేయడానికి, ప్రభుత్వం ఆదేశాలు ఇస్తుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను· ఏది ఏమైనా ఎరువుల విషయంలో రైతులకు కొంత ఇబ్బంది కలిగిన విషయం వాస్తవమే· ఇవన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రభుత్వము, గౌరవ ముఖ్యమంత్రిగారు వెలిబుచ్చినట్లుగా ప్రధాన మంత్రితో డిస్కస్ చేసి, రీకన్సిడర్ చేయమని ఈ ప్రభుత్వము తిరిగి ఎపీల్ చేస్తుందని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎన్· జనార్ధన రెడ్డి:– అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం గురించి నేను మాట్లాడే హక్కు లేదు· మాధవరెడ్డిగారు చెప్పారు· ఈ కాంగ్రెసు ఈ కాంగ్రెసు ప్రభుత్వాలు' అని కేంద్రములో కాంగ్రెసు ప్రభుత్వాలే వుండినవి ···

(ఇంటరప్షన్స్)

కొద్ది పిరయడ్ అట్లా వచ్చి పోయాయి·····

(ఇంటరప్షన్స్)

యదార్థాలను ఎవరు కాదనగలరు? 10 వేల కోట్ల రూపాయలను రైతులకు సబ్సిడీ ఇచ్చింది కాంగ్రెసు ప్రభుత్వమే· ఎరువుల ధరలను తగ్గించింది కూడా కాంగ్రెసు ప్రభుత్వమే· కానీ ఇప్పుడు చేసిన ఈ కార్యక్రమం ఎందుకు చేయవలసి వచ్చిందో అంటే – విధిలేని పరిస్థితులలో చేయవలసి వచ్చిందని మనందరం గుర్తు చేసుకోవాలని మనవి చేస్తున్నాను· వాస్తవానికే, పరిస్థితులను అర్థం చేసుకోకుండా, విమర్శిస్తున్నామనే మాటను

నేను అనను కానీ, ఫ్యాక్ట్ ఏమిటంటే రైతుకు ఇబ్బంది కలుగుతున్నది. ఫీల్డులో వుండే ఫ్యాక్ట్ అది. రైతుల ఎడల మీకు ఎంత సానుభూతి వుందో మాకూ, కేంద్రానికి అంతే సానుభూతి వుంది. కానీ కేంద్రం ఆర్థిక పరిస్థితి ఏమిటి? కేంద్రం వచ్చేనాటికి ఫారిన్ ఎక్స్చేంజీ నిలువలు ఎంత? అసలు ఈ దేశ ఆర్థిక పరిస్థితి ఏమిటి? అందువల్ల ఎవరిదగ్గర ఏ విధంగా రుణం తీసుకుంటాము? అనే ఆలోచన చేసి, కొన్ని చర్యలు కేంద్రం తీసుకోవడం వల్లనే ఈ రోజు ఇతరదేశాల నుండి ఈ దేశానికి వచ్చి, పెట్టుబడులు పెట్టుకోవలెననే పరిస్థితికి వచ్చాము. ఇతర దేశస్తుల్లో వుండే ఐ.ఎం.ఎఫ్. కానీ ప్రపంచ బ్యాంకు గానీ ఇంకేదయినా బ్యాంకులు గానీ రుణాలు ఇవ్వడానికి ఈ దేశానికి వచ్చాయి. అంతకు ముందు మీకు తెలుసు కదా? .....

(ఇంటరప్షన్స్)

రుణాలు ఇవ్వాలంటే, ఇంగ్లండు వెళ్ళి బ్యాంకుల్లో బంగారు కుదువ పెట్టి తెచ్చుకున్నాము అందువల్ల ....

(ఇంటరప్షన్స్)

Deputy Speaker:- No running commentary please -

Sri P. Ashoka Gajapathi Raju:- Chandrasekhar was Congress supported Prime Minister.

Sri N. Janardhan Reddy:- I am not in a way going to that party or this party. I said the Government. I am telling the facts. Yes, I accept it. I am telling - "The Government". I am telling the situation.

(ఇంటరప్షన్స్)

అందువల్ల ఆ పరిస్థితుల్లో రైతులకు దీనివల్ల కష్టాలు కలుగుతాయని రాష్ట్ర ప్రభుత్వము కానీ, కేంద్ర ప్రభుత్వము కానీ, తెలియక కాదు. విధిలేక చేశారనేది మనం అర్థం చేసుకోవలెను. అందువల్ల మన ఈ ఆలోచనను – మన రాష్ట్రములో వున్న వివిధ బడ్జెటుల మీద ప్రధానమంత్రిగారికి నేను విన్నవించిన తరువాత, ఈ నెల తాత్కాలికంగా 14వ తేదీన నన్ను రమ్మని చెప్పడం జరిగింది. ఆ సందర్భంలో ఈ సభ యొక్క ఉద్దేశాలను చెబుతానని అన్నాను. తిరిగి మరల ఏదయినా అవకాశం తీసుకొని ధరలను తగ్గించేదానికి ప్రయత్నం చేయండని మనవిచేస్తాను. రైతు సోదరులకు మనవి చేసేది, వున్న విషయాలను అర్థం చేసుకొని, రాజకీయాలను దీనిలో ప్రవేశ పెట్టకుండా, రైతుల విషయాలను రైతుల విషయాలుగా చేసి – ఈ సమయంలో ఇక్కడకొచ్చి మీరు చేయగలిగింది ఏమీ లేదు...

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- రిజల్యూషన్ మూవ్ చేయించండి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– మీరు తీర్మానం చేసినా, ముఖ్యమంత్రిగా నేను చెప్పినా ఒకటే. దీనిలో తీర్మానం చేసి కేంద్రప్రభుత్వాన్ని మేము–ఆయన రెడ్డిగారు డిస్సెంటు నోట్ అనే అది ఏమీ అవసరం లేదు.

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:– ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మేము ఒకటే అని చెప్పడానికి, కేవలం కాంగ్రెస్ పార్టీ కాకుండా, మీరు చెబితే మీరు ఒక్కరే చెప్పినట్టు అవుతుంది –

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– మొత్తం హౌసు అని నేను చెబుతాను. ఎంట్నెర్ హౌస్ అని నేను చెబుతాను అని మనవిచేస్తున్నాను. ప్రతిపక్షంలో ఉన్న వారు అయితేనేమి ఏ పక్షంలో ఉన్నవారు అయితే నేమి రైతు సమస్యను మనం చాలా జాగ్రత్తగా పరిష్కరించేటట్లు చేయాలని మనం ఉన్న విషయాలను అర్థము అయ్యేటట్లు చెప్పేటట్లు చేయాలని లేకపోతే ఊరికే అనవసరంగా రైతుని సంక్షోభంలోనికి తీసుకువచ్చిన వాళ్లము అవుతామని మనవి చేస్తున్నాను. వాళ్ల సమస్యలు పరిష్కారం చేయడానికి చిత్త శుద్ధితో చేయగలిగిన కార్య క్రమాలు అన్ని చేస్తామని చెప్పి మరొకసారి ఈ సభలో రైతు సోదరులందరికి మనవి చేస్తూ ఈ ప్రభుత్వం చేయగలిగింది ఎంతవరకు ఉంటే అంతవరకు చేయగలుగుతుందని చెబుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:– నేను చెప్పిన దాంట్లో మూడు పాయింట్లు అడిగానండి. క్రితము సంవత్సరము సన్నకారు, చిన్నకారు వారికి ఎరువుల సబ్సిడీ క్రింద 69 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది, దాని విషయంలో నేను చెప్పాను.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అది వేరే సమస్య. ఇప్పుడు పెంచిన ధరల మీద మనం మాట్లాడుతున్నాము.

శ్రీ ఎన్.టి. రామారావు:– రైతుల పట్ల ప్రేమ చూపించారు, అభ్యాయత వెలిబుచ్చారు, మరి 69 కోట్లు రైతులకు ఇచ్చారా అని గౌరవ ముఖ్యమంత్రిగారిని నేను అడుగుతున్నాను. తరువాత నా రిజల్యూషన్ మాట ఏమిటి? వారి చేతులు బలపరుస్తాము. మనందరము మన బాధ్యతను నిర్వహించడం కోసం, కేవలం ఒక వ్యక్తి ఈ శాసనసభను ప్రతిబింబించడంకంటే 294 మంది శాసన సభ్యులు సమిష్టి బాధ్యతతో వారికి పూర్తిగా అండగా నిలుస్తారు. కాబట్టి తీర్మానాన్ని దయచేసి ప్రవేశపెట్టాలని మరొకసారి నేను అడుగుతున్నాను. మరి ఆ రేట్లు డిఫరెన్సు వచ్చింది. కంట్రోలు తీసివేయడం వల్ల నూరు శాతం ధర పెరిగింది. దానికి కారణం కేవలం అనాలోచితంగా ఈ నిర్ణయాలు చేయడం వల్ల అన్నిటికి సరి అయిన విధానాన్ని అవలంబించకపోవడం వల్ల ఇది జరిగిందని మనం చెప్పడం ధర్మమే. కాబట్టి తీర్మాన పూర్వకంగా ప్రవేశ పెట్టండి. ఆ తీర్మానాన్ని అందరము బలపరుస్తాము. అది మీరు తీసుకువెళ్లండి; వెళ్లి వారికి ఇవ్వండి, ఇదుగో మా అసెంబ్లీ తీర్మానం అనడంలో మీకు గౌరవం, మాకు గౌరవం, ఈ విధాన సభకు గౌరవం అని సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ వి. గాంధూపాల్ చౌదరి:– అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు ఈ ఫెర్టిలైజర్ సబ్సిడీ గురించి రెయిజ్ చేశారు. In fact they must congratulate the State Government for drawing the entire amount అధ్యక్షా, 69 కోట్ల

డ్రాపాత్రులు రాష్ట్రప్రభుత్వం ముఖ్యంగా కేంద్రప్రభుత్వం నుంచి మన రాష్ట్రప్రభుత్వానికి రావడం జరిగింది. వచ్చిన తరువాత 51·315 కోట్లు అప్‌కాప్ బ్యాంకులో జమచేయడం జరిగింది. అదేవిధంగా 17·96 లక్షలు ఫెర్టిలైజర్ సబ్సిడీ ఫండు అని కానిస్టిట్యూట్ చేయడం జరిగింది. ఆ ఎంట్రెర్ ఎమవుంటు రాష్ట్రప్రభుత్వ ఖజానాలో ఉంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– చాలా అన్యాయం సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు మాట్లాడండి. పోట్లాడతారేమిటి, మాట్లాడడం పద్ధతిగా? సభలో మాట్లాడాలండి, పోట్లాడకూడదు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– చాలా రాష్ట్రాలలో ఈ డబ్బును లాప్సుచేశారు కాని మన రాష్ట్రప్రభుత్వం చేయలేదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ డబ్బును ఏమి చేయబోతున్నారో ప్రభుత్వాన్ని చెప్పనివ్వండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, పదిశాతం తగ్గించి కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి క్లియరుగా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చింది, చిన్న, సన్నకారు రైతులకు ఈ పెంచిన ధరలు వర్తించవు అని, చిన్న, సన్నకారు-రైతులు పాత ధరలకే కొనే అవకాశం ఉందని వారు చెప్పారు. కాని రాష్ట్రప్రభుత్వం సన్న, చిన్నకారు రైతులను గుర్తించలేదు. కాబట్టి ఒకవేళ ఆ రైతు రసీదును దాచిపెట్టి ఉంటే దానిప్రకారం రీఇంబర్సు చేస్తాము అని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వం స్టేటుమెంటు ఇచ్చింది. దానిప్రకారంగా రాష్ట్రరైతాంగంమీద ఎంత అదనపు భారము పడింది? మేము 400 కోట్లు అంటున్నాము. మీరు చెప్పండి. 69కోట్లు ఏ మూలకు అవుతుంది? కాబట్టి మీరు రాష్ట్రరైతాంగాన్ని వంచించలేదా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ డ్రా చేసిన డబ్బు ఏమి చేయబోతున్నారో చెబుతున్నారు.

(ఇంటరప్షన్స్)

అవి రసీదులు మీదగ్గర ఎందుకు పెట్టుకున్నారు?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మేము ప్రధాన మంత్రిగారికి పంపలేము కదా. మంత్రిగారియొక్క స్టేటుమెంటు కన్‌ఫ్యూజన్‌గా ఉంది కాబట్టి అవి మేము పెట్టుకున్నాము, ఎక్కడ పెట్టుకోవాలో చెప్పాలి కదా.

సహకారశాఖామంత్రి (శ్రీ. వి. రాంభూపాల్‌చౌదరి):– లాస్టియర్ సమావేశాలు జరిగేప్పుడు 30 పర్సంటు స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్సుకి 30 పర్సంటు ముఖ్యంగా సబ్సిడీ ఎమౌంటును డిస్ట్రిబ్యూట్ చేయమని చెప్పడం జరిగింది. అనుభవం ఎట్లా కనిపించింది సన్న, చిన్నకారు రైతులు నిజంగా ఎక్కువ ఉన్నారు. కాబట్టి అది ఆచరణ సాధ్యం కాదు అనే ఉద్దేశంతో, మొదట వాస్తవమే, విద్యాసాగరరావుగారు చెప్పినట్టు అప్పుడు ఈ రసీదులు మీదగ్గర ఉంచుకుంటే ఈ సబ్సిడీ రీఇంబర్సు చేస్తాము అని చెప్పాము. దాని తరువాత డిపార్టుమెంటువారు కూలంకషంగా చర్చించి దానిని సద్వినియోగం చేయాలనే ఉద్దేశంతో చేశాము. 69 కోట్లు అనేది ఫిక్సుడు, కాని స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్సు నంబరు ఎక్కువ అవుతుంది. మనదగ్గర వాటి స్టాటిస్టిక్సు కరెక్టుగా లేవు. కాబట్టి అది ఆచరణ సాధ్యం కాదు కాబట్టి కోపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్సు ద్వారా స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్సుకి ఇవ్వాలని అనుకున్నాము. ఉన్నది ఉన్నట్టు తెలియజేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వానికి. ఉన్న విషయాలు చెప్పి కేంద్రప్రభుత్వం దగ్గరనుంచి ఆ ఇన్‌స్టాల్‌మెంట్సు రాబట్టడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

కోపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా డిస్ట్రిబ్యూట్ చేసినప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదురు రావడంతో ఆ డబ్బును ప్రభుత్వంలో సేఫ్‌గా ఉంచింది. రైతులకోసం, రైతులకు ఇవ్వాలనే ఉద్దేశంతో ఉంచింది. It is left to the Government to find out as to how

to distribute the amount. Rs.51.31 crores are with APCO BANK-గవర్నమెంట్ ఆఫ్‌కాఫ్‌లో వేరే పర్పస్‌కి ఉపయోగించలేదు. Rs. 2 crores were (out of that Rs. 69 crores) have been distributed to the small and marginal farmers. The Balance tributed to the small and marginal farmers. The Balance amount is there డబ్బు మోపర్ ఏజన్సీద్వారా డిస్ట్రిబ్యూట్ చేయాలనేది ప్రభుత్వ లక్ష్యము·

(ఇంటరప్షన్స్)

మినిస్టరుగారు రిజల్యూషన్ సంగతి వారు అడుగుతున్నారు· రిజల్యూషన్ మూవ్ చేస్తారా గవర్నమెంటు స్టెడ్ నుంచి అడుగుతున్నారు·

శ్రీ సివాచ్· విద్యాసాగరరావు:– ఎసెస్‌మెంటు ఎంత షార్?

శ్రీ వి· రాంభూపాల్‌చౌదరి:– గౌరవనీయ ముఖ్యమంత్రిగారు అన్ని పార్టీలవారికి అపీల్ చేశారు· అందరి అభిప్రాయాన్ని ప్రధానమంత్రికి గౌరవనీయ ముఖ్యమంత్రిగారు తెలియజేస్తామని చెప్పారు· కాబట్టి, అంతటితో సభ్యులు ముఖ్యమంత్రిగారు చెప్పినటువంటి ప్రతిపాదనను ఒప్పుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను·

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· విద్యాధరరావు:– అది కాదు అధ్యక్షా, గౌరవనీయ ముఖ్యమంత్రిగారు···

(కొందరు తెలుగుదేశం సభ్యులు ఒకేసారి లేచి మాట్లాడడం ప్రారంభించారు)·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు నామీద, విద్యాధరరావుగారిమీద మాట్లాడేది? మీకు అసలు ఎలిమెంటరీ ప్రిన్సిపుల్స్ తెలుసా ఇన్నాళ్ళు సభలో ఉన్నా····

శ్రీ కె· విద్యాధరరావు:– గౌరవనీయ ముఖ్యమంత్రిగారు శాసనసభ అభిప్రాయం అని చెప్పి ప్రధానమంత్రిగారికి తెలియజేస్తామని చెప్పారు· నాకు ఏమీ అర్థం కావడం లేదు·తెలియజేయడం ఏమిటీ, రిజల్యూషన్ పెట్టడానికి లేడా ఏమిటి? రిజల్యూషన్ పెట్టడానికి ఎందుకు సంకోచం? ప్రతిపక్ష నాయకులు ప్రతిపాదించారని సంకోచమా? మీరే ప్రవేశ పెట్టండి· రైతుల సమస్యలు దృష్టిలోపెట్టుకుని దయచేసి తమరే పెట్టండి· అదే విషయం మీరు ఏదయితే తెలియజేయదలచుకొన్నారో అదే ప్రవేశపెట్టవచ్చు కదా? హౌస్ యొక్క అభిప్రాయం· ఈనాడు రాష్ట్ర రైతాంగము అంతా కూడా సంతోషపడతారు· ఈ శాసనసభలోని 294 మంది ముఖ్యమంత్రిగారి నాయకత్వములో రాష్ట్ర సమస్యను ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళిందని సంతోషపడతారు· ఎందుకు వెనుకాడుతున్నారని అంటున్నాను· ఇతర రాష్ట్రాలలో వారి స్వంత విషయాలలో వారు పట్టుపడడం లేదా అని అడుగుతున్నాను· కేవలం ఈనాడు మీకు ఆలోచన తట్టకపోతే ప్రతిపక్ష నాయకులు ప్రతిపాదించారని మీరు వెనుకాడుతున్నారా అని అడుగుతున్నాను· రెండవది, ఈనాడు రాష్ట్ర రైతాంగము కోసం కేంద్రప్రభుత్వం రూ· 69 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది· సన్నకారు, చిన్నకారు రైతులకు ఇంతవరకు· ఒక్కమాట ఎక్కడయినా చెప్పారా? ఈ డబ్బు వచ్చింది· మా దగ్గర మేము డిపాజిట్ చేసుకున్నాము అని – ఈనాడు ఎవరికీ తెలియదు· తోటి శాసనసభ్యులకు తెలుసునేమో చెప్పమనండి·

శ్రీ వి· రాంభూపాల్ చౌదరి:– లాస్ట్ సెషన్‌లో చెప్పడం జరిగింది·

శ్రీ కె· విద్యాధరరావు:– మీరు ఈ రోపుకి బిల్స్ దాచిపెట్టమన్నారు రైతులు అంతా భద్రంగా దాచుకున్నారు· తోటిసభ్యులు విద్యాసాగరరావుగారు నాదగ్గర పెట్టుకున్నానని మాటవరుసకు చెప్పారు కాని ఈరోజుకి కూడా మీరు రీయంబర్స్ చేస్తారనే ఆశతో వారిదగ్గరే రైతులు రసీదులు పెట్టుకుకూర్చున్నారు· ఈనాడు రైతుల అవసరాలకు మనకు కేంద్ర ప్రభుత్వానికి ఎసెస్‌చేసి మీరు పంపకపోవడం మూలాన కేంద్రప్రభుత్వం రిలీజ్ చేయలేదని రైతులకు ఉపయోగపడాలని చెప్పి మీరు మీదగ్గర భద్రంగా దాచి పెట్టుకున్నారు అంటే మీ దగ్గర పెట్టుకోవడం ఏమిటి వారి సొమ్ము?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అది డిస్ట్రిబ్యూషన్ ఫీజిబిలిటీ చూస్తామన్నారు ఆలోచిస్తామన్నారు కదా!

శ్రీ కె. విద్యాధరరావు:– మీరు చెపితే ఎట్లా. వారు చెప్పాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారినే చెప్పనివ్వరు కదా మీరు అసలు.

శ్రీ కె. విద్యాధరరావు:– ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పెట్టుకోడానికి ఏ కారణము చట్ట ప్రకారంగా చెల్లదు. This is cheating the farmers. This Government cannot cheat the farmers. Money meant for the farmers cannot be withheld by the Government. దయచేసి దానికి సమాధానం చెప్పమనండి. కంట్రోల్డ్ ఫెర్టిలైజర్ డీకంట్రోలు చేయడం మూలాన ఈనాడు....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంక ఏమి ఉంది అంతే ఎంత చెప్పినా It is only repetition Nothing is new.

శ్రీ కె. విద్యాధరరావు:– రూ. 195 బస్తా సి.ఎ.ఎస్. రూ. 101 లకు అమ్మమంటే ఈ రూ. 94, తేడా ఏదయితే ఉందో వర్తకులు ఎవరు పెట్టుకోవాలి ఈ డబ్బు అనే సంగతి తెలియక నష్టపోతామని చెప్పి వారు మొత్తం చీకటి మార్కెట్లోకి తోసేసారు. ఈనాడు మీరు క్లియర్‌గా చెప్పలేదు. కేంద్ర ప్రభుత్వం కాని, రాష్ట్ర ప్రభుత్వం కాని కంట్రోల్డ్ ఫెర్టిలైజర్ డీకంట్రోల్ చేయడం మూలాన వచ్చిన తేడా, వ్యత్యాసం యూరియాకి 10 శాతం తగ్గించారు సి.ఎ.ఎస్.కి అమ్మోనియా సల్ఫేట్‌కి. దాదాపు 50 కేజీల బాస్తాకి 80 నుంచి 90 వరకు తేడా వచ్చింది. ఈ డబ్బు ఎవరు ఇవ్వబోతున్నారు? ఏ విధంగా సబ్సిడైజేట్ చేస్తారు? దయచేసి మీరు ఇమ్మీడియేట్‌గా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత స్వీకరించి దయచేసి వెంటనే రిజల్యూషన్ ప్రతిపాదించండి. రూ. 69 కోట్లు అంటే అసలు ఎసెన్‌మెంట్ ఎంత? సన్నకారు చిన్నకారులకు కావలసిన ఎసెన్‌మెంటు ఎంత? ఎంతవరకు ప్రయత్నం చేశారు మీరు ఎసెన్‌మెంటు చేయడానికి? ఈ రాష్ట్రానికి చిన్నకారు సన్నకారులకు వచ్చే సబ్సిడీ ఫెర్టిలైజర్ ఎంత ఇవ్వాలని ఎసెన్‌మెంటు చేశారు? మీరు ఇంతవరకు ప్రయత్నం కూడా చేయలేదు. చేయకుండా ఈనాడు కేవలం ఎక్కువ ఉంది మేము ఇవ్వలేమని మీ దగ్గర డిపాజిట్ చేసుకోమన్నారు. ఇది ఏ విధంగా చెలామణి అవుతుందో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్:– ఈ టోన్ అండ్ టెనర్ ఆఫ్ ది అనరబుల్ చీఫ్ మినిస్టర్ కేంద్ర ప్రభుత్వం యొక్క ఆర్థిక ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని సానుభూతిని మాత్రం ప్రకటించారు. రైతుల వైపు కూడా సానుభూతిని ప్రకటించారు. మరి అక్కడికి పోయి మా అందరి అభిప్రాయాలు ప్రతిబింబింప చేస్తారు అంటే మాత్రం దాని విషయములో ఎవరూ కూడా నమ్మడం చాలా కష్టమవుతుంది. కేంద్ర ప్రభుత్వం అయినా ఏ పని చేసినా విధిలేని పరిస్థితిలోనే ఎవరైనా చేస్తారు. రైతులను బలిగోనడం మంచిది కాదు కదా! ఇప్పటికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను మీరు ఒక రిజల్యూషన్ ఎడాప్ట్ చేయండి. అది మీ తరపున మూవ్ చేయండి. ఆ క్రెడిట్ మీరు తీసుకుంటే దానికి ఉండే వీలువ దానికి ఉంటుంది. ఆ ఒక్క విషయం చెప్పమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అన్నీ కలపి చెపుతారు.

శ్రీ ఎమ్. ఓంకార్:– అది లేకపోతే నా నిర్ణయం నేను తీసుకోవాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అది ఆఖరుకి వస్తుంది.

శ్రీ వి. జగపతిరావు (కరీంనగర్):– కేంద్రము ద్వారా వచ్చినటువంటి సబ్సిడీ ఉపయోగం విషయముగా నేను ప్రభుత్వానికి ఒక సూచన చేయాలని చెప్పి అనుకుంటున్నాను. ఇక్కడ చాలా మంది తమ అమూల్యమైన సూచనలు చేశారు. రైతులకు కావలసినటువంటి, ఇవ్వవలసినటువంటి దానిని రైతులకు డిస్‌బర్స్ చేయడం సహజంగా ఉంటుంది. న్యాయం కూడా. కాని మరి ఎన్నో లక్షల మంది ఈ సన్నకారు రైతులకు ఏ రకంగా డిస్‌బర్స్ చేస్తారు అనేటటువంటిది మొడాలిటీస్ కాని మార్గాలు కాని ప్రభుత్వ ఆలోచనలో ఉన్నట్లు కనపడడం లేదు. ఇంతకు క్రితం నాగార్జున ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ ఆంధ్ర ప్రదేశ్‌లో ఎస్టాబ్లిష్ చేసే సమయములో సహకార రంగములో ప్రభుత్వం ద్వారా దానిలో షేర్స్ పెట్టి షావేలేస్ వారితో వన్‌థర్డ్ పెట్టించి ప్రభుత్వ అదుపు ఆజ్ఞలలో ఒక పెద్ద ఫ్యాక్టరీని నడిపించాలని ప్రభుత్వ దృష్టిలో ఉండినది. అప్పుడు ఆర్థిక పరిస్థితి వలన మనము ఫ్యాక్టరీలో షేర్ కేపిటల్ పెట్టుకోలేకపోయాము సహకార రంగము వైపు నుంచి కూడా పెట్టలేదు. ఈరోజు దేశములో 12 ఫ్యాక్టరీలు పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి ఉంది. మన ఆంధ్ర దేశములో కూడా ఒక నాగార్జున ఫెర్టిలైజర్స్ కాని గోదావరి ఫెర్టిలైజర్స్ కాని, ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద ఫ్యాక్టరీ ఇంకొకటి పెట్టే అవకాశం ఉంద. ఈ రూ. 69 కోట్లు ఇది స్కాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ షేర్ క్రింది దానిలో షేర్ కట్టించి మరి అటువంటిది ఒక జయింట్ ప్రాజక్టు ఆంధ్రప్రదేశ్‌లో ఎస్టాబ్లిష్ చేయడానికి....

(ఇంటరప్షన్స్)

Sri Ch. Vidyasagar Rao:- Then another Joint Parliamentary.....

Sri V. Jagapathi Rao:- We have greatest respect for their valued opinion. It is my opinion. I am also a Member and I can give my opinion. I want to suggest to the Government that there should be 1/3 share of the Government. It should not be entirely left to the private people. Today, I am making the same suggestion that this money has to be used as margin money towards the share of farmers. If at all any factory is going to come up in Andhra Pradesh out of the 12 proposed factories in the country, this money should be utilised as investment on behalf of the farmers so that one big factory could be established in the State.

The second thing is about the production in the fertiliser factories. When Ramagundam factory was established, I was here. When Nagarjuna Fertilisers was also established, I was here. Many of the factories, which were set up in Andhra Pradesh, were idle for several years. the functioning of Nagarjuna, Godavari and Ramagundam factories should be streamlined properly so that there is no cris-cross movement of fertilisers. This is an additional burden on the farmer. The production and the supply should be regulated in such a manner that it is beneficial and economical to the farmers in the State.

As far as the prices of fertilisers are concerned, I am one with the Opposition Members that the present cost of the fertilisers is so high that it will overburden the farmers. Therefore, the Government has to do something to subsidise it and help the farmers.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఇది అన్ని పార్టీలకు కన్సరన్ అయినటువంటి విషయం. మన రాష్ట్రంలోనే మనము కన్స్యూమ్ చేస్తున్నాము ఎరువులు రూ. 400 కోట్లు అవుతుందని అనుకుంటున్నారు. ఈ చర్య వల్ల, ఇందులో ఎక్కువగా, అదనముగా భారం పడేది మన రైతుల మీదనే పడుతుంది. కాబట్టి ఆ గత చేదు అనుభవాన్ని మనము గుర్తుంచుకొని మంత్రిగారు తమ దగ్గర ఉన్నటువంటి యంత్రాంగము ద్వారా మీరు గతములో ఆంధ్రప్రదేశ్‌కు చెందినటువంటి రైతులు ఏ మేరకు నష్టపోయారో – మీరు రూ.69 కోట్లు అని చెప్పారు. మీరు తీసుకున్నారు, జాగ్రత్తగా మీరు పెట్టుకున్నారు. జగపతిరావుగారు షేర్స్‌లో పెడితే అంటున్నారు మరీ జాయింట్ పార్లమెంటరీ కమిటీ మళ్లీ ఎంక్వయిరీలో వచ్చే అవకాశం ఉంటుంది. ఆ ప్రమాదం పాపం మన మంత్రిగారికి ఎందుకు, అది మీరు ఆలోచించండి. Anyhow, the amount is there as on today. We congratulate.

Sri V. Jagapathi Rao:- This will be a certificate to the farmes who are entitled. I am not saying of the Government. It is an investment on behalf of the Government. Instead of giving cash, certificates will be given to the farmers.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– జగపతిరావుగారు అన్న సజెషన్ చాలా బాగుంది. జగపతిరావుగారు ఫార్మర్స్‌కు సర్టిఫికేట్ ఇవ్వాలన్నారు, చాలా మంచి సజెషనే. మేము మొత్తుకోనేది కూడాఅదే. కాని ఫార్మర్స్‌కు సర్టిఫికేట్లు ఇచ్చే అవకాశం లేదు. రామారావుగారు వుండగా పాస్‌బుక్స్ ఇవ్వాలని ప్రతిపాదిస్తే చట్టం కూడా చేసుకొన్నాం కాని, బావు రామారావుగారి ఫోటో ఉందని దానిని కంప్లీట్ చేయలేదు. తరువాత చెన్నారెడ్డిగారి ఫోటో అన్నారు, వారి ఫోటో కూడా పోయింది. అయినా పాస్‌బుక్స్ రాలేదు. ఇక నేను మనవిచేసేది ఆంధ్ర రాష్ట్రంలో రైతులకు ఏమేరకు నష్టం వాటిల్లిందో మీ యంత్రాంగం ద్వారా ఎసెస్‌మెంట్ చేసి ఈ 69 కోట్లే కాదు, మాకు వంద కోట్లు కావాలని డిమాండ్‌చేసే హక్కు మీకు వుంటుంది. కాని మీ యంత్రాంగం అసలు ఇన్వెస్టిగేట్ చేయలేదు. అసలు మీ దగ్గర రికార్డు లేదు. వారికి సర్టిఫికేట్ ఫ్రీ ఏ మేరకు నష్టం వాటిల్లిందనేది ఎంక్వయిరీ చేయించాలి. ఏమేరకు నష్టం వాటిల్లిందో,కేంద్ర ప్రభుత్వం నుంచి ఏమేరకు తీసుకోబోతున్నారో మీరు చెప్పవలసిన అవసరం ఉంది. ఇక రెండవది ఇప్పటికే బ్లాక్ మార్కెటీర్స్ విశృంఖలంగా ఉన్నారు. మొన్న ప్రభుత్వం ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో దీనిగురించి స్పష్టంగా చెప్పారు, చాలా చోట్ల బ్లాక్‌మార్కెటింగ్ జరుగుతోంది. వారిని కంట్రోల్ చేయడానికి ఇప్పటివరకూ ఒక్క కేసు కూడా ఫైల్ చేయలేదు. ఇంతవరకు ఎవరినీ పట్టుకోలేదు అంటే ప్రభుత్వంలో వున్న అధికారులు విశృంఖలంగా వారితో కుమ్మక్కయినారు. అసలు రైతులకు భవిష్యత్తులో ఎరువులు దొరకని పరిస్థితి ఏర్పడింది. అందువల్ల మీద్వారా మనవి చేసేది

మండలవారీగా అల్‌పార్టీ కమిటీలను వేయండి· అన్ని పార్టీల కమిటీలు వేసి రైతులను ఎడ్యుకేట్‌చేయడానికి, రైతులకు ఎరువులు అందుబాటులో వుండేట్టు చేయడానికి తోడ్పడండి· ఇక దేశంమొత్తం మీద మన రాష్ట్రానికి చెందిన రైతులే బాధపడుతున్నారు కాబట్టి యూనానిమస్‌గా మనం రెజల్యూషన్‌ను పాస్ చేయవలసిన అవసరం ఉంది· మా అందరి మద్దతు తీసుకొని గౌరవనీయ ముఖ్యమంత్రిగారే ఒక రెజల్యూషన్‌ను మువ్‌చేసి రాష్ట్ర వ్యాపితంగా రైతాంగంలో విశ్వాసాన్ని కల్పించాలిన మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను·

శ్రీ వి· రాంభూపాల్ చౌదరి:– స్పీకర్ సర్, ఫెర్టిలైజర్స్ రేట్ 10 పర్సెంట్ రెడ్యూస్ చేశారు కదా, ఆ స్టాక్ రేట్ రీఇంబర్స్‌మెంట్ ఎవరు చేస్తారని అన్నారు, సెంట్రల్ గవర్నమెంట్ చేస్తుంది· That difference of amount will be reimbursed by the Central Government.

శ్రీ కె· విద్యాధరరావు:– ఆ పర్మిషన్ వచ్చిందా?

Sri V. Rambhupal Chowdary:- Yes, we got it. ఇక 69·75 కోట్ల ఫెర్టిలైజర్ సబ్సిడీ ఎమౌంట్ ఉంది· సభ్యులు ఒకటి గుర్తించాలి· దేశంలోని అనేక రాష్ట్రాలు ఈ స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేయలేక డబ్బును లాప్స్ చేసుకొన్నాయి· ఇక మన విషయానికి వస్తే మొదట కర్షక పరిషత్ అనుకొన్నాం, అది అబాలిష్ అయింది, ఆ తరువాత రిసీట్స్ పెట్టుకొంటే స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు ఇవ్వాలనుకొన్నాం· అందులో ఇబ్బందులు ఉన్నాయి· అదికూడా సాధ్యం కాలేదు· కాఆపరేటివ్ ఇనిస్టిట్యూషన్స్‌ద్వారా ఇవ్వాలనుకొన్నాం· అట్లా 2 కోట్ల ఇచ్చేలోపున కొన్ని ఇబ్బందులు వచ్చాయి· ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఎమౌంటును సద్వినియోగం చేయాలనుకొన్నాం, గవర్నమెంట్ కంట్రోల్ ఉంది ఎమౌంట్· ఒక గోదావరి ఫెర్టిలైజర్స్‌తో ఇతర వాటిలోను షేర్ కేపిటల్ క్రింద గవర్నమెంట్ కాంట్రిబ్యూషన్ వుండాలని ప్రపోజ్‌చేశారు· ఏ ప్రపోజల్ గురించి అయినా ఇక్కడికిక్కడే కమిట్ కాలేను·Right now, I cannot commit.

శ్రీ ఎన్· జనార్దనరెడ్డి:– అధ్యక్షా, 69 కోట్ల కేంద్ర ప్రభుత్వం ఇచ్చి కొన్ని గ్రేడ్‌లెన్స్ కూడా ఇచ్చారు· అందులో ఒకటి మనం యాక్సెప్ట్ చేసింది· We have to release the subsidy through the co-operatives where the B-Component is there. ఆ ఎరువుల మీద బి కాంపొనెంట్‌లో మనం ఇవ్వాలి· The money is kept there. Whenever the co-operatives claim we are giving. The amount that has been cleared so far is Rs. 2 crores and it will be continued. అది మనం ఇచ్చుకొంటూ పోతున్నాం· ఇక మిగిలిపోయిన దానిని ఇన్వెస్ట్ చేయాలని జగపతిరావుగారు అన్నారు· మిగిలిపోయిన డబ్బు లెక్క కూడా కేంద్ర ప్రభుత్వానికి చెప్పాలి· ఎంత ఖర్చుపెట్టాం, సొసైటీల ద్వారా ఎంత క్లెయిమ్ చేస్తున్నారు అనేది చెప్పాలి· It is not our money. It is not a grant to the Government. It is a grant to be utilised to help the small and marginal farmers. The money is not with the Government. It is kept with the APCOB. అందులో

రెండు కోట్ల రూపాయలు ఇప్పటికి అయ్యాయి· Money is not with the Government. ఆంధ్రప్రదేశ్ కొఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్‌లో డబ్బు ఉంది· అంతేకాని దానిని దాచిపెట్టడం, చీట్ చేయడం జరగలేదు· ఇది పబ్లిక్ మనీ· దీనిలో దాచుకొనేది గాని, చీట్ చేయడానికి గాని స్కోప్ లేదు·

(అంతరాయం)

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, తమరు వొ్యినీడింగ్స్ చూడండి· మేము రైతులకు డబ్బు ఇవ్వలేము, వారిని ఐడెంటిఫై అవ్వలేదు, ఇది సరిపోదనే ఉద్దేశంతో ఒక చోట పెట్టామని మంత్రిగారు చెప్పారు· ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారంటే···

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– వారు చెప్పారు కదా····

శ్రీ కె· విద్యాధరరావు:– మమ్మల్ని కన్‌ఫ్యూజ్ చేయవద్దు· ముఖ్యమంత్రిగారు చెప్పారు· If the claim is made by the societies we will give. రీఇంబర్స్ చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు· మంత్రిగారు స్పష్టంగా చెప్పారు· ఒక పర్యాయం కాదు· రెండు పర్యాయాలు చెప్పారు· దయచేసి సభ్యులు అంగీకరించండి· ఆలోచించండి, అర్థం చేసుకోండి అని చెప్పారు···

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ఇచ్చింది చెప్పారు కదండీ?

శ్రీ కె· విద్యాధరరావు:– మీరే మాట్లాడడమా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ఎవరూ మాట్లాడనక్కరలేదు· ఎవరు ఏది మాట్లాడినా ఊరికే కూర్చోమంటారా ఏమిటి?

శ్రీ కె· విద్యాధరరావు:– సబ్జక్ట్ దాటి ఒక్క మాట మాట్లాడానా? మంత్రిగారు అప్పీలు చేశారు, ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు· కేంద్ర ప్రభుత్వం కొన్ని గ్రేడ్‌లెన్స్ ఇచ్చింది, ఆ గ్రేడ్‌లెన్స్ ప్రకారం మేము సొసైటీస్‌కు పే చేయాలి, బీ కాంపొనెంట్ ఎరువులు ఏదైతే వాడారో వాటికి ఇవ్వాలి, కొంతమేరకు క్లెయిమ్స్ వచ్చాయి, ఇచ్చాము, మిగిలింది క్లెయిమ్స్ వస్తే రీఇంబర్స్ చేస్తాము, ఆ డబ్బు ఖర్చుకాకపోతే కేంద్ర ప్రభుత్వానికి లెక్క చెప్పాలి, కేంద్ర ప్రభుత్వంనుంచి పర్మిషన్ తీసుకొని ఖర్చు చేయవలసివుంటుందని వారు చెప్పారు, మంత్రిగారు ఏమి చెప్పారంటే 69 కోట్లలో రెండు కోట్లు ఇచ్చాం· సొసైటీలకు డబ్బు ఇస్తుంటే కొన్ని ప్రాబ్లమ్స్ వచ్చాయి, అందువల్ల మిగతా డబ్బు ఇవ్వలేదు అని స్పష్టంగా చెప్పారు, మీరు రికార్డ్ తీసి చూడండి·

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– టైం వేస్ట్ ఎందుకు? మంత్రిగారు ఎక్స్‌ప్లెయిన్ చేస్తారు···

శ్రీ కె. విద్యాధరరావు:– రైతులకు ఇవ్వలేదని చెప్పారు.....

Mr. Deputy Speaker:- Let me explain. If you are not satisfied the Minister will explain. The Hon'ble Chief Minister has already said.

Sri V. Rambhupal Chowdary:- There is no controversy in it.

శ్రీ వి. జగపతిరావు:– అధ్యక్షా, బల్క్ ఆఫ్ ఫెర్టిలైజర్స్ సహకార సంస్థలద్వారా అమ్మాము అంటున్నారు. డి.సి.ఎం.ఎస్. గాని, మార్క్‌ఫెడ్‌గాని, హాకా గాని, డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ సొసైటీస్‌గాని, ఆగ్రో ఇండస్ట్రీస్‌గాని – ఇవన్నీ ప్రభుత్వ సంస్థలు. ప్రభుత్వ సంస్థలద్వారా అమ్మిన ఫెర్టిలైజర్స్ ఎవరెవరికి అమ్మారు? ఈరోజు ఇన్వెస్టిమెంట్‌చేసినా కూడా ఇండియన్ ఫెర్టిలైజర్స్‌ద్వారా ఇన్వెస్ట్‌మెంట్ చేయవచ్చు. కావాలంటే గ్రేడ్‌లైన్స్‌లో మార్పుచేసుకొనే అవకాశం ఉంది. నేను ఇది ఎందుకు చెపుతున్నానంటే నాగార్జున ఫెర్టిలైజర్స్‌లో షేర్ పెట్టాలని ఇదివరకు ప్రభుత్వానికి ఆలోచన ఉండింది కాబట్టి, ఇండియన్ ఫెర్టిలైజర్స్‌లో స్టేట్ గవర్నమెంట్ షేర్స్ ఉన్నాయి కాబట్టి ఇకముందు రాబోయే ఫ్యాక్టరీలో కూడా పెట్టుబడి పెట్టడంలో తప్పులేదని నా సూచన.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– అలాంటివి పెట్టడానికి అవకాశం లేదని సి.ఎం. గారు చెప్పరు కదా?

(అంతరాయము)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– సి.ఎం. గారు ఒకటి చెప్పారు, మంత్రిగారు మరొకటి చెప్పారు, ఇందులో ఏది కరెక్ట్?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ఏ సొసైటీకి ఇవ్వాలో ఎసెర్టెయిన్ చేసుకొంటారు.

శ్రీ కె. విద్యాధరరావు:– 69 కోట్లు ఆప్‌కాబ్‌తో ఉందని ముఖ్యమంత్రిగారు చెప్పారు, కాని మంత్రిగారేమో ఆప్‌కాబ్‌లో లేదని చెప్పారు..

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– 51 కోట్లు ఆప్‌కోబ్‌తో ఉందని చెప్పారు. కావాలంటే లెక్క చెపుతారు.

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, రేజల్యూషన్ పెడితే బాగుంటుందని మీద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను.

Mr. Deputy Speaker:- I cannot suggest anything in this.

శ్రీ ఎన్.జనార్ధనరెడ్డి:– అవసరం లేదని నేను మనవిచేశాను. ఆ బాధ్యత నేను తీసుకొంటానని కూడా మనవిచేశాను.

Mr. Deputy Speaker:- With this the subject is closed. The House is adjourned to meet again at 4.30 P.M. today.

(The Houe then adjourned at 1.58 P.M. to meet again at 4.30 P.M.)

సభ తిరిగి సాయంత్రం 4-30 గం॥లకు సమావేశమైనది

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

లఘుచర్చ

ఎరువుల గురించి

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానములో కూర్చోగానే తెలుగుదేశం పార్టీ సభ్యులంతా తమకు మాట్లాడుటకు అవకాశం కావాలంటూ పట్టుపట్టారు)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– అధ్యక్షా, ఉదయం ఎరువులను గురించి మాట్లాడినప్పుడు, రూ. 67 కోట్లు ప్రభుత్వం వద్ద అన్‌స్పెంట్‌గా వున్నట్లుగా చెప్పారు. అప్పుడు నాకు మాట్లాడే అవకాశం రాలేదు. ఈ రాష్ట్రంలో డి.ఆర్.డి.ఎ., మార్జినల్ ఫార్మర్స్ స్కీమ్స్, స్మాల్ ఫార్మర్స్ స్కీమ్స్ ఎన్నింటినో మూస్తూ వున్నాము. స్కీమ్సును ఎన్నో సంవత్సరాలుగా యింప్లిమెంట్ చేస్తున్నాము. మన దగ్గర స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ లీస్ట్ లేదు కాబట్టి ఏయే ఫెర్టిలైజర్స్ తీసుకున్నారో తెలీదని, అందువల్ల మొత్తం రూ. 69 కోట్లలోను మిగిలిన రూ. 67 కోట్లు ఖర్చు చేయలేకపోతున్నామని చెప్పడం దురదృష్టకరం అని మనవిచేస్తున్నాను. వారిని ఐడెంటిఫై చేయలేక ఫెయిల్ అయినారని అనుకుంటే, గత యిన్ని సంవత్సరాలుగా యింప్లిమెంట్ చేస్తున్నటువంటి డి.ఆర్.డి.ఎ, మార్జినల్ ఫార్మర్స్, స్మాల్ ఫార్మర్స్ స్కీమ్సు, ఎస్.సి, ఎస్.టి. వెల్‌ఫేర్ స్కీమ్సు ఏమి అయినట్లు? వాటిని ఏ ప్రాతిపదిక మీద మనం యింప్లిమెంట్ చేసినట్లు? కాబట్టి నా అభిప్రాయం ఏమంటే ప్రభుత్వంలో యింప్లిమెంట్ చేయడానికి అన్ని హంగులు, అవకాశాలు వున్నప్పటికీ, చేయాలనే కోరిక లేక, రైతుల మీద ప్రేమ లేక, సన్నకారు, చిన్నకారు రైతుల మీద చిన్నచూపు వుండడం వల్ల చేయలేదు. వ్యవసాయానికి సంబంధించిన పెద్ద శాఖను నిర్లక్ష్యం చేసి, పోర్ట్‌ఫోలియోను ముఖ్యమంత్రి తన దగ్గరే అట్టేపెట్టుకొని, పార్ట్‌టైమ్‌గా కొన్ని రోజులు సమరసింహారెడ్డిగారికి, కొన్ని రోజులు దివాకరరెడ్డిగారికి అప్పచెప్పడం వల్ల, జనాభాలో నూటికి 70 శాతం వున్న ఆంధ్ర రాష్ట్ర రైతాంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నట్లు, ఇది ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిగా నేను భావిస్తున్నాను. ఎందుకు యిది యింప్లిమెంట్ కాలేదంటే, డైరెక్షన్ యిచ్చే నాయకుడు లేడు. ముఖ్యమంత్రిగారి దగ్గర పోర్ట్‌ఫోలియో వుంది. ఆయన ఆ శాఖకు న్యాయం చేకూర్చడం లేదు. కాబట్టి నా డిమాండ్ ఏమిటంటే, యిప్పటికైనా ముఖ్యమంత్రిగారు ఆ యొక్క రూ. 67 కోట్లను సన్నకారు, చిన్నకారు రైతులకు పంచి పెట్టాలనేది. ఈ శాసనసభ ద్వారా ఏ పార్టీ అధికారంలో వున్నప్పటికీ, ఎన్నో రిజల్యూషన్స్‌ను పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన నిదర్శనాలు ఎన్నో వున్నాయి. కర్నాటక ప్రభుత్వం తుంగభద్ర నదీ జలాల విషయంలోను, తమిళనాడు ప్రభుత్వం కావేరీ నదీ జలాల విషయంలోను కేంద్ర ప్రభుత్వానికి రిజల్యూషన్స్ పంపించడం జరిగింది. ఎన్నో రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో రిజల్యూషన్స్‌ను పంపించాయి. అప్పుడు కేంద్రంలోను, కర్నాటక రాష్ట్రంలోను కాంగ్రెస్ ప్రభుత్వాలే వున్నాయి. ఆ రాష్ట్ర ప్రభుత్వం పంపించగా లేనిది జనార్దనరెడ్డిగారి ప్రభుత్వానికి ఏమి వచ్చింది? ఎందుకు రిజల్యూషన్ పంపించలేకపోతున్నారు? జనార్దనరెడ్డిగారు సమ్మతి, అసమ్మతి బాధలు తట్టుకోలేక, రైతుల మీద ప్రేమ లేక, సమ్మతి, అసమ్మతి వర్గాల వల్ల తలెత్తే చికాకుల

మూలంగా నలుగుతున్నందున, ఆంధ్రరాష్ట్రి రైతాంగాన్ని ఆదుకునేవారు ఎవరూ లేకుండా పోయారు· తప్పనిసరిగా ఈ యొక్క రూ· 67 కోట్లు రైతాంగం కొరకు ఖర్చు చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను· ఇక్కడి నుండి కేంద్రానికి రిజల్యూషన్ పంపవలసిందిగా కూడా కోరుతున్నాను· రూ· 67 కోట్లు యిమీడియేట్‌గా స్పెండ్ చేయుటకుగాను మార్గదర్శక సూత్రాలు ఏమిటో తెలియజేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను· అవసరమైతే ముఖ్యమంత్రిగారు తన దగ్గర పోర్ట్‌ఫోలియో వుంది కాబట్టి, రైతాంగాన్ని ఏవిధంగా కాపాడదలచుకున్నారో, ఎరువుల అధిక ధరల నుండి సన్నకారు, చిన్నకారు రైతులను ఏవిధంగా కాపాడతారో తెలియజేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ సబ్జెక్ట్ మీద డిస్కషన్ లేదు· ఒక్క నిముషం పర్మిషన్ యిచ్చాను· ఓకే పాయింట్ అడగాలి·

(యింటరప్షన్స్)

శ్రీ ఎన్· యతిరాజారావు (చెన్నూరు):– అధ్యక్షా, చిన్న సజెషన్· క్యాపిటేషన్ ఫీజు విషయంలో 5 రోజులు హౌస్‌లో తర్జనభర్జనలు జరిగాయి· గవర్నమెంట్ పంతాలు, పట్టింపులకు పోయింది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మరలా కొత్త యిష్యూ వచ్చింది·

శ్రీ ఎన్· యతిరాజారావు:– అధ్యక్షా, నేను ఆ యిష్యూ గురించి చెప్పడం లేదు· దయచేసి వినండి· పంతాలు పట్టింపులకు పోయి, ప్రభుత్వం 5 రోజులపాటు ఏ పార్టీకి న్యాయం చేయకుండా, బడ్జెట్ మీద చర్చలేకుండా ముగించి వేసింది· ఇకనయినా పంతాలు, పట్టింపులకు పోకుండా ఆ విధంగా కాకుండా చూడండి· మేము యిచ్చిన తీర్మానాన్ని ఉపసంహరించుకుంటాము· మీరు తీర్మానాన్ని పెట్టండి· ప్రభుత్వ తీర్మానంగా వచ్చినా మాకు అభ్యంతరం లేదు· లేదా తీర్మానంపైన ఓటింగ్ పెట్టి చేయండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అది తీర్మానం కాదు· అది అడ్మిట్ కాలేదు·

శ్రీ ఎన్· యతిరాజారావు:– అధ్యక్షా, మీరు తీర్మానం అంటే తీర్మానం అవుతుంది· అధ్యక్షా, తమరు ప్రతిపక్షంలో వున్నప్పుడు ప్రకాశం జిల్లాలో రైతులు తీసుకున్న బ్యాంకు రుణాల విషయంలో అప్పులను మాఫీ చేయాలనే తీర్మానం తమ పార్టీ వారు పెట్టినప్పుడు ఏకగ్రీవంగా ఎడాప్ట్ చేయడం జరిగింది· అప్పటికప్పుడే ప్రతిపక్ష తీర్మానం అయినప్పటికీ, అందరం కలిసి ఏకాభిప్రాయంతో కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం చేసి పంపడం జరిగింది· తమకు జ్ఞాపకం వుండే వుంటుంది· దీనితో పంతాలు, పట్టింపులకు, ప్రతిష్ఠలకు పోకుండా వుండాలని మనవిచేస్తున్నాను· మీరు యిప్పటికైనా ఆలోచించి తీర్మానం పైన ఓటింగ్ పెట్టండి· మీరు ప్రవేశపెట్టినా మేము ఏకగ్రీవంగా ఆమోదిస్తాము· లేనట్లయితే హౌస్ ఆర్డర్‌లో వుంటుందనే నమ్మకం నాకు లేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ సబ్జెక్టుపైన డిస్కషన్ లేదు· ఉదయం థర్డ్ డిస్కషన్ తరువాత క్లోజ్ చేయడం జరిగింది· No speeches on that subject will go on record.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్·

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, వినండి· అధ్యక్షా, మీరు తప్పకుండా వినాలి· ఇదెక్కడి అన్యాయం?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు అన్యాయం అందరికీ చేస్తున్న సంగతి మర్చిపోయి అన్యాయం అంటున్నారు· అన్ని పార్టీలకు మీరు అన్యాయం చేస్తున్నారు· సమయం అంతా మీరే తీసుకుంటున్నారు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, మీరూ రైతే· రైతులను గురించి చెబితే వినరా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఉదయం గవర్నమెంట్ యాటిట్యూడ్‌ను క్లియర్‌గా వ్యక్తం చేయడం జరిగింది· చీఫ్ మినిస్టర్‌గారు రెండుసార్లు రిప్లయ్ యిచ్చారు· దీనివల్ల రైతులకు కష్టం కలిగింది· సాధ్యమైనంతవరకు ప్రయత్నం చేస్తామని ముఖ్యమంత్రిగారు తెలిపారు· మీరు అనుకున్న పద్ధతిలో తీర్మానం కావాలంటే ఎలా?

(ఇంటరప్షన్స్)

తీర్మానమే కావాలని మీ పట్టుదల· మీ పట్టుదలే నెగ్గాలంటారా? మెజారిటీ పట్టుదల నెగ్గుతూ వుంటుంది· మైనారిటీ అభిప్రాయాలను కన్సిడరేషన్‌లోనికి తీసుకుంటాము, అంతే· అక్కడ నుండి మీరు మూవ్ చేయడానికి వీలులేదు, అంతే· You can have your say. You have had enough of your say. They will have their way. You must allow them to have their way. That is democracy.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, మీరూ రైతులే·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అందరూ రైతులే· మాకు రైతుల పట్ల పూర్తి సానుభూతి వుంది· కేవలం దాన్ని ఎక్స్‌ప్లెస్ చేయడం వల్ల లాభం లేదు·

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, దయచేసి వినండి·

Mr. Deputy Speaker:- That will not go on record. I have not permitted Mr. Chandrababu Naidu.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, మంత్రిగారు ఒక విషయం చెప్పారు·

(మైక్ డిస్‌కనెక్ట్ చేయడం జరిగింది)

మీరు మాకు మాట్లాడడానికి మైక్ ఎందుకు యివ్వరు సర్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చంద్రబాబునాయుడుగారూ, మీకు మైక్ క్లోజ్ అయింది. నేను ఈ యిష్యూ మాట్లాడడానికి అవకాశం యివ్వడం లేదు.

This is waste of time you are doing.

శ్రీ టి. సీతారం (అముదాలవలస):– ఎందుకు టైమ్ యివ్వరు? మాకు టైమ్ యివ్వవలసిందే.

Mr. Deputy Speaker:- Stop your 'Jabardhasthi'. You are wasting the time of the House. Your behaviour is unruly.

(శ్రీ టి. సీతారం, శ్రీ ఎం. రఘుమారెడ్డి, మరికొందరు టి.డి.పి. సభ్యులు నిలబడి ఒకేసారి గట్టిగా మాట్లాడుటకు ప్రయత్నించారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అరుపులు, కేకలవల్ల లాభంలేదు. Learn to behave properly. You can't cow down the Chair.

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్):– అధ్యక్షా, రికార్డు చూడండి. మీ మాటలే ఎక్కువ వున్నాయి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అందరినీ సమానంగా చూసుకోవాలి అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అందరినీ సమానంగానే చూస్తున్నాను. మీ బెదిరింపులు యిక్కడ సాగవు. ప్రొసీజర్ ప్రకారం నడవడం నేర్చుకోండి.

శ్రీ టి. సీతారం:– ఛైర్‌కు అవమానం చేయకండి సర్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఇది ప్రజల, రైతుల సమస్యలకు సంబంధించింది సర్. రూ. 67 కోట్లు ఎవరికి పెట్టారు? ఎవరబ్బసొమ్ము?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రజలు మీ మాటలకేమీ మురిసిపోరు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, కర్నాటకలో రిజల్యూషన్ చేశారు. ఇది ఎవరబ్బ సొమ్మండీ.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నో, నేను అవకాశం యివ్వలేదు. దయచేసి అందరూ కూర్చోండి.

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి:– అవకాశం యివ్వండి సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ సబ్జెక్టు క్లోజ్ అయింది. డిమాండ్ తీసుకుందాము.

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి:– చెప్పేది కొంచెం వినండి సర్.

(ఈ దశలో శ్రీ టి. సీతారాం ప్రారంభించగా తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులంతా లేచి నిలబడి 'రైతుల వ్యతిరేక ప్రభుత్వం నశించాలి' అంటూ నినాదాలు యివ్వడం ప్రారంభించారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇది శాసనసభ. బజారు కాదు. బజారులోకి వెళ్ళి అరుస్తే సరిపోతుంది. ఇలాగే గొడవచేస్తే బ్లయితే ఎడ్జర్న్ చేసి వెడతాను.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, సభను అడ్జర్న్ చేయవద్దు. సభా సమయాన్ని మనం ఉపయోగించుకోవాలి. బడ్జెట్ మీద ఎలాగూ చర్చ జరపలేకపోయాము. డబ్బు లేకపోయినా, కనీసం బలహీనవర్గాలకు సంబంధించిన డిమాండ్ మీద విశదంగా చర్చించి పాస్ చేసుకోవలసిన అవసరం వుంది. రైతులకు ఫెర్టిలైజర్స్ యిబ్బంది కలుగు తున్నది. రైతులకు ఫెర్టిలైజర్స్ యివ్వరు. మాకు మైకు యివ్వరు.

Mr. Deputy Speaker:– Mike is being misused and abused every time.

(ఇంటరప్షన్స్)

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు మాట్లాడతారు. వారు మాట్లాడిన తరువాత మంత్రిగారు రిప్లయ్ యిస్తే తరువాత మరొక సబ్జెక్టుకు పోదాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అన్ని పార్టీల వారు మాట్లాడడం, ముఖ్యమంత్రిగారు జవాబు యివ్వడం అయిపోయింది.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మిమ్మల్ని కాదని మేము పోము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దీనివల్ల మీరుకూడా నష్టపడ్డారు. మరలా అనవసరంగా కొత్త పంచాయతీ లేవదీస్తున్నారు.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఒక్కసారి చంద్రబాబునాయుడుగారికి అవకాశం యివ్వండి. ఆయన అడిగిన దానికి జవాబు వచ్చాక డిమాండ్‌లోకి పోదాము.

Minister for Informations and Public Relations (Sri Perni Krishnamurthy):– Sir, Hon'ble Member Mr. Seetharam said that the Chair is being misused by the Speaker. I regret very much.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మన సంస్కృతి అంతలో వుంది. I pity for his culture.

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా, ఆయన నా పేరు పెట్టి అన్నారు. నాకు జవాబు చెప్పుకోవడానికి అవకాశం కావాలి. అధ్యక్షా, ఇది రాష్ట్రం మొత్తం మీద వున్న సమస్య.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మిమ్మల్ని ఏదో అన్నారన్నారు. దాని గురించి చెప్పండి. మీరు లేవనెత్తిన సమస్య విషయం రికార్డులోకి పోదు. అది క్లోజ్ అయింది.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):– మేరు ఎలాగూ మైక్ యివ్వలేదు, కనుక రికార్డులోకి పోదు.

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా, గౌరవసభ్యులు చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో రైతులకు వున్నటువంటి సమస్యల పట్ల.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ సబ్జెక్టు క్లోజ్ అయింది. మీమీద వచ్చిన అభియోగం గురించి మాట్లాడండి.

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా, నన్ను మాట్లాడనీయండి. మీరు ఏమన్నారంటే.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీరు హౌస్‌లో మాట్లాడకండి అని అంటే, మేము మాట్లాడము.

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడుతూ వుంటే మైక్ కట్ చేయడం పద్ధతి కాదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, తమరు అనుమతిస్తే ఒకటి చెప్పదలచుకుంటే చెప్తాను.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, ముందుగా తమరి అనుమతి అడుగుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, ఆయనకు మైక్ ఎందుకు యిస్తారు, అనేది రంగా.

(టి.డి.పి. సభ్యులందరూ బల్లలు చరిచారు)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, తమరి అనుమతితో ఒక విషయం సబ్‌మిట్ చేస్తాను.

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి:– ఇప్పుడు మైక్ ఎలా వచ్చింది?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, శాసనసభలో మనం ఏ పద్ధతిలో చర్చ జరుపుకుంటాము అనే విషయం అందరూ ఆమోదిస్తున్నారు. మిగతా ప్రతిపక్షాలకు సంబంధించిన వారి హక్కులను కాలరాస్తూ వీరు ప్రవర్తిస్తున్న తీరు వల్ల మిగతా ప్రతిపక్షాల వారికి యిబ్బంది కలుగుతున్నట్లుగా అందరూ చెబుతున్నారు. అధ్యక్షా, ఒక విషయం మనవిచేస్తున్నాను. పొద్దున ఈ విషయం గురించి చర్చించారు. ముఖ్యమంత్రిగారు చెప్పవలసిన మాట చెప్పారు. అంతటితో దానికి తెరపడినట్లే. ఇప్పుడు యిక్కడ వున్న సమస్య ఒక సభ్యుడు, In a menacing way in this House if he misbehaves

towards the Chair, what action has to be taken? అది తమరు నిర్ణయించండి· ఇది తమకు, తమ కుర్చీకి, సభా గౌరవానికి సంబంధించింది అధ్యక్షా· తమరు కఠిన చర్య తీసుకొనకపోతే····· these type of people should not be encouraged on the Floor of the House, who speak in a derogatory way in the House. I appeal to you to take serious action on this issue, Sir.

శ్రీ డి· శివరామరాజు:– అధ్యక్షా, ఎన్నిసార్లు వారు అపాలజీ చెప్పారు? ఎన్నిసార్లు క్షమించండి అని అన్నారు?

Mr. Deputy Speaker:- Mr. Raju, we are not going to that subject. I did not properly hear it. But some Members have been telling me that Mr. Seetharam has made some derogatory remarks against the Chair. Whether it is true or not and if it is true, what we have to do?

Sri P. Ashoka Gajapathi Raju:- As far as my understanding of the English Language goes, he has not said anything derogatory, Sir.

శ్రీ బి· సీతారాం:– అధ్యక్షా, నేను ఛైర్‌ను వుద్దేశించి అన్నది ఎంతమాత్రం కాదు· మేము గౌరవసభ్యులు సభ సమయాన్ని మిస్‌యూజ్ చేస్తున్నారు అని తమరు అన్నప్పుడు, 'అవతలి సభ్యులు మెక్ యిస్తే మిస్‌యూజ్ చేస్తున్నారు· కానీ మేము ఎప్పుడూ చేయలేదు' అని అన్నాము· ఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ఈనాడు రాష్ట్ర రైతాంగం సమస్యల మీద మాట్లాడుతున్నాము· నేను ఆ రకంగా అడ్రస్ చేయలేదు సర్·

Mr. Deputy Speaker:- I take the word of the Member and leave it there. I take his word as correct. Does't matter. We need not proceed too much.

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అధ్యక్షా, తాము అబ్జర్వ్ చెయ్యండి· The way how the movements are being made, how the gesticulations are put forward towards the Chair, Sir, how he has been behaving with the Chair as if this is a 'Godha'. This is a place where respectable people assemble to put forward their views. This is not a swimming pool or a 'Godha'. If these people can't behave themselves properly let them go outside as a 'Godha', fix up some ticket, people have some entertainment. Let them not convert it into that venue.

Mr. Deputy Speaker:- I do agree. That behaviour is improper.

శ్రీ టి· సీతారాం:– గతంలో ఇదే విధంగా సమస్యలు సభలో వచ్చినప్పుడు సమర సింహారెడ్డిగారు ఏం చేశారో?

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అపాలజీ వారే చెప్పారు· మేమేమీ చెప్పలేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అప్పుడు ఏం చేశారో మీరు చూడలేదు కదా చంద్రబాబు నాయుడుగారూ?

శ్రీ సివాచ్· విద్యాసాగరరావు:– సీతారాంగారికి మీరు అవకాశం ఇచ్చారు· వారిని మాట్లాడనివ్వండి· తరువాత వేరే విషయానికి పోవచ్చు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సీతారాం మాట్లాడారు· అబ్జెక్షన్ రైజ్ చేసినా కూడా, వారి స్టేట్‌మెంట్ అంగీకరిస్తున్నాను· అంతటితో వదిలేయండి· ఓంకార్‌గారూ సోషల్ వెల్‌ఫేర్ డిమాండ్ మీద మాట్లాడండి·

(నో, నో, నో అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన
గౌరవసభ్యులు అభ్యంతరం తెలుపసాగారు)

శ్రీ కె· విద్యాధరరావు:– ఉదయం రెండు కాంట్రడిక్టరీ ఆన్సర్స్ వచ్చాయి· ఓంకార్ గారిని మాట్లాడమంటే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీకు ప్రతిరోజు ప్రతిదీ కాంట్రాడిక్టరీగానే ఉంటాయి· వీటితోనే రోజంతా పోతోంది·

శ్రీ కె· విద్యాధరరావు:– హౌస్‌కు ఈ ఆందోళన పరిస్థితి ఎందుకు వచ్చింది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీకు ఒక్కరికే ఎందుకు ఆందోళన వచ్చింది? మిగతా ప్రతిపక్షాలు లేవా? రూలింగ్ పార్టీ విషయం సరే· మిగతా ప్రతిపక్ష పార్టీలను చూసి అయినా తెలుసుకోండి· మీ కంటే వారికి తక్కువ అభిమానమేమీ రైతుల పట్ల లేదు· మీ ప్రత్యేకత ఏమిటి? గవర్నమెంట్‌కు లేదు అంటే సరే· మిగతా ప్రతిపక్షాలకు లేదా? ఎగ్జిబిట్ చేయాలనే ఇదంతా· రైతులను ఈ విధంగా మోసం చేయాలని·····

శ్రీ ఎం· ఓంకార్:– సోషల్ వెల్‌ఫేర్ డిమాండ్ మీద 10 నిమిషాలయినా మాట్లాడనివ్వండి·

(ఇంటరప్షన్స్)

శ్రీ డి· శివరామరాజు:– అధ్యక్షా, సమరసింహారెడ్డిగారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కుక్క గొడుగులు, నక్క గొడుగులు అంటూ ఎన్నో కూశారు· ఇప్పుడు 'లా' చెబుతుఅన్నరు· నీతులు చెబుతున్నారు· రోలర్ త్రిప్పుతున్నారు· ఆయన వేసిన వేషాలే మేము వేస్తున్నాము·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆయన చేసిన చెడు పనులు మీరు గుర్తు పెట్టుకుని చేస్తున్నారు· మంచి పనులను వదిలేశారు· ప్రతిపక్షంలో ఉండగా ఆయన తప్పు పనులు చేస్తే, అవే వీళ్ళూ చేస్తున్నారట· ఆయన చేసిన మంచి మాత్రం వదిలేశారట·····

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– శివరామరాజుగారు డ్రిల్ చేస్తూ చెబుతుంటూ నాకు ఆ భాష అర్థం కాలేదు. ఒక్క విషయం చెబుతాను. వారు అప్పర్ హౌస్‌లో ఉన్నామని అంటున్నారు. నేనూ చూశాను. కానీ ఎట్లా ఉన్నారో సక్రమంగా అర్థం చేసుకోలేదు. ఫ్రెబ్రిరేకి వెళ్ళి నా ఉపన్యాసాలు ఎట్లా ఉన్నాయో చదువుకొని నేర్చుకోమనండి. భవిష్యత్తులో సక్రమంగా నడుచుకునే అవకాశం ఉంటుంది. తెలుసుకోకుండా *** వేస్తే లాభం లేదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– *** రికార్డు నుంచి తీసేశాను.

శ్రీ డి. శివరామరాజు:– నన్ను నేం చేశారు. చెప్పనివ్వండి. ఇష్యూ ఏమంటే రైతుల గురించి ఫ్రెసాస్నియల్ కమిట్‌మెంట్ కాదు. కొంపలు మునిగేది అసలే కాదు. మీకు మాకూ అందరికీ రైతులే. పార్టీరహితంగా డిమాండ్ క్రింద తెచ్చాము. రెజల్యూషన్ ప్రతిపక్షం నుండి కాక ప్రభుత్వం తరఫున అయినా మూవ్ చేయండి అనే దానిలో మేము తృప్తి పడలేదు. ఇంకా వత్తిడి తేసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈలోగా రోశయ్యగారు, సమరసింహారెడ్డిగారు ఎప్పుడు మాట్లాడినా "ఈ సభ, అయ్యో ఈ సభ, ఏమిటి" అని అంటూ మాట్లాడతారు. మా అపోజిషన్ లీడర్ మాట్లాడుతుంటే అధికారపక్షం నుంచి వచ్చే హేళనలు మేము సహించగలమా? అసలు ముఖ్యమంత్రిని కదలనివ్వగలమా? వారి రికార్డును నేను వెరిఫై చేయనవసరం లేదు. అప్పుడు అప్పర్ హౌస్‌లో మేము కూర్చుని, ఇక్కడ వీరు వేసే వేషాలు తెలుసుకున్నాము. పబ్లిక్ సాక్ష్యం ఉంది. రేడియో, పత్రికలలో వచ్చిన వ్యవహారమే.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– విమర్శించడం వరకూ వచ్చింది కదా? కనుక ఇకన్నైనా డీసెంట్‌గా బిహేవ్ చేయడానికి అలవాటు పడితే బాగుంటుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:– ఇదంతా బాగుందా?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా.....

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, ఏమిటిది?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రోశయ్యగారి ప్రస్తావన చేశారు. రోశయ్యగారినీ ఇమీటేట్ చేశారు. అప్పుడు లీడర్‌గా ఉండి మీరు అవగలిగారా? వారినీ చెప్పనివ్వండి.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నేను తిరిగి రిప్లయ్ చెప్పే ప్రయత్నం చేయడం లేదు. మిత్రుడు చెప్పింది నేను హ్యూమరస్‌గా తీసుకున్నాను. సీరియస్‌గా తీసుకోలేదు. ఒక్క మాట సభకు తెలియజేస్తున్నాను. కార్యక్రమాలను నడిపించుకునేందుకు టెన్షన్ అండ్ ఎగ్జైన్

*** Expunged as ordered by the Chair.

బి·ఎ·సి·లో మాట్లాడుకుంటున్నాము· నిన్నటి వరకూ అయిపోయింది· నిన్నయినా రూల్స్ ప్రకారం జరిగింది· జనరల్ బడ్జెట్ మీద డిస్కషన్‌లో పార్టిసిపేషన్ చేయడానికి నాన్ టి·డి·పి· పార్టీలకు అవకాశం రాలేదనే భావన ఉన్నప్పటికీ కనీసం డిమాండ్స్ మీదయినా సమయం కావాలని వారు కోరారు· వారి ఆలోచన అది· డిమాండ్స్ మీద చర్చ జరిగితే మెరుగైన పద్ధతులు అమలు చేసుకునే అవకాశం ఉంటుంది· ఉదయం రెయిజ్ చేశారు· వారి ఆందోళన చెప్పారు· తప్పు లేదు· తమరు అనుభవం కలవారు· వారికే అనుభవం ఉంది· ఏ సమస్యయినా చర్చల ద్వారా ఈ శాసనసభలోనే నిర్ణయాలు జరుగుతాయా? ఈనాడు రైతులకు జరిగిన అన్యాయం గురించి చెప్పారు· రిపీటెడ్‌గా చెప్పారు· రామారావుగారు, చాలా మంది మాట్లాడారు·, వారికున్న ఆవేదన చెప్పారు· వారి ధోరణి వ్యక్తం అయింది· తప్పకుండా వారి ఆవేదనను అర్థం చేసుకుంటుందని మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు చెప్పారు· అయిపోయిన తరువాత సాయంత్రం సమావేశంలో ఒప్పందం ప్రకారంగా డిమాండ్స్ మీద చర్చ జరగాలి· మళ్ళీ ఉదయం సబ్జెక్ట్ తీసుకుని కంటిన్యూ చేస్తామంటే మిగతా బిజినెస్ ఏం కావాలి?

శ్రీ కె· విద్యాధరరావు:– స్పీకర్‌గారి అనుమతితో ఒక విషయం చెబుతాను· ఉదయం విషయం కంటిన్యూ చేయాలనే ఆలోచన కాదు· మంత్రిగారు ఒక ఆన్సర్ ఇచ్చారు· ముఖ్యమంత్రిగారు మరొక ఆన్సర్ ఇచ్చారు· క్లారిఫై కాలేదు· రూ· 69 కోట్ల విషయంలో మంత్రిగారు ఒక సమాధానం ఇచ్చారు· ముఖ్యమంత్రిగారు దానికి భిన్నంగా చెప్పారు· దాని గురించి మా ఆందోళన· క్లారిఫికేషన్ ఇస్తే సరిపోతుంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దానిపై క్లారిఫికేషన్ మంత్రిగారు ఇస్తారు· ఇక అంతటితో సరిపోతుందా? ఆ సబ్జెక్ట్ వదిలిపెడతారా? క్రొత్తది ఇంకో ఇష్యూ క్రియేట్ చేస్తారా?

శ్రీ కె· విద్యాధరరావు:– కేంద్ర ప్రభుత్వం రూ· 69 కోట్ల రైతులకుగాను ఇచ్చినది ఎందుకు ఇవ్వలేదు అన్నదే అడిగాము తప్పా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– 22 మంది అడిగారు· పదిసార్లు రిపీట్ చేశారు· ఇంకా తృప్తిపడకపోతే, I don't know in what manner you will be satisfied. You can't expect the answer for your liking. At times it may be for you liking. మళ్ళీ ఒకసారి చెబుతారు·

శ్రీ కె· విద్యాధరరావు:– మంత్రిగారు చెప్పిన దానికి ముఖ్యమంత్రిగారు చెప్పింది భిన్నంగా ఉంది· క్లెయిమ్ చేస్తే ఇస్తాము· లేకపోతే తిరిగి పంపుతాము అన్నారు· ఇదెట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ ప్రకారం రీకన్సైల్ కాకపోతే ఎంతసేపయినా ప్రయోజనం లేదు· You can't expect the answer for your liking.

శ్రీ కె· విద్యాధరరావు:– కేంద్ర ప్రభుత్వం ఏ ఉద్దేశంతో ఇచ్చిందో ఆ విధంగా ఖర్చు చెయ్యడం లేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ రూ· 69 కోట్ల ఖర్చు విషయం కాంట్రాడిక్టరీ స్టేట్‌మెంట్ ఇచ్చారు, అదేమిటి, ఖర్చు చేస్తారా లేదా అన్నదే కదా మీకు కావాలి?

శ్రీ కె. విద్యాధరరావు:– అవును.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అదొకటే కదా.

Sri K. Vidyadhara Rao:- We are agitating on the distribution of 69 crores. That is our main aim.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మెయిన్‌గా ఈ పూట, సబ్‌మిక్వెంట్‌గా రేపు మేస్ట్ చేద్దామనా?

Sri K. Vidyadhara Rao:- We have appealed to the Government through the Chair for a resolution. We have every right to appeal time and again.

Mr. Deputy Speaker:- Not at the expense of the time of the House.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నేను చేస్తున్న విజ్ఞప్తి ఇంకా పూర్తి కాలేదు. నేను మనవి చేసేదేమంటే మీకు గల అనుభవాన్ని బట్టి ఈ ఇష్యూ గురించి చర్చించవలసిన అవసరం ఏస్తే అగ్రికల్చర్ డిమాండ్ వస్తుంది. దానికి ముందు ప్రియారిటీ ఇవ్వండి. వారి వాదన చెప్పవచ్చు. సాయంత్రం గం. 4.30లకు సమావేశం అయితే ఇప్పుడు 5 గంటల వరకూ కూడా బిజినెస్ బేకప్ చెయ్యకుండా, లిస్టెడ్ బిజినెస్ తోలికి పోకుండా, మాట్లాడుతున్నారని అంటే, అడ్డు తగులుతున్నారంటే వారికి ఆగ్రహం – ఆ మాట వాడను. కానీ సభ నడిపే బాధ్యత ప్రధాన ప్రతిపక్షం మీద కూడా ఉంది. ప్రభుత్వానికే కాదు. కార్యక్రమాలు సక్రమంగా జరిపే ప్రయత్నం చెయ్యాలి. వారు ఏ విధంగా అయితే సమాధానం కావాలి, క్లారిఫికేషన్ కావాలి అని అనుకుంటున్నారో అన్నీ వారికి నప్పిన విధంగానే రావడం కష్టం. Government will have its own way. గవర్నమెంట్ చెప్పింది. తృప్తి కాలేదు. మళ్ళీ డిమాండ్ మీద మాట్లాడమనండి. మరొక అకేషన్ తీసుకోమనండి. లేదా రూల్స్ ప్రకారం రిజల్యూషన్ మూవ్ చెయ్యమనండి. ఏదయినా చెయ్యవచ్చు. అట్లా కాకుండా సాయంత్రం మీట్ కాగానే చర్విత చరణంగా ఉదయం క్లోజ్ అయిన ఇష్యూనే బేకప్ చేయడం సబబు కాదు. దయచేసి సభా కార్యక్రమాలను సక్రమంగా నడుపుకుని, లిస్టెడ్ బిజినెస్ బేకప్ చేయడానికి సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– అధ్యక్షా, రోశయ్యగారితో నూటికి నూరు పాళ్ళూ ఏకీభవిస్తున్నాను. మీరు ఆ ఛైర్‌లో ఉన్నారు. మీరు కూడా రైతే. రూ. 69 కోట్లు ఏ విధంగా ఏ పద్ధతిలో, ఎంత శాతం లోపల ఖర్చు పెడతారు? అది ఒక విషయం. గవర్నమెంటుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టాలి. అది ఎవరి డబ్బు అని కాదు. సన్నకారు, చిన్నకారు రైతులకు పోవాలి. ఏ విధంగా, ఏ శాతం లోపల ఖర్చు పెడతారో చెప్పమనండి. మార్నింగ్ అన్నారు. వారు చెప్పడానికి అభ్యంతరం ఏమిటి?

Mr. Deputy Speaker:- If you are not confident, he will again answer. They want further clarifications. గత సంవత్సరం సబ్సిడీ తాలూకు రూ. 69 కోట్లు ఏవిధంగా మీరు రైతులకు చెల్లిస్తారు? దానికి మీరు

ఏ చర్యలు తీసుకుంటున్నారని అడుగుతున్నారు· మార్నింగ్ సి·ఎం·గారు క్లారిఫై చేసారు· అయినప్పటికీ దే వాంట్ ఫర్దర్ క్లారిఫికేషన్·

శ్రీ వి· రాంభూపాల్ చౌదరి:– స్పీకర్ సర్· లాస్ట్ సప్లిమెంటరీ అని జంటిల్‌మన్ అగ్రీ అయితే·····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇది లాస్ట్ సప్లిమెంటరీ అని జంటిల్ అగ్రిమెంట్ అందుకుని మిమ్ములను రిప్లయి చెప్పమని అడుగుతున్నాను·

శ్రీ వి· రాంభూపాల్ చౌదరి:– రూ· 69·275 కోట్లు ఫెర్టిలైజర్స్ సబ్సిడీ ఈ రాష్ట్రంలో ఉంది· స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు పాసాన్ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిబంధన· ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ· 17· సమ్‌థింగ్ క్రోర్స్ రిలీజ్ చేయడం జరిగింది· మొట్టమొదటిగా ప్రభుత్వం ఏమనుకుందంటే, స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కొని రిసీట్స్ భద్రంగా ఉంచుకుంటే దానిని రీ ఇంబర్స్ చేయవచ్చు అనుకుంది కానీ రూ· 69·275 ఫిక్స్‌డ్ ఎమౌంట్· దటీజ్ ఫిక్స్‌డ్· సబ్సిడీ కాంపొనెంట్ ఈజ్ ఫిక్స్‌డ్· ఈ రాష్ట్రంలో ఉన్న స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ నెంబర్ చాలా ఎక్కువగా ఉంది· కాబట్టి సాధ్యం కాదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ దాని మీద ఎక్కువ స్టడీ చేసి కోఆపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు వాళ్ల ఎకౌంట్సులో జమకడితే సరిపోతుంది అనుకోవడం జరిగింది· తరువాత కేంద్ర ప్రభుత్వం కూడా డిలే అవుతుందని, ఎమౌంట్స్ ల్యాప్స్ అవుతుందని ఈ రాష్ట్ర ప్రభుత్వం, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ చొరవ తీసుకుని రెండు, మూడు ఇన్‌స్టాల్‌మెంట్స్ కేంద్ర ప్రభుత్వం ద్వారా తీసుకుని ఆ ఎమౌంటు ఆప్కాబ్ బ్యాంకులో ఉంచడం జరిగింది· గౌరవ సభ్యులకు తెలియజేసినట్లు ఫస్ట్ కోఆపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా రెండు కోట్లు డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది· స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు· కానీ మధ్యలో కొన్ని చిక్కులు రావడంతో కోఆపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా పంచాలని మోడాలిటీస్ వర్కవుట్ చేయడం కోసం డిలే జరిగింది· గౌరవ ముఖ్యమంత్రిగారు చొరవ్వుడున ఏమన్నారంటే ఓన్లీ కోఆపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా డిస్ట్రిబ్యూట్ చేస్తాము, లేకపోతే వెనుకకు పంపుతాము అన్నారు· క్లియర్‌కట్‌గా ఆన్సర్ వచ్చింది· కాబట్టి ముఖ్యమంత్రిగారు చెప్పిన దానికి మేము బౌండ్ అయ్యి తప్పకుండా కోఆపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా వీలయినంత త్వరలో ఈ యొక్క ఫెర్టిలైజర్స్ సబ్సిడీ స్మాల్ అండ్ మార్జినల్ రైతులకు అందజేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నం చేస్తుంది·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అధ్యక్షా,

శ్రీ వి· రాంభూపాల్ చౌదరి:– లాస్ట్ సప్లిమెంటరీ అని జంటిల్‌మన్ అగ్రిమెంట్ కానీ·····

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– చిన్న విషయం· మంత్రిగారు మాట్లాడుతే చిక్కులున్నాయి· అందువల్ల డిస్ట్రిబ్యూట్ చేయలేదు అన్నారు· రూ· 17·25 కోట్లు వచ్చింది కానీ సమస్యల వల్ల మేము డిస్ట్రిబ్యూట్ చేయలేదంటే ఆ సమస్యలు ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చిక్కులంటే స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు సరయిన రికార్డులున్నాయా, లేదా? వాళ్ల ఐడెంటిఫికేషన్ ఎట్లా? ఇవన్నీ ప్రాక్టికల్ ఉంటాయి· అర్థం చేసుకోవాలి·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– దాని అర్థం ఏమంటే, మొత్తం డబ్బులు తిరిగి వెనుకకు పంపుతాము అంటారా? వేరే రాష్ట్రాలలో డిస్ట్రిబ్యూట్ చేశారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– పంపించేది లేదు· పంచుతాము అన్నారు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ముఖ్యమంత్రిగారు చెప్పారు కాబట్టి బౌండ్ అవుతాము అంటున్నారు· ఆ మాట అనడం లేదు ఆయన·

శ్రీ వి· రాంభూపాల్ చౌదరి:– మెంబర్ హూ మిస్టేకెన్ టోటల్స్· టోటల్స్ మిస్టేకెన్· ముఖ్యమంత్రిగారు ప్రారంభ అస్యూరెన్స్ ఇచ్చారు కాబట్టి కోఆపరేటివ్ ఇన్స్టిట్యూషన్స్ ద్వారా మొత్తం ఎమౌంట్ స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు వీలయినంత త్వరలో ఇస్తాము·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దేర్ ఎండ్స్ ది మ్యాటర్·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– తీర్మానం సంగతి సర్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇక వదిలేయండి· అన్నీ మీరు అనుకునే పద్ధతిలోనే అంటే ఎట్లా? There must be some compromise regarding everything for a parliamentary democracy to be worked out. There must be fundamental cooperation between the opposition and the Government.

శ్రీ పి· నాగేశ్వరరావు (ఖమ్మం):– అధ్యక్షా, ఒక సూచన ఇవ్వాలని ఉంది· మన సభ జరగడం కోసం, డిమాండ్స్ మీద చర్చ జరగడం కోసం· రేపు నానఫీషియల్ డే· నానఫీషియల్ డేలో తీర్మానం మూవ్ చేస్తాము· కన్సిడర్ చేస్తాము అంటే – ప్రస్తుతం చర్చ జరపడం మంచిదనే అభిప్రాయం ఉంది· ఎందుకంటే ప్రారంభ మీ పరిశీలనతో బయటకు వెళ్లాము· దహన సంస్కారాల కోసం· అందుచేత మేము చెప్పవలసిన అభిప్రాయం చెప్పలేక పోయాము· మా మెంబర్స్ మాట్లాడారు· ఆందోళనకరమయిన విషయం కాబట్టి – ఓన్లీ అపీలింగ్ టు ది సెంట్రల్ గవర్నమెంట్· నథింగ్ రాంగ్ ఇన్ ఇట్· వాళ్లు కూడా రాత్రి కన్సిడర్ చేస్తారు· ఒకవేళ ఈ రాత్రికి కాకపోయినా రేపు నానఫీషియల్ డే కాబట్టి మేము తీర్మానం ప్రపోజ్ చేస్తాము·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు చెప్పనక్కరలేదు· మీరు ప్రపోజ్ చేయండి· రొటీన్‌లో ఆలోచిస్తాము·

శ్రీ పి· నాగేశ్వరరావు:– ఇప్పుడు ఇది ఇబ్బందికరమయిన పరిస్థితి ఉంది కాబట్టి టు అవాయిడ్ దిస్ సిట్యుయేషన్ రేపు నోటీసు ఇస్తాము· క్వొండ్లీ పర్మిట్ హూజ్· వారి వాళ్లకు మెజారిటీ ఉంటే ఓడించినా అది వేరే విషయం· ఓన్లీ ఐ రిక్వెస్ట్ ది టెక్నిక్ బెంచెస్ టు మూవ్ ది రిజల్యూషన్· యునానిమస్‌గా తీర్మానం చేద్దాం· ఈ రాత్రికి కన్సిడర్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది· రేపు మీరు అవకాశం ఇప్పించవలసిందిగా కోరుతున్నాను· సో దట్ వుయ్ కెన్ ప్రొసీడ్ విత్ మూవింగ్ ది రిజల్యూషన్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– లెట్ ఇట్ కమ్ ఇన్ ది రొటీన్· The matter is closed. I don't permit anybody. You give the notice.

శ్రీ పి· కనకసుందరరావు (తాడేపల్లిగూడెం):– మంత్రిగారు సమాధానం చెబుతూ·····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వదిలేయండి· మీకు సందేహం ఉంటే వ్రాసి పంపండి· మినిస్టర్‌గారు రిటెన్‌గా రిప్లయి ఇస్తారు·

శ్రీ పి· నాగేశ్వరరావు:– తీర్మానానికి మేము నోటీసు ఇవ్వవచ్చు కదా·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నోటీసు ఇవ్వండి· రొటీన్‌లో ఆలోచిస్తాము·

శ్రీ పి· కనకసుందరరావు:– అధ్యక్షా, అధ్యక్షా,·····

Mr. Deputy Speaker:– I don't permit anybody.

శ్రీ పి· నాగేశ్వరరావు:– నోటీసు ఇవ్వవచ్చు కదా· కన్సిడర్ చేస్తారా?

(Interruptions)

Mr. Deputy Speaker:– I have not given mike to anybody. Only Omkar will speak. కనకసుందరరావుగారు మాట్లాడేది రికార్డులోకి పోదు·

(ఇంటరప్షన్స్)

శ్రీ పి· కనకసుందరరాబు:– * * *

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కనకసుందరరావుగారికి మైకు ఇవ్వలేదు· వారు చెప్పేది రికార్డులోకి పోదు· ఓంకార్‌గారూ మాట్లాడండి, డిమాండ్ మీద·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– చిన్న సబ్‌మిషన్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జరగనివ్వండి· ఇంకా ఏమిటి? అడిగిన దానికి చెప్పించినా కూడా ఇంకా ఎందుకు?

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ఒక్కమాట అధ్యక్షా·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఒక్కమాట, ఒక్కమాట అంటూనే రోజు రోజంతా పోతోంది·····

శ్రీ పి· అశోకగజపతిరాజు:– నోటీసు తీసుకుంటున్నారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇవ్వండి తప్పకుండా తీసుకుంటాము·

*** Expunged as ordered by the chair.

1992-93 సం.నకు బడ్జెటు గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. XXV – గిరిజన సంక్షేమం
అభ్యర్థన నెం. XXVI – గిరిజన ఉపప్రణాళిక
అభ్యర్థన నెం. XXVII – మహిళ, శిశు సంక్షేమం
అభ్యర్థన నెం. XXIV – సాంఘిక సంక్షేమం

శ్రీ ఎం. ఓంకార్:– సమస్యలు చాలా కీలకమైనవి అధ్యక్షా. అయినప్పటికీ కూడా అన్ని పద్దుల మీద మాట్లాడాలంటే నాకు కోరిక ఉన్నా సమయం లేదు. న్యాయం జరగదు కూడా. ప్రధానంగా గిరిజన సంక్షేమం గురించి మాత్రం కేంద్రీకరించి చెబుతాను. దానికి పోయే ముందు, వికలాంగులకు చెందే విషయంపై ఏ శాఖ మంత్రిగారు చెబుతారో బహుశా సోషల్ వెల్‌ఫేర్ మినిస్టర్‌గారు కావచ్చు, వారి దృష్టికి ఒక విషయం తెస్తాను. దిల్‌షుక్‌నగర్‌లో, భవానీనగర్ హోం ఫర్ ది బ్లయిండ్ అని అంధుల హాస్టల్ ఉంది. అక్కడున్న వంద మంది అంధ విద్యార్థులు తమకు ఉన్న కొన్ని సమస్యల మీద డైరెక్టరు వద్దకు వెళ్లి రిప్రజంటేషన్ ఇచ్చారు. వారి ప్రవర్తన మంచిదని నేను సర్టిఫికేటు ఇవ్వడం లేదు కానీ దాని ఆధారంగా తీవ్రంగా పరిస్థితి విషమించింది. వారి మీద పడి తీవ్రంగా దెబ్బలు కొట్టారు. ఏడుగురిని సస్పెండ్ చేసి బయటకు నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. వాళ్లు ఏం పొరపాటు చేసినా కానీ వారు గుడ్డివారు. కనుక అధికారులకు కానీ డిపార్ట్‌మెంట్‌కు కానీ ఇంత ప్రతీకారం ఉండే పనిలేదు. వీళ్లు ప్రభాకర్, నానామశేందర్, పోతరాజు, లవకుశ, వై. వందుడు, హనుమంతరావు, జీ. కొండయ్య. వీరి సస్పెన్షన్ రద్దు చెయ్యండి. వారిని యథావిధిగా చదువుకోనివ్వండి. వారి ప్రధాన సమస్యలు ఆహారం పరిశుభ్రంగా ఉండాలి, డిప్లమోలో చేర్చుకోడానికి 64 మార్కులు కావాలని ఉంది. డెహరాడూన్‌లో 50 మార్కులు, అంతకు మించి ఉంటేనే చేర్చుకుంటున్నారు. అట్లాగే ఇక్కడ కూడా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. వారి మీద దౌర్జన్యం చెయ్యకుండా వార్డెన్ కానీ ఇతరుల నుండి కానీ రక్షణ కల్పించాలి. సామాన్యమైన కోరికలు. దయచేసి చూడాలి.

ఇది ఎస్.సి.లకు సంబంధించిన అంశము. షెడ్యూల్ ఏరియాలో వరంగల్ జిల్లాలో రెండు రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. ఒకటి నర్సంపేట నియోజకవర్గంలోని కొత్తగూడెంలో ఒకటి మొలుగు నియోజకవర్గంలో, చెల్వాకలో మరొకటి ఉన్నాయి. ఈ రెండూ హరిజన ప్రాంతాలలో గల హరిజన పిల్లలకుగాను సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన స్కూల్స్. వాటికి మన రాష్ట్ర ప్రభుత్వం అఫీషియల్‌గా రికగ్నయిజ్ చేసి, బడ్జెటులో కేటాయింపు పెట్టలేదు. డబ్బు మాత్రం సోషల్ వెల్‌ఫేర్ ఇస్తున్నారు. అందులో నుంచి కొంతా, ఇందులో నుంచి కొంతా మిగిల్చి, కొన్ని ఫండ్స్ డైవర్ట్ చేసి చేస్తున్నారు. దీనివల్ల ఉపాధ్యాయులు కూరగాయలు, ఉప్పు, పప్పుకు కూడా అరువు తెచ్చుకొని అవస్థ పడుతున్నారు. దీనిని చూడండి. విద్యార్థుల సంఖ్య 70 మంది చొప్పున మాత్రమే ఉంది. అట్లాకాక 125 చొప్పున పెంచాలి. బిల్డింగ్స్ బాగా కట్టించండి. వారికి టీచింగ్ స్టాఫ్‌ను తగినంత ఇవ్వండి. ఈ రెండు విషయాలూ దృష్టిలో పెట్టుకోవాలి.

ఇక ట్రయిబల్ వెల్‌ఫేర్ విషయం. ఈ విషయంలో మాట్లాడేటప్పుడు ముఖ్యంగా లంబాడీ తెగ నుంచి వచ్చిన మిత్రులకు నా విజ్ఞప్తి. నేను లంబాడీలకు వ్యతిరేకం కాదు.

లంబాడీలు, ఎరుకలు, యనాదులను 1976లో ట్రయిబల్స్‌గా ప్రభుత్వం గుర్తించింది. వారి గుర్తింపు రద్దు చేయాలని కాదు. కానీ వారిని షెడ్యూల్ ఏరియాలో మొదటి నుంచీ ఉన్న ఆదిమ జాతులలో కలవనీయకండి. ఈ గవర్నమెంట్ లంబాడీలను, ఎరుకలను, యానాదులను ఎస్.టి.లలో చేర్చారు కానీ ప్రత్యేకంగా ఫండ్స్ కేటాయించలేదు. షెడ్యూల్ ఏరియాలోకి పోకుండా ఆంక్షలు విధించలేదు. ప్రత్యేకంగా రిజర్వేషన్స్ ఏర్పాటు చెయ్యలేదు. పెద్ద చేప చిన్న చేపను మింగినట్లుగా ఉంది. కోయలు, గోండులు, కాలాములు మొదటి నుంచి అడవులలో గల తెగలు. వీరికి నష్టం దాని విధంగా ఉండాలి. లంబాడాలను, ఎరుకలను, యానాదులను షెడ్యూల్ ఏరియాలలో గల నాన్ ట్రాయిబల్స్‌తో సమానంగా పరిగణించాలి. నాన్ షెడ్యూల్ ఏరియాలో వీరికి సెపరేట్‌గా నిధులు ఉండాలి. ఉద్యోగాలలో, విద్యా సంస్థలలో రిజర్వేషన్ ఉండాలి. పొలిటికల్ సంస్థలలో కూడా గ్రామ పంచాయతీల నుంచి ఎం.పి. సీటు వరకూ జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ సెపరేట్‌గా ఇవ్వండి. షెడ్యూల్ ఏరియాలలో మాత్రం ఏ విధంగా కూడా అడుగుపెట్టడానికి వీలు లేకుండా, కూలీ తీసుకోవడం కానీ, వారి నిధులు అనుభవించడం కానీ, వారి రిజర్వేషన్స్ పొందే వీలు లేకుండా కట్టుదిట్టం చెయ్యాలి. మన ట్రయిబల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్ ఏవిధంగా పని చేస్తోందనేది జాగ్రత్తగా చూడాల్సిన అవసరం ఉంది. గిరిజన సంక్షేమ శాఖ అనే పేరు మాత్రమే మిగిలింది కానీ సారం, స్వభావం పోయింది. బ్రిటిష్ వారి కాలంలో, నిజాం కాలంలో అవి దోపిడీ వర్గ ప్రభుత్వాలే అయినప్పటికీ అంత్రపాలజికల్ వ్యూ పాయింట్ నుంచీ సోషలాజికల్ వ్యూ పాయింట్ నుంచీ ఉనికి, గుర్తింపు, అభివృద్ధికి చాలా చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా నాన్ ట్రయిబల్స్ నుంచి వడ్డీ వ్యాపారం నుంచి కానీ ఇతర రకాలుగా ఏ విధంగా దోపిడీ లేకుండా, వారి భూములను ఎవరూ ఖరీదు చెయ్యకుండా, విచ్ఛిన్నం చెయ్యకుండా కట్టుదిట్టాలు చేశారు. దానికోసం కొన్ని ప్రాంతాలను షెడ్యూల్ ఏరియాలుగా ప్రకటించారు. వాటినే ఏజెన్సీ ఏరియాలు అంటాము. ప్రత్యేకంగా పరిపాలనా సిబ్బంది, ప్రత్యేక అధికారాలతో ఇచ్చారు. అంత్రపాలజిస్టులను ఇంగ్లండ్ నుంచి ఆహ్వానించారు. హేమండ్‌రాబ్ వంటి అనేకమంది ప్రముఖులు వచ్చారు. ఈ ప్రాంతాలను పర్యటించి, వారు సలహాలు ఇచ్చిన మేరకు కొన్ని చర్యలు తీసుకున్నారు. ఇందులో ఫారెస్ట్, ఎక్సైజ్, పోలీసు, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లకు సంబంధించిన చిన్న ఉద్యోగులు గావించే దోపిడీలు, అరాచకాలు వంటి వాటి నుంచి రక్షణ ఇస్తూ ఎన్నో చర్యలు తీసుకున్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఈ షెడ్యూల్ ఏరియాలలో నాన్ షెడ్యూల్ తెగలు ఒక ప్రవాహంగా వలస వస్తున్నాయి. బ్రిటిష్ వారి కాలంలో నిజాం కాలంలో ఉన్న చట్టాలు పేరుకే మిగిలాయి. ఊళ్లకు ఊళ్లు నాన్ ట్రయిబల్స్ ఆక్రమించారు. వారి భూములను తీసుకున్నారు. ట్రయిబల్ వెల్‌ఫేర్ శాఖ పేరుతో కేటాయించబడిన డబ్బు నాన్ ట్రయిబల్స్ మెజారిటీగా గల గ్రామాలలోని రోడ్లకు, చెరువులకు, విద్యాసంస్థలకు ఉపయోగిస్తున్నారు. చివరకు 1970 నాటికే నాలుగవ వంతు షెడ్యూల్ ఏరియాలో నాన్ ట్రయిబల్స్ మెజారిటీ పొందడం జరిగింది. ఒక విధంగా చెప్పాలంటే బ్రిటిష్, నిజాం ప్రభుత్వాలలో ట్రయిబల్స్ రక్షణ కోసం చట్టాలను ఏర్పాటు చేసినవి కూడా అమలు కావడం లేదు. దోపిడీ స్వభావం గల ఆ ప్రభుత్వాలే కొన్ని రకాల రక్షణ చర్యలు తీసుకుంటే, ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వాలు వచ్చిన తరువాత నాన్ ట్రయిబల్స్‌కు ఫ్లడ్ గేట్స్ వదిలినట్లు వదలి కోయలను, గోండులను, కొండరెడ్డను, కోలాములను హూర్తిగా దోచుకోడానికి అవకాశం ఇచ్చారు. ఆ తరువాత ఈ నాటికీ ఆందోళన పోరాటాలతో ల్యాండ్

ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ అమలు చెయ్యడానికి చర్యలు తీసుకున్నారు· కానీ పురిటిలోనే సంధి కొట్టింది· ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ ఎఫెక్టివ్‌గా అమలు జరగలేదు· 1976లో లంబాడాలు, ఎరుకలు, యానాదులను చేర్చడంవల్ల వాస్తవంగా నాన్ ట్రయిబల్ నుంచి ఎంత నష్టం అంతకుముందు కోయలకు, గోండులకు జరిగిందో అంతకంటే ఎక్కువ నష్టం జరిగింది· షెడ్యూల్ ఏరియాలలోకి దర్వాజాలు తెరచిపెట్టిన తరువాత వీరికి ఎక్కువ నష్టం జరుగుతోంది·

(బెల్)

కొంత టైం ఇవ్వండి అధ్యక్షా· నేను ఏ ఇతర పద్దులలోకి పోవడం లేదు· ట్రయిబల్ వెల్‌ఫేర్ మీదనే మాట్లాడుతాను· వాస్తవంగా చెప్పాలంటే ఆ ట్రయిబల్‌గా పుట్టి, పెరిగిన వాడికే తనకేం జరుగుతోందో అన్న సోయ లేదు· అంతగా వెనుకబడి ఉన్నారు· దురదృష్ట పరిణామం ఇది· ఆ దృష్టితో వారిని గురించి నేను చెప్పక తప్పదు· కనుక కొంత సమయం ఇవ్వండి· ఈ సందర్భంగా నేను మీకు మనవిచేస్తున్నాను· లంబాడీలను ఈ షెడ్యూలు ఏరియాలో ట్రైబల్స్‌గా చేర్చే విషయం గానీ, షెడ్యూలు ఏరియాలో అనుమతించే విషయం కానీ జరగడానికి వీలులేదని గ్రిక్స్, నెజాం ప్రభుత్వపు రెవెన్యూ మినిస్టర్ చెప్పాడు· కోయలు, గోండ్లు, వీరందరూ బలహీనులు· లంబాడీలు శక్తివంతులు, అనేక రకాలుగా ముందంజ వేసి ఉన్నారు· ఈ ట్రైబల్స్ మిగిలిన దోపిడీ వర్గాల మాదిరిగా వాళ్లను మింగేస్తారు కాబట్టి వాళ్లను చేర్చవద్దు అన్నాడు· హేమండర్స్ అనేక రకాలుగా పరిశోధనలు చేసి, చెప్పింది ఏమిటంటే ఎథికల్‌గా కూడ వీరు వేరు, వేరు· ఇప్పుడు ఉన్న ట్రైబల్స్ అంతా కూడ ఉత్తరాది గ్రూప్‌కు చెందినవారు· లంబాడీలు ఆర్యన్స్‌కు చెందిన ఉత్తరాది వారు· పైగా అనేక రకాలుగా అభివృద్ధి చెందిన శక్తివంతులు కాబట్టి ఈ లంబాడీలను కనుక కోయ వాళ్లతో కలిపేస్తే, ఈ కోయల ఉనికే లేకుండా పోతుంది· కాబట్టి వీరిని చేర్చడానికి వీలులేదని ఖచ్చితంగా చెప్పాడు· అధ్యక్షా, నేను ఏదో వ్యక్తిగతంగా చెబుతున్నది కాదు, ఈ మధ్యనే అంటే మొన్న మే నెల 29వ తేదీన హైదరాబాదుకు సుబ్బారావుగారి అధ్యక్షాన ఒక ప్రతినిధి వర్గం వచ్చి పత్రికా విలేఖరుల సమావేశం జరిపింది· వారు ఎవరంటే కేంద్ర ప్రభుత్వపు ఇన్‌ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ క్రింద ఉన్నటువంటి డైరక్టరేట్ ఆఫ్ ఫీల్డ్ పబ్లిసిటీకి సంబంధించిన 15 సర్వే టీమ్‌లు వచ్చాయి· ప్రకాశం జిల్లాలో ఉన్న 15 మండలాల్లో వారు సర్వే జరిపారు· ఆ సర్వేలో వారు కనుక్కొన్న విషయాల్లో ఒక భాగము ఏమిటంటే, According to the survey, which covered 150 villages, the Lambadas had benefitted the most and were prospering while Chenchus, who continue to live in forests, were badly neglected and the funds meant for them were being cornered by unscrupulous middlemen అని ఈరకంగా చెప్పారు ఇప్పటికే ఆదిలాబాద్ జిల్లాలో లంబాడీలకు, గోండ్లకు బహిరంగంగా ఘర్షణలు జరుగుతున్నాయి· రాను రాను ఎక్కడికి వస్తున్నది అంటే కోయలు వర్సస్ లంబాడీలు అనేటటు వంటి రూపంలో పోతున్నాయి· అందుకనే ఎవరూ నష్టపడక ముందు, తీవ్రమైన దుష్పరిణామాలు రాకముందే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని, లంబాడీలను షెడ్యూల్ ఏరియాలో నాన్ – ట్రైబల్స్‌తో సమానంగా పరిగణించండి· నాన్ – ట్రైబల్ ఏరియాలో వాళ్లను

ట్రైబల్స్‌గానే గుర్తించి, షెడ్యూల్ ఏరియాలో ఉన్నటువంటి ట్రైబల్స్‌కు ఎన్ని హక్కులు, ఎన్ని సదుపాయాలు ఇచ్చారో, అన్ని సదుపాయాలు వాళ్లకు కల్పించండి: ఇది మొదటి విషయం అధ్యక్షా. రెండవది ఏమిటంటే, ఇప్పుడు షెడ్యూల్ ఏరియాలో పనిచేస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఏ రకంగా పనిచేస్తున్నదండీ? ఈ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ వాస్తవంగా చెప్పాలంటే ఆ వెనుకనాటి కాలంలో నిజాం, బ్రిటిష్ కాలాల్లో ఆ ఏరియాల్లో పనిచేయడానికి ఆంథ్రోపాలజీ, సోషియాలజీ వారికి ఒక స్పెషల్ ట్రైనింగ్ ఇచ్చేవారు. అటువంటి కమిటెడ్ ఆఫీసర్సు మాత్రమే ఈ రంగాల్లోకి పంపించి, వారి గురించి అన్ని రకాలుగా తెలుసుకొనేవారు. కాని దురదృష్టం ఏమిటంటే, ఈ రోజున అటువంటి ట్రైనింగ్ లేదు. అటువంటి కమిట్‌మెంట్ లేదు. పైగా వారు చెప్పేదేమిటంటే, "మమ్మల్ని అండమాన్ పంపినట్లు పంపుతున్నారు, ఎక్కడ వచ్చిన పీడ" అని మొత్తుకొంటున్నారు. వీళ్ళనంత తొందరలో ఈ ట్రైబల్ ఏరియా నుండి బయటపడటం గురించి ఆలోచిస్తున్నారు తప్ప వారి కోసం ఏమి చేయడం లేదు. నూటికి 95 మంది, 98 మంది అదే ధోరణిలో ఉన్నారు కాని వారికి ఏదైనా సహాయం చేద్దామన్న ధోరణి లేదు. అందువల్ల వారికి ఏ రకమైనటువంటి సదుపాయాలు చేయలేకపోతున్నారు. మూడవది ఏమిటంటే ఐ.టి.డి.ఏ. ప్రాజెక్టు ఆఫీసర్సును సంవత్సరానికి మూడు, నాలుగుసార్లు ట్రాన్స్‌ఫర్లు చేయడం వల్ల వారు ఏ సమస్యపై దృష్టిని కేంద్రీకరించలేకపోతున్నారు. ఆ నష్టం కూడ జరుగుతున్నది. అంతే కాకుండా, అధ్యక్షా, ఈ ఫీల్డ్ సర్వే వారు చెప్పిన విషయాలు కొన్ని ఎలా ఉన్నాయంటే అధ్యక్షా. There are some 6,600 Chenchus in 150 villages. However, the Field Publicity Staff found that records of almost every village showed several hundred Chenchus living in each village whereas in reality there was none. Obviously, unscrupulous elements have enrolled the names of Chenchus and cornered the Government Funds meant for their upliftment. అన్నమాట. చెంచులు అట్టడుగున లేరు. బహిరంగంగానే ఉన్నారు. పైగా కాస్త అభివృద్ధి చెందిన ప్రకాశం జిల్లా వంటి ఏరియాల్లో ఉన్నారు. వాళ్లకే ఆ గతి పడితే, ఇక అడవుల్లో ఉండే కోయలు, గోండ్లు, జాదాములు, సవరుల గురించి ఇంక ఏముంది? అడిగే వారు ఏరి? అధ్యక్షా, నాలుగైదు సంవత్సరాల క్రిందట చెంచు ప్రాంతానికి ఒక విద్యార్థి రీసెర్చ్ కోసం వెళ్లాడు. ఒక ఉపాధ్యాయున్ని కలిసి, "ఏమయ్యా, ఈ చెంచుల పరిస్థితిని మీరు ఎలా బాగు చేస్తున్నారని" అడిగితే ఆ ఉపాధ్యాయుడు ఏమి చెప్పాడంటే, "ఈ చెంచులందర్నీ ఒక బొందలో పడేసి, ఒక ఆటంబాంబు వేస్తే పీడ పోతుందండీ ఈ రాష్ట్రానికి, లేకపోతే డబ్బు అంతా తగలబెట్టడమే కాని వీరు పైకి వస్తారా" అని అన్నాడు. ఇటువంటి పంతుళ్లు, ఉద్యోగులు ఈ ట్రైబల్స్ అభివృద్ధి కోసం పనిచేస్తారు అన్నమాట. అయ్యా ఆయన పేరు ఏమిటో చెప్పమంటే, ఆ పేరు మాత్రం చెప్పను కాని అది మాత్రం నిజం అని ఆ రీసెర్చ్ స్కాలర్ అన్నాడు. ఈ విధంగా మన ఉద్యోగులు ఉంటే, వారి వెల్ఫేర్ ఏమి ఉంటుంది? మంచి నీటికి నిధులు లేవు. ఇరిగేషన్ వసతులు లేవు. ఈ ప్రకాశం జిల్లా గురించి సర్వే వారు చెప్పే దాంట్లో ఎంత బాధాకరంగా ఉన్నదంటే అధ్యక్షా, There was no irrigation source for any of the 150 villages and their main source was open wells. Though the Miriyampalli main canal of Nagarjunasagar canal passed through, even Miriyampalli, as

also other villages visited, the ayacut was not getting Nagarjunasagar Water, కాలువలు వేస్తారు· పెద్ద పెద్ద బ్రహ్మాండమైన సాగర్ కాలువలు పోతాయి, కాని చెంచులకు మాత్రం నీరు దొరకదు· కోయలకు నీరు దొరకదు· గోండ్లకు నీరు దొరకదు· అదృష్టవశాత్తు నేను ట్రైబల్ కమిటీ ఛైర్మన్ అయిన శ్రీ రెడ్యా నాయక్‌తో ట్రైబల్స్ ఏరియాలలో పయనించే అవకాశం దొరికింది· మేము కళ్లతో చూసాము, ఏడుపు తప్ప మాకు మిగిలింది ఏమీ లేదు· ఎక్కడికి పోయాయి ఈ వందల కోట్ల రూపాయిలు? ఇరిగేషన్ డెవలప్ కాదు, మంచినీటి వసతి ఉండదు, రోడ్లు ఉండవు, వసతి ఉండదు· మిగిలిన ఆశ్రమ పాఠశాలల్లో 80, 90 శాతం ఉత్తీర్ణత శాతం వస్తున్నది కాని ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ క్రింద ఉన్న ఆశ్రమ పాఠశాలల్లో మాత్రం 20, 30 శాతమండీ· ఏమయ్యారు ఈ ఉపాధ్యాయులు, ఉద్యోగులు? ఆ ప్రాంతాల్లో పనిచేసే వారికి టీతాలు కూడా ఎక్కువే· బాడ్ క్లైమేట్ అలవెన్స్ అన్నీ ఉండి కూడ అభివృద్ధి సాధించలేకపోతుంటే, ఏ విధంగా ఉద్యోగస్తులు తయారు అయ్యారో తెలుసుకోవాలి అధ్యక్షా· అందుకోసం ఈ సందర్భంగా మీకు నేను మనవి చేసేదేమిటంటే ఈ ట్రైబల్స్ అభివృద్ధి కావాలనుకొంటే, వారికి ప్రాంతీయ స్వపరిపాలన ఇవ్వండి· ఇప్పుడు ఉన్న షెడ్యూల్ ఏరియాలో ప్రాంతీయ స్వపరిపాలన ఇవ్వండి· ఇది రాష్ట్ర ప్రభుత్వం క్రిందనే ఉంటుంది· కేంద్ర ప్రభుత్వం క్రింద ఉండదు· ఈ విషయము మీకు మరీ మరీ చెబుతున్నాను అధ్యక్షా, ఎందుకంటే కొంత మంది మన ఆంధ్రప్రదేశ్ భాగాన్ని ఇతరులకు ఇస్తున్నారనే ఊహ ఉంది· కాదు··· కాదు· ఇది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం క్రిందనే ఉంటుంది· అయితే దీనికి పరిమితమైన అధికారాలు ఇవ్వండి· అట్లాగే దానికోసం కొన్ని జిల్లాలు ఏర్పాటు చేయండి· డివిజన్లు పెట్టండి· అందులో పుట్టి, అందులో పెరిగిన వారినే అధికారులుగా చేయండి· వారు ఆ స్థాయికి ఎదిగేదాక నాన్-ట్రైబల్స్‌లో పెట్టండి· ఆ స్థాయికి ఎదగగానే అక్కడ నుండి ట్రాన్స్‌ఫర్ చేయండి· ఈ పద్ధతిలో చేస్తేనే వాటికి శాశ్వత పరిష్కారమవుతుంది· ఆ జాతిలోనే పుట్టి, ఆ జాతిలోనే పెరిగినవాడు అయితేనే ఆ ట్రైబల్స్‌కు న్యాయం జరుగుతుంది· లేకపోతే జరుగదని నా మొదటి విజ్ఞప్తి· రెండవది ఏమిటంటే, ఇది వెంటనే మీకు మింగుడు పడకపోతే, కనీసం మీరు కొన్ని నిర్ణయాలు అయినా తీసుకొనే అధికారం ఉంది· అది ఏమిటంటే ఆర్టికల్ 241 క్రింద గవర్నర్‌గారికి కొన్ని అధికారాలు ఉన్నాయి··5వ షెడ్యూల్ పార్ట్ – బీలో క్లాజ్ 5లో ఐటెమ్ నెంబరు 2లో ఏమి ఉందంటే అధ్యక్షా, The Governor may prohibit or restrict the transfer of land by or among the member of the Scheduled Tribes in such area. కాబట్టి సెంట్రల్ గవర్నమెంట్ వారందరినీ అడుగవలసిన పనిలేదు· మొట్టమొదట అది ఇన్‌వోక్ చేయండి· ఈ పవర్స్‌ను ఇన్‌వోక్ చేసి, వాళ్ల భూములను ఇతరులు తీసుకోకుండా చేయండి, అది నంబరు వన్· నంబరు టు ఏమిటంటే అధ్యక్షా, ఈ రోజున షెడ్యూల్డ్ ఏరియాలో చెరువులు, కుంటలు, త్రవ్వించడానికి ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ వారు భూమి సమస్య గురించి ముట్టుకోనే ముట్టుకోవడం లేదు· అందుకని ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ అక్కడ గట్టిగా అమలు చేయండి· దీనిని రెండు దశలలో చేయండి· మొదట ఏమిటంటే, 5 ఎకరాల వరకు మాగాణి గాని లేక 10 ఎకరాలు మెట్ట, ఆ పైన ఉన్న వారందరి మొత్తం భూములను తీసుకొని ట్రైబల్స్‌కు ఉచితంగా పంపిణీ చేయండి· రెండవది ఏమిటంటే 5 ఎకరాల లోపు మాగాణి, 10 ఎకరాల లోపు మెట్ట ఉన్నట్లయితే అది

అంతా కూడ తీసుకోండి. కాని తీసుకోబడ్డ వాళ్లకి అంత వేరే భూమన్నా నాన్ బ్రాబల్ ఏరియాలో యివ్వండి. లేకపోతే మార్కెట్ ప్రకారం కట్టి యివ్వండి. భిక్షగాళ్లుగా మాత్రం చెయ్యకండి. భూమి సమస్యను ఆపేది లేదు అధ్యక్షా. మూడవ పాయింటు - యిప్పటికే బ్రాబల్ ఏరియాలలో దోపిడీ వర్గాలు పోలీసుల సహాయంతో బ్రాబల్స్‌ను నానా అవస్థ పెడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఒకరో యిద్దరో నీతి, నిజాయితీ గలవారు తప్ప అందరూ నాన్ బ్రాబల్స్‌కు మద్ధతు యిస్తున్నారు. ఈ మధ్య భద్రాచలం వెళ్లినప్పుడు బ్రాబల్స్ భూములు నాన్ బ్రాబల్స్ ఆక్రమిస్తే యిది అన్యాయం అన్నందుకు, ఐ.టి.డి.ఏ. కొలుకిచ్చిన భూములను వారు దున్నుతున్నందుకు పోలీసుల చేత అక్కడ డి.ఎస్.పి. కొట్టించాడు వారిని. కోయలు ఆందోళన చేస్తే ఖమ్మం జిల్లా ఎస్.పి.గారు ఆ డి.ఎస్.పి.ని బదిలీ చేశారు. తర్వాత ఆ డి.ఎస్.పి.గారు ప్రభుత్వం వద్దకు వెళ్లి మళ్లీ అదే జిల్లాలో మధిరలో డి.ఎస్.పి.గా అదే ఎస్.పి. క్రింద వచ్చాడు. ఇది ఆ ఎస్.పి.కి ఛాలెంజి చేయడమన్న మాట. అంటే ఈ ప్రభుత్వానికి బ్రాబల్ వెల్ఫేర్ మీద ఎంత అసక్తి వుందో అర్థం అవుతోంది. దెబ్బలు కొడితే వాళ్లకు పరిహారం యిచ్చే దిక్కు లేదు. కేసులు పెట్టే దిక్కు లేదు. ఏమ్మెనా చట్టాలలో అవకతవకలుంటే బెనిఫిట్ ఆఫ్ డౌట్‌గా బ్రాబల్స్‌కి యివ్వాలి. ఎస్.సి.లకు యివ్వాలి. ఆ విధంగా వారు చట్టాన్ని ధిక్కరిస్తున్నారు. తరువాత, మన అంబేద్కరుగారి శత జయంతి సందర్భంగా గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు జి.ఓ.ఎంఎస్.నెం.234, 27-3-1991నాడు విడుదల చేశారు. వెంటనే బ్యాక్‌లాగ్‌ను అంతా యుద్ధప్రాతిపదిక మీద నింపి వెయ్యాలి అని. ఏమీ నింపలేదు. మన ప్రభుత్వ పి.వి. నరసింహారావుగారు 1992 మార్చి ఆఖరు నాటికి మొత్తం బ్యాక్‌లాగ్ అంతా పూర్తి చేసెయ్యాలన్నారు. ఒక్కటి నింపలేదు. కారణం ఏమిటంటే, ఉత్తర్వులు మాత్రం యిచ్చారు. కాని రిక్రూట్‌మెంటు మీద బ్యాన్ తొలగించలేదు. బ్యాను తొలగించకుండా రిక్రూటుమెంటు చేయాలంటే ఎవరు చేస్తారు? కలెక్టరుగాని, ఐ.టి.డి.ఏ. ప్రాజెక్టు ఆఫీసరుగాని బాధ్యత తీసుకుంటారా? అరచేతిలో బెల్లం పెట్టి మోచేతితో నాకమన్నట్టు వుందిది. ఇది చాలా తీవ్రమైన విషయం. కర్ణాటకలో రిజర్వేషను ఎవర్నైనా అమలుపరచక పోతే వారిని 6 నెలలు జైలులో పెట్టాలని చట్టం ఉంది. ఇక్కడ ఎవరిని పెట్టాలి జైలులో? ప్రభుత్వాన్ని పెట్టాలా? నిషేధం తొలగించరు, రిక్రూట్‌మెంట్ చేయరు. ఎవరిని భర్తీ చేయాలన్నా ఎలా? ఏది ఏమయినా యిప్పటికైనా 3 విషయాలు మళ్లీ చెబుతున్నాను. మొదటిది, లంబాడీలు, ఎరుకలు, యానాదులను సెపరేటుగా వుంచి వారికి కావలసిన సదుపాయాలన్నీ షెడ్యూల్డ్ ఏరియాలలో కోయలకున్న సదుపాయాలన్నీ కల్పించాలి, వీరి రిజర్వేషన్లతో సహా. రెండవది, బ్రాబల్ ఏరియాలకు మాత్రం వీళ్లను అడుగుపెట్టనీయ కుండా నాన్ బ్రాబల్స్‌తో సమానంగా చూడండి. మూడవది, వెంటనే ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ ఖచ్చితంగా అమలు చేయండి. ప్రాంతీయ స్వపరిపాలన యిస్తే తప్ప వాళ్లకు భవిష్యత్తు లేదు. అక్కడ ఉండే అధికారులకు యాంత్రోపాలజీలోనూ, సోషియాలజీలోను బ్రెయినింగుయిస్తే తప్ప వాళ్లకు న్యాయం లేదు. ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు. 5.30 సా.

Mr. Deputy Speaker:- Now, Mr. Venkata Reddy.

Sri G. Venkata Reddy (Duggirala):- Mr. Deputy Speaker, Sir, how much time you are giving me?

Mr. Deputy Speaker:- Minimum five minutes. Maximum ten minutes. The same question Prof. Ranga put in Parliament when he made his maiden speech in 1937.

శ్రీ జి. వెంకటరెడ్డి:- అధ్యక్షా, 1967లో శాసనసభకు నేను ఎన్నికయ్యాను. తర్వాత బై ఎలక్షనులో ఈ శాసనసభకు రావడం జరిగింది. తమరి ద్వారా శాసనసభ ద్వారా మా ప్రాంతంలోని నియోజకవర్గ ప్రజానీకానికి నేను మొదటిసారిగా నా కృతజ్ఞతలు తెలియ జేసుకుంటున్నాను; మంచి మెజారిటీతో నన్ను గెలిపించినందుకు కూడ. I am thankful to the people who have voted for me to come to this August House. ఈ సోషల్ వెల్ఫేర్ డిమాండు యొక్క అంకెలు తీసుకున్నట్లయితే బ్యాక్‌వర్డ్ క్లాస్ లెక్కలు తీసుకున్నట్లయితే, ట్రైబల్ వెల్ఫేర్ డబ్బు లెక్క తీసుకున్నట్లయితే మొత్తం కలిపి దాదాపు 776 కోట్ల రూపాయలు ఈనాడు మన రాష్ట్ర ప్రభుత్వం ఒక సంవత్సరానికి ఖర్చు పెడుతోంది. అందువల్ల ఈ కాంగ్రెసు ప్రభుత్వానికి బలహీన వర్గాల ఎడల వుండే అభిమానాన్ని ఈ ఫిగర్సు ద్వారా తెలియజేయవలసిన అవసరం వుంది. నేను ఎక్కువగా సోషల్ వెల్ఫేర్ డిమాండు మీద... Let us come first to the house sites. This grant must be increased. 1984-85 వరకు హౌస్ సైట్స్ వున్నాయి. ఆ ప్రభుత్వం అనాడు బ్యాన్ చేయడం వల్ల, తర్వాత మరల కాంగ్రెసు ప్రభుత్వం అధికారం లోకి 1991లో వచ్చిన తర్వాత హౌస్ సైట్స్ బలహీన వర్గాలకు యివ్వాలని నిర్ణయం జరిగింది. 1990-91లో 10 కోట్ల రూపాయలు అనాడు యివ్వడం జరిగింది. పోయిన సంవత్సరం 35 కోట్ల రూపాయలు యిచ్చారు. ఈ సంవత్సరం దానిలో తక్కువ ఉంది. 24 కోట్ల రూపాయలు కేటాయించారు. ఈ హౌస్ సైట్స్ డిమాండు అన్ని బలహీన వర్గాలు, హరిజనులు, గిరిజనులలో చాలా వుంది. పోయిన సంవత్సరం కంటే ఈ సంవత్సరం తగ్గించడం ధర్మం కాదు, అని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ గ్రాంట్ను పెంచవలసిన అవసరం వుంది. రెండవది, హౌస్ సైట్స్‌కు సంబంధించినంత వరకు ఫార్మర్సు వుంటే, హరిజనుల యొక్క పొలాలు ఎక్వయిర్ చేయవలసిన అవసరం వుంటే కలెక్టరు కమీషనరుద్వారా ప్రపోజలు ప్రభుత్వానికి పంపవలసిన అవసరం వుంది. It is a long drawn process and a cumbsersome process. I met Mr. Govindarajan, Secretary, Social Welfare and explained to him. అక్కడ హరిజనులు, గిరిజనులు, బలహీనవర్గాలు కన్‌సెంట్ యిచ్చిన తర్వాత సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు కమీషనరు ద్వారా, లేకపోతే సెక్రటరీ ద్వారా తీసుకున్నట్లయితే ఆలస్యం అవుతుంది. మన యిళ్ల స్థలాలు యివ్వాలనే ఆశయం నెరవేరడం లేదు. ఈ విషయం రీ కన్సిడర్ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని, మంత్రిగారిని కోరుతున్నాను. ఎక్కడైతే కన్‌సెంట్ లేదో అక్కడ ఖచ్చితంగా ఎక్వయిర్ చేయవలసిన అవసరం వస్తే కమీషనరుకు పంపించి ప్రభుత్వం ద్వారా పరిశీలను తీసుకోవలసిన అవసరం ఉంది గాని, కన్‌సెంటు ఉంటే తీసుకోవడం అంత ధర్మం కాదని మనవి చేస్తున్నాను. We sent the proposals to the Collector, Prakasam District. He said that he sent the proposals to the Commissioner six months back. I met the Commissioner also twice or thrice. He said that the proposals might have gone by the time and that he did not know whether the proposals

have gone or not. I met the Secretary, Social Welfare finally. They took six months. నేను మూడు నాలుగు సార్లు కలిశాను॥ కొర్రలమీద కొర్రిలు పడుతున్నాయి॥ డబ్బు లేదంటున్నారు॥ డబ్బు లేనపుడు కలెక్టరుగారు ప్రపోజల్సు పంపవలసిన అవసరం లేదు॥ అవి పబ్లిష్ కూడా చేయరు॥ This process should be completely changed. లేకపోతే ఈ హౌస్ స్కెట్స్ ఆశయమే నెరవేరదు॥ అది రీ కన్సిడర్ చేయవలసిందిగా మనవిచేస్తున్నాను॥ తదుపరి వెట్ ల్యాండ్‌కు సంబంధించి 3 సెంట్లు, డ్రై ల్యాండు 5 సెంట్లు అని మెన్షన్ చేశారు॥ ఈనాడు హౌస్ స్కెట్స్‌కు డ్రై లాండు అయినా వెట్ ల్యాండ్ అయినా 3 సెంటేల్లు యిస్తున్నారు॥ ఈ ల్యాండ్స్ కొన్ని లో ఏరియాలలో వున్నాయి॥ కొన్ని వెట్ ల్యాండ్స్ వున్నాయి॥ ఇదివరలో గత 7, 8 సంవత్సరాలుగా లెవెలింగు ఆఫ్ హౌస్ స్కెట్స్‌కుగాను లక్షల రూపాయలు గ్రాంటుగా యివ్వడం జరుగుతోంది॥ ఈ సంవత్సరం అది పునరుద్ధరించామని చెబుతున్నారు॥ దాని విషయం కూడ పరిశీలించవల్సిందిగా కోరుతున్నాను॥ ఈ మొత్తాన్ని కూడ పెంచవలసిందిగా మనవి చేస్తున్నాను॥ రెండవది హౌసింగ్ ప్రోగ్రాం॥ 1979లో శాశ్వత యిళ్ల పథకం ప్రారంభమైంది॥ ప్రారంభించాక 4 వేలు, 6 వేలు అయి, ఈనాడు 8 వేలకు చేరింది॥ కాని సిమెంట్లు, ఇనుము ధరల విషయం ఆలోచించినట్లయితే బలహీన వర్గాలు యిళ్లు కట్టుకోవాలంటే 50 శాతం హరిజనులకు, 30 శాతం వెనుకబడిన వర్గాలకు, 10 శాతం ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు యివ్వాలి॥ ఈ పరిస్థితులలో ఈ అవగాహన చేసుకోవాలి॥ ఇనుము రేటు టన్ను యిపుడు 14 వేలు వుంది అధ్యక్షా॥ సిమెంట్ 96 మొదలు 100 రూపాయల వరకు ఉంది॥ ఇండ్లు కట్టించే కార్యక్రమానికి కూడా ముందు ఫౌండేషన్ వేసుకోమని చెబుతున్నారు॥ 3.40 సా

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- హౌసింగ్ సబ్జెక్టు లేబర్ మినిస్టరుగారు డీల్ చేస్తున్నారు॥ ఇది సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించినది॥

శ్రీ జి॥ వెంకటరెడ్డి:- సోషల్ వెల్ఫేర్ దాంట్లో ఈ విషయం కూడా ఉంది॥ అందువలన మనవిచేస్తున్నాను॥ సిమెంట్ ధర పెరిగిపోయింది॥ మరి ఫౌండేషన్ వేసుకోమంటున్నారు॥ ఫౌండేషన్‌కు దాదాపు 7 వేల నుండి 8 వేల వరకు ఖర్చు అయ్యే పరిస్థితి ప్రస్తుతం వున్నప్పుడు హరిజనులు మరి అంత డబ్బుతో ఫౌండేషన్ వేసుకునే స్థితిలో లేరు॥ ఫౌండేషన్ వేసుకునే దానికి బిల్ చేస్తారు, లింటల్ లెవెల్‌కు బిల్ చేస్తారు॥ అందు వలన హరిజనులు ఇండ్లు కట్టుకునే కార్యక్రమం చాలా కుంటుపడిపోతుంది కాబట్టి, ఈ ఎమవుంట్‌ను ఎన్‌హాన్స్ చేయవలసిన అవసరం ఉంది॥ శాసనసభలో చాలా మంది మిత్రులు మాట్లాడారు॥ అందరూ కూడా ఈ గ్రాంటు ఇన్‌క్రీజ్ చేస్తే తప్ప ఈ హరిజనులకు ఇండ్లు కట్టించే ఆశయం నెరవేరదు॥ 8 వేలయితే నార్మల్, 9 వేలయితే స్కెల్లాన్‌కు, 12 వేల రూపాయలయితే తప్ప – రాష్ట్రంలో ఈ ఇందిరా ఆవాస యోజన క్రింద ఈ కార్యక్రమం సక్రమంగా అమలు కాదని తమ దృష్టికి తెస్తున్నాను॥ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయి॥ మరి పెర్‌ఫార్మెన్స్ చూస్తే హాస్టల్స్‌లో వున్న కాలేజీలలో, హైస్కూల్స్‌లో చదువుకొనే విద్యార్థుల పర్సంట్ ఆఫ్ మెరిట్ చాలా తగ్గిపోతుందనే అభిప్రాయంతో మన రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్స్‌ను కొత్తగా పెట్టకుండా రెసిడెన్షియల్ పాఠశాలలు పెట్టాలని నిర్ణయం చేయడం

చాలా ముదావహమయిన విషయం· ఒక చిన్న ఇన్‌స్టెన్స్ తమ దృష్టికి తెస్తున్నాను· ముత్తుకూరు ఆశ్రమ పాఠశాలలో నిధులు స్వాహా అని మీరు ఈ మధ్య వినే ఉంటారు· శాంతకుమారి అని ప్రిన్సిపాల్ ఉన్నది· ఆమెను మిస్‌యూజ్ ఆఫ్ ఫండ్స్, 3 నెలల వోచర్లు ఒక్కసారే డ్రా చేయడం, 50 కిలోల మాంసం గుటకాయస్వాహా··· there are number of allegations against this lady. On that the Government has transferred her to Pedhapavadi in Prakasam District. There is a filthy language that has been used by the parents and the students against this principal. It seems that when the Hon'-ble Speaker goes into that statement given by the students, parents and other people - I think we need not mention all that filthy dirty language. She also made a complaint against the local M.L.A. All these things should be dealth with very seriously and she made very very abruptive allegations with filthy language against the parents, including the local MLA, which is a serious affair. I request the Government to take immediate action against that lady and institute enquiry and take appropriate action on that lady, Sir. So far as Tribal Welfare is concerned, I have one point. ఏ విధంగా చెంచులకు, లంబాడీలకు సౌకర్యాలు కలుగజేస్తున్నారో, హౌసెస్ విషయంలో, ఎడ్యుకేషన్ ఫెసిలిటీ ఐతేనేమి - యానాది యాక్షన్ ప్లాన్ పెట్టినారుగానీ యానాదులు కోస్టల్ బెల్ట్‌లో ఎన్నో గ్రామాలలో ఉన్నారు· నెల్లూరు మొదలుకొని ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాలలో ఈ యానాది పాప్యులేషన్ చాలా ఎక్కువగా ఉందని మనవి చేస్తున్నాను· ఈ యానాదులకు సర్వెన డెవలప్‌మెంటల్ కార్యక్రమాలు సక్రమంగా జరగడంలేదని ట్రైబల్ వెల్‌ఫేర్ మినిస్టరుగారు ప్రకాశం జిల్లాకు వచ్చినప్పుడు యానాది యాక్షన్ ప్లాన్‌లో డబ్బు ఇంక్రీజ్ చేయండి, ఎస్·టీ· కమ్యూనిటీస్‌కు ఏదయితే యిస్తున్నారో, యానాదులకు కూడా ఆ సౌకర్యం కలగజేయండి అని మనవిచేశాను· వారు తప్పక కన్సిడర్ చేస్తారని మనవి చేస్తున్నాను· The Government of India changed the Land Acquisition Act. సీరియస్‌గా 1984 సంవత్సరం ముందు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ల్యాండ్ ఎక్విజీషన్ యాక్ట్‌ను ఛేంజ్ చేసినారు· అయితే దీనిప్రకారం, దీనిని ఆధారం చేసుకొని మా ప్రాంతంలో మా పర్చూరు నియోజకవర్గంలో కల్టివేషన్ పెర్‌ఫార్మెన్స్‌కు పనికిరాని స్థలం హరిజన, గిరిజన బలహీన వర్గాలకు యివ్వడం జరిగింది· ఎందుకు పనికిరాని స్థలాలకు రైతులు ఈరోజు అప్లికేషన్ పెట్టుకోవడం, మూడు రోజులలో పట్టాలు యివ్వడం జరిగింది· మీరు కనుక వచ్చి చూస్తే ఇది ఎంత అన్యాయంగా చేశారో అర్థం అవుతుంది· Even the Collector and Joint Collector expressed the view that it is not fit for cultivation. దాదాపు 80 లక్షల రూపాయలు పర్చూరు నియోజకవర్గంలో బలహీన వర్గాలకు ఇండ్లు సేకరించడానికి అవసరం అవుతుంది· దీనిమీద ఎంక్వయిరీ కూడా వేయడం జరిగింది· ఒక ఐదు గ్రామాలకు ఎంక్వయిరీ వేస్తే, అవి నాగులపాలెం, వీరన్నపాలెం, చెన్నుపట్ల అగ్రహారం, పోతుగట్ల, ఉప్పుటూరు గ్రామాలకు ఎంక్వయిరీ వేస్తే,

43% of the persons to whom pattas were given for house sites were ineligible people. ఈ విషయంలో ఏమి చర్యలు తీసుకున్నారో తెలియదు॥ చాదాపు సంవత్సరం క్రితం రిపోర్టు కూడా వచ్చింది॥ రైతులు ల్యాండ్ గురించి కోర్టులకు పోయి డబ్బు యివ్వండి మా పొలం స్వాధీనం చేసుకున్నాం అంటున్నారు, పట్టాలు కూడా బలహీనవర్గాల వారికి యిచ్చామంటున్నారు, ఆ పొలం ఎకరం 20, 30, 40కి ఇవ్వడం జరిగింది॥ ప్రభుత్వం చర్యలు తీసుకొని ఎంక్వయిరీ వేస్తే ఎంక్వయిరీ రిపోర్టు ఇంత వరకు తీసుకోలేదు॥ దానిమీద చర్య తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను॥ అది క్యాన్సిల్ చేయండి॥ ఎప్పుడయితే అది పనికిరాదని చెబుతున్నామో అది రీబ్యాక్ చేయమని, అర్హులైన వారికే పట్టాలు యివ్వమని కోరుతున్నాను॥ వాళ్ళు 30 వేలు, 40 వేలు, 50 వేలు ఏ పొలం అయితే డెవల్పింగ్‌కు పనికిరాదో దానిని ఆ విధంగా రేటు ఫిక్స్ చేశారు॥ ఇది చాలా ధుర్మార్గం జరిగింది॥ ఇది ఒక కోటి 20 లక్షల రూపాయలకు ప్రకాశం జిల్లా, పర్చూరు నియోజకవర్గం బాకీ ఉంది॥ దీనికి సక్రమయిన ఎంక్వయిరీ చేసి, ఈ విషయం పరిశీలించ వలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను॥ ఇంకొక విషయం ఈ హరిజనులకు సంబంధించినంత వరకు, తరతరాలుగా, ఉపన్యాసం చేయడం కాదు॥ పి॥డబ్ల్యు॥డి॥ స్కీమ్స్ ఉన్నాయి॥ డ్రింకింగ్ వాటర్ ఉన్నది॥ కరంటు వున్నది గ్రామాలలో ఉన్న రైతాంగానికి సంబంధించినంత వరకు, పెద్ద పెద్ద వర్గాల వారికే డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్ ఉన్నాయని నేను మనవిచేస్తున్నాను॥ ఎప్పుడయితే గ్రామాలలో ఫ్లోరైడ్ వేస్తున్నామో, అప్పుడే హరిజనవాడలో కూడా వదలాలని నేను మనవిచేస్తున్నాను॥ పెద్ద వర్గాల వారితో సమాన్తరంగా వాళ్ళకు కూడా సౌకర్యం కలగజేయాలని కోరుతున్నాను॥ For the last 5 or 6 years, so far as Prakasam District is concerned, one Spinning Mill is there. You do not find communal roster in the Employment Exchange Recruitment. Out of 16 persons, 14 people were recruited without following recruitment rules. Likethat, Tobacco Growers' Association is there. They also recruited without following recruitment rules and without following the communal roster. Like that Dairy Development is there in Prakasam District. They have recruited 190 people without following communal roster. They are not following Employment Exchange Rules. Like that, they abruptly violated the fundamental principles of recruitment. అది యాక్షన్ తీసుకోమని కోరుతున్నప్పటికీ, ప్రభుత్వం తీసుకోలేదు॥ ఏదయితే కమ్యూనల్ జి॥ఓ కావాలని అన్ని పార్టీలవారు, అన్ని వర్గాలవారు అధి అమలుపరచడంలేదు॥ బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌గానీ, హరిజనులుగానీ కమ్యూనిటీ జి॥ఓ॥ అప్లై కాకుండా ఏవిధంగా రిక్రూట్‌మెంట్ జరిగింది? ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన తరువాత కూడా ఎందుకు చేయడం లేదని తమ ద్వారా అడుగుతున్నాను॥ On all these four or five points, I request the Government to enquire into the allegations which I have made and take appropriate action on the concerned persons.

శ్రీ ఎన్. గణపతిరావు (నగరం):- అధ్యక్షా, సోషల్ వెల్‌ఫేర్ మీద మాట్లాడే అప్పుడు, ముఖ్యమయినటువంటి హాస్టల్స్ నిర్వహణ గురించి మాట్లాడవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఈరోజున పట్టణ ప్రాంతాలలోగాని, గ్రామ ప్రాంతాలలోగాని విద్యార్థుల కొరకు ఏర్పాటు చేయబడిన ప్రైవేటు హాస్టల్స్‌ను ఈ ప్రభుత్వం రద్దుపరచి, వారికి స్కాలర్‌షిప్స్ యిచ్చే కార్యక్రమాన్ని తీసుకున్న విషయం తమకందరికీ తెలుసు. అంటే విద్యార్థులు ఒకచోట వుండి, హాస్టల్ వుండే చోట వుండి చదువుకొనే సౌకర్యం. దానికి బదులుగా ఈ రకమయిన పరిస్థితి తీసుకురావడం మూలంగా వారికి ఇండివిడ్యుయల్ స్కాలర్‌షిప్స్ యివ్వడం మూలంగాను ఒకచోట ఉండి వారు విద్య అభివృద్ధి చేసుకునే పరిస్థితి పోయి రోడ్లమీద ఒక ఆవారాలాగా తిరిగే పరిస్థితి కలుగజేసిన ఈ కార్యక్రమాన్ని వెంటనే రద్దుపరచి, మరల తిరిగి ఆయా కాలేజీలలో కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్స్ గాని, స్టూడెంట్స్ మేనేజ్డ్ హాస్టల్స్ ఏర్పాటు చేసే వారికి ప్రైవేటు బిల్డింగులు యిచ్చి, ఆ బిల్డింగులో ఉండే కార్యక్రమం తీసుకుంటే తప్ప విద్యాభివృద్ధికి మనం చేసే కార్యక్రమం ఏ రకంగానూ మెరుగుపడదని మనవిచేస్తున్నాను. కాకపోతే, సోషల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్ ఉన్నది. డైరెక్టర్లు ఉన్నారు, డెప్యూటీ డైరెక్టర్లు ఉన్నారు, సూపర్‌వైజర్లు ఉన్నారు. ఉదాహరణకు, తూర్పు గోదావరి జిల్లాలో డెప్యూటీ డైరెక్టరుగా ఉన్నటువంటి ఒక ఆసామి- అతని ప్రాపర్టీస్‌నుగాని మీరు ఎంక్వయిరీ చేసినట్లయితే, ఈ జిల్లాలో ఏ పెద్ద ఉద్యోగికి లేని ప్రాపర్టీస్ అతని దగ్గర ఉన్నవి. ఒక ట్రాన్స్‌ఫర్‌కు 10,000 రూపాయలకు తక్కువ కాకుండా, ఒక్కొక్క ట్రాన్స్‌ఫర్ పీరియడ్‌లో వేలాది రూపాయలను అతను మింగుతున్నాడనే విషయం దానికి జిల్లాలో ఉన్నటువంటి అధికారుల ప్రోత్సాహం ఉన్నటువంటి, వారికి వాటాలు కూడా ఉన్నటువంటి విషయాన్ని తమకు గుర్తు చేస్తున్నాను. దీనిపైన ఎంక్వయిరీ వేసి, ప్రతి జిల్లాలో కూడా, ఈ రకమైన పరిస్థితులు ఉన్నటువంటి విషయాన్ని మీరు గమనించవలసిందిగా మీకు మనవిచేస్తున్నాను. అదే రకంగా వార్డెన్స్ కాని, మేట్రన్స్ కాని ఈ విద్యార్థులకు ఇచ్చేటటువంటి సొమ్ముని, పదార్థాలను వారు కాజేసి, వారు లక్షల కొద్ది రూపాయలను ఆర్జించేసి, సోషల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంటుకు మనం కోట్ల కొలది ఇచ్చిన డబ్బును అరకంగా దుర్వినియోగం చేస్తున్నటువంటి కార్యక్రమాలు చాలా ఉన్నవి. దీనిపైన ఎంక్వయిరీ కమిటీని వేసి, విచారణ చేసి, అటువంటి వారిపైన తగు చర్య తీసుకోవలసిందిగా మీకు మనవి చేస్తున్నాను.

ఇకపోతే, పాఠ్యపుస్తకాలు సప్లై చేస్తున్నారు. బట్టలు సప్లై చేస్తున్నారు. దీనికి కాంట్రాక్టులు ఇస్తున్నారు. బట్టలు ఉతికే కాంట్రాక్టరు, బట్టలు సప్లై చేసేటువంటి కాంట్రాక్టరు - ఫలితంగా ఆయా వార్డన్లు కాని, ఆయా డైరెక్టర్లు కాని, సంబంధిత అధికారులకుగాని ఇందులో షేర్లు ఉన్నవి. వారు ఆ రకంగా దానిని దుర్వినియోగం చేస్తున్నటువంటి విషయం చాలాసార్లు మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆ కార్యక్రమం ఇప్పుడు నిర్విఘ్నంగా సాగుతున్నది. ప్రభుత్వంచే కేటాయించబడిన డబ్బును వారికి ఆ రకంగా సోషల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంటుకు వినియోగపడడం తప్ప, విద్యార్థుల అభివృద్ధికి వినియోగపడడంలేదనే విషయం తమకు మనవిచేస్తున్నాను. స్కాలర్‌షిప్పుల విషయంలో కూడా, ఇదే కార్యక్రమం జరుగుతున్నది. ఈ మధ్య ప్రభుత్వం, కోఆపరేటివ్ కాలేజెస్‌ను, కోఆపరేటివ్ స్కూల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కోఆపరేటివ్ స్కూల్స్‌లో చదువుతున్నటువంటి విద్యార్థులకు ప్రభుత్వం ఇంతవరకు స్కాలర్‌షిప్పులు

ఇవ్వలేదు॥ కొన్ని కాలేజెస్‌లో ఇచ్చింది, కొన్ని కాలేజెస్‌లో ఇవ్వలేదు॥ ఈ విషయాన్ని సోషల్ వెల్‌ఫేర్ కమీషనర్‌వారి దృష్టికి నేను చాలాసార్లు తీసుకువెళ్లి వారిని కోరగా, వారు పరిశీలన చేస్తామన్నారు తప్ప, ఒక సంవత్సరంగా ఇది కాలయాపన చేస్తున్నది॥ ఆ విద్యార్థులకు ఎక్కడా స్కాలర్‌షిప్పులు రాలేదు॥ ఉదాహరణకు నా నియోజకవర్గంలో ముంగండ కోఆప రేటివ్ కాలేజ్ ఉన్నది॥ ఆ కాలేజీలో చదువుతున్నటువంటి విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు లేకుండా చేసారనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను॥ ఇదే విధానం ప్రతిచోట అమలు జరుగుతోందనే విషయాన్ని కూడా మీకు మనవిచేస్తున్నాను॥ ఇకపోతే రిజర్వేషన్స్॥ ఈ రిజర్వేషన్ గురించి మొన్న నేను చేసిన ప్రతిపక్షాలవారి బ్యాక్‌లాగ్‌ను ప్రకటించి, ఈ రిజర్వేషన్స్‌ను ఏ రకంగా అమలు జరుగుతున్నదీ లేనిదీ చూడాలని, వైట్ పేపర్‌ను చేయాలని చెప్పాను॥ అన్ని చోట్ల బ్యాక్‌లాగ్ – దీనిని తీసుకునే వారికి ఉద్యోగాలను సక్రమమైన పద్ధతిలో చేయడంలేదనే విషయం మీకు తెలుసు॥ అందుచేత దీనిపైన వెంటనే తగిన విచారణ కమిటీ వేసి, ఎక్కడెక్కడ బ్యాక్‌లాగ్ ఉన్నదో, ఆ భర్తీలు పూర్తి చేసి, షెడ్యూలు కులాల వారికి, తెగల వారికి, వెనుకబడిన తరగతుల వారికి న్యాయం చేకూర్చవలసిందిగా మీకు మనవిచేస్తున్నాను॥

తరువాత, మన రాష్ట్రంలో షెడ్యూల్డ్ కేస్ట్ వెల్‌ఫేర్ అసోసియేషన్ అని ఒక అసోసియేషన్ ఉన్నది॥ ఇది బీటింగు సంస్థ॥ ఇది షెడ్యూల్డ్ కేస్ట్ వెల్‌ఫేర్ సంస్థ॥ కానీ దాని బైలాస్‌లో ఉద్యోగస్తులకే తప్ప ఉద్యోగేతరులకు పర్మిషన్ లేదు॥ సభ్యులు కావడానికి ఒక నిబంధన కూడా ఉన్నది॥ అంటే పేరుకు షెడ్యూల్డ్ కులాల వెల్‌ఫేర్ అసోసియేషన్ కాని ఇది ఉద్యోగస్తులకు ఉపయోగపడే సంస్థగా అది ఆ రకంగా వారిని వినియోగించుకొని, ప్రజలను చీట్ చేస్తున్నారనే విషయాన్ని మంత్రివర్యులువారి, కమీషనర్‌వారి దృష్టికి తీసుకు రావడం జరిగింది॥ దీనిపైన ఏ రకమైనటువంటి విచారణ కూడా చేయలేదని కూడా, మీకు మనవిచేస్తున్నాను॥ షెడ్యూల్డ్ కేస్ట్ వెల్‌ఫేర్ అసోసియేషన్ ఉండవ్వు॥ అది షెడ్యూల్డ్ కేస్ట్‌ల వారి అందరికి వర్తించాలి॥ ఆ రకంగా కాకపోతే ఎంప్లాయీస్‌కు సంబంధించినంత వరకు షెడ్యూలు కేస్ట్‌ల ఎంప్లాయీస్ అసోసియేషన్ అంటే మాకు ఏమీ అభ్యంతరం లేదు॥ ఈ రకంగా షెడ్యూల్డ్ కులాలవారికి సంబంధించిన వ్యవహారాన్ని, షెడ్యూల్డ్ కులాల వారే మరొక రకంగా ఉపయోగిస్తున్నారు అనేటువంటి విషయం మీకు మనవిచేస్తున్నాను॥ దీనికి కారణం ఏమంటే ఉద్యోగాలకు రిజర్వేషన్ను ఇచ్చేటప్పుడు ఆ రిజర్వేషన్సును ఈ షెడ్యూల్డ్ కులాలలో ఉన్నటువంటి ఉన్నత తరగతుల వారికి అందేటట్లు కార్యక్రమం తీసుకోవడానికి ఈ షెడ్యూల్డ్ కులాల వెల్‌ఫేర్ సంఘం ఉపయోగపడుతుందని మీకు మనవిచేస్తున్నాను॥ ఐ॥ఏ॥ఎస్॥ ఆఫీసర్సు కాని, ఐ॥పి॥ఎస్॥ ఆఫీసర్సు కాని, లేకపోతే, మరే గెజిటెడ్ ఆఫీసర్సు కాని, ఈ షెడ్యూల్డ్ కులాల్లో ఉన్నటువంటి అధిక ధనము, అధిక ఉద్యోగాలలో ఉన్నటువంటి వారికే సంక్రమిస్తుంది తప్ప, సమాజంలో ఉన్నటువంటి పేదవారికి అవి ఏరకంగాను ఉపయోగపడడం లేదనే విషయం మీకు అందరికీ తెలుసు॥ అంటే షెడ్యూల్డ్ కులాల్లో మరొక తరహా అయినటువంటి సంఘాన్ని మరొక తరహా అయినటువంటి సమాజాన్ని మనం సృష్టిస్తున్నామని మీకు నేను మనవిచేస్తున్నాను॥ అందుచేత ఉద్యోగాలకు కేటాయించినటువంటి రిజర్వేషన్సు సమాజంలో ఉన్నటువంటి షెడ్యూల్డ్ కులాల్లో ఉన్నటువంటి పేదవారికి దక్కాలే తప్ప, ధనవంతులకు ఏ పరిస్థితులలోను దక్కవలసిన అవసరం లేదని మీకు నేను మనవి చేస్తున్నాను॥ ఒక ఐ॥ఏ॥ఎస్॥ ఆఫీసరుకు షెడ్యూల్డ్ కులానికి సంబంధించిన

రిజర్వేషను దక్కడానికి వీలులేదు· నా కొడుక్కి ఐ·ఏ·ఎస్·కు షెడ్యూల్డ్ కులాల్లో ఉన్నటు నంటి రిజర్వేషను దక్కడానికి వీలులేదు· నాకంటే, సమాజంలో వెనుకబడిన ఒక హరిజనుడికి రిజర్వేషను దక్కాలని నా వాదన· ఆ రకంగా ఈ కార్యక్రమాలు రూపొందించితే సమాజంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరిని మనం ముందుకు తీసుకుపోవడానికి ఉపయోగపడుతుంది, అని మీకు నేను మనవిచేస్తున్నాను·

అధ్యక్షా, పోతే ఇండ్ల స్థలాల గురించి నా మిత్రులు చెప్పడం జరిగింది· ఇది నామమాత్రంగా ఇండ్ల స్థలాలని షెడ్యూల్డ్ కులాలవారికి, తెగలవారికి, వెనుకబడిన తరగతులవారికి నిర్మాణం చేస్తున్నారు అనేది నామమాత్రం అని మీకు మనవిచేస్తున్నాను· దీనివల్ల గ్రామాల్లో ఉన్నటువంటి ఇతర కులాలవారు ఇళ్ల నిర్మిస్తున్నారు తప్ప, షెడ్యూల్డ్ తరగతులవారికి కేటాయించినటువంటి ఇళ్ల కోటా ఎక్కడా పూర్తి కావడంలేదు· ఎందుచేతనంటే, దానికి ఫౌండేషన్ వేయడానికి వారు ముందుకు వచ్చి తన సొంత సొమ్ముతో ఫౌండేషన్ వేసుకోవాలి· ఇసుక ధర పెరిగిపోయింది· సిమెంటు ధర పెరిగి పోయింది· ఇనుము ధర పెరిగిపోయింది· తినడానికి తిండి లేక ఏరోజు భత్యం ఆరోజు తెచ్చుకునేవారు ఈ కార్యక్రమాలకు ఎక్కడ పూనుకుంటారనేటువంటి విషయాన్ని మీరు గమనించాల్సిందిగా నేను మనవి చేస్తున్నాను· ముఖ్యంగా నల్లమట్టి ఉన్నటువంటి ప్రాంతాల్లో, ఫౌండేషన్ వేయాలంటే 7-8 వేల రూపాయలు అవుతుంది· మనం ఇచ్చేది 9,000 రూపాయలు· దానికి ఎక్కడ ఇల్లు పూర్తి అవుతుంది· ఆ రకంగా ఇళ్ళు పూర్తి కాకుండా అవి అలాగే ఉండిపోయే పరిస్థితి ఏర్పడింది· అందువల్ల ప్రభుత్వానికి నేను మనవి చేసేదేమంటే మీరు ఎంత డబ్బును అయితే కేటాయిస్తున్నారో, ఆ డబ్బుతో మీరే ఇల్లు కట్టివ్వండి· మీరే ఇల్లు కట్టి సమాజంలో ఉన్నటువంటి పేద ప్రజానీకానికి అది అందుబాటులో ఉండేటట్లు చేయాలని మీకు మనవి చేస్తున్నాను· అదే కాకుండా, అనేక గ్రామాల్లో, అనేక ప్రాంతాలలో, ఇండ్ల స్థలాల నిమిత్తం, భూములను సేకరిస్తున్నారు· లే అవుట్ చేస్తున్నారు· లే అవుట్ చేసి, 50 శాతం షెడ్యూల్డ్ కులాల వారికి, 30 శాతం వెనుకబడిన తరగతుల వారికి, 10 శాతం షెడ్యూల్డ్ జాతులవారికి 10 శాతం ఫార్వర్డ్ క్లాసెస్ వారికి నిర్ణయిస్తున్నారు· ఇక్కడ ఎక్కడెక్కడైతే లే అవుట్ చేస్తున్నారో, సమాజంలో ఉన్నటువంటి పెద్దవాళ్లంతా, ధనవంతులంతా దీనిని ఆక్రమించుకొనేటువంటి కార్యక్రమం చేస్తూ ఉంటే, అక్కడ ఉన్నటువంటి అధికారులు చూస్తూ చూస్తూ ఊరుకొన్నారు తప్ప, ఈ కార్యక్రమం ముందుకు తెచ్చే సక్రమమైనటువంటి పద్ధతులను జరపడంలేదని మీకు మనవి చేస్తున్నాను· నా నియోజకవర్గంలో పుంగాలపల్లి అనే గ్రామం ఉన్నది· ఆ గ్రామంలో మూడున్నర ఎకరాల భూమిని ఇండ్ల స్థలాలకు ప్రభుత్వం కేటాయించడం జరిగింది· జరిగి, పట్టాలగుండా, ప్రపోజల్స్ పెట్టింది· ఈ పరిస్థితుల్లో ఉండగా, స్థానికంగా ఉన్నటువంటి భూస్వాములు అక్కడ ఉన్నటువంటి ఉద్యోగుల యొక్క ప్రాబల్యం ఆ గ్రామాల్లో ఉన్న ఫార్వర్డ్ క్లాస్ వారిని తీసుకువచ్చి ఒక రాత్రికి రాత్రి ఇళ్ల వేయించడం జరిగింది· ఇప్పటివరకు ఆ పాకలు పీకించలేదు· ఆ లే అవుట్ ప్రకారంగా ఆ పట్టాల ప్రకారంగా ఆ భూములు వారికి సంక్రమించేలా చేయలేదనేటువంటి విషయాన్ని చూసుకుంటే అక్కడ ఉన్నటువంటి రెవిన్యూ అధికారులు, పోలీసు అధికారులుగాని, ప్రభుత్వోద్యోగులు కాని, షెడ్యూల్డ్ కులాలవారి పట్ల వారు ఎంత నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారో మనం గమనించవచ్చని, మేం మనవి చేస్తున్నాను· అదే రకంగా నా నియోజకవర్గంలో జరిగిన ఒక విషయాన్ని

చెబుతాను॥ ఒక హరిజనుడిని కిడ్నాప్ చేసారు॥ కిడ్నాప్ చేస్తే, వాడు ఎక్కడకు పోయాడో, బ్రతికున్నాడో, వచ్చాడో 20 రోజులుగా పోలీసువారు ఏ రకమైన వర్త తీసుకోలేరు॥ తీసుకోకపోవడమే కాకుండా, చూస్తున్నామనే చెబుతూ నిర్లక్ష్యపెఖరి అవలంభిస్తున్నారు॥ అందువల్ల షెడ్యూల్డ్ కులాల పట్ల ప్రభుత్వోద్యోగుల వైఖరి మారు చెందాలి॥ ఆ మార్పులు చెందితేనే కాని మనం ఎన్ని నిర్ణయాలు చేసినా, నిర్ణయాలు అమలు జరగవనే విషయాన్ని మీకు మనవిచేస్తున్నాను॥

మా ప్రాంతంలో లంక భూములు ఎక్కువగా ఉన్నాయి॥ హరిజనులకు, హరిజనేతరులకు లంక భూముల పట్టాలను ఇవ్వడం జరిగింది॥ పట్టాలు ఒకడి చేతిలో ఉన్నాయి, భూమి ఇంకొకడి చేతిలో ఉన్నది॥ ప్రతినిత్యం ఒక మర్డర్ జరుగుతున్నది॥ ప్రతినిత్యం ఒక ఖూనీ జరుగుతున్నది॥ ఆ రకంగా ఆ గ్రామంలో ఉన్నటువంటి హరిజనుల మధ్యన, సవర్ణ హిందువుల మధ్యన, ఈ పట్టాలు ఇచ్చినటువంటి కార్యక్రమంలో రోజూ గొడవలు జరుగుతున్నవనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను॥ ఇప్పటికి 10 సంవత్సరాల నుంచి ఆ సమస్యని పరిష్కారం చేసి సరియైన నిర్ణయం ప్రభుత్వం తీసుకోలేదని మీకు మనవి చేస్తున్నాను॥

అధ్యక్ష, మా ప్రాంతంలో ఏటి ఒడ్డున పెన కొబ్బరి మొక్కలు వేసే ఒక పథకం ఉన్నది॥ ఈ పథకం ప్రకారంగా స్థానికులైన భూస్వాములు వేలాది కొబ్బరి చెట్లు వేసి, వారు అనుభవిస్తున్నారు॥ సీలింగు కార్యక్రమం ఉన్నప్పటికినీ, ఈ చెట్లు సీలింగులోకి తీసుకోకుండా, వారు ప్రైవేటుగా అనుభవించి, లక్షలాది రూపాయలను ఆర్జిస్తున్నారు॥ ప్రభుత్వం వెంటనే ఈ చెట్లను స్వాధీనం చేసుకొని, ఆ గ్రామసీమలోని ఉన్నటువంటి వేద వారికి పంపకం చేయాలని నేను ఎన్నిసార్లు ప్రయత్నం చేసినా, ఆ కార్యక్రమానికి పూనుకోలేదు॥ సీలింగు సీలింగుగా ఉన్నది॥ అది నామమాత్రంగా ఉన్నది॥ ఆ రకంగా వారు ఆర్థిక వనరులను ఉపయోగించుకొంటున్నారనే విషయం మీకు మనవిచేస్తున్నాను॥ ఉదాహరణకు, శివపూడు గ్రామంలో 250, కొబ్బరి చెట్లు ఒక ఆసామి పాతుకొంటే, వాడు భూస్వామి అయినప్పటికీ, అది ప్రభుత్వపరంగా వచ్చినప్పుడు అది సీలింగులోకి రాలేదని చెప్పి, దానిని పంపకాన్ని చెయ్యాలనేటువంటి కార్యక్రమం సెక్రటేరియట్‌లో జరుగుతున్నప్పటికీ, కార్యక్రమాన్ని ఇక్కడ ఉన్నటువంటి స్థానిక నాయకుల ప్రాబల్యంతో దానిని అపు చేయడం జరిగింది॥ ఈరకమైనటువంటి కార్యక్రమాన్ని తీసుకోవలసిందిగా మీకు మనవిచేసి, ఆ చెట్లను వెంటనే గ్రామంలో ఉన్నటువంటి వేదవాళ్లకు పంపకం చెయ్యాలని తమను ఈ సందర్భంగా కోరుతున్నాను॥ ఇకపోతే సముద్ర ప్రాంతంలో ఉన్నటువంటి భూముల్లో రొయ్యల పెంపకం కార్యక్రమాన్ని పెట్టారు॥ ఈ రొయ్యల పెంపకం కార్యక్రమంలో పదేసి ఎకరాలు, ఇరవయ్యేసి ఎకరాలు, ముప్పయేసి ఎకరాలు ఒక ఆసామికి లీజుకు ఇవ్వాలనే కార్యక్రమం ఉన్నది॥ అధ్యక్ష, ఒక విషయం మీకు మనవిచేస్తాను॥ ఈ రొయ్యల పెంపకం కార్యక్రమం సొసైటీలకు ఇవ్వాలని, హరిజనులకుగాని, ఫిషర్‌మెన్ కమ్యూనిటీకి గాని, లేకపోతే ఇతరులకు ఇవ్వాలి గాని, దురదృష్టవశాత్తు ఈ రొయ్యల పెంపకం మంత్రివర్గంలో ఉన్నటువంటి కొంత మంది మంత్రులకు, ఇక్కడ ఉన్నటువంటి సెక్రటేరియట్‌లో ఉన్నటువంటి కొందరు గెజిటెడ్ ఆఫీసర్లకు, వారి బంధువులకు వారికే సంక్రమించాయి తప్ప, వేదవారికి ఏ రకంగాను సంక్రమించలేదని, దీనికి ఎంక్వయిరీ కమిటీ

వేసి, ఈ రొయ్యల పెంపకం కేంద్రాన్ని ఆపుచేసి ఇది నిజమైనటువంటి పేదవారికి అందు తున్నదా లేదా వీరి పేరుతో ధనవంతులకు పోతున్నాయా అనే అంశాన్ని పరిశీలించవలసిందిగా తమకు మనవిచేస్తున్నాను॥

మా ప్రాంతంలో కేశనపల్లి, గోగుల మఠం ప్రాంతాల్లో ఈ కార్యక్రమం విరివిగా అమలు జరుగుతున్నది॥ మన సెక్రటేరియట్ నుంచి వెళ్లిన గెజిటెడ్ ఆఫీసర్లు వారి వారి యొక్క బంధువుల సహాయంతో ఆ భూములను పొందుతున్నారు॥ దానికి స్థానికంగా ఉండే భూస్వాములు, మంత్రుల యొక్క చుట్టాలు, బంధువులు ఆ కార్యక్రమంలో నిమగ్నమై, ఆ రకంగా వారు పేదవారికి చెందవలసిన భూములని వందలాది, వేలాది ఎకరాలని క్రొంకర్యం చేసి, స్వాహా చేసినటువంటి విషయం పైన వెంటనే విచారణ కమిటీ వేసి, ఆ రొయ్యల పెంపకం కేంద్రాన్ని ఇంక లీజుకి ఇవ్వకుండా ఆపుచేసి ఆ కార్యక్రమం సక్రమంగా అమలు జరిగేటట్లు చూడాలని తమకు ఈ విషయాన్ని మనవిచేసుకొంటున్నాను॥ హోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో జరుగుతున్న అవకతవకలు సరిదిద్దడానికి ఒక కమిటీ వేయాలని దానిని సద్వినియోగం చేసే పరిస్థితులు చూడాలని హాస్టల్స్ మెరుగుపరచాలని ఉద్యోగాలలో ఉన్న ఈ వ్యత్యాసాన్ని ధనవంతుల పిల్లలుగానో, గెజిటెడ్ ఆఫీసర్స్ పిల్లలుగానో, మాబోటివారి పిల్లలకు గానీ అందకుండా సమాజంలో పేదవర్గాలలో ఉన్నటువంటి వారికి మాత్రమే ఉండేట్లుగా కార్యక్రమాన్ని రూపొందించాలని ఈ సందర్భంగా మీకు మనవిచేస్తున్నాను॥ దీనికంతకూ కారణం షెడ్యూలు కులాల వెల్ఫేర్ శాఖ ఒకటి ఉన్నది॥ అందులో ఉన్న వారు ఈ ఉద్యోగస్థులయితే ప్రాముఖ్యత అని, అది బ్లాలలో క్లియర్‌గా ఉంది॥ దానికి ఏ రకమయిన ప్రాముఖ్యత ఇవ్వకుండా దీన్ని చూడాలని మనవిచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను॥

శ్రీ కె॥ భిక్షం (బూర్గంపహాడ్):- అధ్యక్షా, ఎస్॥టి॥, బి॥సి॥లకు వెల్ఫేర్ అలాగే, ట్రయిబల్ వెల్ఫేర్, అలాగే వుమెన్ వెల్ఫేర్ కూడా ఇందులో ఉన్నాయి॥ అయితే ఈ డిమాండ్స్ చూసిన తరువాత వీరు ఆర్థికంగానూ, సాంఘీకంగానూ, వెనకబడి ఉన్నారు॥ వీళ్లని అభివృద్ధి చేయడం కోసం సంక్షేమ పథకాలు చేపట్టినట్టు కూడా అర్థమవుతుంది॥ అయితే ఈ పథకాలు చేపట్టడమే కాకుండా, వీటిని ఎవరయితే వెనకబడి ఉన్నారో, వాళ్లకి అందించిననాడే, వారు అభివృద్ధి చెందుతారు తప్పితే, అవే చేతులు ఇక్కడిక్కడనే లక్ష్య సాధనకోసం వెళ్లకుండానే మధ్య మాయమయితే వారు ఇలాగే ఇంకా 100 సంవత్సరాలు కేటాయింపులు జరిగినా అభివృద్ధి చెందరని నా అభిప్రాయం॥ అయితే ఇందులో విద్య ముందుకే ఉంది॥ విద్య గ్రామీణ ప్రాంతాలలో సరే, ఇక్కడ పట్టణాలలో అయితే చాలా మంది కొనుక్కుంటారు॥ గ్రామీణ ప్రాంతాలలో ఇది కొనేటటువంటి పరిస్థితి లేదు॥ చాలా పేద వర్గాలకు సంబంధించినవారు ఉన్నారు॥ వాళ్లకు అయితే స్కూల్స్ అక్కడక్కడ పెట్టారు గానీ ఆ స్కూల్స్ సక్రమంగా నడవడం లేదు॥ టీచర్స్ ఉండడం లేదు॥ వారానికి ఒకసారి వీళ్ల హాజరు వేస్తున్నారు॥ ఆ విద్య మాత్రం సరిగ్గా అందివ్వలేకపోయారు॥ ఆ స్కూల్స్ నడుస్తున్నాయా? లేదా? అనే సూపర్‌విజన్ అసలు లేదు॥ హాస్టల్స్ కొన్ని చోట్ల అక్కడక్కడా నిర్మించారు॥ ఆ హాస్టల్స కొన్ని కూలిపోతున్నాయి॥ వాటిని రిపేరు చేయడానికి అసలు శ్రద్ధ చేయడం లేదు॥

మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి జి॥ కుతూహలమ్మ):- అధ్యక్షా, ఒక చిన్న మనవి॥ మాకు గతంలోకానీ, ప్రస్తుతం జరిగే సమావేశంలో గానీ, ప్రతీ చిన్న

విషయానికి కూడా పెద్ద రాద్ధాంతం చేసి గోరంతలు కొండంతలుగా చేసి అరుస్తున్న వారు గానీ లేకపోతే ప్రతిపక్షనాయకులుగానీ లేకపోతే ఉపనాయకులుగానీ చాలా మంది సభలో ఈ బలహీనవర్గాలకు ముఖ్యంగా మహిళలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలను గురించి చర్చ జరిపించేటప్పుడు చూడండి, మీరే గమనించండి, అసలు ప్రతీదానికి కూడా సూచన, సలహా మీ ద్వారా ప్రభుత్వానికి అందిస్తున్న ఈ మొత్తం బెంచీలలో ఉండే నాయకులంతా కూడా ప్రతిపక్ష నాయకులతో కూడా ఒక్కొక్కరూ, మొదలు పెడితే అందరూ మాట్లాడే వరకూ మేమంతా ఓపికగా వింటూ వస్తున్న సందర్భంలో మేము వెల్‌ఫేర్‌కు సంబంధించిన మంత్రులు అందరు కూడా సభలో హాజరు అయిన సందర్భంలో చాలా విచారకరంగా ఉంది. నా బాధను మీ ద్వారా వ్యక్తపరుస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ టి. సీతారాం:– కానీ ఈ సభలో మేము మాట్లాడుతున్నప్పుడు – అందుకు సంబంధించినటువంటి మంత్రుల బాధ్యతారాహిత్యాన్ని సహించకుండా – ఇంతనుంచి మంత్రులకు బాధ్యతలు అప్పగించి ప్రభుత్వం కూర్చోవడమేనా అని అడుగుతున్నాను.

శ్రీమతి జి. కుతూహలమ్మ:– అధ్యక్షా, సీతారాంగారు కూడా వెల్ఫేర్ అమాత్యులు పెరుంది. కాబట్టి ఆయన ఉన్నారు. ఆ వెల్ఫేర్‌లో అయన పేరు లేకపోతే అయన కూడా కూర్చొని ఉండేవారు కాదు అని నేను మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారు ఇప్పటిదాకా రైతు సమస్యమీద పోట్లాడి అలసి పోయారు. అందుకే ఈ సమస్య మర్చిపోయారు.

శ్రీమతి జి. కుతూహలమ్మ:– ఎస్.టి. రామారావుగారు వస్తున్నప్పుడు దానిని మరి వారి సభ్యులందరూ వస్తున్న దానికి ధన్యవాదాలు. గౌరవ రఘుమారెడ్డిగారు వీకర్ సెక్షన్స్ స్కీమ్స్‌కి మొసలి కన్నీరు కారిస్తే, మరి అందువల్ల అడిగాము. హౌదున ఎంత మంది, ఇపుడు ఎంత మంది వీకర్ సెక్షన్స్ మీద డిస్కషన్ జరిగేటప్పుడు లేరనే ఆవేదనతో చెబుతున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. భిక్షం:– నా నియోజకవర్గంలో కోయిలా అనే ప్రాంతం ఉంది. అక్కడ పిల్లల కోసం ఆశ్రమ పాఠశాల లక్షలు పెట్టి కేటాయించారు. అది అంతా కూలిపోయి ఉంటే, ఐ.టి.డి.ఎ.కి చేసాను. ఈ మధ్య కొంత రిపేరు చేసారు. అట్లాగే ఎస్సిరెడ్డిపల్లి ఉంది, ఉరగంపాడులో బాయిస్ హాస్టల్ కూలిపోయింది. దాదాపు కొన్ని హాస్టల్స్ పనికి రాకుండా హాస్టల్ చుట్టూ పందులు, కుక్కలూ తిరగడం అసభ్యంగా ఉండడం అలాగే హాస్టల్‌కు మంచినీరు లేకపోవడం, కరెంటు కానీ యింకా ఇతర సౌకర్యాలు లేక రిపేర్స్ లేక చాలా అవకతవకలుగా ఉన్నాయి. అట్లాగే మరి ఈ పేదవర్గంలో పదవ తరగతి వరకూ కొంత మంది మాత్రమే చదువుతున్నారు. మరి వారు పదవ తరగతి దాటి ముందుకు వెళ్లలేక పోతున్నారు. వీరి యొక్క ఆర్థిక ఇబ్బందికానీ లేక, ప్రభుత్వం నుండి సరయిన

ప్రోత్సాహం లభించకపోవడము జరుగుతూ ఉంది. వీరికి ఇచ్చే అలవెన్సులు ఏవయితే ఉన్నవో అవి మొక్కుబడిగా కాకుండా, విద్యార్థికి స్కూల్స్‌కి వెళ్లడానికి కానివ్వండి, తిన డానికి తిండి కానివ్వండి, దానికి కావలసిన అన్ని సౌకర్యాలు సక్రమంగా అందేట్లు చూసి వారికి ఏది అవసరమో, అది ఇవ్వాలి. అట్లాగే, మేము కోరుతూ ఉన్నాము. అలవెన్సులు 110, 120, 150, 200 కాకుండా బజారులో పెరుగుతున్న రేట్లకు అనుగుణంగా అలవెన్సులు పెరగాలని మేము కోరుతున్నాము. అట్లాగే వారికి ఇచ్చే అలవెన్సులు చాలా తక్కువగా ఉన్నాయి. అవన్నీ పెంచాలని ఈ మధ్యనే హౌస్ కమిటీలో చాలా వరకూ అన్ని హాస్టల్స్ తిరిగి చర్చించడం జరిగింది. ఈ మధ్యనే హౌస్ కమిటీలో చాలా వరకు అన్ని హాస్టళ్లు కూడా తిరిగి సెర్చ్ చేయడం జరిగింది. దాని ప్రకారముగా నిర్ణయించి చాలా సూచనలు చేశాము. వాటిని మంత్రివర్యులు పరిశీలించాలని కోరుతున్నాను. అవి గ్రామీణ ప్రాంతాలలో 40 మంది కనీసం ఉన్న చోట ఒక స్కూల్ ఏర్పాటు చేయాలని ఆ స్కూల్ విద్యార్థులకు టీచర్లు చదువు నేర్పే విధముగా చూడాలి. అట్లాగే ప్రయివేటు కాన్వెంట్లు ఉన్నాయి. నేటి వరకు బెస్టు అవేలబుల్ స్కీమ్స్ నేటివరకు మరి కాన్వెంటు స్కూల్స్‌లో కూడా ఈ బెస్టు అవేలబుల్ స్కీము ద్వారా తెలివిగల విద్యార్థులు అక్కడ అవకాశము ఉన్నట్లుగా ఎగ్జామినేషన్స్ నడిపించి తీసుకొని ఆ విద్యార్థులకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించే విధముగా చూడాలి. అట్లాగే ఐ.టి.ఐ. విద్యార్థులు కానివ్వండి డిగ్రీ చదువుకొనే విద్యా ర్థులు కానివ్వండి వాళ్ల అలవెన్సులు చాలా తక్కువగా ఉన్నాయి. వాటి గురించి కూడా మేము కమిటీలో చాలా సూచనలు చేశాము. అట్లాగే ఇప్పుడు వ్యవసాయానికి వచ్చే సరికి అధ్యక్షా, వ్యవసాయమ్మెతే మరి చెరువులు, కుంటలు అక్కడక్కడ చేపట్టారు. అధ్యక్షా, బావులు కూడా కొన్ని త్రవ్వించారు. ఐతే గ్రామీణ ప్రాంతాలలో బావులు దాదాపు 30, 40 శాతం సక్సెస్ అయినవి. మిగతావి గొయ్యలుగా ఉండిపోయాయి. ఐతే ఈ చెరువులు గుంటలు, గుంట తీస్తే దానికి తూము లేదు. ఏదో కట్టాము ఆ బిల్లులు ఇచ్చి సగము ఇచ్చి సగము ఇవ్వక ఇబ్బందులకు గురిచేస్తున్నారు. నేను తిరిగి చూశాను చాలా బావులు అదే పరిస్థితిలో ఉన్నాయి. గట్టిగా వరదలు వస్తే పూర్తిగా కొట్టుకు పోయే పరిస్థితి ఉంది. చాలా వరకు గండ్లు తెగిపోయి వున్నవి. అట్లా జరగకుండా సక్రమముగా వాటిని ఉపయోగించేట్లు పేద వర్గాలకు సహాయపడి అవసరమ్మెతే కొన్ని ఎక్కువ ఐనా బావులు త్రవ్వించాలి. బావులు కొన్ని త్రవ్వి వదిలి వేశారు. అయితే బావిలో నీరు ఎట్లా తీసుకోవాలి. ఆ రైతు ఏమి చేయాలి. కనీసం ఆయిల్ ఇంజన్ ఇవ్వాలి. లేకపోతే కరెంటు లైను వేయించాలి. లేదా 30 శాతము తీసుకొన్న వారికి కూడా ఆ నీటిని ఉపయోగించే పరిస్థితి లేకుండా ఉంది. ఇక రోడ్లు వేశారు నా నియోజకవర్గములో ఐతే బికనూరు కోయిలా వరకు 7, 8 సంవత్సరాల నుండి వస్తూనే ఉన్నారు. కల్వర్టులు కొట్టుకొని పోతున్నాయి. ఆ రోడ్డు పూర్తి కాలేదు అధ్యక్షా. ఇవి బినామీ పేర్లతో వారు అడుగున ఇసుక పోసి తారు వేస్తారు. వర్షం పడగానే అవి కొట్టుకుపోతున్నాయి. ఇట్లా సొమ్మంతా వృధా అయిపోతోంది. ఏది అయితే హరిజనులకు గిరిజనులకు వెనుకబడిన వర్గాల వాళ్లకు కేటాయించారో అది వాళ్లకు ఉపయోగపడడం లేదు. అట్లాగే రక్షిత మంచినీటి పథకం అక్కడక్కడ బోరులు వేయించారు. ఆ బోరులు సరిగ్గా పనిచేయడం లేదు. అనేక గిరిజన గ్రామాల్లో కూలీలు నీళ్ల కోసం కిలో మీటరు, రెండు కిలోమీటర్లు నెత్తిన మోసుకొని నీళ్లు తెచ్చుకొనే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యముగా ప్రజలకు లోన్స్ అందడం లేదు. అట్లాగే మన గవర్నమెంటు భూముల ఉన్నాయి చెట్లు పుట్టా లేనటువంటి భూములకు చెట్ల పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాను.

అట్లాగే గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది వృద్ధులు ఉన్నారు. మూడు నెలలు మాత్రమే వ్యవసాయ కూలీ దొరుకుతుంది. మిగతా టైము అంతా ఖాళీగా ఉంటున్నారు. వారికి కూలీ దొరకని సమయంలో ప్రభుత్వం వారికి జీవనాధారము కల్పించాలని, అట్లాగే గ్రామీణ ప్రాంతాల్లో ఏ పరిశ్రమ కూడా ప్రారంభించబడడం లేదు. ఒకవేళ ప్రారంభించినా అవేవో బినామీ బోగస్ దానితోటి ప్రారంభిస్తున్నారు. పేద వర్గాలకు కేటాయించిన పథకాలు ఉన్నాయి. డబ్బు వీరికి సక్రమముగా అందడం లేదు. అమలు జరిగితే బినామీ పేర్లతో డబ్బు దుర్వినియోగపరుస్తున్నారని చెపుతున్నాను అధ్యక్షా.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, ఈరోజు సోషల్ వెల్‌ఫేర్ ట్రైబల్ వెల్‌ఫేర్ ఉమెన్స్ వెల్‌ఫేర్ పద్దులను ప్రభుత్వపరంగా డిమాండులను అమోదిస్తూ నా హృదయ పూర్వక మైన మద్దతు తెలియజేస్తున్నాను. మీకు ఇచ్చే కొన్ని సమస్యలు గిరిజన సంక్షేమం, సాంఘీక సంక్షేమం గురించి మీ దృష్టికి కొన్ని విషయాలు తీసుకురావాలనుకొంటున్నాను అధ్యక్షా. ఇంతకు ముందు కొద్ది మంది పెద్దలు మాట్లాడినారు. వారు ట్రైబ్స్ ఏరియాలో ఉండేటటువంటి ట్రైబ్స్ ఏజన్సీ ఏరియా ట్రైబ్స్ యొక్క హక్కులను హరిస్తున్నారు అనే విషయం మీ దృష్టికి తెచ్చాను. కానీ అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇది మాత్రము వాస్తవము కాదు. ఎందుకంటే అధ్యక్షా, 1976కి ముందే రాయలసీమ ప్రాంతములో సర్కారు జిల్లా ప్రాంతములో ఉండేటటువంటి బంజారా కానివ్వండి. ఎరుకలు, లంబాడీ కానివ్వండి. యానాదులు కానివ్వండి స్వరాజ్యం వచ్చినప్పటి నుండి వీళ్ళు ట్రైబ్స్‌గానే ఉండేవారు కాని తెలంగాణాప్రాంతములో ఉండబడే ఈ తెగలు అప్పుడు డీనోటిఫైడ్‌గా ఉండె. అయితే వీళ్ళయొక్క స్థితిగతులు సామాజిక, ఆర్థిక పరిస్థితులను దృష్టిలోపెట్టుకొని కేంద్రప్రభుత్వం వారిని గిరిజనులతెగలో చేర్చడం జరిగింది. దాదాపు వీరు రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో ఎరుకలు, బంజారాలు, సుగాండలు 20 లక్షలకు పైగా ఉన్నారు. 1976వ సంవత్సరంలో వీళ్ళను షెడ్యూల్ తెగలలో చేర్పించడము జరిగింది. కానీ వీళ్ళకు ప్రత్యేకమైనటువంటి ఏ కార్యక్రమం అభివృద్ధి కార్యక్రమం రోడ్లు వేయడం కానివ్వండి, మంచినీటి సరఫరా కానివ్వండి, ట్రైబల్ వెల్ఫేరు ద్వారా కానివ్వండి, జరిగే కార్యక్రమాలు ఏమాత్రం ఈ రోజు వరకు తీసుకోలేదు. ఇది ప్రభుత్వం గుర్తించవలసిన విషయం. ప్రత్యేకముగా ప్రభుత్వం ప్లెయిన్ ఏరియాలో ఉండే వాళ్ళకు 20 లక్షలకు పైగా పెంచలేదు. సుగాలీలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించవలసిన అవసరం ఉంది. కేటాయించలేదు అనడానికి నిదర్శనం ఉంది. ప్రభుత్వం ఇచ్చిన ఈ డిమాండులో మనము చూడవచ్చు. మొత్తం 125 కోట్ల 56 లక్షల రూపాయలు గిరిజన సంక్షేమం ఉప ప్రణాళిక ద్వారా 30 కోట్ల 36 లక్షలు దాదాపు 157 కోట్ల రూపాయలు ఈ రోజు మనము ఆమోదించాము. అందులో రోడ్లకి కేటాయించిన 1979 లక్షలలో ప్లెయిన్ ఏరియాకు కేటాయించలేదు. కనీసం ఒక లక్ష రూపాయలు కూడా కేటాయించలేదు. అదే విధముగా డ్రింకింగ్ వాటర్‌కి 6 కోట్ల 23 లక్షలు కేటాయించారు కాని అందులో రూపాయి కూడా ప్లెయిన్ ఏరియాలకు కేటాయించలేదు. ఈ విధంగా మొత్తం 156 కోట్లలో ఒకటి మాడా ప్రాంతాలలో ఉండేటటువంటి 41 పాకెట్స్ మాత్రమే 265 లక్షలు కేటాయించారు. అదే విధముగా డిస్పర్స్ సెటిల్ అన్నదానికి 137 లక్షలు కేటాయించారు. ఇకపోతే 516 హాస్టళ్లలో ప్లాన్ పిరియడ్‌లో 150 వరకు ఉండవచ్చు. దీనికి కేటాయించబడే అటువంటి డబ్బు స్కాలర్‌షిప్. ఇది దాదాపు మొత్తం సుమారు 10, 12 కోట్ల రూపాయలు ప్లాన్

ఏరియాలో ఉండే మొత్తం జనాభాలో 60 శాతము ఉండబడేటటువంటి ట్రైబల్సుకు కేటాయించబడే డబ్బు కాని దీనిని మీరు కనుక మానినట్లయితే ఏవిధంగా పెనయిన్ ఏరియాలో ఉండబడేటటువంటి ట్రైబల్సు ఏజన్సీ ఏరియాలో ఉండబడే ట్రైబల్సు యొక్క హక్కులను హరించివేస్తున్నారు· నాకు బోధపడడంలేదు· అదేవిధంగా ఏజన్సీ ఏరియాలో ఉండబడే లంబాడా, ఎరుకల మరి రాజ్యాంగ బద్ధంగా యిచ్చే హక్కు భారత పౌరుడు· భారతదేశంలో ఏమూలకు, ఏ ప్రాంతంలో, ఎక్కడైనా నివసించవచ్చు· మన రాజ్యాంగం ట్రైబల్సును గుర్తించింది కాబట్టి ఏదన్నా కార్యక్రమం ప్రారంభిస్తే దానిని త్వరగా తీసుకొని తద్వారా లాభం చెందేటటువంటి మరి వాళ్ళు ఎవేకినింగ్ వాళ్ళలో ఉండవచ్చు· మరి పెద్ద చేప చిన్న చేపను మింగుతుంది అనడంలో మాత్రం సమంజసం కాదని నా అభిప్రాయం· ఇప్పటికి ప్రభుత్వాన్ని కోరుతున్నాను· దయచేసి మీరు పెనయిన్ ఏరియాలో దాదాపు 60 శాతం ట్రైబల్సు పెనయిన్ ఏరియాలో ఉన్నారు· వాళ్ళ కొరకు మీరు ఏ కార్యక్రమం తీసుకొంటారు· వాళ్ళ కొరకు మీరు రోడ్లకు నిధులు కేటాయిస్తున్నారా· అదే విధంగా వాళ్ళకు మంచినీటికి ఏమి యిస్తున్నారు· అదేవిధంగా రెసిడెన్షియల్ స్కూలు ఏదైనా యిస్తారా ఒక ఆశ్రమ స్కూలు అయినా యిస్తారా· ఒక ఐ·టి·ఐ· అయినా యిస్తారా, లేకపోతే ఒక పాలిటెక్నిక్ అయినా యిస్తారా, ఇవి అన్నీ మంత్రిగారు సమాధానం చెప్పినప్పుడు చెప్పాలి అని నేను గట్టిగా డిమాండ్ చేస్తున్నాను· 25 లక్షల జనాభా తరపున డిమాండు చేస్తున్నాను· నేను అనుకొంటా పెనయిన్ ఏరియాలో ఉండబడేటటువంటి గౌరవనీయులైన శాసన సభ్యులకు ఈ సమస్య తెలుసు· తప్పనిసరిగా ఈ ప్రభుత్వం సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది· ఇకపోతే విద్య విషయంలో బెస్టు ఎవైలబుల్ స్కీమ్ ఉంది· దాదాపు 4,300 మందికి ఈ స్కీమ్ క్రింద తీసుకోవడం జరిగింది· ఈ సంవత్సరం 230 మందిని తీసుకొన్నారు· గతంలో చదివేటటువంటి పిల్లలకు సంవత్సరానికి 2,500 రూపాయలు యిస్తున్నారు· ఈ 230 మంది 1991 నుంచి చదివే పిల్లలకు మాత్రం 5 వేల రూపాయలు యిస్తున్నారు· ఈ తారతమ్యం మంచిది కాదు· మొత్తం పిల్లలకు అయా పాఠశాలలో మిగతా పిల్లలతోబాటు ఏది అయితే ఖర్చు అవుతుందో, అది అంతా ప్రభుత్వం భరించాలని నేను కోరుతున్నాను· మేము విశాఖపట్టణం, పాడేరు, రంపచోడవరం, భద్రాచలం అక్కడ కేటాయించే డబ్బు ఏవిధంగా ఖర్చుచేస్తున్నారు అంటే మెనేజ్ ఇరిగేషన్ క్రింద అంతర్జాతీయంగా వచ్చేటటువంటి డబ్బులో చెక్‌డామ్స్, ట్యాంక్సు కానీయండి అవి అన్నీ కూడా సక్రమంగా నిర్మాణం జరిగేటట్లు ఖచ్చితంగా అక్కడ చిత్తశుద్ధితో అధికారులు పనిచేస్తే కానీ వాళ్ళు అక్కడున్నటువంటి ట్రైబల్సు అభివృద్ధి చెందే అవకాశం లేదు· ఎన్నో వేల కోట్ల రూపాయలు కేటాయించిన నిరుపయోగంగా ఉన్నాయి· వ్యవసాయం గురించి చెబుతున్నాను· పాడేరు ఏరియాలో ఉన్నటువంటి ట్రైబల్సు కనుక మాస్తే అక్కడ వ్యవసాయం గురించి ట్రైబల్సుకు ఏమాత్రం తెలియదు· అసలు ఏవిధంగా నాటు వేస్తారో తెలియదు· ఏ మందులు వేస్తారో తెలియదు· అసలు పంట ఎంత పండుతుందో తెలియదు· సెలయేళ్ళు ప్రవహిస్తూ ఉంటాయి· ఆ నీటిని మాత్రం సద్వినియోగపరచుకోవాలి· కాబట్టి చిత్తశుద్ధి ట్రైబల్సు మీద ప్రేమ ఉన్నటువంటి అధికారులను వేసి పనిచేస్తే పని జరుగుతుంది· అదే విధంగా రిమోట్ ఏరియా డెవలప్‌మెంటు కొరకు శ్రీ చెన్నారెడ్డిగారు ఉన్నప్పుడు ఆ పథకం ఉంటే మరి యిప్పుడు మేము పోయినప్పుడు రిమోట్ ఏరియాలో ఆ పథకమే ఉన్నట్లు మా దృష్టికి రాలేదు· రిమోట్ ఏరియాల్లో చాలా అవసరం· రోడ్డు లేక వస్తువులు లేక బయట

ప్రపంచముతో సంబంధం లేక యివి దగ్గరకు రావలసి ఉంది॥ రిమోట్ ఏరియా డెవలప్ మెంటు కార్యక్రమమని చెప్పి కార్యక్రమాలకు నిధులు కేటాయించవలసిన అవసరం ఉంది॥ ఇప్పుడు ప్రభుత్వపరంగా మాష్టర్ ప్లాన్ క్రింద 417 కోట్ల రూపాయలు యిచ్చి 10, 15 సంవత్సరాల లోపల ఖర్చు పెట్టాలని ఒక ప్రణాళిక మొదలు పెట్టారు॥ దానికి కేటాయించే డబ్బు మాత్రం ఈ సంవత్సరం 40 లక్షల రూపాయలు, 160 లక్షల రూపాయలు కేంద్రం యిస్తుంది అన్నారు॥ ఇస్తే మంచిదే కాని 417 కోట్ల రూపాయల్లో 2 కోట్ల రూపాయలు యిస్తే ఏవిధంగా అభివృద్ధి జరుగుతుంది॥ 417 కోట్ల రూపాయల్లో ప్లెయిన్ ఏరియా ట్రైబల్సు మాత్రం 417 కోట్ల రూపాయలు కేటాయించడంలో అది మీరు దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది॥ విద్యుచ్ఛక్తి విషయంలో ఈ రోజు బోర్డుకు పోయి అడిగినాను॥ సి ఫారం ట్రైబల్సు ఎన్ని పెండింగు ఉన్నాయి అంటే రాష్ట్రం మొత్తంలో 683 ఉన్నాయి అన్నారు॥ చాలా పిచిత్రం వేస్తుంది॥ నా నియోజకవర్గంలో ఎస్॥టి॥సి॥ ఫారం విద్యుచ్ఛక్తి కనెక్షన్ లేక ఉదాహరణకు చెబుతున్నాను॥ 5 వేల సి ఫారం పెండింగ్లో ఉన్నాయి॥ కాని బోర్డు వారి దగ్గర ఆధారం మాత్రం 683 సి ఫారం ఇది చాలా అన్యాయం॥ పీళ్ల ఏజన్సీ ఏరియాలో ఉన్న ట్రైబల్సుని ట్రైబ్సుగా లెక్కపెడుతున్నారు॥ ప్లెయిన్ ఏరియాలో ఉన్న ట్రైబ్సునని వాళ్లు ట్రైబ్సుగా చూడడంలేదు॥ కాబట్టి ప్లెయిన్ ఏరియాలో ఉండబడేటటువంటి ట్రైబ్సు అందరికీ విద్యుచ్ఛక్తి కనెక్షన్ యివ్వవలసిన అవసరం ఉంది॥ వాళ్ల సి ఫారమ్ అన్ని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది॥ ముఖ్యంగా కి॥సి॥సి॥ కార్యక్రమాలు మన ప్రభుత్వం దళారులను తొలగించి తద్వారా వారిని పైకి తీసుకొని రావాలనే ఉద్దేశ్యంతో స్థాపించాము కాని ఈ జోకే దగ్గర కాని, కొనే దగ్గర కాని ప్రొక్యూర్మెంటు డి॥ఆర్॥ డిపోవద్ద ఉన్నటువంటి అధికారులు మాత్రం మధ్యదళారుల మాదిరిగా ప్రవర్తిస్తున్నారు॥ వాళ్లలో ఏవిధమైన మార్పు రాకపోతే మన ట్రైబల్సు యొక్క ఉత్పత్తులకు సరైన రేటు వచ్చే పరిస్థితి లేదు॥

శ్రీ గుమ్మడి నరసయ్య (ఎల్లందు):- అధ్యక్షా, ఈ ట్రైబల్ వెల్ఫేర్ డిమాండును చూసినప్పుడు మరి అన్నీ ఉండి అల్లుడు నోట్లో శనిలాగా, మేడిపండులాగా ఉండి పొట్ట విప్పేటప్పటికి అన్నీ పురుగులు ఉండేట్టుగా ఉంది॥ ఎందుకంటే, యిప్పటి దాకా ట్రైబల్సు కోసం చెబుతున్నటువంటి ప్రభుత్వాలు మరి అధికారులు అందరు కూడా ప్రభుత్వం తరఫున గాని మరి వాళ్లు చేసిన వాగ్దానాల విషయంలో కాని ఏమేరకు శ్రద్ధ తీసుకొన్నారు॥ ఏ మేరకు ఆ ట్రైబల్ ప్రజలకు న్యాయం చేకూర్చారు అనే దానికి వస్తే మొత్తంగా చూసినప్పుడు చాలా పెద్ద ఎత్తున నష్టం జరుగుతున్నది॥ మారుమూల ప్రాంతాల్లో ఏమి జరుగుతుందో తెలుసుకోవాలనేటటువంటి వెనుకబడినతనం తోటి ఉన్నటువంటి ఆ ప్రజలను ఆదుకోవడంలో గవర్నమెంటు చాలా విఫలం అవుతున్నది అని గుర్తు చేస్తున్నాను॥ ఈనాడున్నటువంటి పరిస్థితులకు అనుగుణంగా ఈ డిమాండు లేదనేది మీ ద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను॥ ఎందుకంటే ఈనాడు గిరిజనులు ఎదుర్కొంటున్నటువంటి పరిస్థితులు, వారికున్నటువంటి సమస్యలు తీర్చేదిగా లేదు॥ ఈనాడు గిరిజన ప్రాంతాలకు పోవాలంటే రహదారులు లేవు॥ వారి దగ్గర అన్ని వనరులు ఉండి కూడా వాటిని వినియోగించుకొనుటకు సరైన కోఆపరేషను లేకపోవడం వల్ల, ఇతర కారణాలవల్ల గిరిజనులు వెనుకబడి ఉన్నారు॥ వారి దగ్గర నీటి వసతులు అత్యధికంగా ఉంటాయి॥ వారి దగ్గర చెరువులు వేయాలని అన్నా, వారికి వ్యవసాయాభివృద్ధి చేయాలని అన్నా, బావులు త్రవ్వించాలని అన్నా, గొట్టపు బావులు

వేయించాలని అన్నా అక్కడికి పోయి వారి పరిస్థితులను పరిశీలించి ఆదుకునే నాధుడు లేక వారు వెనుకబడి ఉన్నారు· వారికి పక్కా గృహాలకు కేటాయించినటువంటి నిధులు ఎంత అని చూస్తే గవర్నమెంటు ఇంటికి 8 వేలు ఇస్తున్నది· అది చాలక మళ్ళీ 5, 6 వేల రూపాయలు బెనీఫిషరీ ఖర్చు చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది· వాటిని పెట్టుకోలేని వాడు ఆ గృహం కట్టుకోలేని పరిస్థితి ఉంది· అందువల్ల నేను మీద్వారా ప్రభుత్వానికి ఒక విషయం తెలియజేస్తున్నాను· అందుచేత ఆ 8 వేల రూపాయలను 15 వేల రూపాయలుగా చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను· అట్లాగే జీవనధార బావులకు సంబంధించినటువంటి విషయం మనవిచేస్తాను· ఒక బావికి ముగ్గురు రైతుల పేరుతో 20 వేల రూపాయలు ఇస్తున్నారు· ఆ 20 వేల రూపాయలతో 20 అడుగుల లోతు తీయగలుగుతున్నారు· తరువాత త్రవ్వడానికి డబ్బు ఉండటం లేదు· ప్రభుత్వం ఇచ్చే డబ్బు సరిపోవడం లేదు· ఆ 20 అడుగులు త్రవ్వడం వల్ల నీరు పడటం లేదు· నీరులేక అవి తేస్తు అయిపోతున్నాయి· ఆ రైతులు తెల్లబోయి ప్రభుత్వం వైపు ఎదురు చూస్తున్నటువంటి పరిస్థితి ఈనాడు ఉంది· ఆ జీవనాధార బావులలో పుష్కలంగా నీరుపడి రైతులకు ఉపయోగపడేట్లు ఉండాలంటే ఒక బావికి 50 వేల రూపాయలు కేటాయించాలి· ఆ విధంగా కేటాయిస్తే తప్ప ఆ రైతులకు న్యాయం చేసినవారం కాము, వారికి నీరు ఇచ్చిన వారం కాము·

ఈ గిరిజన ప్రాంతాలలో ఎక్కడైనా హాస్పిటల్సు ఉన్నాయా? ఉన్నచోట డాక్టర్సు ఉంటున్నారా అనే పరిస్థితులు ఎవరైనా గమనిస్తున్నారా? మండలాలు చేసే అక్కడ ఎమ్·డి·ఓ·లు, ఎమ్·ఆర్·ఓ·లు ఉంటారు· వారికి పరిపాలన అందుబాటులో ఉంటుంది అనే ఉద్దేశంతో చేయడం జరిగింది· ఇది చాలా సమంజసమైనది· కాని అధికారులు అక్కడ ఉండి సక్రమంగా నిర్వహించలేకపోవడంవల్ల ఆ మారుమూల ప్రాంతాలలో ఉన్నటువంటి గిరిజన ప్రజలకు అన్యాయం ఎదురవుతున్నది· ఈ అన్యాయం నుంచి రక్షించడం కోసం తగిన చర్యలు తీసుకొనడానికి ఈ డిమాండులో ఏమీ లేదు· పోయిన సంవత్సరం విష జ్వరాలు వచ్చి 200 మంది చనిపోయారు· ఆ విష జ్వరాలు వచ్చినప్పుడు మేము కలెక్టరు గారికి, ఐ·టి·డి·ఎ· ఆఫీసరు పి·ఓ· గారికి ఫోను చేసి చెబితే వారు క్రింత వరకు సహకారం అందజేసారు కాని మిగిలిన వారందరికీ సహాయ సహకారాలు అందజేయలేక పోయారు· గిరిజన రైతులకు, గిరిజన రైతు కూలీలకు సబ్సిడీ లోన్సు విషయానికి వస్తే ఆ డబ్బు ఆఫీసర్సు పర్సంటేజీల క్రింద పంచుకొనడానికి సరిపోతున్నది· కాని వారికి అందడం లేదని మనవిచేస్తున్నాను· దానిమీద సక్రమమైన చర్య తీసుకోకపోతే, సరైన దృష్టితో చూడకపోతే గిరిజనులకు చాలా అన్యాయం జరిగిపోతుందని మనవిచేస్తున్నాను· వృద్ధాప్యపు పెన్షను గురించి ఒక విషయం మనవిచేస్తాను· ఈ వృద్ధాప్యపు పెన్షన్సు ఎవరికి ఇస్తున్నారో, ఏమి చేస్తున్నారో తెలియదు· గిరిజనులలో ఎంతో మంది వృద్ధులు ఉన్నారు· వారు మారుమూల ప్రాంతాలలో ఎక్కడెక్కడ ఉన్నారు, ఏమిటని వారి గురించి పట్టించుకునే వారు లేరు· అక్కడున్నటువంటి అధికారులు ఈ విషయంలో చాలా నిర్లక్ష్యం వహిస్తున్నారు· ఆ నిర్లక్ష్యంవల్ల గిరిజన ప్రజలకు అన్యాయం జరుగుతున్నది· ఆ నిర్లక్ష్య వైఖరి నుండి వారికి సహకారం అందించే పద్ధతులలో ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను·

ఇప్పుడు రిమోట్ ఏరియా డెవలప్‌మెంటు కోసం కేటాయించిన డబ్బు ఎక్కడ ఖర్చు చేస్తున్నారని చూస్తే నా నియోజకవర్గ పరిధిలో కాని, మా జిల్లాలో కాని, గిరిజనులకు

సంబంధించినటువంటి డెవలప్‌మెంటు ఏమీ జరగడం లేదు॥ ఆ గిరిజన గ్రామాలకు కరంటు తీసుకొని పోవాలంటే ఫారెస్టు ఆబ్జక్షను, ఆ గిరిజన గ్రామాలకు రోడ్డు తీసుకొని పోవాలంటే ఫారెస్టు ఆబ్జక్షను॥ ఇవన్నీ మంత్రులు వచ్చినప్పుడు, అధికారులు వచ్చినప్పుడు మేము చెబుతూ ఉంటాము॥ కలెక్టరుగారు, పి॥ఓ॥గారు ఏమంటారంటే, మీరు అసెంబ్లీలో మాట్లాడాలి వాటి గురించి, మీరు అసెంబ్లీలో మాట్లాడి అవి శాంక్షను చేయించుకొని పట్టుకొని రావాలి అంటారు॥ ఇక్కడకు వస్తే బడ్జెటు ప్రకటించి, బడ్జెటు పుస్తకాలు మాకు ఇస్తున్నారు॥ డెవలప్‌మెంటుకు డబ్బులు కేటాయిస్తే అవి మాకు అందడం లేదు॥ మా ఏరియా కాని, మా గిరిజన ప్రాంతం కాని డెవలప్ కావడం లేదు॥ ఈ గిరిజన ప్రాంతం డెవలప్‌మెంటు కోసం సక్రమమైన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను॥

ఆశ్రమ పాఠశాలల గురించి ఒక మాట మనవిచేస్తాను॥ ఆశ్రమ పాఠశాలలను మెరుగు పరచవలసిన అవసరం, వాటి సమస్యలను పరిష్కరించవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను॥ మా జిల్లాలో కొన్ని ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి॥ అక్కడున్నటువంటి పిల్లలకు సరైన వైద్య సదుపాయం జ్వరాలు, కడుపు నొప్పులు వచ్చి ఇళ్లలోని ఉంటున్నారు॥ ఏమిటి, మీరు ఇంటికి ఎందుకు వచ్చారు, ఆశ్రమ పాఠశాలలోని వైద్య సదుపాయం ఉంటుంది కదా అని అడిగితే మాకు అక్కడ వైద్యం లేదు, డాక్టర్సు లేరు, మేము అక్కడ ఉంటే మా సార్‌లు ఇంటికి పోయి డాక్టర్సుకు చూపించుకోమని పంపిస్తున్నారు అనే పరిస్థితి ఉంది॥ అందుచేత ఆ ఆశ్రమ పాఠశాలలోని వైద్య సౌకర్యం సక్రమంగా జరిగేట్లు చూడవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను॥ ఇంకా కొత్తగా ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని కూడా మనవిచేస్తున్నాను॥ ఇప్పుడు ఆశ్రమ పాఠశాలల్లోని ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించి వాటిని మెరుగుపరచవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను॥ అట్లాగే గిరిజనుల కోసం కేటాయించిన డబ్బులు గిరిజనులకు అందకుండా పోతున్నాయి॥

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇక చాలు కూర్చోండి॥ ఇంకా ఆరుగురు సభ్యులు మాట్లాడాలని కుతూహలంతో ఉన్నారు॥ ఇప్పటికే 6-40 గంటలు అయింది॥ మంత్రులు సమాధానాలు చెప్పాలి॥ కట్ మోషన్సు ఉన్నాయి॥ చాలా టైము తీసుకొంటుంది॥ అందుచేత నరసయ్యగారూ కూర్చోండి॥

డాక్టరు టి॥ వెంకయ్య (తాడికొండ):- అధ్యక్షా, సాంఘిక సంక్షేమ మంత్రిజీ గారు ప్రవేశపెట్టినటువంటి ఈ డిమాండును హృదయపూర్వకంగా సమర్థిస్తున్నారు॥ సభ్యులు చెప్పినటువంటి విషయాలు తిరిగి చెప్పకుండా నేను కొత్తగా 2, 3 విషయాలు చెబుతాను॥ గతంలో లిమిటెడ్ రిక్రూట్‌మెంటు క్రింద టి॥ఓ॥ఎంఎస్॥నెం॥ 234ను గవర్నమెంటు విడుదల చేసింది॥ అంబేద్కర్ సెంటినరీ సందర్భంగా ఆ టి॥ఓ॥ క్రింద బ్యాక్‌లాగ్ ఉద్యోగాలన్నింటినీ ఫిలప్‌చేసి - ఎక్కడైనా అధికారులు నిర్లక్ష్యం చేస్తే వారిని వెంటనే శిక్షించడమో లేక అభిశంసించడమో చేయకపోతే ఈ బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు పూర్తి కావని మనవిచేస్తున్నాను॥ కనుక రూల్ ఆఫ్ రిజర్వేషనును అమలు చేయాలంటే టి॥ఓ॥ 234ను పక్కగా అమలు చేయాలని కోరుతున్నాను॥ నిన్న, మొన్న చేమకుర్తిలో జరిగినటువంటి ఎట్రాసిటీస్ మీద ప్రతిపక్షంలో ఉన్నటువంటి వారు కాని ఇతరులు కాని చేసినటువంటి

విమర్శలను సహృదయంతో స్వీకరించి మా ప్రభుత్వం ఎంక్వయిరీ చేయడానికి ఆదేశాలు జారీచేసింది. ఈ సందర్భంలో ప్రభుత్వాన్ని హర్షిస్తున్నాను. ఇంతకు ముందు సందర్భాలలో ఒక హరిజన శాసన సభ్యుడిని ఒక అగ్రవర్ణ శాసనసభ్యుడు కొడితే దిక్కు లేకుండా పోయినటువంటి పరిస్థితి ఆనాడు ఉన్నటువంటి ప్రభుత్వంలో జరిగింది. ఆ సందర్భంలో ఆ శాసనసభ్యుడు బెట్టకు రావడం జరిగింది. అటువంటప్పుడు వారిని మీరు ఏవిధంగా శిక్షించారని ప్రధాన ప్రతిపక్ష నాయకులను అడుగుతున్నాను. బెట్ట జరిగినటువంటి ఎట్రాసిటీస్ గురించి మీరు మాట్లాడేప్పుడు శాసనసభలోనే హరిజన శాసనసభ్యుడిని కొట్టిన సందర్భంలో వారిమీద ఏమి చర్య తీసుకున్నారు ఆనాటి ప్రభుత్వం? పోతే – కారంచేడులో ట్రాక్టర్లు పెట్టి హరిజనులను తొక్కించినప్పుడు, ఆనాడు జరిగినటువంటి హింసాకాండ మీద తగినటువంటి చర్య తీసుకోకుండా ఈనాడు ప్రతిపక్షంలో ఉండి గొడవ చేస్తున్నారు. ఆనాడు
6.40 వానిమీద ఏమి చర్య తీసుకున్నారని ప్రశ్నిస్తున్నాను. ఈనాడు ఆ కేసులు ఎక్కడ
సా. ఉన్నాయనేటటువంటి ఆలోచన కూడా చేయవలసిన అవసరం ఉంది. ఎట్రాసిటీస్ గురించి కోర్టులు ఏర్పాటు చేశారు. గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు ఎట్రాసిటీస్ కేసులకు సంబంధించి గుంటూరు రావలసిందే. దీనివలన చాలా కేసులు డెల్యూట్ అవుతున్నాయి. సాక్ష్యులు రాకపోవడం వలన చాలా కేసులు పోతున్నాయి. ప్రతి జిల్లాకు ప్రత్యేకంగా ఒక్కొక్క కోర్టును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వము వారు హాస్టల్సు నడుపుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో కొన్ని పరిస్థితులలో అక్కడ హాస్టల్సు పెట్టలేమనీ అనుకున్నప్పుడు పూర్వము లాగ ప్రయివేటు హాస్టల్సు నడపడానికి పూర్వము లాగ అనుమతి యిచ్చి హరిజనులను, హరిజన లీడర్సును ఎంకరేజ్ చేయాలని, సెకండ్ గ్రేడు లీడర్సుగా ఎంకరేజ్ చేయాలని నేను ప్రత్యేకించి ప్రభుత్వాన్ని కోరుతున్నాను. There is one land purchasing scheme. ప్రతి హరిజనుడికి, గిరిజనుడికి ఒక ఎకరము భూమి కొని యివ్వాలని ప్రభుత్వము వారు ఒక స్కీము తయారు చేసినారు. స్కీము ఉన్నది. పొసీజరు ఎడాప్ట్ చేసినారా – అంటే యిచ్చిన పాపాన పోలేదు. రిజర్వు బ్యాంకు నుంచి క్లారిఫికేషను రావాలని అంటున్నారు. ఆ విధముగా ఆ స్కీము అమలు కావడం లేదని, లాండు ఎవరికి యివ్వడం లేదని, దీని విషయంలో మంత్రిగారు తమ సమాధానంలో తప్పకుండా చెప్పాలని కోరుతున్నాను. ఈ స్కీమును వెంటనే అమలు చేయాలని కోరుతున్నాను. ఎక్సైజు మినిస్టరుగారు తప్పకుండా వినాలి. హరిజనవాడలలో సారాయి, కల్లు, బ్రాందీ షాపు పెడుతున్నారు. వారు పావలా, బేడో సంపాదించుకుని ఈ త్యాగుడుకు ఖర్చు పెట్టడం జరుగుతున్నది. సాంఘిక సంక్షేమ శాఖ వారు ఆ హరిజన కాలనీలలో ఈ షాప్స్ పెట్టకుండా చూడాలని, ఏ గ్రామం మధ్యలోనో, లేకపోతే హరిజన వాడలకు దూరముగానో ఈ షాప్స్ పెట్టాలని, హరిజనవాడలలో సారాయి, కల్లు, బ్రాందీ షాపు పెట్టకుండా నిషేధించాలని కోరుతున్నాను. యిండ్ల స్థలాల పర్చేజింగు గురించి మండలానికి రెండు గ్రామాలు యిస్తున్నారు. దీని గురించి 36 కోట్ల రూపాయలు కేటాయించినారు. కాని ఆ సొమ్ము ఖర్చు పెట్టడం లేదు. 35 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే దానికి శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. కాలనీలకు లాండు ఎక్వైర్ చేస్తున్నారు. వీటి ఎప్రోచ్ రోడ్ల విషయంలో పర్మిషను రావడం లేదు. వీటి విషయంలో కలెక్టర్సుకు అధికారాలు లేవు. ఎప్రోచ్ రోడ్సు విషయంలో కలెక్టర్సుకు పర్మిషను యివ్వాలని కోరుతున్నాను. ప్రతి మనిషి పుట్టిన తరువాత చావక మానడు. కాని హరిజన స్మశానాలు కొరత అయినవి. పోయిన వారిని డొంకలలోను, గట్ల మీద పాతి పెడుతున్నారు. కాబట్టి ప్రతి హరిజనవాడకు

ఒక స్మశాన స్థలాన్ని పర్చేజ్ చేసి ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఎస్సీ రోడ్డు వేయించాలని, వీటి విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను॥ ప్రభుత్వ హాస్టల్సు బాగా నడుపుతున్నారు॥ రెసిడెన్షియల్ స్కూల్సు ప్రవేశపెట్టినారు॥ ప్రభుత్వము వారు రెసిడెన్షియల్ హాస్టల్సు స్థాపించుతున్నారు॥ వాటిని నడిపే తీరు చూసినట్లయితే విద్యార్థులను అర్థన్సులాగ ఉన్నారు॥ హాస్టలు వార్డెన్స్ ఆ హాస్టల్సు ఉన్నటువంటి విద్యార్థులపట్ల సరియైన సూపర్విజను చేయకపోతే సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్సు, హాస్టల్సు నిరర్థకము కాబట్టి వాటిపట్ల శ్రద్ధ తీసుకోవాలని కోరుతూ ఈ అవకాశం యిచ్చినందులకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను॥

డాక్టర్ పి॥ శంకరరావు (షాద్‌నగర్):- సోషల్ వెల్ఫేరు మినిస్టరుగారు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను బలపరుస్తున్నాను॥ సోషల్ వెల్ఫేరు, ట్రైబల్ వెల్ఫేరుకు, వుమెన్ వెల్ఫేరుకు, మొత్తం 463 కోట్ల రూపాయలు కేటాయించారు॥ యిది మొత్తం భారతదేశం లోనే హ్యాయస్ట బడ్జెట్॥ తెలుగుదేశం ప్రభుత్వం వెల్ఫేరు పోగ్రామ్సుకు ఖర్చుపెట్టిన దానికన్నా ఎంతో ఎక్కువ బడ్జెట్ యిది॥ తెలంగాణాలో ఎస్॥సి॥ పాప్యులేషను 42 పర్సంటు ఉంది॥ కేవలం 36 పర్సంటు ఫండ్సు మాత్రమే ఖర్చు పెడుతున్నారు॥ ఎస్॥టి॥ పాప్యులేషను చూస్తే మొత్తం రాష్ట్రంలో 52 పర్సంటు ఉంటే - 45 పర్సంటు ఫండ్సు మాత్రమే ఖర్చు పెడుతున్నారు॥ మహారాష్ట్రలో డిస్ట్రిక్ట్‌వైజు రిజర్వేషను ఫాలో అవుతారు॥ ఎస్॥టి॥ పాప్యులేషను, ఎస్॥సి॥ పాప్యులేషను డిస్ట్రిక్ట్‌లో పరిగణనలోనికి తీసుకుని ఉద్యోగావకాశాలు ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్సులో ఎడ్మిషన్సు కలగచేస్తారు॥ అదేవిధముగా మన ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా ఆ విధముగా రిజర్వేషను ఫాలో అయితే బాగుంటుంది॥ ఎస్॥సి॥లకు, ఎస్॥టి॥లకు యివ్వలసిన ఉద్యోగాలు మన రాష్ట్రములో 10 వేల వరకు బ్యాక్‌లాగ్ ఉంది కాబట్టి వెంటనే రూల్ ఆఫ్ రిజర్వేషను అమలు చేసి ఆ పదివేల ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను॥

శ్రీ ఎ॥ వీరప్ప (నల్గమడ):- .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వీరప్పగారు మీకు క్లారిఫికేషన్సు సమయంలో అవకాశం యిస్తాను॥

శ్రీ ఎ॥ వీరప్ప:- మేము రోజూ జరిగే డిబేట్స్‌లో పార్టిసిపేట్ చేయడం లేదు॥ ఈ డిమాండ్సు చాలా ముఖ్యమైన డిమాండ్సు॥ మీరు మాకు ఈ డిమాండ్సు మీద మాట్లాడ డానికి అవకాశం యివ్వకపోవడం అనేది ఎంతమాత్రం బాగాలేదు.....

Mr. Deputy Speaker:- I am striving like anything to give maximum opportunity to you.

శ్రీ ఎ॥ వీరప్ప:- అధ్యక్షా, ఈ నాలుగు డిమాండ్సు పెట్టినా - ఈ నాలుగు డిమాండ్సు రాష్ట్రములో 80 పర్సంటు జనాభాకు సంబంధించినటువంటి బడ్జెటు యిది॥ ఈ నాలుగు డిమాండ్సుకు యింకా ఎక్కువ బడ్జెట్ కేటాయించాలి॥ వీటికి కేటాయించిన డబ్బు చాలా తక్కువ అని మనవిచేస్తున్నాను॥ ప్లాజెక్టులు అంటే నాలుగు వేల కోట్ల రూపాయ లైనా కేటాయింపుతారు॥ దీనివలన 10 వేల ఎకరాలు సాగు అయితే లక్షల రూపాయలు

వచ్చే వారికి వస్తాయి. బడుగు వర్గాలకు ఖర్చు పెట్టే విషయంలో జనాభా ప్రాతిపదికగా తీసుకోవాలి. జనాభా ప్రకారం డిస్ట్రిబ్యూట్ చేయాలి బడ్జెట్. సెంట్రల్ గవర్నమెంటు యిచ్చేది జనాభా లెక్క ప్రకారం డబ్బు యిస్తుంది. బడ్జెట్ కూడా జనాభా ప్రాతిపదిక మీద యివ్వాలి. ఒకళ్ళు అడుక్కునేది కాదు. బడ్జెట్ తయారు చేసినప్పుడు ఇన్‌ఫ్లేషను లెక్కలోకి తీసుకున్నారా? జనాభా పెరుగుదలను లెక్కలోకి తీసుకున్నారా? కాని మీరు ఇన్‌ఫ్లేషను, జనాభాను లెక్కలోకి తీసుకోలేదు. నామమాత్రంగా వారికి సొమ్ము కేటాయించారు. దేశ
6.50 సా. మంటే మట్టికాదోయ్, దేశమంటే మనుష్యులోయ్ అని గురజాడ అన్నారు. యిది మొత్తం జనాభాను దృష్టిలో పెట్టుకుని చూడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఇప్పుడు మొత్తంగా మాస్తున్నాము. జనాభా శాతాన్ని బట్టి బడ్జెటు కేటాయింపులు చేయాలి. ఉమెన్ మరియు చైల్డ్ వెల్‌ఫేర్ జనాభాలో అర్ధ శాతం వున్నారు. వారికి రావలసిన భాగము ఎంత? వారి డెవలప్‌మెంట్ కొరకు ఎంత ఇచ్చారు? రూ. 4,714 లక్షల రూపాయలు ఒక ప్రాజెక్టుకు కేటాయించారు. ఇది కొద్ది మందికే ఉపయోగపడుతుంది. ఇంత జనాభా కొరకు రావలసిన మొత్తం ఏమ్మెంది? ఇది ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. వీకర్ సెక్షన్ అంటే, వారి అభివృద్ధి కొరకే కానీ, వున్న వారి అభివృద్ధి కొరకు కాదు. వీకర్ సెక్షన్ డెవలప్‌మెంట్ ఎప్పుడయితే అవుతుందో, అప్పుడే దేశం బాగు పడుతుంది. అందువల్ల ఇప్పుడు ట్రయిబల్ వెల్‌ఫేర్ గురించి వారికి ప్రత్యేకమైన సదుపాయాలు, ప్రత్యేకమైన ప్రొటెక్షన్ స్కీములున్నాయి. అయితే అడవుల్లో వుండే ట్రయిబల్స్‌కు ఏది ప్రొటెక్షన్? స్పెషల్ ప్రొటెక్షన్ ఏది? ఈనాడు అక్రమాలు చాలా జరుగుచున్నాయి. హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల వారికి యివవ్వలసిన ప్రొటెక్షన్ ఇచ్చాము. కొండలలో వున్న వారికి ప్రొటెక్షన్ లేదు. దీనికి జవాబు లేదు. ట్రయిబల్ ఏరియాలలో ప్రత్యేకమైన ప్రొటెక్షన్ తీసుకున్న కార్యక్రమం ఏమీ? అక్కడ నీటి ఎద్దడి వుంది. పట్టణాలలో నీటి సరఫరా చేశారు. అది కూడా కష్టమే. కొండలలో వున్న వారికి వాటర్ ప్రొటెక్షన్ స్కీములు ఎన్ని పెట్టారు? వీటిని దృష్టిలో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. వారి పాపులేషన్‌ను దృష్టిలోకి తీసుకోకపోతే మన ప్రభుత్వము పొరపాటు చేసినట్లవుతుంది. ఎవరికి ప్రాధాన్యత ఇవ్వాలి? ఎవరికి ఇవ్వకూడదు అనేది గమనములోకి తీసుకోవాలని మనవిచేస్తున్నాను. పది మందిలో 9 మంది బాగాలేనప్పుడు అందరూ బాగా వున్నారని ఎట్లా అనగలము? 9 మంది బాగున్నప్పుడే అందరూ బాగా వున్నారని అనుకొంటాము. సోషల్ వెల్‌ఫేర్ హోగ్యాములో ఇదివరకు మనకు ఏదో సంవత్సరానికి 100 హాస్టల్లు ఏదో పేరుతో ఇస్తూ వుండిరి. బ్యాక్‌వర్డ్ క్లాస్ హాస్టల్లు సంవత్సరానికి ఇన్ని అని ఇస్తూ వుండేవారు. నేను మంత్రిగా వుంటిని. ఇప్పుడు ఏమో స్కీమ్ను మార్చాయి. హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూల్స్ చేయాలని అన్నారు. చాలా మంచి నిర్ణయమే. అయితే ఎన్ని రెసిడెన్షియల్ కాలేజీలు కానీ, స్కూల్సు కాని పెట్టారు? అదికూడా చూడాలి కదా? ముందున్న హాస్టల్లు యొక్క రికార్డు చూడండి. సంవత్సరానికి వంద హాస్టల్లు అయినా ఇచ్చేవారు. ఇప్పుడు ఒక్కటి కూడా ఇవ్వలేదు. ఎన్ని రెసిడెన్షియల్ స్కూల్సు ఇచ్చామో ఒకసారి లెక్క వేసుకోండి. హాస్టళ్ల నిర్మాణము ఏవిధంగా జరుగుచున్నదో, ఒకసారి పరిశీలించండి.

మా ట్రయిబల్ ఏరియాలో వున్న ట్రయిబల్స్‌కు న్యాయం జరగలేదు. మా ట్రయిబల్ ఏరియాలో వున్న ట్రయిబల్స్ వేరా? వారిని ట్రయిబల్స్‌గా గుర్తించేది లేదా? లేకపోతే వారిని ట్రయిబల్స్ లిస్టు నుండి తీసివేయండి. అక్కడి గూడాలు, తాండాలు వేరూనా? అన్ని

తాండాలలో రెసిడెన్షియల్ స్కూల్సు పెట్టి, మా ఏరియాలోని తాండాలలో రెసిడెన్షియల్ స్కూల్సు లేవా? వాళ్ళు ట్రయిబల్స్ కారా? గిరిజనులనందరిని ఒకే రకంగా చూస్తున్నారా? అది జరగలేదు. ఈ పక్షపాత వైఖరి మంచిది కాదు. దీన్ని ఆలోచన చేసి, ప్లెయిన్ ఏరియాలో వున్న ట్రయిబల్స్‌కు న్యాయం చేయాలని మనవిచేస్తున్నాను.

మొన్న మొన్న పేపరులో కూడా చూచాము. కోయలను దాసరి, పూసల, మంగలి, చాకలి కానీ వీళ్ళను ఎస్.సి.లో చేర్చాలని రిప్రజెంటేషన్ పెడితే, వై నుండి ఏమీ రిప్లయి వచ్చిందంటే, మీ స్టేట్ గవర్నమెంట్ రికమెండ్ చేయలేదు కాబట్టి మేము చేయలేకపోయామని సెంట్రల్ గవర్నమెంటు వారన్నారు. మనము ఎందుకు రికమెండ్ చేయలేదని అడుగుతున్నాను? సెంట్రల్ గవర్నమెంటు నుండి మనకు ఫండ్సు వస్తాయి కదా. సెంట్రల్ గవర్నమెంటు సహాయం చేస్తుంది కదా. మరి ఎందుకు చేయలేదు? ఇప్పటికయినా ఈ ప్రభుత్వాన్ని కోరేది ఏమంటే, ఎటిడిబుల్ డిసర్వుడు క్లాసెస్ వారినందరిని ఎస్.సి.లో చేర్చాలని ఇందుకొక ప్రపోజల్ సెంట్రల్ గవర్నమెంటుకు పంపాలని నేను స్పెషల్‌గా రిక్వెస్ట్ చేస్తున్నాను. వీరిలో నొబాడిక్ ట్రయిబ్స్‌ను కూడా చేర్చవలసి వుంది.

(బెల్)

ఇది చాలా ముఖ్యమైన సమస్య. మా బాధను వినండి. మాకు తగిన సదుపాయాలు కలుగజేయలేదు. డబ్బులు కేటాయించలేదు. మాకు కావలసిన ఎంకరేజిమెంటు ఇవ్వలేదు. దీనికి మీరు అవకాశం కల్పించాలి. మన పార్టీ హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల వారందరికి కూడా కట్టుబడి వుంది కాబట్టి, అందరికి ప్రత్యేకమైన సదుపాయం, ప్రత్యేకమైన ప్రొటెక్షన్ సదుపాయాలు కలుగజేసి, వారినందరిని ఆదుకొంటేగాని వారికి న్యాయం చేసిన వారం కామని మనవిచేస్తున్నాను. ఈ కాస్త టైం ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, ప్రభుత్వము ప్రవేశపెట్టిన సోషల్ వెల్ఫేర్ డిమాండ్సులో ఎస్.సి. వెల్ఫేర్, వుమెన్ వెల్ఫేర్, బి.సి. వెల్ఫేర్, ట్రయిబల్ వెల్ఫేర్, అన్నీ ఒకసారే మీరు ఈ డిమాండ్సులో ప్రవేశపెట్టినందున మాకు దీనిమీద పూర్తిగా చర్చించడానికి కాస్త టైం ఎక్కువ ఇవ్వడానికి అనుమతి ఇవ్వవలసిందిగా ముందుగా నేను అపీల్ చేస్తున్నాను.....

(ఇంటరప్షన్స్)

చిత్తరంజన్‌దాస్‌గారు ప్రవేశపెట్టిన డిమాండును చూస్తే, ఎంతో చిత్తాన్ని రంజింప చేసే విధంగా వుంటుందని అనుకొన్నాము. కానీ అందుకు భిన్నంగా కంటెంట్స్‌లోకి వెళ్ళితే కనబడింది. అట్లాగే భీమరావుగారు వారి ట్రయిబల్ వెల్ఫేర్ డిమాండును చూస్తే, అది బలోపేతమైన బడ్జెటు ఇచ్చి, ట్రయిబల్స్‌ను భీమసేనుల్లాగా చేస్తారని అనుకొన్నాము కానీ, అందుకు భిన్నంగా కనిపింపచేసింది. కుతూహలమ్మగారి డిమాండు చూస్తే అది ఎంతో కుతూహలంగా వుంటుందని అనుకొన్నాము. కుతూహలము మాట దేవుడెరుగు, కానీ అసలు పూర్తిగా మాకు నీరసం వచ్చి, జవసత్వాలు వూడిపోయేలాగా వున్నాయి ఆ బడ్జెటు చూస్తూ వుంటే. ఇకపోతే, లక్ష్మీదేవమ్మగారి డిమాండు ఆమె మంచిగా శ్రీలొలికిస్తారని, ఆమె

ఎంతో లక్ష్మి కటాక్షిస్తారని అనుకొన్నాము· కటాక్షము లేదు కదా· ఆమె కేటాయింపు సోషల్ వెల్‌ఫేర్ మీద·····

(ఇంటరప్షన్)

శ్రీమతి జి· కుతూహలమ్మ:– అధ్యక్షా, సీతారాంగారు మాట్లాడుతూ, సంక్షేమమే ం కాని కేటాయింపులు లేవని అన్నారు· సంక్షేమం ద్వారానే సంతోషాన్ని పంచేదానికి వస్తుంది·

శ్రీ టి· సీతారాం:– వస్తున్నానమ్మా· నేను మీ పాయింటు దగ్గరికి వస్తున్నాను· అమ్మా మీ సంక్షేమం మీ తాలూకు శాఖల కేటాయింపులోనే అర్థము అవుతుంది· సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటుని ముక్క ముక్కలు చేసి, తునా తునకలు చేసి అంగాంగ సుంద రంగా మీకు కేటాయించారే ఇప్పుడు చెప్పమ్మా మొసలు కన్నీరు ఎవరు ఎవరిమీద కారు స్తున్నారో చెప్పు తల్లీ, నువ్వు చెబితే మేము వింటాము కదా, మీకు ఇచ్చినటువంటి కేటాయింపులు ఈ రాష్ట్రములో ఉన్నటువంటి దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నటువంటి తాడిత, పీడిత హరిజన, గిరిజన, బలహీన, బడుగు వర్గాలకు మీరు ఈవేళ న్యాయాన్ని ఇచ్చినటు వంటి పరిస్థితిలో ఈ బడ్జెట్ ఉంది అనుకుంటే అది అత్మవంచనే అవుతుంది అని ఈ సంద ర్భంగా మీకు నేను మనవిచేస్తున్నాను· అంతేకాదు, వారు అన్నారు· వెంకయ్యగారు, గౌరవసభ్యులు, వారిమీద నాకు చాలా గౌరవం ఉంది· వారు పెద్ద సీనియారిటీ ఉన్న వ్యక్తి· హరిజన శాసనసభ్యులకు అగౌరవం కలిగేలా వారు ఇట్లాగ కొడుతున్నారు అని చెప్పి· నేను ఒకటే చెబుతున్నాను అధ్యక్షా·***

శ్రీమతి ఎం· లక్ష్మిదేవి:– సభలో నన్ను ఎవరూ అవమాన పరచలేదు అధ్యక్షా·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అనవసరంగా ప్రస్తావించి సభలో ఆమెను ఇప్పుడు మీరు అవమానిస్తున్నారు·

శ్రీ టి· సీతారాం:– మీరు సభలో ఒక దశలో ఒప్పుకున్నారు· మరి ఎందుకో ట్వీస్టు చేశారు· ఇట్లా ఎంతకాలం మీ అంతరాత్మలను చంపుకొని మీ గొంతులు నులుపు కుంటూ బ్రతుకుతారమ్మ, ఇప్పటికైనా వాస్తవంతో జనరస్‌గా మేరు ముందుకు వచ్చి చెప్పాల్సిన అవసరం ఉంది· అమ్మ· ఇది ఇద్దరు వ్యక్తుల మధ్యన జరిగినటువంటి వ్యవహారమైతే ఎవరికి అభ్యంతరం లేదు గాని ఈ సమాజంలో అణగారి పోతున్నటువంటి వ్యక్తుల గురించి మనం పోరాటం చేయాలి· అది ఈనాడు నుంచే కాదు· స్వతంత్ర్యం వచ్చి 40 ఏళ్ళు పైబడిన తరువాత కూడా దీనిమీద చర్చ జరుగుతుంది అంటే ఇది మనందరము సిగ్గుతో తలవంచుకోవలసిన వ్యవహారమమ్మా· మీరు కాదని చెప్పి బాధ పడాల్సిన పని లేదు· గౌరవ సభ్యులు శంకరరావుగారిని మరి ఎంతటి ఘన సన్మానం జరిపారు సమరసింహా రెడ్డిగారు అది అందరికీ తెలిసినటువంటిదే· ఇది చర్చకి సభలో వచ్చింది కాబట్టి నేను అంటున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అది సరే, ఇప్పుడు మీ సహాయం అక్కరలేదు అని ఆమె అంటుంటే, అన్‌వాంటెడ్ పాల్ము చేస్తాము అంటారేమిటి?

*** Expunged as ordered by the Chair.

డాక్టర్ పి॰ శంకరరావు:– మమ్ములను మాత్రం ఎవరూ ఏమీ అనుకోలేదు॰ వారు అనవసరంగా పాపము ఆత్మగౌరవం చంపుకుని ఏదో మాట్లాడుతున్నారు॰ ఎవర్నైనా ఏద్నైనా అంటే మేము ఊరుకునేంత బలహీనులము కాదు అధ్యక్షా॰ ఆయన ఏదో ఉపోద్ఘాతము చెబుతున్నాడు॰ సబ్జెక్టు మాట్లాడమని చెప్పండి అధ్యక్షా॰

శ్రీ టి॰ సీతారాం:– అధ్యక్షా, కాబట్టి ఈ సందర్భంగా మరి ట్రాయిబల్ వెల్ఫేర్‌కి సంబంధించి ముందుగా ఇనిషియేట్ చేస్తున్నాను అధ్యక్షా॰ నేను ప్రధానంగా ఒక సలహా ఈ వ్హెండింగ్ అప్‌లో వీరికి నేను ఎడ్వయిజ్ చేస్తాను సర్॰ నా సూచనలు, ఇప్పుడు అక్కడ సోషల్ వెల్ఫేర్ నుంచి ట్రాయిబల్ వెల్ఫేర్‌ని రెండూ కలిపి సెక్రటరీ లెవెల్‌లో ఉంది॰ దాన్ని సపరేట్ చేసి ఇండిపెండెంట్‌గా ఒక సెక్రటరీ స్థాయి దానికి కల్పించమని చెప్పి తమ ద్వారా నేను ప్రభుత్వానికి మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను॰ అట్లాగే మరి ఈ వేళ ట్రాయిబల్సు పండిస్తున్నటువంటి పంటను మధ్య ఉన్నటువంటి దళారీలు, ఆ డిపార్ట్‌మెంటులోనే ఉన్నటువంటి కొంత మంది అవినీతి అధికారులు, ఈవేళ చింతపండు కానివ్వండి, అలాగే అక్కడ పండినటువంటి పసుపు కానివ్వండి లేదూ బనానాస్ కానివ్వండి వాటన్నిటిని కూడ గత తెలుగు దేశం ప్రభుత్వంలో ట్రాయిబల్ వెల్ఫేర్ కార్పొరేషన్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా ఎవరు ఏది పండించినా సరే సరసమ్మైన ధరకు వాళ్ళు కోరినటువంటి ధరకు గిట్టుబాటు ధర, మరి వాళ్ళే ధర నిర్ణయించి ఆ ధర చెల్లించి తీసుకునేటటువంటి పరిస్థితి అప్పుడు ఉండేది॰ దీనిని ఇటీవలి కాలంలో దానిని మరల తప్పించడం జరిగింది॰ దాని మూలంగా ఇటీవల శ్రీకాకుళం జిల్లాలోనే చింతపండుకి సంబంధించి చాలా పెద్ద ఎత్తున గిరిజనులు నడి రోడ్డు మీదకి వచ్చి కలెక్టరుకి ఉద్యమ రూపంలో ఊరేగింపుగా వెళ్ళి వారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది॰ ఐ॰టి॰డి॰ఏ॰ ప్రాజెక్టు ఆఫీసరుకి కూడ ఇవ్వడం జరిగింది॰ కాని ఎన్ని చేసినప్పటికి కూడా ఆ సంస్థ తీసుకోడానికి ఎందుకో వెనుకబడింది॰ మాకు అర్థము కావడము లేదు॰ అక్కడే కూడ పాడేరులో కానివ్వండి, లేదూ అలాగే మరి కొన్ని ట్రాయిబల్ ఏజన్సీలలో జరిగినటువంటి పరిస్థితిని తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను॰ వారు పండించినటువంటి ప్రతి పంటను కూడ ఖచ్చితముగా ఈ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ వారు వారికి గిట్టుబాటు ధర ఇచ్చి చెల్లించి తీసుకోవలసినటువంటి అవసరాన్ని ఈ సంద ర్భంగా మనవిచేస్తున్నాను॰ అట్లాగే ఇప్పుడు ట్రాయిబల్సు ఇటీవల పోలీసు దాడులతో విపరీత మైనటువంటి హింసలకు గురి అవుతున్నారు॰ ఇప్పుడు రాడికల్సు అని అలాగే నక్సల్స్‌టైట్సు అని వారి సానుభూతిపరులు అని అందరిని అక్కడ రాచి రంపాన పెట్టడం జరుగుతూ ఉంది॰ దీనిమీద అనేక సందర్భాలుగా మేము జిల్లాలలో ఉన్నటువంటి కన్సరన్డ్ ఎస్॰పి॰లకు కలెక్టర్లకు చెబుతూ ఉన్నాము॰ నిజంగా అట్లాంటి వారు ఎవర్నైనా ఉంటే చర్య తీసుకోండి॰ మాకు ఎలాంటి అభ్యంతరము లేదు కాని నిజమైనటువంటి అమాయకులైనటువంటి గిరి జనుల మీద టాడా కేసులు పెట్టి వారిని నానా చిత్రహింసలు పెడుతున్నటువంటి పరిస్థితి అక్కడ ఉంది॰ దయచేసి మంత్రిగారు దానిమీద ఒక సమగ్రమైనటువంటి కమీషన్ వేసి లేదూ మీరు ఇంకో విధంగా ఎన్ని కేసులు అట్లాంటివి పెండింగులో ఉన్నాయో ఆ కేసులను మీరే తెప్పించుకోండి॰ తెప్పించుకుని మీరు ఉన్నటువంటి దాంట్లో నిజానిజాలను కూడ పరిశీలన చేయమని ఈ సందర్భంగా సభలో వ్హోం మంత్రిగారు కూడ ఉన్నారు, వీను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను॰ మీరు ఆ కేసులు తెప్పించుకోండి॰ జిల్లాలవారీగా ఎన్ని అటువంటి ఇన్ఫోసెంటు ట్రాయిబల్సు మీద ఉన్న వాటిని మీరు ఎగ్జామిన్ చేసి నిజంగా ఉన్నటువంటి వారయితే

వారిమీద చర్యలు తీసుకోండి· లేనప్పుడు వారిని మీరు ఫ్రీ చేయవలసినటువంటి అవసరం ఉంది· ఈ విధమ్మైనటువంటి దాడులు కూడ జరుగుతున్నాయి· వాటిని కూడాను ఈవేళ మేము ఈ సందర్భంగా ఖండించడం జరుగుతోందని నేను మనవి చేస్తున్నాను· ఆ తరువాత మీరు ఇక్కడ స్కూల్సుకి సంబంధించి కొన్ని ఈ ట్రయిబల్ వెల్ఫేర్‌కి సంబంధించి కొన్ని స్కూల్సు ఉన్నాయి· ఆ స్కూల్సు అన్నీ మరి కొన్ని వ్రెండప్ చేస్తున్నారు· పెరుగుతున్నటువంటి జనాభాను దృష్టిలో పెట్టుకుని ట్రయిబల్ వెల్ఫేరును దృష్టిలో పెట్టుకుని మీరు ఈవేళ వాళ్ల పిల్లలకు విద్యాపరంగా, వ్రైద్యపరంగా, సామాజికపరంగా న్యాయం ఇవ్వాల్సినటువంటి పరిస్థితిలో ఉన్నటువంటి స్కూల్సుని మీరు వ్రెండప్ చేస్తున్నారు, దయచేసి మంత్రిగారు నోట్ చేసుకోవలసిందిగా కోరుతున్నాను· మా జిల్లాలో మాకు వచ్చేటటువంటి రెండు మూడు గ్రామాలకు వ్రెండప్ ఛేస్తూ వస్తే అందులో ఉదాహరణకు నోముడివలస అనే గ్రామానికి సంబంధించిన స్కూలు కూడ వ్రెండప్ చేయడం జరిగింది· మేము అక్కడ ఉన్నటువంటి పి·ఓ· గారికి చెప్పాము· అలాగే కలెక్టరుగారికి చెప్పాము··ఇంత వరకు దానిని ఓపెన్ చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను· కాబట్టి రాష్ట్రములో ఉన్నటువంటి ఈ సింగిల్ టీచర్సు పిల్లల స్ట్రెన్త్ తక్కువ ఉందని చెప్పి అక్కడ మూయడం జరుగుతూ ఉందని చెప్పి రీజన్సు చెబుతున్నారు· అసలు ఇవే మీకు తెలుసు; చాల తక్కువ హాబిటేషన్సులో ఉంటాయి· వాటిలో ఉన్నటువంటి పిల్లలు కూడ ఎంత మంది ఉంటారు అధ్యక్షా? వాళ్లకు స్కూలుకు వెళ్లి చదవాలి అనేటటువంటి శ్రద్ధను ఆ ఎడ్యుకేషన్ మీద కాన్‌సెంట్రేట్ చేసి ప్రస్తుతం అక్కడ ఉన్నటువంటి అధికారులు వారి బాధ్యత చేపట్టి కలుగజేయవలసిన అవసరం ఉన్నదని మరి స్ట్రెంథ్ను లేరనే నెపముతో ఈ వేళ అవి క్లోజు చేయడం జరుగుతూ ఉంది· కాబట్టి దయచేసి మీరు వాటిని కూడా తిరిగి ఓపెన్ చేసి, ఈవేళ ఎక్స్‌ట్రా స్కూల్స్ ఇవ్వవలసిన అవసరాన్ని గుర్తించకపోయినా వాటిని వ్రెండప్ చేసిన పరిస్థితికి మేము సిరసన తెలియజేస్తున్నాము· దయచేసి మంత్రిగారు మూసినటువంటి పాఠశాలలను రీఓపెన్ చేసి కొత్తగా పాఠశాలలు ఇవ్వవలసిన అవసరాన్ని గుర్తించాలని తమ ద్వారా మనవిచేస్తున్నాను·

ఇక ఉమెన్ వెల్ఫేర్‌కి వచ్చేవ్పటికి గౌరవనీయ మంత్రిజిగారికి తమ ద్వారా మనవి చేస్తున్నాను· ఈవేళ మహిళలపై జరుగుతున్నటువంటి అత్యాచారాల గురించి మన సభలో ఉన్నటువంటి వారందరూ కూడా – ఈ సందర్భముగా మనము ఖండిస్తున్నాము· ఇందులో భిన్నాభిప్రాయము ఉంటుందని నేను అనుకోవడం లేదు· కాకుంటే ప్రభుత్వాలు చిత్తశుద్ధితో సరయినటువంటి చర్యలు తీసుకొని ఉండి ఉంటే ఒక సంఘటనలో జరిగినటువంటి పరిస్థితులను ప్రభుత్వం కఠినమ్మైన శిక్షలు తీసుకొని ఉండి ఉంటే తిరిగి ఇంకొకసారి ఇలాంటి పరిస్థితులు పునరావృతం అయి ఉండేవి కావని మేము సిన్సియర్‌గా భావిస్తున్నాము· ఇటీవల జరిగినటువంటి అట్రాసిటీస్‌లో, నేను ఒకటి అడుగుతున్నాను, ప్రత్యేకించి ఎస్·సి·, ఎస్·టి, బి·సి·లకు చెందినటువంటి మహిళలే ఈవేళ రాష్ట్రములో జరుగుతున్నటువంటివి మీరు చూడండి కావాలంటే – బడాయిగడ్డ తాండాలో చూడండి, మొత్తం గిరిజన మహిళలను మానభంగం చేసినటువంటి సంఘటన మీ అందరికీ తెలుసు· అలాగే కుంటిమద్ది, అనంతపురం జిల్లాలో బి·సి·స్త్రీని, అలాగే చుండూరులో ఎస్·సి·ల ఊచకోత విధానం జరిగింది· అది మనందరికీ తెలిసిన నగ్న సత్యం· అలాగే మరి చీలకుర్తి, నల్గొండ జిల్లాలో బి·సి· మహిలను బహిరంగముగా వివస్త్రను చేసి నగ్నంగా వీధిలో ఊరేగించినటువంటి ఈ సంఘటన

సభ్య సమాజాన్ని సిగ్గుతో తలవంచుకోవలసిన పరిస్థితి. మరి మొన్న ముత్తుమ్మ, మరి నిన్న ఈ సభలో చర్చ జరిగింది. ఈవేళ చీమకుర్తిలో ఉన్నటువంటి ఏసమ్మగాని, అంజమ్మగాని మరి ఈవేళ హరిజనులకు సంబంధించిన స్త్రీలే – ఇది ఏమిటి, ఈ సందర్భానికి ఎక్కడా అంతం లేదా అని నేను అడుగుతున్నాను. దీనికి ప్రభుత్వాలు కఠినమ్మైనటువంటి చట్టాలు చేయలేనటువంటి బలహీనత ఎక్కడ ఉందని నేను అడుగుతున్నాను. ప్రభుత్వాలలో ఉన్నటువంటి, అధికారములో ఉన్నటువంటి మనమే ఈవేళ మంత్రులు, ముఖ్యమంత్రులు శాసనసభ్యులు భుజాలు కాసి కొమ్ము కాస్తున్నటువంటి పరిస్థితులలో ఈ సమాజములో సామాన్యుడికి న్యాయం ఎలా జరుగుతుందని నేను అడుగుతున్నాను. ఎందుకు ఈ చట్టాలు చేస్తున్నామని నేను అడుగుతున్నాను. మనము కేవలం ఇక్కడ ప్రసంగాలు చేసి పత్రికల కోసమో, లేదూ రేడియో ఎనౌన్స్‌మెంట్ కోసమో మనము మాట్లాడుతున్నాము అనుకుంటే ఇది శుద్ధ దండగ అని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. ఇక తెలుగుదేశం ప్రభుత్వములో వితంతు పింఛన్లు కానివ్వండి, అగ్రికల్చరల్ లేబర్ పింఛన్లు కానివ్వండి, అలాగే గర్భిణీ స్త్రీలకు మేము నెలకు రూ. 40 చొప్పున మూడు నెలల వరకు ఇచ్చాము. అయితే ఈ ప్రభుత్వం చెపుతోంది అది మేము ఇచ్చామని. పథకం మాది, కాకపోతే మీరు పెంచారు. దానిని పెంచారు మీరు. పెంచారు తప్ప పథకం మాది. ఇప్పుడు పూర్తిగా దానిని ఇవ్వడం స్టాప్ చేశారు. విడో పెన్షన్స్, అగ్రికల్చరల్ లేబర్ పెన్షన్స్ పూర్తిగా నిలుపుదల చేశారు. ఇవన్నీ మా పథకాలని చెప్పుకుంటున్నారు. చెప్పుకుంటే పది కాలాలపాటు కొనసాగించండి, మంచి పథకాలను మీమ్ములను కొనసాగించమనే అడుగుతున్నాము. మరి ఈ సందర్భముగా ఎవరి బాబునో ముద్దులాడుకుంటే మాకేమీ అభ్యంతరం లేదు, తప్పనిసరిగా ముద్దులాడుకోమనండి, కాని ఈ పథకాలను 10 కాలాల పాటు కొనసాగించమనండి. దానిని మీరు ఈవేళ రూపాయి ధర పడిపోయిన సందర్భములో, ధరలు పెరుగుతున్నటువంటి పరిస్థితులలో మీరు ఈ పెన్షన్స్‌ను పెంచండి. అసలు మీరు ఇస్తున్నారా? ఆనాడు మేము ఎన్నయితే, ఆనాడు విడో పెన్షన్స్ జిల్లాకు రెండు వేలు తెలుగుదేశం ప్రభుత్వం మంజూరు చేసింది. మరల మేము అడిగితే 200 ఎక్స్‌ట్రా పెంచడం జరిగింది. 2,200 ప్రతి జిల్లాకు వితంతు పింఛన్లు మరి ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టింది. మీరు ఈవేళ ఒక్కటి పెంచారా అని నేను అడుగుతున్నాను. ఉన్నవి ఊడబీకారు తప్ప ఒక్క పథకాన్ని అయినా కొనసాగిస్తున్నారా మీ అంతరాత్మ సాక్షిగా చెప్పండని అడుగుతున్నాను. మీరు ఈవేళ ఇందులో కొనసాగిస్తున్నామని చెప్పి ఇచ్చారు. నేను అడుగుతూ ఉన్నాను. మీరు ఒక సమావేశం ఏర్పాటు చేయండి. జిల్లాలో కలక్టర్, వుమెన్ వెల్ఫేర్ ఆఫీసర్, సోషల్ వెల్ఫేర్ ఆఫీసరుతో పెట్టండి. రెవ్యూ, సమీక్షకు మీరు సిద్ధముగా ఉన్నారా అని నేను అడుగుతున్నాను. ఇందులో కాజువాలిటీస్–గ్రామాలలో ఉన్నటువంటి కక్షలతో ఫలానా ఆమె చనిపోయిందని రిపోర్టు ఇస్తే వెంటనే నిలుపుదల చేసేస్తున్నారు. అది మాబోటి వారి దృష్టికి, శాసనసభ్యుడో, మండల ప్రెసిడెంటో, పంచాయతీ ప్రెసిడెంటో, లేదూ ఏక్టివ్‌గా పనిచేస్తున్నటువంటి స్వచ్ఛంద సేవా సంస్థలకు సంబంధించినటువంటి వారికో చెపితే వారు వెళ్లి మళ్లీ ఆఫీసులో రిపోర్టు చేస్తే మరల ఆమెను బ్రతికించడం జరుగుతోంది. ఇది ఇక్కడ ఉన్నటువంటి పరిస్థితి. కాబట్టి, నేను ఈ సందర్భముగా మనవిచేస్తున్నాను. మీరు ఆ పెన్షన్స్‌కి అయినా సరే కనీసం డబ్బు పెంచి, మీరు కొత్తగా ఇవ్వలేకపోయినా ఆ 2,200 వితంతు పింఛన్లు ఒక్కో జిల్లాకు పాంక్షన్ చేయడం జరిగిందో వాటిని రూపీ డివాల్యుయేషన్‌ను దృష్టిలో పెట్టుకొని, పెరుగుతున్నటువంటి ధరలు దృష్టిలో పెట్టుకొని మీరు వాటిని పెంచవలసిన ఆవశ్యకత ఉందని ఈసందర్భముగా

మీ ద్వారా నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను· అలాగే మీరు ఈవేళ ఆశ్రమ పాఠశాలలు పెట్టారు· హాస్టల్స్‌ను ఆశ్రమ పాఠశాలలుగా మార్చారు మీరు· ఆ బోర్డర్స్‌ను మీరు ఏమి చేశారు? ఆ బోర్డర్స్‌ను రెవెన్యూ డివిజన్‌లో ఉన్నటువంటి హాస్టల్స్‌కి మీరు సర్ది పంపారు· టెస్ట్‌ను పెట్టారు· టెస్ట్‌ను పెట్టి అందులో 50 శాతం మందిని లోకల్‌గా ఉన్నటువంటి అక్కడ హాస్టల్స్‌లో డిస్ట్రిబ్యూట్ చేశారు· మిగిలిన బోర్డర్స్‌ను తీసుకువెళ్ళి రెవెన్యూ డివిజన్‌లో ఉన్నటువంటి వేరే చోట్లలో ఉన్నటువంటి హాస్టల్స్‌కి మీరు డిస్ట్రిబ్యూట్ చేశారు· మళ్ళీ ఆ పిల్లలకు అక్కడ ఎడ్యుకేషన్ ఏమిటి? అట్లాగే స్కూల్స్ సర్టిఫికేట్స్ లేకపోతే అడ్మిషన్ లేకపోతే అందుకు సంబంధించినటువంటి హాస్టల్స్‌లో వారందరిని చేర్చుకొనే అవకాశం లేదు· తమరికి కూడా తెలుసు· మరి ఆ సందర్భములో ఈ హాస్టల్స్‌లో ఉన్నటువంటి బోర్డర్స్‌కి ప్రవేశం కల్పించడం కోసం స్కూల్స్‌లో వీరి టి·సి·లు తీసుకువచ్చి అడ్మిట్ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది· సరే ఈ పిల్లల్ని అయితే మీరు ఏదో తంటాలు పడి అడ్మిట్ చేశారు· కాని మీరు ఈవేళ స్టాఫ్ సంగతి ఏమి చేశారు? మీరు వార్డన్స్‌ను, మేట్రన్స్‌ను ఈ హాస్టల్స్‌లో వారు ఎలా చేయడం లేదు· దానికి వ్యతిరేకంగా జి·వో· ఉంది· మీరు క్లాస్ ఫోర్ ఎంప్లాయీస్‌ను అయితే అక్కడ హాస్టల్‌లో అడ్జస్ట్ చేశారు కాని వార్డన్స్‌ను, మేట్రన్స్‌ను వారు ఎలా చేసే పరిస్థితి లేదు· ఈ పరిస్థితి మీరు తెచ్చిపెట్టుకున్నదని మనవి చేస్తున్నాను· ఈవేళ ఉదాహరణకు శ్రీకాకుళంలో ఒక హాస్టల్ ఇచ్చారు· అక్కడ ఫిజికల్‌గా ఒక్క టి·డి·టి·ని వేశారు, అంతే, స్టాఫ్ కూడా లేదు· మీరు వాటిని కన్వర్ట్ చేశారు· ఆ పిల్లల బాధ ఏమిటి? వారికి చెక్ ఎక్కడ ఉంది, మానిటోరింగ్ ఎవరు చేస్తున్నారు? కేవలం మీరు తిండి పెట్టడానికి కూర్చుండ పెడుతున్నారా? ఇక్కడ హాస్టల్స్ వార్డెన్స్, మేట్రన్స్ పోస్టులు క్రియేట్ చేస్తారా, జీల్లా పరిషత్తుకు పంపిస్తారా, లేదూ ఏ డిపార్ట్‌మెంటుకి పంపిస్తారు, లేదూ వారిని ఇళ్లల్లో కూర్చోపెట్టి జీతాలు ఇస్తారా? ఈ పరిస్థితిని మీరు ఒకసారి గమనించాలని వారికి వెంటనే పోస్టులు క్రియేట్ చేయవలసిన అవసరం ఉందని ఈ సందర్భముగా మనవిచేస్తున్నాను· తెలుగుదేశం ప్రభుత్వం హయాములో జీల్లాకు రెండు రెసిడెన్షియల్ స్కూల్స్ ఇచ్చాము – ఎ·పి· రెసిడెన్షియల్, సోషల్ వెల్‌ఫేర్ రెసిడెన్షియల్ అని రూ· 60 లక్షల ఖరీదుతో ఇచ్చాము· బ్రహ్మాండమ్మైన ఎమెనిటీస్ ప్రొవైడ్ చేశాము· ఈ రాష్ట్రములోనే కాదు, దేశంలోనే వినూత్నంగా గురుకుల పాఠశాలలు ఇచ్చాము· అది కేంద్ర ప్రభుత్వములో, పార్లమెంటులో అందుకు సంబంధించినటువంటి మంత్రివర్యులు ఒప్పుకున్నటువంటి నగ్న సత్యం· మరి జూనియర్ కాలేజీలు ఇచ్చాము· జూనియర్ రెసిడెన్షియల్ కళాశాలలు ఇచ్చాము· హరిజనులకు, బి·సి·లకు ఇచ్చాము, గరల్స్‌కు ఇచ్చాము· ఈ విధంగా ఎంతో డెవలప్‌మెంటు చేసుకుంటూ ముందుకు వెళ్ళినటువంటి పరిస్థితులలో మీరు ఈవేళ హాస్టల్స్‌ను కన్వర్ట్ చేస్తున్నారు· 100 హాస్టల్స్‌ను వైండింగ్ అప్ చేసే పరిస్థితి ఉందని ఎస్·సీ·స్, బి·సీ·స్‌పి మాకు అందుతున్న సమాచారం· అంటే మీరు బడ్జెట్‌లో చూపిస్తున్నారు· పేపర్స్‌లో మాత్రం చూపిస్తున్నారు తప్ప నిజముగా ఇంప్లిమెంటేషన్‌లో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని నేను మనవిచేస్తున్నాను· ఈ మూడేళ్లల్లో ఒక్క హాస్టల్‌ని అయినా మంత్రి ఎవరయినా ప్రారంభోత్సవం చేశారా, ఇనాగరేట్ చేశారా అని నేను అడుగుతున్నాను· మీరు ఎక్కడా చేయలేదు· ఈ పరిస్థితిని మీరు గమనించవలసిందిగా, మీకు ఉన్నటువంటి ప్రేమ ఎంతో కనపడుతూనే ఉందనీ, ఈ సందర్భముగా ఆ ప్రేమ అర్థమవుతోందని తమ ద్వారా మనవిచేస్తున్నాను·

ఇక మహిళలకు సంబంధించినంతవరకు ఆనాడు మేము మహిళా యూనివర్సిటీని పెట్టడం జరిగింది॥ మహిళలకు ఉన్నటువంటి సమస్యలను పరిష్కారం చేయడం కోసం॥ ఉమెన్ కోర్ట్సును మేము ప్రవేశపెట్టాము॥ మహిళా న్యాయస్థానాలను ప్రవేశపెట్టాము॥ అలాగే ఉమెన్ ప్రొటక్షన్ సెల్‌ను, ఉమెన్ ఐ॥పి॥ఎస్॥ ఆఫీసర్‌తో మేము పెట్టడం జరిగింది॥ వీటన్నిటిని మేము ఆనాడు చేసిన పరిస్థితి ఉన్నది॥ ఎందుకు నేను చెపుతున్నాను అంటే ఉద్యోగాలలో 30 శాతం రిజర్వేషన్ మేము కల్పించాము॥ స్థానిక సంస్థల ఎన్నికలలో 9 శాతం రిజర్వేషన్ మేము కల్పించాము॥ ఈవేళ అస్తిలో సమాన హక్కు మేము కల్పించాము॥ మేము చేసినటువంటి వాటిని మీరు చేశామని చెప్పుకుంటున్నారు॥ మీరు చేసినది ఒక్కటి – షో మి ఎ సింగిల్ కేస్ – ఒక్క వెల్‌ఫేర్ ఏక్టివిటీ అయినా చేసే సత్తా, దమ్ము, చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉందా అని ఈ సందర్భముగా నేను మనవి చేస్తున్నాను॥ ప్లేగా మొసలి కన్నీరు కారుస్తున్నారు అని మీరు మాకు చెపుతారా? మేము చేసినది చెపుతున్నాము॥ కాదని దానిని ఖండించగలిగే నైతిక శక్తి మీకు ఉందా అని నేను అడుగుతున్నాను॥ ఏమండీ, ఈ రాష్ట్రములో 45 శాతం నుంచి 50 శాతం వరకు బి॥సి॥లు ఉన్నారు॥ మీరు ఇచ్చినటువంటి 7.20
బడ్జెట్ ప్రొవిజన్ ఎంత సార్ – రూ॥ 5 కోట్లు ఇస్తారా? ఐదు కోట్లేనా మీరు ఇచ్చేది అని సా॥
అడుగుతున్నాను॥ వంద కోట్లు ఇచ్చినా సరిపోదు బి॥సి॥లకు॥ పాపులేషన్ అవిధంగా ఉంది॥ దామాషా ప్రకారం బడ్జెట్ ఎలొకేషన్ చేసే పరిస్థితి మీకు ఉందా అంటే లేదు॥ నేను అడుగుతున్నాను, ఈవేళ బి॥సి॥లకు సంబంధించి బి॥సి॥ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉంటే మీరు లోన్స్ దేనికి ఇస్తున్నారు అంటే కేవలం పెట్టీ బ్రోడ్స్‌కు మాత్రం ఇస్తున్నారు॥ దారిద్ర్య రేఖకు దిగువన బ్రతుకుతున్న వెనుకబడిన వర్గాలవారిని దారిద్ర్య రేఖపైకి తేసుకురావడానికి కేవలం 5 వేల రూపాయలు మాత్రమే పెట్టీ బ్రోడ్స్‌కు ఇస్తున్న పరిస్థితి, అదీ అందులో సగం కమీషన్ కొట్టివేసి ఇస్తున్న పరిస్థితి ఉంది॥ ఇంకో విషయం అడుగుతున్నాను॥ లోన్స్ ఇవ్వాలంటే లోన్స్‌ను రికవరీ చేసేందుకు కావలసిన అసెట్స్ ఉన్నాయా అని అడుగుతున్నారు॥ అంత ఎసెట్స్ వున్నవాడు లోన్స్ కొరకు ఎందుకు వస్తాడండీ? ఈనాడు బి॥సి॥లకు ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూములు ఉన్నాయి, ఆ పట్టా భూములలో శాశ్వత ప్రాతిపదికపై అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి మీరు చేపట్టిన పథకాలు ఏమైనా ఉన్నాయా అని అడుగుతున్నాను॥ డైరెక్ట్ లోనింగ్ సిస్టంను మీరు పెట్టారా అని అడుగుతున్నాను॥ ఈనాడు డి॥ఆర్॥డి॥ఏ॥ లోన్స్ 20 పర్సెంట్ ఇస్తున్నారు, కన్సర్ సీడ్స్ అంటున్నారు, అందులో ఎస్॥సి॥లకు 50 పర్సెంట్, ఎస్॥టి॥లకు 10 పర్సెంట్ ఇస్తున్నారు, మిగతా 40 పర్సెంట్‌లో ఎవరికి ఎంత ఇస్తున్నారు? అందులో మేగర్ పర్సంటేజ్ మాత్రమే బి॥సి॥లు కవర్ అవుతున్నారని మనవిచేస్తున్నాను॥ నేను మనవిచేసేది మీరు డైరెక్ట్ లోనింగ్ సిస్టం పెట్టండి, కనీసం రెండు వేల రూపాయల్నైనా మార్వాన్ మనీ క్రింద ఇస్తే వారికి 10 వేల రూపాయలు లోన్ లభించే అవకాశం వుంటుంది॥ వారి పట్టా భూముల్ని శాశ్వత ప్రాతిపదికపై డెవలప్ చేసుకొనడానికి, కమ్యూనిటీ ఇరిగేషన్ వెల్స్‌ను ఏర్పాటు చేసుకొనడానికి లోన్స్ ఇవ్వండి॥ ఈనాడు ఎస్॥సి॥లకు సంబంధించి శాసనసభా ఎస్॥సి॥ వెల్ఫేర్ కమిటీ ప్రభుత్వానికి ఒక రిపోర్టును సబ్మిట్ చేసింది॥ ఎస్॥సి॥లకు కేటాయించిన పోస్టులలో ఇతర అభ్యర్థులను భర్తీచేయడం జరిగింది కాబట్టి ఎస్॥సి॥లకు న్యాయం చేయాలని కమిటీ రిపోర్టులో పేర్కొనడం జరిగింది॥ వారికి కేటాయించిన పోస్టులలో ఇతరుల్ని నియమించే హక్కు మనకు ఎక్కడిదని ప్రశ్నిస్తున్నాను॥ ఎస్॥సి॥లకు న్యాయం చేయవలసిన అవసరం ఉందని మీకు మనవిచేస్తున్నాను॥ ఇకపోతే అధ్యక్షా, బి॥సి॥లలో రజకులు ఉన్నారు॥ గత

అభ్యర్థన.

ప్రభుత్వం ఉండగా రజకుల కొరకు నియోజకవర్గానికి కనీసం 3, 4 దోభీఖానాలను సాంక్షన్ చేయడం జరిగింది. కాని గత సంవత్సరానికి వచ్చేసరికి దానిని జిల్లాకు నాలుగు మాత్రమే వచ్చేట్టుగా మినిమైజ్ చేశారు. ఈవేళ మరో 45 కొత్త దోభీఖానాలు ఇస్తున్నామంటే జిల్లాకు కేవలం రెండు చొప్పునే దోభీఖానాలు ఇస్తున్నారా అని అడుగుతున్నాను. ఇనాడు డబ్బుకు వున్న విలువను బట్టి దోభీఖానాల నిర్మాణానికి ఒక్కొక్కదానికి 50 వేల రూ॥ల చొప్పున కేటాయించడం జరిగింది. కానీ ఇప్పటి పరిస్థితులలో అదే రేటు ప్రకారంగా 50 వేల రూపాయలు ఇస్తే చాలదు. వాటర్ సోర్స్ కావాలంటే బోర్ బావిగాని, బావి గాని ఏర్పాటు చేయవలసి వుంటుంది. మీరు ఇచ్చే డబ్బులో సగం అందుకే సరిపోతుంది. మీగతా డబ్బుతో దోభీఖానా నిర్మానం చేయాలంటే అది ఎందుకూ సరిపోని పరిస్థితి ఉంది. కాబట్టి ఈ మొత్తాన్ని పెంచండి అని మనవిచేస్తున్నాను. గత ప్రభుత్వం వుండగా ఏవిధంగా నియోజకవర్గాలవారీగా 4, 5 దోభీఖానాలను కేటాయించిందో మీరూ అదేవిధంగా కేటాయించి ఒక్కొక్క దోభీఖానా నిర్మాణానికి 75 వేల రూ॥ల నుంచి లక్ష రూ॥ల దాకా డబ్బును కేటాయించండి. అట్లాగే రాష్ట్రంలో అనేకమంది గీత పనివారు ఉన్నారు. గీత కార్మికులవల్ల రాష్ట్రానికి సుమారు వంద కోట్ల రూపాయల ఆదాయం వస్తోంది. అయితే రాష్ట్రంలో గీత కార్మికులు తప్ప మరే వృత్తులవారూ టాక్స్ పే చేయడంలేదు. కేవలం ఈ వృత్తిలో వున్నవారు మాత్రం టాక్స్ పే చేస్తున్నారు. అదీ వీరు మూడు రకాల టాక్స్‌లు కడుతున్నారు చెట్టు ఫన్ను కడుతున్నారు, కల్లు గీసి అమ్ముతున్నందుకు రెంటల్స్ కడుతున్నారు, ఇక చెట్టు ప్రైవేట్ వ్యక్తిది అయితే అయనకు కూడా డబ్బు కట్టవలసిన పరిస్థితి. ఈనాడు రాష్ట్రంలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ లక్షలాది గీత కార్మికులు కదం తొక్కుతూ ఒక బ్రహ్మాండమైన ర్యాలీని నిర్వహించారు. ఆ ర్యాలీకి ఒక ముఖ్యమంత్రి కాదు, ఇద్దరు ముఖ్యమంత్రులు వచ్చారు, మన ముఖ్యమంత్రితో పాటు కర్నాటక ముఖ్యమంత్రిగారు కూడా వచ్చారు. ఆనాడు మన ముఖ్యమంత్రిగారు వారికి ఇచ్చిన హామీని నీలబెట్టుకొన్నారా అని అడుగుతున్నాను. వారికి సంబంధించిన ప్రత్యేకమైన కార్పొరేషన్ కావాలన్నారు, ఆ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు, రెండు కోట్ల రిలీజ్ చేయమంటే మీరు రిలీజ్ చేస్తామన్నారు, కానీ 30 లక్షలు ఇచ్చారు, రెండు కార్లు కొన్నారు, ఫర్నిచర్, ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్ – వీటితో సరిపెట్టారు. కాని ఒక్క పైసా అయినా ఈనాడు గీత కార్మికుల కోసం ఖర్చుపెట్టారా అని అడుగుతున్నాను. గీత కార్మికుల ద్వారా వంద కోట్ల రూపాయల ఆదాయం వస్తోంటే అందులో ఒక్క పైసా అయినా వారి సంక్షేమం కోసం ఖర్చుపెట్టారా అని అడుగుతున్నాను. ఈనాడు రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన కులాల్లో గీత పని వృత్తిగా వున్నవారి కులం ఒకటి. గౌరవంగా వారి వృత్తి వారు చేసుకొని బ్రతుకుతున్నారు. వారిని ఈవేళ మీరు అనేకరకాలైన చిత్రహింసలు పెడుతున్నారు గీత పరిశ్రమను మీరు ఇండస్ట్రీగా గుర్తిస్తామన్నారు. ఈనాడు ఇండస్ట్రియల్ లేబర్ అక్టు ప్రకారంగా ఏ పరిశ్రమలోనైనా ఒక కార్మికుడి చిటికెన వ్రేలు పోతే పాతిక వేలు, కాళ్లు పోతే లక్ష రూపాయలు నష్ట పరిహారం ఇస్తున్నారు. కానీ గీత కార్మికుడు చెట్టుమీది నుంచి పడిపోయి చనిపోతే మనం ఇస్తున్నది ఎంత? కేవలం 10 వేల రూపాయలే వంద కోట్ల రూపాయల ఆదాయం తెచ్చిపెడుతున్న ఈ పరిశ్రమలో ఒక కార్మికుడు చెట్టుపైనుంచి క్రిందపడి చనిపోతే పది వేల రూపాయలే ఇస్తారా? ఇడి ఎంత వరకు న్యాయం అని అడుగుతున్నాను. అట్లాగే మర్యాదగా బ్రతుకుతున్న గీత కార్మికులను క్లోరిన్ కలిపిన కల్లును త్రాగిన వారు చనిపోతున్నారన్న నెపంతో నానా చిత్రహింసలు పెడుతున్నారు.

ఈనాడు వారిని చాలా దుర్భరమైన స్థితికి దిగజారుస్తున్నారు॰ ఎక్సయిజ్ పోర్ట్‌ఫోలియోను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను, కల్లు సారా త్యాగి ఎంతమంది చనిపోయారో జిల్లాల వారీగా వివరాలు ఉన్నాయా అని అడుగుతున్నాను॰ ఉంటే ఈ సభకు సమర్పించగలరా అని అడుగుతున్నాను॰ ఇకపోతే, ఈనాడు మనం మత్స్య కార్మికుల కొరకు ప్రత్యేకమైన గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టాం, అలాగే చేనేత కార్మికులకు ప్రొవిజన్ కల్పించాం॰ కాని గీత కార్మికులకు మాత్రం ప్రత్యేకమైన హౌజింగ్ ఫెసిలిటీ కల్పించే పరిస్థితి లేదు॰ దీని గురించి వెంటనే పరిశీలన చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను॰

ఇక చేనేత కార్మికుల విషయానికి వస్తే తెలుగుదేశం ప్రభుత్వ హయాములో సబ్సిడీ రేటుపై బీరెలు, ధోవతులు ఇచ్చే కార్యక్రమం వుండడం వల్ల చేనేత కార్మికులకు పని కల్పించాం॰ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాం॰ ఆర్థిక ఇబ్బందుల్ని అధిగమించే పరిస్థితికి తెచ్చాం॰ కానీ గత కేంద్ర ప్రభుత్వ హయాములో స్వర్గీయ రాజీవ్‌గాంధీ ప్రవేశ పెట్టిన న్యూ కాటన్ టెక్స్‌టైల్ పాలసీ వల్ల ఈవేళ మొత్తంగా ఈ ఫీల్డ్ దెబ్బతిన్నదని మనవి చేస్తున్నాను॰ దీనివల్ల వారికి పనిలేకుండా పోయే పరిస్థితి ఏర్పడింది॰ వారి జీవన ప్రమాణాలు కూడా పడిపోయాయి॰ కనీసం రోజు కూలీ కూడా లేని పరిస్థితిలో వారు ఆకలి చావులకు గురి అయ్యారు॰ ఈ విషయం గురించి మా జిల్లాకు చెందిన మంత్రిగారిని అడిగితే 'నో, నో, ఇది ఆకలి చావులు కావు, పావర్టీ డెత్స్' అన్నారు॰ నేను అడుగుతున్నా – What is the difference between the starvation deaths and poverty deaths? ఈ ప్రభుత్వం దీనిపై ఖచ్చితమైన నిర్వచనం ఇవ్వవలసిన అవసరం ఉంది॰ అసలు పేదరికానికీ, ఆకలికీ తేడా ఏమిటని అడుగుతున్నాను? బహుశా మంత్రిగారికి గానీ, మాకు గానీ ఆకలి అంటే ఏమిటో తెలియకపోవచ్చు॰ ఈనాడు వృత్తినే జీవనంగా నమ్ముకొని బ్రతుకుతున్న జీవులను మీరు ఊచకోత కోస్తే ఆ ఉసురు మంటలు తప్పనిసరిగా మీకు ముడతాయని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను॰

రాజీవ్‌గాంధీగారి హయాంలో ప్రవేశపెట్టిన న్యూ కాటన్ టెక్స్‌టైల్స్ పాలసీ వల్ల బాంబే డయింగ్, రిలయన్సు, విమల్, మఫత్‌లాల్ వంటి పెద్ద పెద్ద మిల్ కాటన్ టెక్స్‌టైల్స్ వారితో కుమ్మక్కయ్యారు॰ లాలూచీ అయ్యారు॰ కిక్‌బాక్స్ ఆశించారు॰ మేజర్ కమ్యూనిటీగా వున్న, వృత్తిరీత్యా బ్రతుకుతున్న నేత కార్మికుల పొట్టలు కొట్టిన ఘనత మీకు దక్కింది॰ ఆకలి చావులు, చరిత్రలో ఎప్పుడు కూడా, ఆంధ్ర రాష్ట్రం – అన్నపూర్ణ అనదగిన రాష్ట్రంలో కలిగింది అంటే, అది కాంగ్రెసు ప్రభుత్వంలో జరిగింది॰ ఈ ముఖ్యమంత్రిగారి హయాంలో జరిగింది॰ దాన్ని కూడా ఖండించగలిగే పరిస్థితి యీ ప్రభుత్వానికి వున్నదాయని మనవిచేస్తున్నాను॰ ఇవాళ మహాసభ పెట్టమనండి? బహిరంగవేదిక మీద ముఖ్యమంత్రిగారిని ఇన్‌వైట్ చేస్తున్నాను॰ అది ఆకలి చావా, పేదరికం చావులా? Let them come to a common dias – I am inviting the Chief Minister and the concerned Minister – let it be anywhere in the State. మేము ఇన్‌వైట్ చేస్తున్నాము, పిలుస్తున్నాము, రమ్మంటున్నాము. మీకు స్థైర్యం లేదు, ధైర్యం లేదు, చిత్తశుద్ధి లేదు, సామర్థ్యం లేదు, దీక్ష లేదు, కమిట్‌మెంటు లేదు, అసలు యీ చిత్తుత్వము ఏ డైలెక్షన్‌లో షయసిస్తున్నదో ఖచ్చితంగా చెప్పగల పరిస్థితి యీ ప్రభుత్వంలో ఏ

7·30 రా॰

మంత్రిగారికి అయినా వుందా? పైగా ముఖ్యమంత్రిగారు అంటున్నారు అధ్యక్షా, రాష్ట్రానికి నేను ఎల్లలు మారుస్తాను అంటున్నారు॥ అయ్యా, నీవు అంతటి ఘనుడవే, సమర్థుడవే, చేతితో మ్రొక్కుతున్నాను తమ ద్వారా అధ్యక్షా॥ కనీసం దేశ చిత్రపటంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం ఒకటి మిగల్చాలని కోరుకుంటున్నాను అధ్యక్షా॥ *** మరి కార్పొరేట్స్ యివన్నీ కూడా దోపిడీ జరుగుతున్నాయి॥ దీన్ని అయినా సరే విడిచి పెట్టాలని అడుగుతున్నాను॥

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- *** దీనికి సంబంధం లేదు॥ నేను వాటిని ఎక్స్‌పంజ్ చేస్తున్నాను॥

శ్రీ టి॥ సీతారాం:- మత్స్యకారులు వున్నారు॥ వారు యివాళ సాగరపుత్రులు - సాగరంలో వున్న సంపదను నమ్ముకుని ఇవాళ బ్రతుకుతున్నారు॥ తరతరాలుగా వారు సంప్రదాయంగా, ఆచారంగా వస్తున్నటువంటి కమ్యూనిటీ వారిది॥ ఇవాళ సముద్రంలోకి వెళితే తిరిగి వచ్చే గ్యారంటీ లేదు॥ అలాంటి వారి వద్ద మీరు ఏమి చేస్తున్నారు? నీలి విప్లవము అనే పేరుతో మురుగు విప్లవాన్ని కొనసాగిస్తున్నారు యీ రాష్ట్రంలో॥ ఈ మత్స్య కార్మికుల పొట్టలు కొట్టడానికి సిద్ధపడుతున్నారు॥ రొయ్యల పెంపకం పేరుతో వారికి తరతరాలుగా వున్న భూములను ఆక్రమించుకోవడానికి ప్రయత్నం జరుగుతున్నది॥ సంపన్నవర్గాల వారికి, ధనికవర్గాల వారికి, ధనికులకు.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సీతారామ్‌గారూ, యిప్పటికే 40 ని॥లు తీసుకున్నారు; మూడు నిముషాలలో కన్‌క్లూడ్ చేయండి? లేకపోతే మైక్ తీసేస్తాను॥ I have shown so much latitude.

శ్రీ పి॥ అశోకగజపతిరాజు:- స్పీకర్‌సార్...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అశోకగజపతిరాజుగారూ, ఇనిషియేషన్ వుంటే 30 ని॥లు; వైండింగ్ అప్ మీద 20 ని॥లు ఇస్తున్నాము॥ ఈ రకంగా బెదిరించే కన్వెన్షన్ తొలగించి, ఛైర్‌ను గౌరవ పరిస్తామనంటే లాభం లేదు॥ ఇది చాలా బాడ్ హాబిట్... గౌరవ పరచడం పద్ధతి కాదు॥

Sri P. Ashoka Gajapathi Raju:- Mr. Speaker Sir, let me appeal to you Sir - My submission to the Chair is - in initiation and windingup the concerned Hon'ble Members are getting a little more time. This has been a practice. That is our request.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అవన్నీ కన్సిడరేషన్‌లో తీసుకుని, ఇనిషియేషన్‌కు 20 ని॥లు, నేను యిప్పటికే 35 ని॥లు యిచ్చాను॥ ఇంకో 15 ని॥లు, అర్థగంట, అంటే హౌస్ యొక్క శాంక్షిటీ పోతుంది॥ You have to maintain the dignity and the sanctity of the House. You must try to complete within

*** Expunged as ordered by the Chair.

the time. The Greatness of Parliamentarian lies in the adjusting his speech according to the time.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, kindly give him ten more minutes Sir - he will conclude the same.

(Interruptions)

శ్రీ జె॥ చిత్తరంజన్‌దాసు:- గౌరవసభ్యులు సోషల్ వెల్‌ఫేర్ బడ్జెట్ నుంచి డ్రైవర్ట్ అయిపోతున్నారు॥ ఫిషరీస్, ఎక్సైజు, అదర్ డిపార్ట్‌మెంట్సుకు వెళ్తున్నారు॥

శ్రీ టి॥ సీతారాం:- దిస్ కమ్యూనిటీ బిలాంగ్స్ టు బి॥సి; మీరు సజెస్ట్ చేయండి అధ్యక్షా.....

శ్రీ జె॥ చిత్తరంజన్‌దాస్:- కమ్యూనిటీ ఒకటి; డిపార్ట్‌మెంటు ఒకటి.....

శ్రీ టి॥ సీతారాం:- ముఖ్యమంత్రిగారు హోల్డ్ చేస్తున్నారు॥ వారిని కోరుతున్నాను॥

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఓవర్‌లాపింగ్ అవుతుంది॥ అది తప్పదండి?... లేటు అయిపోయింది; కానీయండి.....

(ఇంటరప్షన్)

శ్రీ ఎ॥ సుభాష్ చంద్రబోసు:- శ్రీ సీతారామ్‌గారు మాట్లాడుతుంటే నేను విన్నాను॥ ఆయన మాట్లాడుతుంటే ఇంటరప్ట్ కావడం మంచిది కాదనే అభిప్రాయంతో ఇంటరప్ట్ కాలేదుగాని, స్వర్గీయ రాజీవ్‌గాంధీగారి టెక్స్‌టైల్ పాలసీవల్ల యిది నాశనం అయిపోయిందనే మాటను ఆయన విత్‌డ్రా చేసుకుంటే మంచిది అని నా అభిప్రాయం... ఎందుకంటే...

(Interruptions)

Sri T. Seetharam:- That is my opinion.....

(Interruptions)

Sri A. Subhash Chandra Bose:- No - Let me say Sir, మీరు అక్కడ వుండి, స్వర్గీయ రాజీవ్‌గాంధీగారి మీద ఆయన చేసినటువంటి కామెంట్సును విత్‌డ్రా చేసుకోకపోతే, ఆయన స్వర్గీయ్ రాజీవ్‌గాంధీ మీద, ఇందిరాగాంధీ మీద వ్యక్తిగతంగా ఎటాక్ చేశారని బ్రతికించుకోవాలంటే, అది మీరు ఎలా చేస్తే - I am telling you - this will be not the end. It is only a beginning of the [illegible] to tell you this. I want him to withdraw [illegible]

(Interruptions)

*** [illegible]

Sir, I am not going to yield. You have to take a decision and I want a clarification and decision from you.

Mr. Deputy Speaker:- No more submission - and there must be an end for this. One by one please - and not all submissions all of a sudden.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, what the Hon'ble Member has talked - is about the Policy.

Mr. Deputy Speaker:- I am withdrawing the mike of both. I withdraw the mike from Mr. Raju also. Both of you are wasting time. Please resume your seats. I am withdrawing mike of both of them. Mr. Bose, if necessary I will give you time afterwards.

(Sri P. Ashoka Gajapathi Raju was on his legs)

Mr. Raju, you cannot tenaciously fight like this. Please resume your seat. If necessary I will give you again.

(Interruption)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్···

శ్రీ పి· పెంచలయ్య:- అధ్యక్షా,·····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి, తరువాత మాట్లాడుదురు·····

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:- సార్, వారు మాట్లాడుతూ, చాలావరకు ఎన్ని ఆధారరహితమైనవో వారికి తెలిసిందే· *** అది రికార్డుల నుంచి తొలగించండి? నాకు ఏమి సంబంధం సార్ – నా పేరు వాడారు ఆయన· నిజాలు లేనిది ఆయన మాట్లాడుతున్నారు· వాస్తవానికి విరుద్ధమైన విషయాలన్నీ మాట్లాడుతున్నారు· అవన్నీ రికార్డులోకి పోతే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అవి ఫాల్సు అనిపించుకుంటే మీకే అడ్వాంటేజ్, వారికే అవమానం కదా···

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:- అవి తీసెయ్యండి? నా పేరు చెప్పారు···

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రికార్డు మాస్తాను··· మీకు ఎఫెక్టు అయితే తీసేస్తాను· ఇప్పుడు సుభాష్ చంద్రబోసుగారు క్లారిఫికేషన్ మీద రాజీవ్‌గాంధీ పాలసీ మీద

*** Expunged as ordered by the Chair.

కామెంటు చేశారు. అది తప్పు. ఎలా చేయకూడదనీ రెయిజ్ చేసినటువంటి దానిలో - రాజీవ్ గాంధీ చనిపోయిన పద్ధతి, వారు వహించిన నాయకత్వం చూసి, బాధపడని వారుండరు. ఆయనపై గౌరం పెంచుకొనని వారు వుండరు. కాని, ఆయన పాలసీ గురించి మాట్లాడే టప్పుడు ఎవరి అభిప్రాయాలు వారు చెప్పుకోవచ్చు. వారు రాజీవ్‌గాంధీ పేరు ఎంత తక్కువగా యిటువంటి ఎడ్వర్సుగా ప్రస్తావించడం, తక్కువగా చేస్తే అది వ్యక్తి యొక్క గౌరవం పెరుగుతుంది తప్ప అంత గొప్పగా వ్యవహరించి, అంత దారుణంగా చనిపోయిన వ్యక్తి గురించి పాలసీ విషయం మెన్షన్ చేయడం అంటే, అది వారి *** నిదర్శనం తప్ప, దాని బోలికి వెళ్లడం లేదు. ప్రత్యేకించి నేను కూర్చున్నా. ఎవరు కూర్చున్నా ఛైర్‌లో, నాకు రాజీవ్‌గాంధీ మీద గౌరవం, బాధ వున్నది. విశ్వాసం వున్నది. సానుభూతి వున్నది. బాధ వున్నది. ఎవరు కూర్చున్నా కూడా, అది ఎక్స్‌పంజ్ చేయడానికి వీలులేదు. ఎలా చేస్తున్నాను. It is a matter of *** of individual.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎవరి *** అండి?...

Mr. Deputy Speaker:- It is a matter of *** of individual. చాలా గౌరవమైన మాట ఉపయోగించాను. చాలా మృదు మాటను వినియోగించాను. ఆయన గురించి అడ్వర్సుగా రిఫర్ చేయడం..... I leave it to the *** of the individuals. I leave it to the individuals. సీతారామ్ గారు కంటిన్యూ చేయండి....

(ఇంటరప్షన్)

శ్రీ టి. సీతారాం:- మీరు అలా కామెంట్ చేసి వుండేది కాదు. *** అనే దాన్ని 7.40
ఉపసంహరించుకోవాలి. దట్ యూజ్ నాట్ ప్రాపర్... సభ్యులు బాధపడడం ఆ ఛైర్‌లో రా.
మీరు అనుకుంటే - అయాం సారీ.... మేము కూడా అనవలసి వస్తుంది. ఇక్కడ, ***
కోసం - అది పర్సనల్‌గా కోట్ చేశారు కాబట్టి, నేను హర్ట్ అయ్యాను. కాబట్టి, యిక్కడ గౌరవసభ్యుని *** గురించి ప్రశ్నించి హర్ట్ చేయడం ఎంత మాత్రం సమంజసం కాదు. అది సభా సంస్కృతికి ఇంకొక కొత్త సంస్కృతికి తెస్తున్నారు...

(ఇంటరప్షన్)

నేను పాలసీ మాట అన్నాను. నాకు వివరణ యివ్వడానికి అవకాశం యివ్వాలి.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు అది కరెక్ట్ చేయండి.....

శ్రీ టి. సీతారాం:- నేను మాత్రం ఎలా చేయను సార్.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు ఎలిగేషన్స్ చేయడం.....

*** Expunged as ordered by the Chair.

శ్రీ టి· సీతారాం:- మీరు అలాంటి కామెంటు చేసి వుండకూడదు··· వారు అంటే వేరే విషయం - మీరు ఉన్నతమైన స్థానంలో వుండి, ఒక గౌరవ సభ్యున్ని హార్ట్ చేసి ఒక కొత్త సంప్రదాయాన్ని ప్రవేశపెట్టకండి దయచేసి··· ప్లీజ్· మీరు కొత్త సంస్కృతికి నాంది ప్రస్తావన చేయకండి సార్·····

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, దేశ జాతీయ నాయకులన్నన, ప్రతి నాయకుడి న్నెన గౌరవం వుంటుంది తప్పు కాదు· గౌరవం వుండాలి· గౌరవిద్దాం - వారి విధానాల మీద విమర్శించ కూడదు అనే విషయం సర్నెంది కాదు· దాన్ని విమర్శించే దానిలో మీకు కూడా కొన్ని అభిప్రాయాలు వుండవచ్చు· ఎదుటి వారిని *** అనకూడదు· కాబట్టి మీరు *** అని ఎందుకు అనాలి? అనకూడదు కదా? వారిని గురించి జనం అర్థం చేసుకుంటు న్నారు·

(ఇంటరప్షన్)

దయచేసి నా మాట వినండి· రూలింగు యిచ్చే హక్కు మీకుంది· అలాంటి జాతీయ నాయ కుల గురించి తప్పుడు రిమార్క్సు ఏమైనా పొరపాటు చేస్తే, అదే పనిగా విమర్శిస్తే, ఎదుటివారిని ప్రజలు అర్థం చేసుకుంటారని ఆ మేరకు అనవచ్చు కాని, ఆ పదము ఉపయో గించడం సర్నెంది కాదని నా అభిప్రాయం·

(ఇంటరప్షన్)

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, While making your observation on my friend's remarks whatever he has raised, you have made an uncharitable remark towards our Party. Sir, the inference - you can get the records and kindly checkup. We have to appeal to you Sir, that it is not correct Sir. We are cultural people Sir - we have been in the Government in the State Sir. In fact, we have been trying to bring the people's problem also to the Notice of the House Sir. Our request to you also Sir - from this morning we have been noticing that we are unable to put two sentences across Sir. This is a little unfair to us Sir. Please withdraw that remarks and we can continue with the business Sir. Otherwise it is difficult - we are all respective people Sir - It is our job to protect your interest Sir - and to uphold your dignity. We are willing to do Sir - But I am sorry to say Sir, and my request to you is - kindly expung that word *** from your remarks.

(Interruptions)

*** Expunged as ordered by the Chair.

భారీ పరిశ్రమల శాఖా మంత్రి (శ్రీ పి॥ రామచంద్రారెడ్డి):- సార్, చాలా ఓవర్ టైమ్ కూర్చుంటున్నాం॥ తాము రికార్డును చూడండి? ఏది ఎప్రాప్రియేట్ కాదో అది తీసేయండి॥ పదజాలం గురించి అక్కడ ఆపేసి, మీరు డిబేట్ కంటిన్యూ చేయండి॥ అది రికార్డులో మీరు చూసి ఏది ఎప్రాప్రియేట్ కాదో ఛైర్‌కు అధికారం యిస్తున్నాం అది తీసేయండి? లెటజ్‌గో స్ట్రెయిట్ టుది డిబేట్॥॥॥॥

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పొరపాటు జరిగితే విత్‌డ్రా చేసుకోవడంలో॥॥॥ We will peruse the records leisurely.

Sri P. Ramachandra Reddy:- I appeal this to the Hon'ble Member - Let us go for regular business. దేర్ యీజ్ నో మోర్ డిస్కషన్॥॥ పట్టుదల ఎందుకండి? ॥॥॥ ఎనిమిది గంటలు అయింది॥॥॥

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, we are hurt by that word.

Mr. Deputy Speaker:- You are hurting everybody at every-time.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, we never hurt - we are hurt by that word Sir. Therefore...Sir, from this morning we have been seeing that the Ministers are directing our speeches and telling. How are we expect to speak Sir. What are we suppose to do Sir? Sir, you are also making a little bit difficult for us - for your running commentary. This is unfortunate thing Sir. We are hurt for this word - Kindly look into it and kindly settle it here. Sir, we are willing to co-operate. You please finish it immediately Sir.

Mr. Deputy Speaker:- Immediately after closing the Session, we will do it.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, please bring it immediately and check up.

(Interruptions)

శ్రీ పి॥ రామచంద్రారెడ్డి:- డిబేట్ కంటిన్యూ చేయండి॥ ఎంత రాత్రి దాకా కూర్చుంటారు? రికార్డును చూసి తీసేస్తారు॥॥

(ఇంటరప్షన్)

Mr. Deputy Speaker:- I do not hurt anybody. I will look to it. Let us continue. That does not mean to hurt anybody.

(Interruptions)

శ్రీ టి. సీతారాం:- మీరు రూలింగు యిచ్చే పరిస్థితుల్లో నాకు అవకాశం యివ్వండి. మీరు వాంటెడ్‌గా అన్నారో, లేక ఏక్సిడెంటల్‌గా అన్నారో తెలియదుకాని, మీరు స్పష్టంగా *** అని మాత్రం అన్నారు. మీరు అనడంతో నేను హార్ట్ అయ్యాను సార్...

Mr. Deputy Speaker:- That will be removed from the records. What is likely to hurt you, it will be removed. I do not stand for prestige for these things.

Sri P. Ramachandra Reddy:- Sir, Let us come back to subject.

Sri T. Seetharam:- Thank you Sir.

7.50 రా. శ్రీ పి. రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, సీతారాంగారిని కోరేది ఏమిటంటే ఏది హ్రాపర్ కేటివ్ అయితే దానిని తీసివేస్తారు. డిబేట్ మొదలు పెట్టండి.

Mr. Deputy Speaker:- All right. Mr. Seetharam whatever likely to hurt you, I removed it from the record. Continue.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- థాంక్యూ.

శ్రీ టి. సీతారాం:- బి.సి.లకు సంబంధించి గత శాసనసభ సమావేశాల్లో ముఖ్యమంత్రిగారు ఒక అస్యూరెన్స్ సభకు ఇచ్చారు. ఈ రాష్ట్రంలో కాపులతో స్నేతం వంగర, తొండి, కోరకుల, కేవిటి ఇతరత్రా మిగిలిన కులాలు కూడా మొత్తం 37 కులాలు వున్నాయి. వాళ్ళందరినీ కూడా సపరేట్ కమీషన్ వేసి ఆ పరిధిలోకి తెచ్చే ప్రయత్నం చేస్తామని ఈ సభలో గౌరవనీయ ముఖ్యమంత్రిగారు అస్యూరెన్స్ ఇచ్చారు. మురళీధరరావు కమీషన్ రిపోర్టు మీద ప్రతిపక్ష సభ్యులు పట్టు పట్టినప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు హుందాతనంగా లేవి అస్యూరెన్స్ ఇచ్చారు. కానీ ఇంతవరకు దానిమీద ఎలాంటి ధర్య తీసుకోలేదు. మరి కమీషన్‌ను వేసే ఆలోచన ఏ దశలో వున్నది? ముఖ్యమంత్రిగారు కానీ, సోషల్ వెల్‌ఫేర్ మినిస్టర్ కానీ, బి.సి. వెల్‌ఫేర్ మినిస్టర్ కానీ దానికి సర్నెన సమాధానం యివ్వాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అయినా ఇంతవరకు హరిజనులకు కానీ, గిరిజనులకు కానీ, బి.సి.లకు కానీ ఒక పట్టా యివ్వలేదు. ఇవాళ మేము జిల్లాలలో వున్న కలక్టర్లకు గానీ, జాయింట్ కలెక్టర్లకు కానీ, సోషల్ వెల్‌ఫేర్‌కు సంబంధించి.....

(అంతరాయం)

*** Expunged as ordered by the Chair.

అయ్యా, మా అభిప్రాయాలు మేము చెబుతున్నాము॥ నాకు మాట్లాడే హక్కు వున్నది॥ దానిని ఎవరూ కాదనలేరు॥

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో కామెంట్స్॥ No running comments.

శ్రీ టి॥ సీతారాం:- మేము అప్పులు చేశామో, తిప్పలు చేశామో జనం మమ్ములను ఓడించారు॥ కానీ ఒకటి మాత్రం చాలా స్పష్టంగా చెబుతున్నాను॥***

Mr. Deputy Speaker:- That does not go on record.

శ్రీ టి॥ సీతారాం:- కాబట్టి నా అభిప్రాయాలు నేను చెబుతున్నాను॥ వారి అభిప్రాయాలు వారు చెప్పుకోవచ్చు॥ ఇవాళ ప్రభుత్వం కోట్లాది రూపాయలు బడ్జెట్‌లో ప్రొవిజన్ కల్పించామని, నష్ట పరిహారం చెల్లిస్తున్నామని దాని పైన డబ్బులు ఇస్తున్నామని చెబుతున్నది॥ కానీ మేము కలెక్టర్లను, జాయింట్ కలెక్టర్లను అడిగితే మాకు ఎలాంటి సమాచారం కానీ, డబ్బులు కానీ రాలేదని స్పష్టంగా చెబుతున్నారు॥ అయితే ఈ రాష్ట్రంలో ఒక పేదవాడికి కానీ, వెనుకబడిన వర్గాలకు కానీ, హరిజనులకు కానీ, గిరిజనులకు కానీ ఒక భూమి పట్టా కూడా ప్రభుత్వం ఇవ్వలేదు॥ కానీ జనప్రియ ఎడ్యుకేషనల్ సొసైటీకి 125 ఎకరాలు మాత్రం వ్యాసుకోడానికి సిద్ధపడ్డారు॥ మొన్న ప్రభుత్వం ఇచ్చిన డెంటల్ కళాశాలలు బి॥సి॥లకు కానీ, ఎస్॥సి॥లకు కానీ, ఎస్॥టి॥లకు కానీ ఒక్కరికి అంటే ఒక్కరికి ఇచ్చిందా అని నేను అడుగుతున్నాను॥ ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేకమైన ఫ్యాక్టర్స్‌లో కాపుల పోరాటం వున్నది॥ మరి వారికి ఇచ్చారా అని అడుగుతున్నాను॥ అసలు ప్రభుత్వానికి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? అందులో బి॥సి॥లు, ఎస్॥సి॥లు, ఎస్॥టి॥లు వున్నారా? వారికి ఇచ్చారా అంటే లేదు॥ ***

(అంతరాయం)

Mr. Deputy Speaker:- It is not at all relevant here. It does not go on record.

శ్రీ టి॥సీతారాం:- *** ఇవాళ మెడికల్ అండ్ డెంటల్ కాలేజీలు పూర్తిగా ధనవంతుల చేతుల్లో వున్నాయి॥ అమ్ముడు పోయాయి॥

(అధికార పక్షం నుంచి తీవ్ర అభ్యంతరం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సబ్జక్ట్ కాకుండా మాట్లాడితే రికార్డులలోకి వెళ్లదు॥ మీరు సమయం వృధా చేస్తున్నారు॥ వైండప్ చేయండి॥

(అంతరాయం)

*** Expunged as ordered by the Chair.

శ్రీ టి· సీతారాం:– ప్రభుత్వానికి పెట్టిన దరఖాస్తులలో బాలాగౌడ్‌గారి దరఖాస్తు కూడా వున్నది· ఈజ్ హి నాట్ బి·సి·? వారికి ఎందుకు యివ్వలేకపోయారు అంటే ముడుపులు చెల్లించలేదు కాబట్టి·

(అంతరాయం)

ఆంధ్ర మహిళా కళాశాల వున్నది·

Mr. Deputy Speaker:- I request the Minister for Tribal Welfare to give his reply.

శ్రీ టి· సీతారాం:– ఎలిజిబులిటీ వున్న వారికి ఎందుకు యివ్వలేదు· ఇవాళ క్రిస్టియన్ మిషనరీస్ వున్నాయి· సౌండ్ పార్టీతో ఇవాళ నడపగలిగే పరిస్థితి వున్నది· క్రిస్టియన్ మైనారిటీస్ కానీ, ముస్లిం మైనారిటీస్ కానీ అవుట్ ఆఫ్ 12 మెడికల్ కాలేజీలలో 9 రెడ్లకు ఇచ్చారు· రెండు రాజులకు ఇచ్చారు· ఒకటి కమ్మకు ఇచ్చారు· డెంటల్ కాలేజీలు మైశ్యులకు అమ్ముకున్నారు తప్ప ఇవాళ రిజర్వేషన్స్ ఏమీ పాటించారని ఈ సందర్భంగా అడుగుతున్నాను· ఒక ఎస్·సి·కి, ఒక ఎస్·టి·కి·, ఒక బి·సి·కి యివ్వమని అడుగుతున్నాను· వారు ఇవాళ కొంత మందికే ఇస్తున్నారు· 'నేలి విప్లవం' పేరుతో మత్స్యకారులకు సదుపాయం కల్పించాలి· కానీ విజయనగరం జిల్లాలో ఆదిలాబాద్‌కు చెందిన ఎం·పి· ఇంద్రకరణ్‌రెడ్డికి 85 ఎకరాలు ఇచ్చారు· ఆ విషయం అడుగుతున్నాను· సంపన్న వర్గాలకే సహకరిస్తున్నారు·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇష్యూ వదలివేయండి· 20 నిమిషాల నుంచి మాట్లాడుతున్నారు· ఇక మీరు మాట్లాడితే రికార్డులలోకి వెళ్లదు· సమయం లేదు· మీకు ఇచ్చిన సమయం అయిపోయింది· గంట దాటింది· భీంరావుగారు మాట్లాడండి·

శ్రీ కె· భీంరావు:– అధ్యక్షా,·····

శ్రీ టి· సీతారాం:– ఒక్క నిమిషం అధ్యక్షా·····

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏమిటండీ మర్యాద లేకుండా ఈ అల్లరి· సమయం అయిపోయింది·

శ్రీ టి· సీతారాం:– ఒక్క నిమిషం సర్· ఇదే సభలో గౌరవనీయ సమరసింహారెడ్డి గారు రిజర్వేషన్స్ పాటిస్తున్నాం అని చెప్పారు· He also said that merit cannot be a casuality at the cost of reservation. గవర్నమెంట్ ప్లెడర్స్ అప్పాయింట్ టైమ్‌లో మేము నిలదీసి అడిగితే గౌరవ మంత్రిగారు పాటిస్తున్నాం అన్నారు·

Mr. Deputy Speaker:- I withdraw mike to Seetharam.

శ్రీ టి॥ సీతారాం:- రిజర్వేషన్స్‌మీద వీరికి వున్నటువంటి మమకారం ఏపాటిదన్ అడుగుతున్నాను॥ జుడీషియరీ అప్పాయింట్‌మెంట్స్ విషయంలో రిజర్వేషన్ పాటిస్తున్నారా అంటే లేదన్నారు॥ ఎందుకంటే నాన్ పెన్షనబుల్ జాబ్ కాబట్టి అన్నారు॥ విలేజ్ అసిస్టెంట్స్ ఆఫీసర్స్ అప్పాయింట్‌మెంట్స్ సమయంలో రిజర్వేషన్స్ పాటించలేదు॥ దీనివలన ప్రభుత్వానికి హరిజనులమీద, గిరిజనులమీద, ఏపాటి మమకారం వున్నదో అర్థం అవుతున్నది॥

(అంతరాయం)

డాక్టర్ జి॥ కుతూహలమ్మ:- మొసలి కన్నీరు.....

శ్రీ టి॥ సీతారాం:- అమ్మా కుతూహలమ్మా ఈ కాలేజీలలో ఒక కాలేజీ నువ్వు తెచ్చుకోవమ్మా॥ మొసలి కన్నీరు ఎవరు కారుస్తున్నారో మీకే అర్థం అవుతుంది॥ వారికి దమ్ము వుంటే, సత్తా వుంటే ఇవాళ బి॥సి॥లకు ఒక కాలేజీ ఇమ్మనండి॥ కాపులకు ఇమ్మనండి॥ ఎస్॥టి॥లకు, ఎస్॥సి॥లకు ఇమ్మనండి॥

(Repeated Interruptions)

(అధికారపక్షం నుంచి తీవ్ర అభ్యంతరాలు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను డిస్‌ఎలవ్ చేస్తున్నాను॥

శ్రీ టి॥ సీతారాం:- ఎందుకు డిస్‌ఎలవ్ చేశారు॥ క్లారిఫై చేయాలి॥ ఈ రాష్ట్రాన్ని పరిపాలించే ముఖ్యమంత్రి.....

Mr. Deputy Speaker:- Mr. Seetharam, you are trying to bullying down. This bullying and bargaining habit is not good. ఈ దౌర్జన్యం సాగడానికి వీలులేదు॥ మీకు మ్యానర్స్ తెలియదు॥ సభా మర్యాద తెలియదు॥ That does not go on record. I will have to take action against you. I do not yield to your 'Jabardasthi'.

Minister for Tribal Welfare (Sri K. Bhim Rao):- Hon'ble Speaker, Sir, the total estimates for Tribal Welfare Department under Demand No. XXVI is Rs. 125.56 crores. The Commissioner's budget is increased by Rs. 14.80 crores which come o Rs. 13.37% net increase over the last year. The total allocation from Non-Plan is Rs. 60.78 crores.

(శ్రీ టి॥ సీతారాంగారు మంచినీళ్లు తెప్పించుకుని తాగడాన్ని కాంగ్రెసు పార్టీకి సంబంధించిన సభ్యులు కొంత మంది అభ్యంతరం తెలియజేసారు)

(Interruption)

The total allocation under Plan is Rs. 41.75 crores and under Centrally Sponsored Schemes Rs. 21.02 crores and under Sub-Plan amounting to Rs. 30.36 crores. In total, 24 Members participated under Welfare Demands and out of that, 20 Members suggested various points with regard to the Tribal Welfare Department and I have taken note of all these suggestions Sir, and now I want to highlight certain points for the development of the tribals. Tribal Welfare Department has 2 to 3 categories of programmes - Education, economic development and other programmes. Under Economic Development Programmes the first is Education Programme, Sir. Out of the total outlay, 44% we are spending for educational pruposes. That comes to Rs. 55.00 crores. Like that for economic programmes we are spending Rs. 47 crores. Under Sub-Plan we are spending Rs. 36 crores for economic programmes.

(శ్రీ కె. సుబ్బారాయుడుగారు మంచినీళ్లు తెప్పించుకుని తాగసాగారు)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (వినుకొండ):- అధ్యక్షా, ఒక్క నిముషం సర్. కావాలని ఎగతాళి చేయడం కోసం ఈ సభలో సభ్యులు మంచినీళ్లు తెప్పించుకుని తాగుతున్నారు. ఈ సభలో మంచినీళ్లే కాక, కాఫీలు, టిఫిన్స్ కూడా తెప్పించుకోవచ్చా? స్పీచ్ ఇచ్చే టప్పుడు గొంతు పొరబోతే మంచినీళ్లు తాగడం అలవాటు. మీరు ఒకసారి చెప్పండి.

(Interruptions)

Mr. Deputy Speaker:- Do not behave in a silly manner.

పంచదార, వాణిజ్య శాఖా మంత్రి (శ్రీ మహ్మద్ జానీ):- స్పీకర్ సర్, డిసెన్సీ తెలియకుండా బిహేవ్ చేస్తున్నారు. ఒకసారి ఈ సభలో తీసుకువచ్చిన తరువాత ఐ వాంట్ ఏ క్లారిఫికేషన్ ఫ్రం ది ఛైర్. సభ్యులు లెంగ్తీ స్పీచ్ ఇచ్చేటప్పుడు గ్లాసు పక్కన పెట్టుకునే అవసరం ఉంది. తాగడం అనవాయితీ ఉంది. ఒకసారి ఈ హౌసులో ఒక శాసనసభ్యుడు రెయిజ్ చేసిన తరువాత ఈ హౌసు యొక్క ప్రతిష్ఠ, గౌరవానికి సంబంధించిన సమస్య మీద కావాలని వెక్కిరించే విధంగా చేయడాన్ని ఖండించవలసిన అవసరం ఉంది. ఛైర్ ద్వారా కోరేది ఏమంటే డెకోరమ్ ఏదయితే మెయిన్‌టెయిన్ చేసుకుంటున్నామో దానిని కాపాడవలసిన బాధ్యత కూడా ఉంది. మీ రూలింగు దీనిలో కావలసిన అవసరం ఉంది. వెక్కిరింపుగా సభను అప్రదిష్ఠ చేయడం కోసం చేసిన చర్యగా భావిస్తున్నాను. ఈ హౌసు కూడా అదే భావిస్తున్నది. దీని మీద ఖచ్చితంగా మీ రూలింగు ఇవ్వవలసిన అవసరం ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వాట్ మిస్టర్ సుబ్బారాయుడు? ఏమిటి మీరు గ్లాసులతో మంచినీళ్లు తెప్పించుకుని తాగుతున్నారు?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– మీరు చెప్పండి సార్ మాకు.

Sri Mohd. Jani:- He is absolutely misguiding the House, Sir.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు మంచినీళ్లు తాగారు అంటున్నారు. ఇంకేమీ తాగ లేదు అంటున్నారు కానీ మెంబర్సు లోపలకు మంచినీళ్లు తెప్పించుకుని తాగకూడదు. తెలియకపోతే ఇకమీదట తెలుసుకోండి. అబ్జెక్షన్ పెట్టిన తరువాత అయినా డీసెన్సీ పాటిస్తే బాగుండేది. స్పీచ్ ఇచ్చేటప్పుడు ఎవరయినా తాగవచ్చు. కానీ, మామూలుగా మెంబర్స్ లోపలకు తెప్పించుకుని తాగకూడదు. చెప్పిన తరువాత కూడ చేయడం ఇట్ లుక్స్ సిల్లీ.

శ్రీ మహ్మద్ జానీ:– అయితే మేము అనుకోవలసి వస్తుంది. ఈ కల్చర్‌ని ఈ సభలో వాళ్లు తీసుకురాదలచుకున్నారు. వాళ్ల కల్చర్‌కు నిదర్శనం ఇది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– కొత్త మెంబరు కనుక తెలియక పోవచ్చు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– తెలియకపోవడం ఏమిటి? ఒకసారి అబ్జెక్షన్ చెప్పిన తరువాత మళ్లీ తెప్పించుకుని తాగడం ఏమిటి?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– దయచేసి వినండి. మీరు హౌసులో మంచినీళ్లు తాగారు అన్నారు. దీనిని ఇంత పెద్ద ఇష్యూ చేయవలసిన అవసరం లేదు. ఆయన బ్యాండీనో, విస్కీనో ఇంకొక్కటో తాగలేదు. కాబట్టి దీనిమీద ఎక్కువ టైం స్పెండ్ చేయ కుండా వేరే ఐటెంలోకి పోవలసిందిగా కోరుతున్నాను. ఇంక వదిలేయండి. ఇటీజ్ నాట్ ఏ బిగ్ ఇష్యూ.

Sri Mohd. Jani:- If this is the tradition that is going to be adopted by them in this House, we sit, Sir. We want your protection, Sir.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బ్యాండీ, విస్కీ తాగడానికి ఈ హౌసులో ఎన్నడూ పర్మిషన్ ఇవ్వడానికి వీలులేదు. ఆ విధంగా అది జరగదు. అది తాగినట్టుగా వారు అనడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీరు రూల్సు ప్రకారం పోదాం అంటే మాకు అబ్జెక్షన్ లేదు. ఇదే హౌసులో ముఖ్యమంత్రిగారయితే చాలాసార్లు మెడిసన్స్ వేసు కున్నారు. మేము చూస్తూనే ఉన్నాము. ఇవన్నీ చాలా జరుగుతున్నాయి. మీరు స్ట్రిక్ట్‌గా రూలింగు ఇవ్వండి. రేపటి నుంచీ సభా సాంప్రదాయాల ప్రకారం పోదాము. మేము కూడా పాయింటాఫ్ ఆర్డర్ రెయిజ్ చేస్తాము. మీరు దాని ప్రకారం నిర్వహించండి. మాకేమాత్రం అబ్జెక్షన్ లేదు. ఫుల్‌గా కోఆపరేట్ చేస్తాము.

శ్రీ మహ్మద్ జానీ:– తమరు ఆదేశించిన దానికి సిద్ధపడి ఉంటాము. మేము కట్టుబడి ఉంటాము. వాళ్లను కూడా కట్టుబడి ఉండమనండి.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– మీరు కంట్రోలులో ఉండండి· మీరు మాకు చెబుతున్నారేమిటి కంట్రోలు గురించి· మీరు కంట్రోలులో ఉండండి·

శ్రీ మహ్మద్ జానీ:– ***

(అంతరాయం)

నీవేమీ నాకు నేర్పక్కరలేదు· *** అంతా మాకు తెలుసు·

(అంతరాయం)

ఈ రాష్ట్ర ప్రజలకు అంతకన్నా బాగా తెలుసు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ఈజిట్ ఏన్ ఇష్యూ· ***

(అంతరాయం)

శ్రీ మహ్మద్ జానీ:– ***

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇరు ప్రక్కలా ఒకరి పైన ఒకరు చేసుకున్నటువంటి కామెంట్సు, నిందలు – బోత్ సైడ్స్ ఎక్స్‌పంజ్ చేస్తున్నాను· The mutual exchanges between both sides were expunged from the records. ఇరు ప్రక్కల నుంచీ వేసుకున్న కేకలు ఎక్స్‌పంజ్ చేస్తున్నాను·

(అంతరాయం)

(కొంత మంది టి·డి·పి· సభ్యులు తమ సీట్లు వదిలి స్పీకర్ పోడియం వద్దకు రాబోతుండగా)

ఏమిటి మర్యాద లేకుండా ఆ బిహేవియర్ ఏమిటి? Your behaviour is abnorxious.

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా,·····

శ్రీ ఎస్· వెంకటేశ్వరరావు:– ఆ మంత్రిగారికి మైకు ఎట్లా ఇచ్చారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీకు వచ్చినట్లే వాళ్లకూ వచ్చింది· మీరేదో కొట్లాటకు వచ్చినట్లుగా కనపడుతున్నది తప్ప శాసనసభలో చర్చకు వచ్చినట్లు కనపడడం లేదు· ఇదేనా పద్ధతి? ఏమిటి వెంకటేశ్వరరావుగారు మీరు మాకేమీ చెప్పనవసరం లేదు· చూడండి· ఇదేనా పద్ధతి·

8·10 రా· శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, మనం ఇక్కడ చేసుకునే చర్చల సరళి కొంచెము మారవలసిన అవసరం వున్నది· మన స్థాయిని కూడా పెంచుకునే దానికి అందరం కలిసి

*** Expunged as ordered by the Chair.

ప్రయత్నం చేయవలసిన అవసరం వున్నది॰ తమరికి నిబంధనలు బాగా తెలుసు॰ సభలో సాంప్రదాయాలు, నిబంధనలు పాటించవలసిన గురుతరమైన బాధ్యత తమపైన వున్నది॰ గౌరవనీయులైన సీతారాంగారు మాట్లాడుతూ హౌస్ అంతా చూస్తున్నది అన్నారు॰ ఎన్నో పర్యాయాలు చెయ్యి వూపుతూ ఒక చెయ్యి నొప్పి పుడితే మరల ఇంకో చెయ్యి వూపుతూ ఇలా గెస్టిక్యులేట్ చేస్తూ నియమ నిబంధనలకు విరుద్ధంగా వున్నప్పటికి కూడా కొంచెము సహించి యువకుడు ఏదో ఉద్రేకంతో మాట్లాడుతున్నారనే భావంతో సర్దుకుపోతున్నాము॰ అంతమాత్రమే కాదు॰ సభా నిబంధనలకు విరుద్ధంగా ఎవరు నడుస్తున్నా ఏమిటి అనే మాట కూడా ప్రజానీకం గుర్తిస్తూ తగు సమయంలో వాళ్లకు అవకాశం వచ్చినప్పుడు మాకు పాఠం చెప్పవలసి వస్తే చెబుతారు, వారికి చెప్పవలసి వస్తే చెబుతారు॰ అందరికీ ప్రభువులు వాళ్లే॰ తప్పకుండా పాఠం చెబుతారు॰ నేను మనవిచేసేది ఏమిటంటే నేను ఈ శాసనసభలో కానీ, అప్పర్ హౌస్‌లో కానీ కొంత కాలంగా సభ్యుడిగా వుండే అవకాశం కలిగింది॰ ఎప్పుడయినా సరే నాకు తెలిసినంతవరకు నిబంధనలే గాకుండా మనకు కన్వెన్షన్స్ వున్నాయి॰ ఇక్కడ కానీ, పార్లమెంటరీ డెమాక్రసీలో ఎవ్వరయినా సరే ప్రసంగం చేసేటప్పుడు, అది కూడా ఎక్కువ సమయంలో మాట్లాడవలసి వచ్చినప్పుడు గొంతు ఎండిపోయే పరిస్థితులలో తడి చేసుకునే అవకాశం వున్నది॰ దానిని మార్చి కొంచెము అడ్వాన్స్ అవడం ప్రారంభం అవుతున్నది॰ నేను రెయిట్ చేసి ఇది ఒక విషయంగా ప్రస్తావన చేస్తే బయట ప్రజలు విని నవ్విపోతారని చాలా సందర్భాలలో నోరు మెదపడం లేదు॰ నేను చూస్తూనే వున్నాను॰ ఆకలి అయితే టిఫిన్ తెప్పించుకుని తినడం, మంచినీళ్లు తెప్పించుకుని త్రాగడం, ఇవన్నీ చూస్తూ వుంటే ఇది మామూలుగా ఒక చిన్న రెస్టారెంట్‌గా మారిపోతుందా అనే భయం కూడా అప్పుడప్పుడు కలుగుతున్నది॰ అయినప్పటికి కూడా నేను అనేది వీరు, వారు అని కాదు॰ ఎవరు చేసినా కూడా అది సాంప్రదాయ విరుద్ధం॰ సభా గౌరవానికి భంగకరంగా వుంటుంది॰ మనలను ఎన్నుకున్న ప్రతినిధులు మన వ్యవహారాన్ని చూచి, మన సరళిని, మన ప్రవర్తనను మాచి సిగ్గుపడే రోజులు రాకూడదనే మాట ఆవేదనతో మనవిచేస్తున్నాను॰ నేను తమరిని కోరేది ఒక ఫర్మ్ రూలింగ్ ఇవ్వండి॰ వారికి, వీరికి అనే ప్రశ్న లేదు॰ ఇవాళటి వరకు జరిగింది మరిచిపోదాము॰ రేపటి నుంచి సభలో సాంప్రదాయసిద్ధంగా నడుచుకుందాము॰ ఒకరిని ఒకరు అనుకోవలసిన పనిలేదు॰ ఈ రకమైన వాద, ప్రతివాదాలతో మనకు వున్న అమూల్యమైన సమయాన్ని వెచ్చించే కంటే అసలు విషయానికి వద్దాము॰ తమరు ఒక రూలింగ్ ఇవ్వండి॰ స్పష్టంగా కన్వెన్షన్స్ వున్నాయి॰ మరల నేను రిపీట్ చేయవలసిన అవసరం లేదు॰ దయచేసి ఎవరికి వారు అన్వయించుకోవాలి॰ నేను ఎలా నడుస్తున్నాను॰ నా ప్రవర్తనకు అనుగుణంగా వున్నదా, లేదా అనే మాట ఎవరికి వారు ఆలోచించుకుంటే చాలా వరకు సర్దుబాటు అవుతుంది॰ అలా కాకుండా ఒకరికొకరు వేలు ఎత్తి చూపించే దానికి శ్రుతి మించి మాట్లాడేదానికి, ఒకరు మంచినీళ్లు అంటే, ఇలా ఏవేవో మాటలు వింటూ వుంటే అవి ఎంత వరకు గౌరవప్రదమో నాకు తెలియదు॰ ఏమయినప్పటికీ కూడా ఈ సభలో మనం హుందాగా, గౌరవంగా చర్చలు సాగించుకుందాము॰ సభా స్థాయిని పెంచే దానికి ప్రయత్నం చేద్దాము॰ మన అందరి స్థాయిని పెంచే దానికి దయ చేసి దోహదపడవలసిందిగా మనవిచేస్తున్నాను॰

Sri P. Ashoka Gajapathi Raju:- Speaker, Sir, we had no intentions to treat this August House with any type of dishonour. Unfortunately, in recent years it takes two hands to

clap. When an Opposition Member or a Private Member hypothetically goes against the letter of the rule, not the spirit of the rule, I do not think any of us will go against it, because all of us are bound by the same spirit of the rules. The letter of the rule, probably here and there, some one might have gone a little ahead. Sir, any Member can bring it to the notice of the Chair. Sir, that is O.K. But any Minister in Government, itself taking a threatening attitude, it becomes very very difficult, Sir. That may kindly be put an end to. I will be very very happy if no Minister takes a threatening and menacing stand, Sir. If a Member, in a private capacity, commits mistakes, there are many ways of correcting him, including the Chair can give a ruling. But it is extremely difficult for a Chair to give a ruling against the Government because the Minister also represents the Government. So I would request through the Chair - let us all develop and increase our standards. Let us learn to appreciate about what the other person is saying. Let us not delegate ourselves the role of a school teacher. As a Government you have a duty to cl rify. Please clarify. Let us all behave like responsible parliamentarians. First of all, this is a minor issue. You could have easily sent a word to the Member not to drink water in the House. It is not such a big issue to have this type of reaction. Let us go to the people's issue. The Government, I hope, is not misusing this opportunity so that the grants demand need not be replied. It is very important that the demands debate be replied, Sir. I request you kindly to proceed with the demands debate.

Mr. Deputy Speaker:- It does not require any ruling. I only appeal to the Members to follow the advice given by Mr. Rosaiah and Mr. Ashoka Gajapathi Raju and to follow the rules of behaviour hereafter strictly.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- చాలా వర్ఫించారు. సంబంధిత మంత్రులు నోటు చేసుకున్నారు. వాటిలో ఎన్ని చేయగలుగుతుందో అన్నీ ప్రభుత్వం ఆచరణలో పెడుతుంది. వాయిస్ ఓటుతో బడ్జెటును పాస్ చేస్తే మంచిది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వుమెన్ వెల్ఫేర్ మీద బ్రీఫ్‌గా రిప్లయ్ యివ్వమ్మా.

డాక్టర్ జి॥ కుతూహలమ్మ:- అధ్యక్షా, సోషల్ వెల్‌ఫేర్ డిమాండ్ ఉమెన్ వెల్‌ఫేర్ డెవలప్‌మెంట్ మరియు ఛైల్డ్ వెల్‌ఫేర్ డిమాండ్ ప్రవేశపెట్టిన దానిమీద 23 మంది సభ్యులు మాట్లాడారు॥ గౌరవనీయ అప్పల సూర్యనారాయణగారు ప్రారంభిస్తూ ఒకటి, రెండు సూచనలు చేశారు॥ అంతకు తప్పిస్తే మిగతా ప్రతిపక్షాల వాళ్లు మా కాంగ్రెస్ తరఫున మాట్లాడిన సభ్యులందరు కూడా ఆ స్కీమ్స్‌ను గురించి అభినందించారు॥ మరి ప్రతిపక్షాల నుంచి మాట్లాడిన వారు మరీ ముఖ్యంగా వెంకప్ చేసిన సీతారాంగారు కొన్ని విమర్శలు చేశారు॥ నేనయితే సంతోషకరమైన బడ్జెట్ అనుకున్నాను॥ కానీ కొందరు మహిళల కొరకు కుతూహలమ్మగారు ఎక్కువ అమౌంట్‌తో బడ్జెట్ పెడతారనుకున్నామని, ఆశించినట్లు చెప్పారు॥ అంటే తక్కువని వారి భావనగా తెలుస్తోంది॥ కానీ ఇది నా దృష్టిలో ఈ సంవత్సరానికి తక్కువ బడ్జెట్ కాదు॥ ఎందుకంటే 1990-91వ సంవత్సరంలో ఈ శాఖ బడ్జెటు రూ॥ 32 కోట్లు వుండినది॥ 1991-92వ సంవత్సరంలో రూ॥ 71 కోటి ఎస్టిమేషన్ బడ్జెట్ అయినా రివైజ్డ్ ఎస్టిమేషన్ అండ్ రిలీజ్డ్ అమౌంట్ రూ॥ 62 కోట్లు మాత్రమే॥ ఇప్పుడు 1992-93వ సంవత్సరంకు రూ॥ 65 కోట్లు కేటాయించారు॥ ఇదికాక ఇంకా రూ॥ 9 కోట్లు ఇస్తామని oral గా ప్రభుత్వం హామీ ఇచ్చింది॥ ఇదిగాక మిగతా కేటాయింపులు విడిగా మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్, ఫిజికల్ హ్యాండీక్యాప్ట్, మరియు ఐ॥సి॥డి॥ఎస్॥ బడ్జెట్స్ ఇవన్నీ వున్నాయి॥ (వరల్డ్ బ్యాంక్ అసిస్టెన్స్‌తో)॥ కావున అన్నీ కలుపుకుంటే దాదాపు రూ॥100 కోట్లు Budget అవుతుంది, ఇదిగాక old city (Hyderabad, Secunderabad)లలో కోటి రూపాయలతో స్కీమ్స్ తీసుకోవడం జరిగింది॥ అందువలన తక్కువ బడ్జెట్ అని వారు అనుకోవలసిన అవసరం లేదని దీనిని గమనించవలసిందిగా మీ ద్వారా మనవిచేస్తున్నాను॥ అధ్యక్షా, ఇకపోతే వారు పేర్కొన్న ఒకటి, రెండు విమర్శల గురించి చెప్పక తప్పదు॥ ఎందుకంటే ప్రభుత్వపరంగా వున్నాం కాబట్టి చెబుతున్నాను॥ ఆకలిచావుల గురించి వారు చెప్పారు॥ అధ్యక్షా, 1987వ సంవత్సరంలో మేము ప్రతిపక్షంలో వున్నాం॥ అప్పుడు మహబూబ్‌నగర్ జిల్లాలో హృదయవిదారకంగా ఎంతమంది ఆకలిచావులకు గురి అయి మరణించారనేది గుర్తు చేసుకుంటే మంచిదని మనవిచేస్తున్నాను॥ కావున అది ఇక్కడ ప్రస్తావించవద్దని నేను మనవిచేస్తున్నాను॥ ఇద్దరు మహిళలపైన అత్యాచారాలు జరుగుతున్నాయని ప్రస్తావించారు॥ అది అందరం ఆమోదిస్తాము॥ కాని ఇది ఎవరి ప్రోత్సాహంతోనో జరిగేది కాదు॥ ప్రభుత్వం అప్రమత్తంగా లేనందువల్లనో, నిర్లక్ష్యం వల్లనో జరిగేది కాదు॥ అక్కడక్కడ కొన్ని జరుగుతూ వున్నాయి॥ మనం మూస్తూనే ఉన్నాం॥ నిరసిస్తున్నాయి సామాజికపరంగా, ప్రభుత్వపరంగా అదుకొంటూనే ఉన్నాం॥ మహిళలకు జరిగే అన్యాయాన్ని గురించి ప్రభుత్వం దృష్టికి వచ్చినట్లయితే న్యాయపరంగా తీసుకోవలసిన చర్యలు కూడా హోమ్ డిపార్టుమెంట్ ద్వారా తీసుకొంటూనే ఉన్నాం॥ ఇంకా కఠిన చర్యలు తీసుకోవడానికి కూడ శ్రద్ధ వహిస్తాము అధ్యక్షా॥ కాని ఒక చిన్న సూచన మాత్రం చేస్తాను అధ్యక్షా॥ సంఘంలోని వ్యక్తు మానసిక ప్రవృత్తులు మారనంత కాలం ఈ ధోరణులను అరికట్టటలో కొంత జాప్యం జరుగుతుంది॥ వ్యవస్థ మారితే, అది మారితే బాగుంటుందని నేను కోరుకుంటున్నాను॥ దానికి సమాజంలో ఉండే వారందరూ కూడ బాధ్యత వహించాలని నేను మనవి చేసుకొంటున్నాను॥ ఇంకొకటి అధ్యక్షా, వారు ఎంతో ఆవేశంతో పాపం కూర్చొని, నిల్చొని నోళ్లు త్తాగుతూ తిరిగి ఒక ఆశాభావాన్ని వ్యక్తం చేశారు॥ ఎన్॥టి॥ రామారావుగారు తప్పకుండా మళ్లీ ముఖ్యమంత్రి అయి తీరుతారని అన్నారు॥ అది చూస్తూ ఉంటే, వారెంతో ఆశావాదులుగా కనిపిస్తున్నారు॥ ప్రజాస్వామ్యంలో ఎవర్నైనా, ఏదైనా కావచ్చు॥ ప్రజాస్వామ్యబద్ధంగా 1995లో ఎలక్షన్స్

వస్తాయి అప్పుడు కావచ్చు. లేదా ఇంకొక పార్టీ వాళ్లను ప్రజలు గెలిపిస్తే రావచ్చు. నేననుకొన్నాను అధ్యక్షా, మహిళా ముఖ్యమంత్రులు వచ్చి తీరుతారు అని సభ్యులు సీతారాంగారు చెబుతారని అనుకొన్నాను అధ్యక్షా. వారు అది చెప్పి ఉంటే ఎవరూ వద్దని గాని, విమర్శించివిగాని ఉండరు. కాని చెప్పలేదు. చెప్పి వుంటే మాత్రం చాలా స్పందించే విధంగా ఉండేది. దీని బట్టి చూస్తే నాకు గాజుల మల్లయ్య కథ గుర్తుకొస్తున్నది. మరి చెప్పమంటే చెబుతాను అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చెప్పమ్మా.....

8.20 రా. డాక్టర్ జి. కుతూహలమ్మ:- గాజుల మల్లయ్య అందరికీ గాజులు తొడుగుతూ, ఒకనాడు అంత:పురానికి వెళ్లి, అక్కడ ఉన్న రాణిగారికి, రాణి కూతురికి కూడ గాజులు వేసి తిరిగి వెళ్లి ఒక చెట్టుక్రింద ఉంటే, కూర్చొని కునుకు తీస్తున్నాడు. అయనకు ఒక కల వచ్చింది అధ్యక్షా. కలలో రాజు కుమార్తెను పెండ్లి చేసుకొన్నట్లు, ఆయన్ను కాళ్లు పట్టమన్నట్లు, పాపం రాకుమారి కాళ్లు పట్టుటి చేతకాలేదు. మల్లయ్యకు కోపం వచ్చి కాలితో ఒక్క తాపు తన్నాడు నిద్రలోనే. దానితో గాజులమల్లారంలోని గాజులు చితికి, నలిగిపోయాయి. కల చెదిరిపోయింది. అట్లా ఉంది సీతారాంగారు ఎన్.టి.ఆర్. తిరిగి సి.ఎం. అవుతారని చెప్పుకోవడం అధ్యక్షా.

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల నుండి హర్షం)

మహిళలకోసం కేటాయింపులు తగ్గించరన్నారు. దానికి ఒకటి, రెండు కారణాలు చెప్పక తప్పదు అధ్యక్షా. ఎందుకంటే, గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం మేము ఇచ్చిన బడ్జెట్‌లో రాష్ట్రం మొత్తం మీద అంగన్‌వాడి కేంద్రాలకు బిల్డింగ్స్ నిర్మించేందుకు కూడ కొంత డబ్బు కేటాయించడం జరిగింది. దాన్ని బడ్జెట్‌లో చూపించలేదు. ఎందుకనగా ఈ సంవత్సరంలో ఒక బృహత్తర కార్యక్రమంగా, లోకల్ వారు వసతి కల్పిస్తున్నందువల్ల అది కలపలేదు. ఇకపోతే "కేర్" సంస్థ వారు న్యూట్రీషన్‌ను ఫ్రీగా సప్లయి చేస్తున్నారు. ఇవి రెండు ఐటెమ్స్ కలపనందున బడ్జెటు తక్కువగా కనిపించి ఉంటుంది. అది ఒక కారణం అధ్యక్షా. మాకు ప్రపంచ బ్యాంక్ నుండి 18 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందింది. ఇంకా 9 కోట్లు రావలసి ఉంది. కానీ అన్నీ అది కలుపుకుంటే, ఈ బడ్జెట్ తక్కువ కాదని మనవిచేస్తున్నాను. "మీరు కొత్త స్కీమ్‌లు ఏమీ తీసుకొన్నారు, మేము తీసుకొన్నవి తప్ప" అని టి.డి.పి. వారు మనవిచేశారు అధ్యక్షా. 1990-91 నుండి 130 కోట్ల రూపాయలతో ఆరు సంవత్సరాల ప్రాజెక్టు ప్రతి ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు ప్రపంచ బ్యాంక్ రుణ సహాయంతో ప్రారంభించినాము. ఇది 1990-91 నుండి 1995-96 వరకు ఉండే బృహత్తర ప్రాజెక్టు అధ్యక్షా. దీనికి గాను ప్రతి సంవత్సరము 25 కోట్ల రూపాయలకు తగ్గకుండా ఐ.డి.డి.ఎస్. ప్రాజెక్టులను బ్లాకులలో తీసుకోవడం జరుగుతున్నది. రాష్ట్రంమొత్తం మీద 110 బ్లాకులలో దీనిని ఎర్ప్వెన్ పంచాయతీ సమితులలో తీసుకొంటారు. ముఖ్యంగా గ్రామీణ మరియు కరువు ప్రాంతాలుగా గుర్తించిన జిల్లాల్లో ఉంటే మహిళలకు, పిల్లలకు సంబంధించి ఈ 110 బ్లాక్‌లలో తీసుకొంటారు. ఈ మూడు సంవత్సరాలలో 169 ప్రాజక్టులు తీసుకోవడం జరిగింది. ఒక్కొక్క ప్రాజెక్టుక్రింద 100 నుండి 150 వరకు అంగన్‌వాడి కేంద్రాలుంటాయి. ఆ విధంగా రాష్ట్రం మొత్తం మీద 17 వేల మంది అంగన్‌వాడి కార్యకర్తలు పనిచేస్తున్నారు. వీరు విద్య, ఇమ్యునైజేషన్, కుటుంబ

నియంత్రణ, న్యూట్రిషనల్, ఆరోగ్య విద్య మొదల్నైన కార్యక్రమాలు చేపట్టుతారు॥ బిల్డింగ్ ఆఫ్ రిఫరల్ ఫండ్ క్రింద కూడ కొంత ఇస్తున్నాం అధ్యక్షా॥ ఆ విధంగా కొత్త పథకాలు చేపట్టడం జరిగింది॥ 92వ సంవత్సరం నుండి న్యూట్రిషనల్ రిహాబిలిటేషన్ సెంటర్స్ అని కొత్తగా ప్రారంభించడం జరిగింది॥ వీటి సంఖ్యను 3 నుండి ఎక్కువ చేసి ఎన్॥ఆర్॥సి॥ కేంద్రాలు స్థాపించాము॥ ఇప్పటికి 25 చేశాము॥ ఆ విధంగా పిల్లలకు, స్త్రీలకు, బలకర మైన పోషక విలువలు కల్గిన ఆహారం పంపిణీ చేస్తున్నాం॥ 11 లక్షల మంది మహిళలకు 23 లక్షల మంది పిల్లలకు పంపిణీ జరుగుతుంది॥ బాలల, స్త్రీల శిక్షణ, అమ్మాయిలకు కంప్యూటర్‌లోనూ, సెరికల్చర్‌లోనూ శిక్షణ ఇస్తున్నాము॥ ల్యాబ్ కేంద్రాల ద్వారా ఉన్నత విద్య చదివిన A.W.W. & A.N.M. టెక్నీషన్‌లో కూడా శిక్షణ ప్రవేశపెట్టాలని ఈ సంవ త్సరం ఆలోచిస్తున్నాము అధ్యక్షా॥ ఇది కూడ కొత్త స్కీము॥ శిక్షణ ఇస్తున్నాం అధ్యక్షా॥ ఓల్డ్ సిటీలో జరిగిన అమీనా కేసు అందరికీ తెలిసినదే॥ అటువంటి అత్యాచారాలను దృష్టిలో పెట్టుకొని, (100) నూరు లక్షల రూపాయలతో ఓల్డ్ సిటీలో ఒక స్కీమ్ తీసు కోవడం జరిగింది॥ ఇప్పటి వరకు 60 లక్షల రూపాయలు కూడా ఖర్చు చేసాం॥ ఆ విధంగా ఒక కోటి రూపాయలతో 2,500 మంది అమ్మాయిలకు ఓల్డ్ సిటీలో శిక్షణ ఇచ్చేందుకు కార్యక్రమాలు చేపట్టినాము॥ పోతే ఎడ్యుకేషనల్ మరియు వొకేషనల్ కోర్సులలో కూడ శిక్షణ ఇస్తున్నాము॥ ఒక చిల్డ్రన్ హోమ్స్ ద్వారా అనాథ బాలికలను ఆదుకొని చదువు చెప్పిస్తున్నాం॥ మేము గతంలో ఎన్నో సంవత్సరాలుగా ఈ హోమ్స్ మరియు హాస్టల్స్ నిర్వహణ కోసం నెలకు 85 రూ॥లు బాలికలకు ఇస్తూ ఉండినాం॥ అదే విధంగా సర్వీస్ హోమ్స్, స్టేట్ హోమ్స్ క్రింద 125 రూ॥లు ఇస్తూ ఉండినాం॥ అది చాలదని గుర్తించి ఈ మధ్యనే దానిని పెంచి, 95 నుండి 120 రూ॥లకు, 120 రూపాయల నుండి 200 రూ॥లు పెంచడం జరిగింది॥ అంగన్‌వాడి కార్యకర్తలకు కూడ ఈ ప్రపంచ బ్యాంక్ సహాయం ద్వారా వారికిచ్చే గౌరవ వేతనాన్ని పెంపొందించాలనే ఆలోచన కూడా ఉంది॥ "యూనిసెఫ్" వాళ్ళు "సార్క్ డికేడ్ ఆఫ్ గరల్స్ ఛైల్డ్" అనే కార్యక్రమం క్రింద ప్లాన్ తయారుచేసి అనేక కార్యక్రమాలు అమలుపరుస్తున్నాం॥ "యూనిసెఫ్", "కేర్" సంస్థ వారు ఈ మధ్య "Accute Respiratory Infection Control" ప్రాజెక్టును మొదలుపెట్టారు॥ ప్రథమంగా ఒంగోలులో ప్రారంభించారు॥ మొన్ననే మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా ఈ ప్రాజెక్టును ప్రారంభించాలని కూడ యూనిసెఫ్ నిర్ణయం తీసుకొని start చేశారు॥ మహిళలపై జరిగే అత్యాచారాలను వెంటనే పరిష్కరించడానికి వాటి మీద ఫాలో – అప్ యాక్షన్ తీసుకోవడానికి సోషల్ ఎడ్యుకేటర్ అనే ఉద్యోగిని మా డైరక్టరేట్‌లో నియమిస్తున్నాం॥ ఒక Public Relation Officer ను కూడా నియమించాలి॥ మరియు యూనిసెఫ్ ద్వారా, వుమెన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా "జెండర్స్ సెన్సిటైజేషన్ సెల్" అనే దానిని ఏర్పాటు చేశాము॥ దాని ద్వారా ఈ సోషల్ ఎడ్యుకేటర్స్ తయారుచేసి మహిళలపై జరిగే అత్యాచారాల మీద వెళ్ళి, వెంటనే తగు చర్యలు తీసుకొనే ఏర్పాటుచేశాం॥ మహిళలకు సంబంధించిన కార్యక్రమాలను కేవలం ఒక్క మాత్, శిశు సంక్షేమం ద్వారానే కాకుండా, ఇతర డిపార్టుమెంట్స్ ద్వారా కూడా చేపట్టుతున్నాము॥ విద్య ఉదా:– విద్యా శాఖ ద్వారా బాలికలను పైకి విద్యావంతులుగా తీసుకొనివచ్చేందుకు, బాలికల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నారు॥ అందులో భాగంగానే మహిళా విశ్వ విద్యా లయం ఏర్పాటు చేశాము॥ ఆ విధంగా విద్య ద్వారా మేము మహిళలకు సంబంధించిన అభి వృద్ధి కార్యక్రమాలను, సేవా కార్యక్రమాలను చేస్తున్నాము॥ అదే విధంగా మెడికల్ అండ్

హెల్త్‌లో, మాతా శిశు వైద్య కేంద్రాలు పెడుతున్నాము. గతంలో "తెలుగు మహిళా బహిరూమి ప్రాంగణం" అనే సామూహిక మరుగుదొడ్లు నిర్మించడం జరిగింది· ఇప్పుడు ఆ విధంగా గాకుండా, వ్యక్తిగతంగా కాని, కాలనీలో్ల కాని పంచాయితీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి డిపార్టుమెంట్ ద్వారా మేము ఏర్పాటు చేయిస్తున్నాము· అదేవిధంగా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ద్వారా మేము వారికి కావలసిన సదుపాయాలు కల్పిస్తున్నాము· పరిశ్రమలకు సంబంధించిన శిక్షణను కూడ మేము బాలల, స్త్రీల శిక్షణా కేంద్రాలలో ఇస్తున్నాము అధ్యక్షా· ట్రైబల్ వెల్‌ఫేర్ ద్వారా గాని, సోషల్ వెల్‌ఫేర్ ద్వారా గాని రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టి మహిళలకు విస్తృతంగా సేవలు అందిస్తున్నాము· అదే విధంగా అనాధలుగా ఉండే స్త్రీలకు, ఆర్థిక సోపానము లేని స్త్రీలకు కూడా Service Homes, Oldage Homes ద్వారా సేవలు, రక్షణ అందిస్తున్నాము· వీటి అన్నిటినీ కోఆర్డినేట్ చేసే దానికి మేము ఈ మధ్య ముఖ్యమంత్రిగారి ఆమోదంతో ఇన్‌కార్పొరేషన్ కమిటీ పేరుతో ఒక కమిటీని ఏర్పాటు చేసాము· దానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఛైర్మన్‌గా ఉంటారు· ఆరోగ్య, విద్య, పంచాయితీరాజ్, రెవిన్యూ మరియు వుమెన్ వెల్‌ఫేర్ డెవలప్‌మెంట్ కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు· "యూనిసెఫ్", "కేర్" మొదలగు స్వచ్ఛంద సంస్థ వాళ్లు ఆహ్వానితులుగా ఉంటారు· వారందరూ వారి యొక్క డిపార్టుమెంట్స్ ద్వారా మహిళలకు సంబంధించి తీసుకొనే కార్యక్రమాల్లో్ ఖర్చు లేకుండా, వారికి కేటాయించిన నిధులను వారికి వినియోగించే విధంగా నిర్దిష్టమైన ప్లాన్‌లతో కార్యక్రమాలు తీసుకొంటారు అని మీ ద్వారా సభ్యులకు మనవి చేసుకొంటున్నాను అధ్యక్షా· ఇంకా అంధులకు మరియు అవయవ లోపం ఉన్న వికలాంగుల కోసం 42 హాస్టల్స్ నడుపుతున్నాము· దాంట్లో రెసిడెన్షియల్ స్కూల్స్ కూడా ఉన్నాయని మీ ద్వారా మనవిచేస్తున్నాను అధ్యక్షా·

ఈ విధంగా బిడ్డ, తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండి పుట్టుక, పెర్టుగుదల, గిట్టుట, అనే Natural Process వరకు, అనగా గర్భస్థ, బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం వగైరా దశలలో స్త్రీలకు కావలసిన అన్ని సదుపాయాలు శిక్షణ, రక్షణ, వసతి, భోజనం, ఉపాధి, అన్నీ కూడా ఉచితంగా కల్పిస్తూ, అభివృద్ధి సాధిస్తున్న ఏడైన సంస్థ "మహిళా భ్యుదయ శిశు సంక్షేమ శాఖ" ఒకటేనని చెప్పక తప్పదు· అధ్యక్షా, దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రపంచ బ్యాంకు, అన్నింటి నుండి ఆర్థిక సహాయం అందుతుంది· సేవలకు అనేక స్వచ్ఛంద సంస్థలు కూడా ముందు కొచ్చి వారి సేవలు మహిళలను, పిల్లలను అనేక రూపాలలో అందిస్తున్నారు· వారినందరిని అభినందిస్తున్నాను· అధ్యక్షా, ఒక్క మాటలో చెప్పాలంటే Women "Womb to Tomb" గర్భస్థ దశ నుండి సమాధి దశ వరకు స్త్రీ జాతికి సేవలందిస్తున్న శాఖ మా మహిళా శిశు సంక్షేమ శాఖ అని నొక్కి వక్కాణిస్తున్నాను అధ్యక్షా·

ఏది ఏమయినా కూడా ఈ విధంగా మహిళలకు సంబంధించిన కార్యక్రమాలు ఈ రాష్ట్ర స్థాయిలోనే కాకుండా కేంద్రంలో కూడా గుర్తింపు పొందిన దానివల్లనే ఒక మహిళా జాతీయ కమీషనును 31-1-1991న కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం సభలో సిన్ననే ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పడం జరిగిందని గుర్తు చేస్తున్నాను· అందుచేత ఈనాడు జనాభాలో 51 శాతం ఉన్న మహిళలకు సంబంధించిన ఈ విస్తృతమైన సహాయ సహకారాలుగానీ, అభివృద్ధి కార్యక్రమాలుగానీ, వెల్‌ఫేర్ మెజర్సు గాని సక్రమంగా, సంతృప్తికరంగా, ఆర్థికంగా మహిళలు స్వయం ఉపాధి కల్పించుకునే విధంగా చేస్తున్న

ఈ కార్యక్రమాలకు మీరంతా సహకరించి, ఈనాడు ఈ డిమాండును పాస్ చేయాలని, కట్ మోషన్సును వితిడ్రా చేయాలనీ కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా॥ అవకాశ మిచ్చిన మీకు ధన్యవాదములు॥

శ్రీమతి ఎం॥లక్ష్మీదేవి:– సోషల్ వెల్ఫేర్, బ్యాక్‌బల్ వెల్ఫేర్, టి॥సి॥ వెల్ఫేర్ మరియు వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్‌ల గురించి ఈ డిమాండు పెన్న దాదాపు 24 మంది సలహాలు యిచ్చారు అధ్యక్షా॥ కానీ, రాష్ట్ర ఆర్థిక స్థాయినీ పెంచడానికి ఏ ప్రభుత్వమ్మెనా కొన్ని సాంప్రదాయాలు పాటించాలి॥ ప్లాన్లూ, పథకాలు ఉండాలి॥ వారికి కోపం వస్తుందేమో గాని, నేను మెంబరుగా కాకపోయినా చాలా పరిశీలించాను॥ తెలుగుదేశం గవర్నమెంటు వున్నప్పుడు ఏ ప్లానుకు ఎంత డబ్బు కేటాయించాలో, ఎంతమంది సంక్షేమానికి ఉపయోగ పడుతుందో ఆలోచన లేకుండా వారు ఖర్చు పెట్టడం వల్ల ఖజానా ఖాళీ కావడం, అనుకున్న ప్లానులు నెరవేరకపోవడం జరిగింది॥ అది వాస్తవం॥ అయినా కాంగ్రెసు ప్రభుత్వం అధికార తరువాత ఇంకూ గొంకూ లేకుండా ఖజానాలో డబ్బు ఉన్నా, లేకపోయినా ప్రజల సంక్షేమం కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నందువల్ల నిధులు కేటాయించడం జరిగింది॥

డాక్టర్ జీ॥ కుతూహలమ్మ:– ఒక విజ్ఞప్తి అధ్యక్షా॥ ఓంకార్‌గారు మాట్లాడుతూ ఒక పాయింట్ లేవనెత్తారు అధ్యక్షా॥ దిల్‌షుక్‌నగర్‌లో 7 మంది బ్లైండ్ పిల్లలను సస్పెండు చేశారన్నారు॥ వాస్తవాలు వారికి చెప్పడం మా ధర్మం॥ ఎందుకనగా, వికలాంగుల సంక్షేమం మా శాఖ క్రింద ఉంది కాబట్టి॥ అధ్యక్షా॥ ఉపాధ్యాయుల శిక్షణా సంస్థలో చేరడానికి ఒక పరీక్ష పెడతాము॥ ఆ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ఆ శిక్షణా కేంద్రంలో ప్రవేశానికి అర్హత వస్తుంది॥ కొంత మంది వాళ్ళ సహ విద్యార్థులకు సీటు రాలేదని వారు గలాటా సృష్టించారు॥ పరిస్థితులు తెలుసుకోకుండా మా డెప్యూటీ డైరెక్టరు మీద దౌర్జన్యంగా ప్రవర్తించడం జరిగింది॥ కొంత ప్రభుత్వ కార్యాలయంలోని ఫర్నీచరు విరగ కొట్టారు॥ దానిని దృష్టిలో వుంచుకుని అదుపు చేయడం గురించి సస్పెండు చేశాము॥ అది కూడా ప్రభుత్వం దృష్టికి తెచ్చి చేశారు॥ ప్రభుత్వం దానిని సక్రమమ్మైన పద్ధతిగానే గుర్తించాము అంతేగాని, కక్ష సాధింపు చర్య కాదనీ సభకు మనవిచేస్తున్నాను॥

శ్రీమతి ఎం॥ లక్ష్మీదేవి:– అధ్యక్షా, హరిజన సంక్షేమం కోసం 1991-92లో 240॥83 కోట్లు కేటాయించడం జరిగింది॥ 1992-93 సంవత్సరంలో 272॥85 కోట్లు ప్రతిపాదించడం జరిగింది॥ దీనిని బట్టి 13॥30 శాతం ఎక్కువగా చేయడం జరిగింది॥ హరిజనులుగానీ, గిరిజనులుగానీ, వెనుకబడినవారుగాని, వారి సంక్షేమం పెరగాలంటే విద్యా స్థాయి పెరగాలి॥ వారికి విజ్ఞానం పెంపొందించవలసిన అవసరం వుంది॥ అందుచేత ఈనాడు కాంగ్రెసు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు వారి విద్యాస్థాయిని ప్రప్రథమంగా పెంచాలి॥ దాదాపు 2,221 హాస్టళ్లు ఉన్నాయి॥ వాటికిగాను 2 లక్షల 25 వేల 38 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాం॥ ఈ ఖర్చును చూసి ఆలోచిస్తే, వారి విద్యాస్థాయిని పెంచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ప్రతి సభ్యుడికి తెలుస్తాయి॥ హాస్టళ్ల అడ్మినిస్ట్రేషను సరిగా లేదనీ, బిల్డింగులు లేవనీ అన్నారు॥ కానీ కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన వెంటనే అధికారులతో చర్చించి, ఎక్కడెక్కడ అద్దె భవనాలున్నాయో, అక్కడ పక్కా బిల్డింగ్సు హాస్టల్సు కొరకు కట్టాలనే ఉద్దేశ్యంతో చాలా వరకు బిల్డింగ్సు కట్టడం జరిగింది॥ రిజల్ట్సు చాలా తక్కువగా ఉన్న విషయం అందరికీ తెలిసిందే॥ నేను ప్రప్రథమంగా

